10-10Pg1exHMNWJQE:Layout 1 1/1/02 6:58 AM Page 1

ఆదివారం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
10-10-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 251, పేజీలు : 10+6 వెల : 6.50

**దేశంలో కులగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ మద్దతు** 5లో

**బిజెపి ఫేర్‌వెల్‌కు మోగిన నగారా: ఖర్గే**

# మార్చి, ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు



సోమవారం విజయవాడలో జరిగిన వైఎస్సార్సీ విస్తృత స్థాయి సమావేశంలో ప్రసంగిస్తున్న సిఎం జగన్. హాజరైన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు

## రాష్ట్రంలో మళ్లీ మన ప్రభుత్వమే

- వైఎస్సార్సీ విస్తృత సమావేశంలో సిఎం జగన్
- 99% వాగ్దానాలు నెరవేర్చాం.. ఫిబ్రవరిలో కొత్త మేనిఫెస్టో
- 25 నుంచి 3 ప్రాంతాల్లో బస్సు యాత్రలు
- నవంబర్ 10 దాకా జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంపులు
- డిసెంబర్ 11 నుంచి 'ఆడుదాం ఆంధ్ర'
- అన్ని ప్రాంతాల అభివృద్ధికే 3 రాజధానులు
- చంద్రబాబుపై రాజకీయ కక్షలేదు, అరెస్టు సమయంలో లండన్‌లోనే ఉన్నా
- చంద్రబాబును మోయడమే పవన్ పని: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో మళ్లీ తమ ప్రభుత్వమే వస్తుందని, ప్రజలను నమ్ముకున్నాం, వారికిచ్చిన వాగ్దానాలన్నింటిని నేరవేర్చాం కాబట్టే ఇంత నిర్భయంగా,ధీమా ఈ విషయం చెబుతున్నానని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వైఎస్సార్సీ తప్ప ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్న పార్టీ దేశంలోనే లేదన్నారు.2018లో ప్రజలు మనపై ఎంతో నమ్మకంతో అధికారం ఇచ్చారన్నారు.వారి ఆశల మేరకు పాలన అందించామన్నారు. ప్రజలు మనలను ఈ సారి ఎన్నికల్లో గతంలో కన్నా ఘన విజయం అందిస్తారని తెలిపారు.పరిపాలన వికేంద్రీకరణ ద్వారా అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశలో మూడు రాజధానులు ఏర్పాటు చేస్తామన్నారు.52 నెలలుగా ప్రజలకు తొలి సేవకుడిగా బాధ్యతగా వ్యవహరించానన్నారు. అధికారం బాధ్యతను ఇచ్చిందన్నారు. మన ప్రభుత్వం సువర్ణాక్షాలతో లిఖించేలా పాలన అందించామన్నారు.మూడు ప్రాంతాల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ మూడురాజధానుల ఏర్పాటు చేస్తామన్నారు. వైఎస్సార్సీపీ తప్ప ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామన్న నమ్మకంతోనే ప్రజల ముందుకు వెళ్తున్నామన్నారు.విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో వైకాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయి నుంచి ఎంఎల్‌ఏలు తదితర ప్రజాప్రతినిధులు, పార్టీనేతలు, ముఖ్యకార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో భాగంగా సిఎం జగన్ మాట్లాడుతూ వైకాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలంతా నా కుటుంబసభ్యులే నన్నారు. 52నెలల పాలనలో వ్యవస్థలో అనేకమార్పులు తీసుకువచ్చా ≫2



## అర్థశాస్త్రంలో క్లాడియాకు నోబెల్

**స్టాక్‌హోం, అక్టోబరు 9:** 2023 సంవత్సరానికి గాను ఆర్థిక శాస్త్రంలో అమెరికాకు చెందిన క్లాడియా గోల్డిన్‌కు నోబెల్ పురస్కారం లభించింది. మహిళల లేబర్ మార్కెట్ ఫలితాలపై విశేష కృషి చేసినందుకుగాను ఆమెకు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ ఈ బహుమతిని కేటాయించింది. క్లాడియా గోల్డిన్ అమెరికాకు చెందిన ప్రముఖ లేబర్ ఎకనమిస్ట్. హార్వర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. మహిళా శ్రామికశక్తి, సంపాదనలో లింగ వ్యత్యాసం, ఆదాయ అసమానత, సాంకేతిక మార్పు, విద్య, వలసలతో సహా అనేక రకాల అంశాలపై ఆమె పరిశోధన చేశారు. 1990 ల్లోనే హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో ఆర్థిక విభాగంలో పనిచేసిన ఏకైక మహిళ క్లాడియా గోల్డిన్. మహిళా ఆర్థిక శక్తిపై ఆమె తీవ్రమైన పరిశోధన చేశారు. నోబెల్ బహుమతుల విజేతలను ప్రకటించే క్రమంలో ఇప్పటికే వైద్య, భౌతిక రంగాల్లోని అవార్డు గ్రహీతలను ప్రకటించిన కమిటీ బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్యం, శుక్రవారం నోబెల్ శాంతి రంగాల్లో బహుమతుల విజేతలను ప్రకటించింది. చివరగా ఈ నెల 9న ఆర్థికశాస్త్రంలో విజేతను ప్రకటించింది జ్యూరీ. నోబెల్ విజేతలకు డిసెంబరు 10న బహుమతులను ప్రదానం చేస్తారు. గత యేడాది నోబెల్ గ్రహీతలకు 10 మిలియన్ల స్వీడిష్ క్రోనర్లు అందజేశారు. ఈసారి ఆ బహుమతిని మరింత పెంచుతూ 11 మిలియన్ల క్రోనర్లు ఇవ్వనున్నారు.



# నవంబర్ 30న తెలంగాణలో పోలింగ్

- మరో నాలుగు రాష్ట్రాలకూ షెడ్యూలు విడుదల చేసిన సిఇసి రాజీవ్ కుమార్
- చత్తీస్‌గఢ్‌లో రెండు దశలుగా పోలింగ్
- మధ్యప్రదేశ్, రాజస్థాన్, మిజోరంలో ఒకే విడతలో ఎన్నికలు
- డిసెంబర్ 3న కౌంటింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబరు 9:** 2024 సార్వత్రిక సమరానికి ముందు కీలకమైన ఐదు రాష్ట్రాల ఎన్నికలకు నగారా మోగింది. తెలంగాణతో పాటు రాజస్తాన్, మిజోరాం, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం సోమవారంనాడు ఢిల్లీలో షెడ్యూల్ ప్రకటించింది. మధ్యప్రదేశ్, రాజస్తాన్, తెలంగాణ, మిజోరం రాష్ట్రాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఇసి వెల్లడించింది. రాజస్తాన్‌లో నవంబర్ 23న,మధ్యప్రదేశ్‌లో నవంబర్ 17న ఎన్నికలు జరగనున్నాయి. చత్తీస్‌గఢ్‌లో రెండు విడతల్లో పోలింగ్ జరపనున్నట్లు ఈసీ తెలిపింది. నవంబర్ 7,17వ తేదీల్లో పోలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొంది. మిజోరంలో నవంబర్ 7న... చివరగా నవంబర్ 30న తెలంగాణలో పోలింగ్ నిర్వహించనున్నారు. అన్ని రాష్ట్రాల ఎన్నికల కౌంటింగ్ డిసెంబర్ 3న జరగనుంది. కౌంటింగ్ పూర్తయిన వెంటనే అదే రోజు ఫలితాలు విడుదల చేయనున్నట్లు ఈసీ ప్రకటించింది. తెలంగాణలో మొత్తం 119 స్థానాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా... మధ్యప్రదేశ్‌లో 230,రాజస్తాన్‌లో 200,చత్తీస్‌గఢ్‌లో 90,మిజోరాంలో 40 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. షెడ్యూల్ విడుదలతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చింది.

ఐదు రాష్ట్రాల్లో మొత్తం ఓటర్లు 16 కోట్లు, పురుష ఓటర్లు 8.2 కోట్లు, మహిళా ఓటర్లు 7.8 కోట్లు, తొలిసారి ఓటు వేసేవారు 60.2లక్షలు ఉన్నారు. మొత్తం పోలింగ్ స్టేషన్లు 1.77 లక్షలు ఏర్పాటు చేయనున్నారు. రాజస్తాన్‌లో అక్టోబర్ 30న నోటిఫికేషన్ విడుదల కానుంది. నామినేషన్ల స్వీకరణకు తుది గడువు నవంబర్ 6న, నామినేషన్ల పరిశీలన నవంబర్ 7న, నామినేషన్ల ఉపసంహారణ గడువు నవంబర్ 9న ఉండనుంది. ఇక్కడ మొత్తం ఓటర్లు 5కోట్ల 25లక్షల మంది ఉన్నారు. మధ్యప్రదేశ్‌లో అక్టోబర్ 21న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇక్కడ మొత్తం ఓటర్లు ఐదు కోట్ల 60లక్షల మంది ఉన్నారు. చత్తీస్‌గఢ్‌లో అక్టోబర్ 13న తొలి విడత నోటిఫికేషన్, అక్టోబర్ 21న రెండో విడత నోటిఫికేషన్ విడుదల కానుంది. ఇక్కడ ≫2



## హైకోర్టులో చంద్రబాబుకు షాక్
# 3 కేసుల్లో పిటిషన్లు కొట్టివేత
### ముందస్తు బెయిలు అభ్యర్థనకు తిరస్కృతి

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో విపక్షనేత నారా చంద్రబాబు నాయుడుకు హైకోర్టు షాకిచ్చింది.ఆయన ఫైబర్‌నెట్, అమరావతి ఇన్నర్‌రింగ్‌రోడ్డు,అంగళ్లు కేసులో హైకోర్టులో దాఖలు చేసిన మూడు ముందస్తు బెయిల్ పిటిషన్లను కొట్టివేస్తూ సోమవారం హైకోర్టు తీర్పును వెలువరించింది.ఈ మూడు కేసులపై హైకోర్టు ఇటీవల విచారణ పూర్తి చేసి తీర్పును రిజర్వు చేసింది. ఎపిలో అమరావతి పరిధిలో మాస్టర్ ప్లాన్ డిజైనింగ్, ఇన్నర్‌రింగ్ రోడ్డు,దానిని అనుసంధానించే రహదారుల ఎలైన్‌మెంట్ వ్యవహారంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని అధికార పార్టీకి చెందిన మంగళగిరి ఎంఎల్‌ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా సిఐడి గత ఏడాది మే 9న పలువురిపై కేసును నమోదు చేసింది.చంద్రబాబును మొదటి నిందితునిగా ఈ కేసులో సిఐడీ పేర్కొంది.ఈ కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలంటూ చంద్రబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్దార్థ లూథ్రా వాదనలు వినిపించారు. సిఐడి తరపున ఏజీ శ్రీరామ్ వాదనలువ వినించారు.ఉభయ పక్షాల వాదనలు పూర్తయిన తరువాత న్యాయస్థానం తీర్పు రిజర్వ్ చేసింది.ఈ రోజు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసింది.గత ప్రభుత్వహయంలో ఫైబర్‌నెట్ అక్రమాలు జరిగాయంటూ చంద్రబాబు సిఐడి కేసు నమోదు చేసింది,ఈ కేసులో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు సిద్దార్ధ లూథ్రా,సిద్దార్ధ అగర్వాల్ వాదనలు విన్పించారరు.ప్రభుత్వ విధాన నిర్ణయాలకు చంద్రబాబును బాధ్యున్ని చేయడం సరికాదని,ఈ కేసులో ఆయన ప్రమేయం లేదని వాదించారు.ఆయనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరారు.చంద్రబాబుపై ఈ కేసులో పక్కా ఆధారాలున్నాయని, విచారణ జరుపకుండానే ఆయన ముందస్తు బెయిల్ కోరడం,కేవలం సాక్షులను ప్రభావితం చేయడానికని సిఐడీ తరపున ఎజి శ్రీరామ్ వాదించారు.

ఈ బెయిల్ పిటిషన్ హైకోర్టు కొట్టివేసింది."సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి" ఆగస్టు 4న అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు వివాస్పదంగా మారాయి.ఈ నేపథ్యంలో అంగుళ్ళలో వైకాంగ్రెస్‌పార్టీ, టిడిపి కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరెగాయి.ఈ సందర్భంగా ఇరువర్గాలపై నమోదైన కేసుల్లో టిడిపి నేతలపై చంద్రబాబుతో సహా 179మందిపై కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసుకున్నారు.ఈ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది.

**చంద్రబాబు బెయిల్, సిఐడి కస్టడీ పిటిషన్లును డిస్మిస్ చేసిన ఎసిబి కోర్టు**

స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు దాఖలు చేసిన బెయిల్. సిఐడి కస్టడీ పిటిషన్లు రెండింటిని ఎసిబి కోర్టు సోమవారం మధ్యాహ్నం తరువాత డిస్మిస్ చేసింది.తీర్పు సమయంలో ఎసిబి కోర్టు న్యాయవాది ఎటువంటి కీలక వ్యాఖ్యలు చేసినట్లు సమాచారంలేదు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సివుంది.చంద్రబాబు తరపున సుప్రీంకోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబే, సిఐడి తరపున ఎఎజి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు.గత శుక్రవారం విజయవాడ ఎసిబి కోర్టులో వాదనలు ముగిసాయి.ఈ కేసులో తీర్పును కోర్టు రిజర్వు చేసినట్లు న్యాయమూర్తి హిమబిందు ప్రకటించారు. ఈ రోజు తీర్పును ≫2

**చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ నేటికి వాయిదా** 2లో

## ఐఆర్ఆర్ కేసులో మరో ఐదుగురు నిందితులు
### వారిలో నారాయణ భార్య రమాదేవి

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది.ఈ కేసులో ఇప్పటికే మాజీ సిఎం చంద్రబాబు, మాజీ మంత్రులు నారా లోకేష్, పి.నారాయణ మరికొంత మంది నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో నారా లోకేష్, నారాయణలను తదుపరి ఆదేశాల వరకు అరెస్ట్ చేయవద్దని హైకోర్టు ఆదేశించింది. లోకేష్ ముందస్తు బెయిల్ పిటిషన్ న్యాయస్దానం విచారణ పరిధిలో ఉంది.తాజాగా ఈ కేసులో నిందితుడు నారాయణ భార్య రమాదేవితో సహా, నారాయణ కళాశాల ఉద్యోగి ధనుంజయ్‌కుమార్ భార్య ప్రమీల, నారాయణ బంధువు ఆవుల మణిశంకర్, నారాయణ భార్య రమాదేవి బంధువు రాపూరి సాంబశివరావు, వరుణ్‌కుమార్ కొత్తాపు పేర్లను సీఐడీ నిందితుల జాబితాలో చేర్చింది.

ఈ కేసులో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌ను ఎపి హైకోర్టు సోమవారం కొట్టివేసింది. ఇక ఈ కేసులో నారాయణ, లోకేష్‌లను విచారణకు హాజరు కావాల్సింది సిఐడి ఆదేశించింది.

# కృష్ణాజలాలపై న్యాయపోరాటం
### కేంద్ర నోటిఫికేషన్ వ్యతిరేకిద్దాం: సిఎం జగన్



ఇరిగేషన్ శాఖ అధికారులతో సిఎం జగన్ ఉన్నతస్థాయి సమావేశం

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జలాలపై పునః సమీక్షను చేసేందుకు కేంద్రం ప్రభుత్వం కొన్ని విధి,విధానాలను మార్పుస్తూ జారీ చేసిన నోటిఫికేషన్ అంశంపై తీవ్రంగా స్పందించాలని ఎపి ప్రభుత్వం అభిప్రాయపడుతుంది. ఈ క్రమంలో కేంద్రం నీటి జలాల కేటాయంపు అంశాలపై జారీ చేసిన మార్గదర్శకాల అభ్యంతరం తెలుపుతూ ప్రధాని నరేంద్రమోడీ,కేంద్ర హోం మంత్రి అమిత్‌షాలకు మరో పర్యాయం లేఖ రాయాలని నిర్ణయించారు.కృష్ణానది జలాల పంపిణీపై రాష్ట్ర ప్రయోజానికి సంబంధించి ఏ మాత్రం రాజీ పడొద్దని అధికారులకు సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు.

జలవనరుల శాఖ అధికారులతో తన మజిలీ కార్యాలయంలో సిఎం జగన్ సోమవారం కీలక సమీక్షా సమావేశం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా జలాలపై కేంద్రం తాజా విధివిధానాలు జారీ చేసిన దృష్ట్యా వీటిపై సమావేశంలోచర్చించారు. మంత్రి అంబటి రాంబాబు, జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్‌తో ఇతర ఉన్నతాధికారులు సమీక్షలో పాల్గొన్నారు.కృష్ణా జలాల పునః సమీక్ష ద్వారా రాష్ట్రానికి జరిగే నష్టంపై సీఎం జగన్ సమీక్షా సమావేశంలో అధికారులు వివరించారు. సుప్రీం కోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపైన సమగ్రంగా చర్చించారు. కృష్ణా జలాల పంపిణీపై గతంలో ఇచ్చిన కేటాయింపులపై సమగ్రంగా చర్చించారు. కెడబ్ల్యుడిటి-2 తీర్పుద్వారా మిగులు జలాల కేటాయింపుల్లోను నష్టం జరుగుతోందని అధికారులు సీఎం జగన్ దృష్టికి తెచ్చారు. కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలతో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరుగుతుందని చెప్పారు. కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ రాష్ట్ర పునర్ వ్యవస్దీకరణ చట్టాన్ని ఉల్లంఘించేలా ఉందన్నారు.ఇప్పటికే సుప్రీం కోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా,గెజిట్ విడుదల చేసారని వివరించారు.,అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టంలోని క్లాజ్-4ను సైతం ఉల్లంఘించి ఈ విధి విధానాలు జారీ చేసారన్నారు ట్రైబ్యునల్ కేటాయింపులు, పంపకాలను పునఃపరిశీ లించరాదని చట్టం చెబుతున్నా,, దానిని విరుద్దంగా కేంద్రం విధివిధానాలను చేసిందని సిఎం జగన్ దృష్టికి తీసుకునివెళ్లారు. అదే తెలంగాణా 214 టీఎంసీలు తరలిస్తున్నా, ఆ మేరకు ఎపి వాటాలపై మౌనం వహించడంపైనాసమావేశంలో చర్చించారు. ఈ అంశంలో న్యాయపోరాటంతో పాటు కేంద్రంపై తీవ్రవత్తిడి తేవాలని సిఎం జగన్ ఆదేశించారు.



వాడపల్లిలో వినూత్న రీతిలో పడవలపై జెండాలు, ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న దృశ్యం

# ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం
### టిడిపి నిరసన దీక్షల్లో పార్టీ శ్రేణులు
### రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఆందోళనలు

**అమరావతి, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌రెడ్డి పాలనంతా కక్ష తీర్చుకోవటం, దాడులు చేయటం మాత్రమేనని రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి నేతలు హోరెత్తారు.. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో పైసా అవినీతి నిరూపించకుండా చంద్రబాబుపై కక్షసాధింపులో భాగంగానే అరెస్టుచేశారన్నారు.. రెండేళ్లగా విచారణ సాగిస్తు కూడా ఇప్పటికీ రూపాయి చంద్రబాబుకు చేరిందనటానికి ఆధారాలే చూపలేకపోతున్నారన్నారు. ఇంతకన్నా దిక్కుమాలిన పాలన ఇంకెక్కడైనా ఉంటుందా అని నేతలు పేర్కొన్నారు.. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ 'బాబుతో నేను' కార్యక్రమాన్ని 27వ రోజు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు.. ఎవరెన్ని కుట్రలు చేసినా చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావటం తథ్యమని అన్నారు.. రెంటచింతల నియోజకవర్గ ఖుర్చరాయ సముద్రంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎంఎస్ రాజు ఆమరణ దీక్ష 2వ రోజు కొనసాగుతోంది... పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కాలవ శ్రీనివాసులు ఆమరణ నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలంలోని నాదు కొణాయపాలెంలో మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేపట్టారు.. గుడిమెట్ల గ్రామంలో ద్వారక వెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కొత్తపేట నియోజకవర్గంలో బండారు సత్యానందరావు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. కడప ఎన్టీఆర్ సర్కిల్ వద్ద వెన్నపూసశం ≫2

## ఖర్గేతో రఘువీరా, గిడుగు భేటీ 2లో

10-10Pg2exHMNWJQE:Layout 1 1/1/02 6:59 AM Page 1



# మార్చి, ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు

≫ మన్నారు. గ్రామ స్థాయిలోనే సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చామన్నారు.ప్రతి 50 ఇళ్ళకు ఒకరు ఉండేలా వలంటీర్ వ్యవస్థను తీసుకునివచ్చామన్నారు.మేనిఫేస్టోలో చెప్పిన విధంగా 99శాతం హామీలను నేరవేర్చామన్నారు. వైఎస్ జగన్ అంటే మాట నిలబెట్టుకుంటాడని నిరూపించుకున్నామన్నారు. వ్యవస్థలోగాని, పాలనలోగాని ఇన్ని మారు ్పలు తెచ్చిన పార్టీ లేదన్నారు.ఫ్రిబవరిలో వైఎస్సార్సీపీ మేనిఫెస్టోతో ప్రజల వద్దకు వెళదామన్నారు. మారి ్చలో ఎన్నికలకు సన్నద్ధమవుదామన్నారు.వైఎస్సార్సీపీ శ్రేణులంతా గ్రామ స్థాయి నుంచే మమేకమవ్వాలన్నారు.నేతలు,కార్యకర్తలు కలిసికట్టుగా అడుగులు వేయాలన్నారు,.రాబోయేది కురక్షేత్రం యుద్ధం,పేదవాడికి,పెత్తందార్లుకు మధ్య యుద్ధమన్నారు,పేదవాడి పార్టీ వైఎస్సా ర్సీపీ.రాబోయే రోజుల్లో జరిగేది క్లాస్‌వార్ అన్నారు.పేదవాడు ఒక వైపు,పెత్తందార్లు మరో వైపు పేదవాళ్ళు మొత్తం ఏకం కావాలన్నారు.అప్పుడే పెత్తందార్లను ఎదుర్కోగలమన్నారు.ఎన్నికల సంగ్రామంలో పొత్తు ప్రజలతోనే, మీ బిడ్డ పొత్తులపై ఆధారపడడు. దేవుడిని, ప్రజలనే నమ్ముకున్నానన్నారు. సంక్షేమ పథకాలను ఇంటింటికి అందించిన ప్రభుత్వం మనదన్నారు. రాష్ట్రంలోని 87శాతం కుటుంబాలకు సంక్షేమాన్ని అందించామన్నారు.ఎక్కడా లంచాలకు తావులేదన్నారు.వివక్షకు చోటులేదన్నారు.మనం అమలు చేసిన ప్రతీ కార్యక్రమం ఒక విప ్లవమన్నారు. ధైర్యంగా ప్రతి ఇంటికి వెళ్లి అడగడం ఒక చరిత్ర అన్నారు.ఎన్నికల తరువాత కుడా ఎప్పుడూ ఎమ్మెల్యేలు ప్రజల మధ్యలోనే ఉన్నారు,వైఎపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని మనం ప్రజలకు మరింత మంచి చేయడానికి తీసుకుని వస్తున్నామన్నారు.

నవంబర్ 1 నుంచి వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని చేపడతామన్నారు.ఈ కార్యక్రమం డిసెంబర్ 10 వరకు కొనసాగుతుంది. వై ఎపి నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని గ్రామస్థాయిలోకి తీసుకు వెళ్ళాలన్నారు,.మండల స్థాయి నేతలు సచివాలయాలను సందర్శించాలన్నారు, రాష్ర్ట ంలో జరిగిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు.2019లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న విషయాన్ని చెప్పాలన్నారు.రాష్ట్రానికి, ప్రతి ఇంటికి జరిగిన మంచిని తెలపాలన్నారు. టిడిపి,దత్తపుత్రుడి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. చంద్రబాబుపై నాకు రాజకీయ కక్షలేదు,ఆయన అరెస్ట్ సమయంలో లండన్‌లో ఉన్నానన్నారు, ఆయన బయట వున్నా,బయట ఉన్నా ఒక్కటే,మోసాలు,వెన్నుపోట్లు,విధ్వంసం చేయడం తప్ప అన్నారు. దత్తపుత్రుడు బిజెపితో ఉన్నానంటున్నాడు. మళ్లీ టిడిపితో పొత్తు ప్రకటించాడన్నారు.బహుశా అతని ఉద్దేశం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలితో సహా అంతా సగం టిడిపి వాళ్లే అని కాబోసునన్నారు.15ఏళ్ళు రాజకీయాల్లో ఉండి పవన్ చేసిందేమీటీ,చంద్రబాబును భుజాన మోయడం తప్పగ్రామాల్లో క్యాడర్ లేదన్నారు.మన ప్రభుత్వం చేసిన కార్యక్రమాలను ప్రజలకు వివరిద్దామన్నారు.అందుకోసం అక్టోబరు 25 నుంచి డిసెంబర్ 31 వరకు బస్సు యాత్ర,మూడు ప్రాంతాల్లో బస్సు యా త్ర ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా బస్సు యాత్ర ఉంటుంది.ఎమ్మెల్యేలు,సీనియర్ల ఆధ్వర్యంలో బస్సు యాత్ర జరుగుతుంది.ఈ బస్సు యాత్ర బృందంలో ఎస్సీ.ఎస్టీ,బీసీ,మైనార్టీ నేతలుంటారు.ప్రతీరోజు మూడు మీటింగ్‌లు జరుగుతాయి, ప్రభుత్వం చేసిన మంచి,సామాజిక న్యాయం,సాధికారత గురించి తెలియజేయాలన్నారు,.ఇది బస్సు యాత్ర మాత్రమే కాదన్నారు.

సామాజిక న్యాయయాత్ర అన్నారు. పేద వారికి జరిగిన మంచిని వివరించే యాత్రన్నారు. బస్సు యాత్రలో పార్టీ శ్రేణులు పాల్గొనాలన్నారు.రాష్ట్రంలో జరి గిన మంచి గురించి ప్రజలకు చెప్పాలన్నారు. టిడిపి, దత్తపుత్రుడి మోసాలను ప్రజలకు వివరించాలన్నారు,ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ముమ్మరం చేస్తామన్నారు.డిసెంబర్11 నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం జనవరి15 వరకు ఆడుదాం,ఆంధ్రా క్రీడా సంబురం జరుగుతుందన్నారు,గ్రామ స్థాయిలో నైపుణ్యం ఉన్న క్రీడాకారులను గుర్తిస్తామన్నారు.భారత్‌లో వైనాట్ ఎపి పరిస్థితి రావాలన్నారు, విజేతలు రాష్ట్రస్థాయి టోర్నమెఎంట్‌లో పాల్గొంటారు. జనవరి1వ తేది నుంచి పెన్షన్ పెంపు కార్యక్రమం ఉంటుంది,ఇచ్చిన మాట ప్రకారం రూ.3000 పెన్షన్ పెంపు అందిస్తామన్నారు.

అవ్వాతాతలు, వితంతువులకు రూ.మూడు వేల పెన్షన్‌ను వచ్చే జనవరి నుంచి ఇచ్చిన మాట ప్రకారం ఇస్తామన్నారు.వైఎస్సా ర్సీపీ అధికారంలోకి రాక ముందు 39లక్షల మందికి పెన్షన్లు ఉండేవన్నారు.మేము అధికారంలోకి వచ్చాక 66 లక్షల మందికి పెన్షన్లు ఇచ్చామన్నారు. నెలకు రూ.2వేల కోట్లు భారం చిరునవ్వుతో భరిస్తున్నామన్నారు.జనవరి10 నుంచి జనవరి20వరకు వైఎస్సా ర్ చేయూత అందిస్తామన్నారు.


రూ.19వేల కోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు.జనవరి10 నుంచి జనవరి 20 వరకు వైఎస్సా ఆర్ చేయూతను అందిస్తామన్నారు.రూ.19వేల కోట్లు చేయూత ద్వారా అందిస్తున్నామన్నారు.జనవరి 20 నుంచి 30వరకు వైఎస్సా ర్ ఆసరా ఇస్తామన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా ఆసరా ఇచ్చామన్నారు. పొదుపు సంఘాలకు మొత్తంగా రూ.31వేల కోట్లు అందిస్తున్నామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వై ఎపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని పార్టీ నుంచి చేపడుతున్నామన్నారు. వచ్చే రెండు కార్యక్రమాలు చేపడతా మన్నారు.గతంలో చేసిన జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల చాలా పాజిటీవ్ వచ్చిందన్నారు.దాదాపు 98 లక్ష సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు.అర్హులైనవారికి అవసరమైన దృవ పత్రాలను జారీ చేసామన్నారు.ఇప్పుడు ఆరోగ్య సురక్షను చేపట్టామన్నారు. ఆరోగ్యపరంగా ప్రతి ఇంటిని జల్లెడపడతామన్నారు.1.60కోట్లు కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందన్నారు.ఇప్పటికే ఈ కార్యక్రమం కింద 15వేలకుపైగా ఆరోగ్యశిబిరాలను నిర్వహించే కార్యక్రమం రోజువారిగా జరుగుతుందన్నారు.

నవంబరు10 నాటికి ఈ కార్యక్రమం ముగిస్తే ఆ వెంటనే ఇంకో కార్యక్రమం మొదలవుతుందన్నారు.హెల్త్ క్యాంపుల్లో ఉచితంగా మందులు, పరీక్షలు చేస్తామన్నారు. గుర్తించిన వారికి చేయూతనిచ్చి వారికి మెరుగైన చికిత్సలు అందిస్తామన్నారు.నయం అయ్యేంత వరకు విలేజీ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో వారికి చేయూతనిస్తామన్నారు.ఇందులో ప్రజాప్రతినిధులను, పార్టీ శ్రేణులను మమేకం చేస్తామన్నారు,మొత్తం 5 దశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు.మొదటి దశలో వాలొంటీర్లు.గృహ సారధులు ప్రతి ఇంటికీ వెళ్లి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారు.రెండో దశలో ఏఎన్‌ఎంలు, సీహెచ్‌దవోలు,ఆశా వర్కర్లు ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు చేయడానికి వెళ్తారు. ఆరోగ్యశ్రీపైన అవగాహన కల్పిస్తారన్నారు.

మూడో దశలో వాలంటీర్లు.గృహ సారధులు, ప్రజా ప్రతినిధులు క్యాంపు ఏర్పాటు,తేదీ. వివరాలు తెలియచేస్తారన్నారు.నాలుగో దశలో క్యాంపులను ఏర్పాటు చేసామన్నారు,వీటికి మంచి స్పందన వచ్చిందన్నారు.ఐదో దశలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి నయం అయ్యేంత వరకు చేయూత నిస్తారని వివరించారు. ఏఎన్‌ఎం/సిహెచ్‌ఓల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న నేపథ్యంలో అవసరమైన శిక్షణను, ప్రచార సామాగ్రిని టెస్టింగ్ కిట్లను, జౌషధాలను,అవసరమైన ఇతర సామాగ్రిని ముందుగానే వారికి అందజేయాలని సూచించారు.ఫిబ్రవరిలో ఎన్నికల ప్రణాళిక వస్తుందన్నారు.బహుశా మార్చి, ఏప్రిల్ నెలల్లో రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతా యన్నారు.మనం ఘన విజయం సాధిస్తామన్నారు.

## ఖర్గేతో రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు భేటీ

**విజయవాడ,అక్టోబరు 9, ప్రభాత'వార్త' ప్రతినిధి :** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేతో సిడబ్లుసి సభ్యులు ఎన్ రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు సోమవారం ఢిల్లీలో భేటీ అయ్యారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమా వేశం అనంతరం జరిగిన మర్యాదపూర్వక భేటీలో ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన పలు విషయాలు చర్చకువచ్చాయి. పార్టీ సంస్థాగత అంశాలతో పాటు రాబోయే ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, పార్టీబలోపేతం పైన నేతల మధ్య చర్చ జరిగింది.



ఖర్గేకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి

## పోలింగ్

≫ మొత్తం ఓటర్లు 2 కోట్ల 30 లక్షల మంది ఉన్నారు. మిజోరంలో అక్టోబర్ 13న నోటిఫి కేషన్ విడుదల కానుంది. మొత్తం ఓటర్లు 8 లక్షల 52వేల మంది ఉన్నారు. ఎన్నికలు జరగనున్న ఐదు రాష్ట్రాలలో నాలుగు రాష్ట్రాల ప్రభుత్వాలకు వచ్చే ఏడాది జనవరిలో గడువు ముగియనుంది. మిజోరం ప్రభుత్వానికి డిసెం బర్ 17 వరకు గడువు ఉంది. ఈ నేపథ్యంలో ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలకు ఒకేసారి షెడ్యూల్ విడుదల చేసింది.

**నాలుగు రాష్ట్రాలలో..**

మధ్యప్రదేశ్ - నవంబర్ 17
రాజస్థాన్ - నవంబర్ 23
మవిజోరం - నవంబర్ 7
చత్తీస్‌గఢ్ - నవంబర్ 7, 17

## తిరుమలలో తెలంగాణ సిఎం కెసిఆర్ సతీమణి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, అక్టోబర్9:** బిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సతీమణి కల్వకుంట్ల శోభ తిరుపతికి వెళ్లారు. హైదరాబాద్ నుంచి తిరుపతి రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న అనంతరం ఆమె తిరుమలకు వెళ్లారు. ఈ సందర్భంగా టిటిడి అధికారి రామకృష్ణ పుష్పగుచ్ఛం ఇచ్చి ఆమెకు స్వాగతం పలికి బస ఏర్పాట్లు చేశారు. తిరుమలలో సోమవారం రాత్రికి అక్కడే ఉండి మంగళవారం ఉదయం స్వామి వారిని ఆమె దర్శించుకోనున్నారు.

## ప్రజాస్వామ్యానికే ప్రమాదకరం

≫ కమిటీ కన్వీనర్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఒంటిమిట్ట రామాలయం వరకు పాదయాత్ర చేశారు.. కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు ఆర్‌శ్రీనివాసులు రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి హరిప్రసాద్ పాల్గొన్నారు.. చీరాలలో యాదవ సామాజిక వర్గం నాయకులు మెడలకు ఉరితాళ్లు బిగించుకుని వినూత్నంగా నిరసన తెలిపారు.. నెల్లూరులో కోటంరెడ్డిశ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో మేము సైతం.. దీక్ష చేపట్టారు.. గేదె మెడలో పోస్టర్‌వేసి పాలిచ్చే గేదెల్లారా.. మీరన్నా పరిపాలించటం నేర్పండి.. ఈమూర్ఖపు దున్నపోతు జగన్‌రెడ్డికి అంటూ వాల్‌పోస్టర్లు వేశారు. బత్తలపల్లిలో శివాలయం నుంచి పోట్లమరి గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయం వరకు తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐటిడిపినేతలు పాదయాత్రగా వెళ్లారురు. కళ్యాణదుర్గం నియోజకవర్గం బ్రహ్మసముద్రం మండలం గుడిపల్లిలో మాజీ ఎమ్మెల్యే హనుమంతరావు చౌదరి ఆధ్వర్యంలో చిత్రలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలునిర్వహించారు.. అనంతరం చేతులకు సంకెళ్లు వేసుకుని వినూత్ననిరసన తెలిపారు. పెనుగొండ నియోజకవర్గం పెద్ద చెరువు కట్ట (గేట్) శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం గేట్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం నుంచి పెనుగొండ పట్టణ కేంద్రంలో కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం వదరకు 7కి.మీ మేర పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జి బికె పార్ధసారధి, మడకశిర నియోజకవర్గ ఇన్‌చార్జి గుండుమల తిప్పేస్వామి పాదయాత్ర చేపట్టి సంఘీభావంతెలిపారు.. ఒంగోలు నియోజకవర్గంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.. సిపిఐ రాష్ట్ర కమిటీ కార్యదర్శి రామకృష్ణ సంఘీభావం తెలిపారు.. యలమంచిలి నియోజకవర్గం వాడపల్లిలో వినూత్న రీతిలో అవలో పడవలపై జెండాలు,ప్లకార్డులతో చెవిలో పువ్వులతోనిరసన తెలిపారు. మాజీఎంపి పప్పల చలపతిరావు, పార్లమెంట్‌పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీశ్వరరావు. యలమంచిలి నియోజకవర్గం ఇన్‌చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఈ నిరసన కార్యక్రమాల్లో పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనంద్‌బాబు, బొండా ఉమామహేశ్వరరావు, రెడ్డప్పగారి శ్రీనివాసులరెడ్డి, వంగలపూడి అఅనిత, కాల్వ శ్రీనివాసులు,పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్, జ్యోతుల నవీన్, గన్నీ వీరాంజనేయులు, కొనకళ్ల సత్యనారాయణ, నెట్టెం రఘురామ్, తెనాలి శ్రావణ్‌కుమార్, ఏలూరి సాంబశివరావు, పల్లా శ్రీనివాసరావు, మల్లెల రాజశేఖర్‌గౌడ్, బికె పార్ధసారధి, ఎమ్మెల్యేలు బెందాళం అశోక్, వెలగపూడి రామకృష్ణబాబు, పిజివిఆర్ నాయుడు (గణబాబు), నిమ్మకాయల చినరాజప్ప,వేగుళ్ల జోగేశ్వరరావు, గోరంట్ల బుచ్చియ్యచౌదరి,నిమ్మలరామానాయుడు, మంతెన రామరాజు, గద్దె రామ్మోహనరావు, అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటిరవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వాఇ, పయ్యావుల కేశవ్, మాజీ మంత్రులు దేవినేని ఉమా, ప్రత్తిపాటి పుల్లారావు, కిడారి శ్రావణ్‌కుమార్, కిమిడి కళావెంకట్రావు, గొల్లపల్లి సూర్యారావు, పితాని సత్యనారాయణ, కొల్లు రవీంద్ర, కన్నా లక్ష్మీనారాయణ, భూమా అఖిలప్రియ, పరిటాల సునీత, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జిలు, రాష్ట్ర, మండల నాయకులు, పార్టీశ్రేణులు పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:09/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 348714
2nd Prize Rs.7000/- 69878
3rd Prize Rs.3500/-
07226 07561 10950 13966 23007
26559 30261 47030 49780 68887
4th Prize Rs.200/-
0825 1585 2433 2710 4022 5466 6088
6970 7981 9037
5th Prize Rs.100/-
0247 0629 2271 2573 4322 4572 6544
7268 8329 9449
6th Prize Rs.50/-
0008 1235 2306 4105 6006 7504 8934
0018 1362 2521 4181 6190 7632 9026
0034 1402 2529 4243 6604 7725 9416
0108 1476 2769 4415 6665 7882 9470
0270 1500 2771 4511 6700 8101 9544
0352 1525 2787 4519 6753 8133 9670
0359 1698 2795 4601 6779 8157 9716
0523 1791 2986 4716 6876 8163 9787
0623 1866 3167 4990 7112 8375 9796
0738 1961 3175 5041 7128 8540 9880
0785 2004 3246 5043 7237 8602
0812 2032 3570 5086 7321 8715
0826 2042 3652 5187 7359 8717
1080 2045 3851 5421 7375 8721
1191 2289 3862 5847 7398 8874

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 485206
2nd Prize Rs.7000/- 87500
3rd Prize Rs.3500/-
18249 29333 34056 36349 44214
51184 52999 79429 88766 97904
4th Prize Rs.200/-
0286 0402 1145 1312 2005 4720 5057
5856 7181 7735
5th Prize Rs.100/-
0641 3026 3442 3454 3460 3760 7514
7762 8817 9757
6th Prize Rs.50/-
0108 1754 3356 4652 6500 7487 8857
0309 1891 3375 4813 6584 7572 8988
0353 2212 3401 4843 6635 7740 9027
0557 2246 3446 4871 6704 7819 9479
0805 2278 3500 4888 6937 7865 9560
1051 2344 3531 4930 6970 7876 9573
1092 2744 3688 5008 7080 8198 9603
1094 2805 3748 5045 7127 8243 9858
1126 2889 3799 5185 7229 8326 9881
1134 3082 3837 5405 7308 8392 9895
1187 3133 3874 5658 7394 8406
1457 3180 3959 5853 7409 8471
1503 3200 3966 6242 7412 8476
1557 3267 4110 6260 7450 8601
1598 3319 4169 6493 7485 8706

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:09/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 132150
2nd Prize Rs.7000/- 79758
3rd Prize Rs.3500/-
03310 09734 19885 20048 21747
33086 41763 74406 87449 95209
4th Prize Rs.200/-
2996 3569 4141 5976 6640 8250 8654
8963 9880 9994
5th Prize Rs.100/-
0376 0460 4205 4611 4800 6139 6223
6321 8339 9630
6th Prize Rs.50/-
0012 1272 2761 4427 6271 7866 9268
0018 1287 2773 4442 6365 7923 9365
0020 1299 3154 4617 6418 7936 9443
0082 1311 3396 4645 6505 8177 9457
0247 1421 3537 4648 6584 8321 9508
0336 1641 3656 4676 6637 8334 9641
0431 1776 3716 4945 6964 8521 9705
0458 1889 3865 5456 6996 8669 9813
0485 1897 4015 5486 7026 8718 9926
0487 2003 4029 5508 7239 8799 9954
0664 2077 4128 5580 7450 8860
0680 2100 4156 5585 7513 8895
1074 2301 4193 6030 7559 8927
1092 2658 4218 6179 7603 9049
1257 2662 4332 6209 7682 9194

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 966372
2nd Prize Rs.7000/- 77053
3rd Prize Rs.3500/-
06145 16848 24974 29255 31814
38191 72282 75540 76309 97082
4th Prize Rs.200/-
0913 1007 1872 3729 5285 5368 6104
7865 8450 9512
5th Prize Rs.100/-
0403 1432 1823 3800 7376 8381 8781
9621 9689 9979
6th Prize Rs.50/-
0035 1939 3286 4480 6166 7670 9095
0110 1986 3464 4668 6263 7682 9163
0182 1998 3524 4710 6295 7778 9327
0246 2105 3701 4759 6493 7784 9335
0549 2144 3703 4795 6548 8031 9411
0661 2145 3799 5043 6626 8036 9417
0766 2313 3867 5248 6672 8284 9509
0840 2393 3968 5533 6968 8517 9568
0898 2407 4019 5739 7001 8528 9725
1403 2540 4166 5761 7049 8678 9974
1444 2603 4214 5787 7129 8693
1574 2642 4264 5805 7403 8793
1628 2703 4333 5882 7405 8915
1630 3009 4374 5975 7544 8941
1668 3128 4451 5979 7623 9046

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:09/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 759438
2nd Prize Rs.7000/- 08527
3rd Prize Rs.3500/-
10917 12929 13906 21709 32627
60930 62760 70087 76446 86605
4th Prize Rs.200/-
0164 0266 0497 1230 2993 4039 6294
6563 7518 9777
5th Prize Rs.100/-
0036 0426 1932 4008 4354 4394 7073
7377 7701 7722
6th Prize Rs.50/-
0028 1767 3346 4722 6263 7058 8932
0375 1811 3392 4840 6310 7539 9051
0399 1901 3403 4845 6354 7564 9199
0408 2078 3642 4923 6407 7712 9229
0457 2379 3678 4996 6415 7763 9259
0652 2505 3832 5055 6553 7890 9620
0721 2583 3873 5187 6565 7984 9815
0767 2594 3932 5236 6580 8015 9817
0819 2642 3961 5301 6682 8272 9835
0908 2667 4207 5311 6694 8519 9982
1096 2753 4363 5328 6834 8536
1380 2905 4367 5547 6904 8548
1514 2952 4399 5826 6922 8561
1537 2978 4411 5995 6971 8597
1712 2989 4611 6110 7029 8912

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 479797
2nd Prize Rs.7000/- 76991
3rd Prize Rs.3500/-
06620 08769 22980 40237 40397
55704 60587 61165 74565 75764
4th Prize Rs.200/-
2802 3447 3531 4109 5099 6286 6462
6494 6579 7625
5th Prize Rs.100/-
0014 0110 0677 2076 2216 2689 6311
7843 8209 8695
6th Prize Rs.50/-
0045 1365 2862 4810 6191 7598 8902
0173 1398 3198 4838 6386 7635 8922
0318 1454 3262 4920 6449 7716 9025
0356 1510 3305 4971 6468 7718 9182
0400 1565 3348 5182 6563 7732 9583
0463 1667 3529 5258 6676 7752 9590
0606 1932 3664 5326 6804 7857 9718
0692 2093 4058 5511 7063 7862 9854
0837 2372 4340 5559 7118 7993 9884
0854 2438 4454 5631 7159 8042 9984
0905 2468 4599 5659 7162 8190
1013 2611 4635 5830 7197 8251
1055 2658 4655 5838 7329 8313
1104 2745 4657 5943 7399 8757
1305 2842 4700 6001 7487 8814

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:09/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 963204
2nd Prize Rs.7000/- 52599
3rd Prize Rs.3500/-
23870 29633 37199 38428 53848
53896 89613 91313 96104 99303
4th Prize Rs.200/-
0133 0844 1798 2866 3837 5912 5919
9346 9550 9685
5th Prize Rs.100/-
1512 1772 2099 3764 4652 4894 5733
7088 9345 9839
6th Prize Rs.50/-
0034 1675 2807 4297 5915 7493 8570
0130 1734 2896 4342 5927 7507 8617
0279 2003 2905 4354 6050 7593 8729
0294 2024 3202 4370 6273 7699 8793
0383 2049 3291 4637 6277 7856 8870
0578 2094 3427 4742 6429 7919 9319
0911 2257 3432 4829 6609 8023 9433
1008 2318 3461 5011 6616 8035 9646
1088 2362 3823 5177 6633 8172 9736
1206 2521 3835 5279 6729 8175 9845
1230 2610 3839 5589 6841 8328
1305 2659 3841 5666 6955 8386
1370 2686 4105 5710 7136 8390
1552 2722 4194 5746 7156 8406
1611 2776 4229 5749 7301 8521

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 187736
2nd Prize Rs.7000/- 67989
3rd Prize Rs.3500/-
02752 03386 21524 31679 36773
39191 56986 72353 75311 82936
4th Prize Rs.200/-
0686 1337 2175 2944 4880 6219 8416
8811 9312 9586
5th Prize Rs.100/-
1864 3537 4892 4987 6085 6319 6403
6665 6839 7669
6th Prize Rs.50/-
0153 1564 3175 4355 5925 7376 8714
0320 1721 3242 4391 5967 7384 8837
0381 1729 3293 4463 6448 7415 8892
0485 1851 3321 4588 6547 7464 9160
0488 1856 3352 4600 6674 7493 9201
0602 1888 3544 4941 6747 7533 9421
0930 1905 3615 5135 6857 7778 9536
0959 2216 3654 5323 6927 7837 9656
0971 2516 3684 5354 6959 7864 9918
0988 2585 3731 5542 7005 7930 9955
1110 2702 3751 5561 7040 7936
1215 2834 3794 5700 7124 8173
1266 2949 3795 5764 7276 8259
1277 3145 3803 5814 7280 8309
1366 3163 3863 5842 7355 8706

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:09/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 638544
2nd Prize Rs.7000/- 35300
3rd Prize Rs.3500/-
01237 04563 12483 19126 22977
67593 74021 82588 90991 93670
4th Prize Rs.200/-
0443 1575 1783 3263 4358 7202 7970
8956 9457 9521
5th Prize Rs.100/-
2471 2857 4444 5134 5154 5590 5981
6877 7101 8833
6th Prize Rs.50/-
0053 2360 3139 4476 6212 7495 8959
0144 2382 3210 4557 6230 7510 8973
0167 2562 3226 4819 6243 7560 9159
0188 2631 3517 4834 6265 7568 9264
0402 2642 3555 5114 6330 7586 9281
0587 2644 3724 5395 6611 7598 9398
0772 2727 3734 5442 6663 7671 9435
0907 2767 3884 5521 6688 7872 9584
0959 2841 3937 5603 6715 7974 9836
1560 2842 3948 5682 6716 8280 9924
1860 2921 4027 5721 6931 8287
2036 2988 4066 5835 6935 8372
2273 3009 4248 5859 7216 8678
2301 3047 4376 5880 7300 8820
2345 3091 4449 6069 7355 8936

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 347105
2nd Prize Rs.7000/- 75901
3rd Prize Rs.3500/-
16839 31278 34648 35778 37213
37583 58406 62903 79942 97910
4th Prize Rs.200/-
0584 1145 1206 1583 1902 3296 4884
5756 8921 9821
5th Prize Rs.100/-
0825 2219 2652 4781 5819 6565 7048
7336 9096 9749
6th Prize Rs.50/-
0029 1623 3670 5731 7277 8498 9285
0078 1678 3744 5736 7346 8573 9302
0120 1965 3897 5755 7547 8627 9357
0177 2233 4147 5783 7588 8670 9360
0192 2530 4155 5925 7889 8696 9486
0199 2606 4182 6002 7891 8736 9642
0342 2675 4356 6191 7896 8763 9713
0357 2812 4517 6416 8031 8810 9720
0528 2908 5331 6633 8189 8837 9777
0632 2963 5369 6958 8259 8874 9826
0648 3249 5373 7038 8268 9055
0743 3550 5380 7043 8390 9064
1238 3630 5514 7079 8410 9111
1317 3633 5519 7161 8447 9187
1529 3668 5665 7250 8470 9227

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:09/10/23

DAY - SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 436792
2nd Prize Rs.7000/- 25517
3rd Prize Rs.3500/-
14587 36248 47266 47409 58387
58578 58744 82882 93334 93560
4th Prize Rs.200/-
0169 1020 2029 3391 5355 5424 5924
6390 7569 9342
5th Prize Rs.100/-
0154 0711 0725 1988 2143 6366 8339
9258 9514 9823
6th Prize Rs.50/-
0211 0966 3201 4444 5312 7020 8614
0249 1502 3208 4458 5506 7074 8665
0287 1503 3260 4463 5616 7075 8832
0488 1586 3351 4502 5737 7308 8963
0646 1703 3400 4562 5996 7406 8974
0662 1755 3504 4623 6020 7542 8999
0718 1813 3551 4625 6085 7580 9408
0741 2137 3599 4656 6207 7638 9635
0806 2209 3640 4731 6377 7747 9653
0843 2323 3878 4749 6403 7750 9939
0908 2374 4002 4757 6494 7890
0917 2408 4045 4834 6531 8211
0940 2499 4123 5143 6590 8243
0953 2759 4391 5202 6690 8320
0965 2979 4396 5310 6874 8356

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 135985
2nd Prize Rs.7000/- 92525
3rd Prize Rs.3500/-
13269 13477 24641 35532 46254
46773 57585 68389 79253 81475
4th Prize Rs.200/-
1200 2274 2602 4781 5322 6698 6729
7581 9629 9703
5th Prize Rs.100/-
3940 4904 5347 5374 7133 7948 8457
8672 8762 9638
6th Prize Rs.50/-
0033 1516 3178 5072 6456 8234 9071
0109 1623 3179 5129 6538 8280 9136
0183 1651 3180 5147 6581 8306 9227
0465 1707 3209 5176 6747 8358 9287
0501 1709 3257 5301 6784 8414 9383
0595 1723 3313 5448 6859 8426 9407
0645 1756 3415 5752 6897 8428 9510
0780 2122 3666 5822 6983 8557 9590
0830 2403 4058 5864 7481 8635 9761
0881 2417 4113 5957 7564 8708 9886
0946 2436 4530 5986 7711 8756
1225 2445 4669 6051 7797 8819
1277 2826 4751 6065 7807 8841
1404 2880 4955 6098 8046 8860
1499 3156 5043 6442 8137 8921




సోమవారం న్యూఢిల్లీలో 'అగ్రి-ఫుడ్ సిస్టమ్'పై సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము

## చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై 'సుప్రీం' విచారణ నేటికి వాయిదా

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంలో సీఐడీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని ఏపీ శాసనసభలో విపక్షనేత నారా చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌పై సోమవారం జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ బేలా ఎం.త్రివేదిలతో కూడిన ధర్మాసనం విచారించింది. కేసు తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది.నేటి విచారణలో చంద్రబాబు తరపున సీనియర్ న్యాయవాదులు హరీష్ సాల్వే,అభిషేక్ మను సింఘ్వీ, సిద్దార్ధ లూథ్రా సుదీర్ఘవాదనలు వినిపించారు.17-ఏ ప్రకారం చంద్రబాబును గవర్నర్ అనుమతిలేకుండా అరెస్ట్ చేయకూడదని వాదించారు ఈ కేసులో మంగళ వారం ఉదయం వాదనలు వినిపించేందుకు అనుమతిని ఇవ్వాలని ఏపీ ప్రభుత్వం తరపున ముకుల్ రోహత్గీ కోరారు..దీంతో రోహత్గీ అభ్యర్ధనకు సుప్రీం కోర్టు అనుమతినిచ్చింది..ఇందుకు చంద్రబాబు న్యాయవాదులు అభ్యంతరం చెప్పగా కేసులో ఒక వైపు వాదనలతో ఏలా ఏకీభవిస్తామని ధర్మాసనం వ్యాఖ్యానించింది. విచారణ నేడు కొనసాగాలని ధర్మాసనాన్ని అభ్యర్ధించారు,దాంతో ధర్మాసనం రెండో వైపు వాదనలు వినాలిగా,ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సమయాన్ని పరిగణనలోకి తీసుకుంటే 17-ఏ వర్తించదనే వాదనను పరిశీలించాలిగా?,మీరు ఎందుకు 17-ఏ వివరించారు,ఇందులో ముఖ్య ఉద్దేశం చూడాలి కదా అని అభిప్రాయపడింది.చట్టం అనేది అవినీతి నిరోధానికి ఉండాలే తప్ప,అవినీతిని కాపాడేందుకు కాదు కదా? అవినీతి నిరోధించడంలో నష్టం జరుగకూడదనే బాధ్యతను మనం గుర్తించాలి కదా అని వ్యాఖ్యానించింది.ఈ రోజు ధర్మాసనం ఎదుట దాదాపు మూడుగంటల పాటు వాదప్రతివాదనలను నిందితుని పక్ష న్యాయవాదులు, సిఐడి పక్ష న్యాయవాదులు విన్పించారు. నేటికి కోర్టు వ్యవధి ముగుస్తుండటంతోను, సిఐడీ తరపు న్యాయవాదుల అభ్యర్దన మేరకు విచారణను రేపటికి వాయిదా వేసింది.

## 3 కేసుల్లో పిటిషన్లు కొట్టివేత

≫ వెల్లడిస్తామని స్పష్టం చేసారు..స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నేరాభియోగాలను ఎదుర్కొంటున్న ఎపి అసెంబ్లీ విపక్షనేత చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.ఇప్పటికి ఏసీబీ కోర్టు ఆయన రిమాండ్ వ్యవధిని మూడు పర్యాయాలు పెంచింది.ఈ క్రమంలో చంద్రబాబుకు ఈ కేసులో ఎటువంటి నేరం చేయలేదని,ఆయనకు బెయిల్ ఇవ్వాలని ఆయన తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసి వాదనలువ విన్పిస్తూ వచా ్చరు. ఆయనను ఏసీబీ కోర్టు ఇప్పటికే రెండు రోజులపాటు సిఐడి కస్టడీకి ఇచ్చింది.ఈ కస్టడీ సమయంలో చం ద్రబాబు సహకరించలేదని,ఆయనను మరో అయిదురోజులు కస్టడీకి అనుమతించాలని సిఐడి ఎసిబి కోర్టులో పిటిషన్ వేసింది.వీటితో పాటు చం ద్రబాబుపై మరో రెండు కేసుల్లో సిఐడిఎసిబి కోర్టులో పీటీ వారెంటు దాఖలు చేసింది.ఈ క్రమంలో శుక్రవారం ఎసిబి కోర్టు చంద్రబాబు తరపున సుప్రీం కోర్టు న్యాయవాది ప్రమోద్‌కుమార్ దూబె, సిఐడి తరపున ఎఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు విన్పించారు.వారు తమపరిధిలో వివిధంశాలను ఉటంకిస్తూ కోర్టులో వాడి,వేడి వాదనలు విన్పించారు..ఈ క్రమంలో ఇరువురి వాదనలను ఏసీబీ కోర్టు న్యాయమూర్తి విని,నమోదు చేసుకున్నారు.నేడు తీర్పును వెల్లడిస్తూ .బెయిల్, సిఐడి కస్టడీ పిటిషనులను డిస్మిస్ చేసారు.

## వారం - వర్జ్యం

తేది : 10-10-2023, మంగళవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
ఏకాదశి మ.3.08, ఆశ్లేష ఉ.9.02,
వ.రా.7.14-9.02
దు.ఉ.8.21-9.09
2) రా.10.41-11.30
శుభసమయం - లేదు, హస్త కార్తె
రాహుకాలం - మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** సంస్థను విస్తృత పరచడానికి మీరు తీసుకునే చర్యలు లాభిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయాన్ని సాధిస్తారు.

**వృషభం :** వివాదాలలోకి మిమ్మల్ని లాగబడే యత్నాలు సాగుతాయి. ఆశించిన ఋణాలు మంజూరవుతాయి.

**మిథునం :** వృత్తి వ్యాపారాలలో నిష్పర్షగా వ్యవహరిస్తారు. టెండర్స్, ఎగుమతి ఆర్డర్లు అనుకూలిస్తాయి.

**కర్కాటకం :** అంతరంగిక చర్చలు జరిగేచోట కొత్త వారికి ప్రవేశం కల్పించకండి.

**సింహం :** వ్యాపారస్తులు మెలకువతో వ్యవహరించడం మంచిది. ఆర్థిక విషయాలలో జాగ్రత్తలు అవసరం.

**కన్య :** ఆశ్చర్యకరమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి.వ్యాపారస్తులకు లాభాలు కలిసి వస్తాయి.

**తుల :** సంతాన విషయం పట్ల అధిక శ్రద్ధను కనబరుస్తారు. దైవ సందర్శనం చేసుకుంటారు.

**వృశ్చికం :** జాయింట్ ఖాతాలను ప్రారంభిస్తారు. జీవితభాగస్వామి సహకారాలను అందుకుంటారు.

**ధనుస్సు :** మీ అంచనాలు చాలా వరకు నిజమవుతాయి. మీ మంచితనమే మీకు శ్రీరామ రక్ష.

**మకరం :** పెట్టుబడులు వాయిదా వేయడం మంచిది. మంచిరోజులు వచ్చినట్లుగా తోస్తుంది.

**కుంభం :** మీరు చెప్పిన పనికి ఎదుటి వారి నుండి ప్రతిస్పందన బాగుంటుంది.

**మీనం :** పొదుపు పాటిస్తారు. సాంకేతిక విద్యను ఆధారంగా చేసే ఉద్యోగయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అలిపిరిలో అనునిత్యం శ్రీనివాస హోమం



సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం దృశ్యం

## శ్రీనివాసా సొసైటీ కింద మెరుగైన సేవలు

### టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో ముఖ్య నిర్ణయాలు

**తిరుమల, అక్టోబరు9, ప్రభాతవార్త ప్రతినిధి:** టిటిడి ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన సోమవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశంలో నిర్వహించారు. తిరుపతిలోని అలిపిరి వద్ద గల సప్త గోప్రదక్షిణ మందిరంలో అనునిత్యం శ్రీ శ్రీనివాస దివ్యానుగ్రహ విశేష హోమం నిర్వహించాలని నిర్ణయించుకున్నారు. టిటిడి కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల కింద విధులు నిర్వహిస్తున్న దాదాపు 5 వేల మంది ఆరోగ్యశాఖలోని కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులు, ఎఫ్‌ఎంఎస్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాన్ని రూ. 12 వేల నుండి రూ. 17 వేలకు పైగా పెంచేందుకు ఆమోదం, మున్సిపాలిటీల్లో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో సమానంగా ఈ వేతనం పెంపు ఉటుందన్నారు. లక్ష్మీ శ్రీనివాసా మ్యాన్ పవర్ కార్పొరేషన్ ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులకు ఇంత వరకు వారి వేతనాలలో ప్రతి సంవత్సరం ఎటువంటి పెరుగుదల ఇవ్వటం జరగలేదు. దాని పర్యవసానంగా ఈ ఉద్యోగస్తుల వేతనాలు గత కొన్ని సంవత్సరాలుగా ఒకే రకంగా ఉన్నాయి.

ఉద్యోగస్తులను ప్రోత్సహించడంలో భాగంగా వారి వేతనాలలో ఇక నుంచి ప్రతి సంవత్సరం 3 శాతం వేతనం పెంచేందుకు ఆమోదం. తద్వారా దాదాపు 6600 మంది ఉద్యోగస్తులకు లబ్ధి చేకూరుతుంది. దూర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికులు తమ బస్సులు, ఇతర వాహనాలను అలిపిరిలో పార్క్ చేసి తిరుమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అలిపిరిలో పార్క్ చేసి తిరుమలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అలిపిరిలో ప్రస్తుతం 130 వాహనాలను పార్క్ చేసేందుకు 2.47 ఎకరాలు మాత్రమే అందుబాటులో ఉంది. రోజురోజుకు పెరుగుతున్న యాత్రికల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 156 బస్సులు, 683 కార్లు, జీపులు, 1325 ద్విచక్రవాహనాలు పార్కింగ్ చేసుకునే విధంగా 7 అదనపు టాయ్‌లెట్లు, యాత్రికులు వంట చేసుకునేందుకు అనువుగా మూడు షెడ్లు నిర్మాణానికి మరో 11.34 ఎకరాలు అభివృద్ధి చేసి, ఇక్కడ బిటి రోడ్లు, భూదేవి కాంప్లెక్సు వద్ద దర్శన టికెట్లు పొందే భక్తులకు క్యూలెన్లు, లైటింగ్ తదితర వసతులు కల్పించేందుకు రూ. 21.60 కోట్లతో పరిపాలన అనుమతికి ఆమోదం.

ఈ సమావేశంలో టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి, దేవాదాయ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాలవలవన్, కమిషనర్ సత్యనారాయణ, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, బోర్డు సభ్యులు పల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కొల్లు రవీంద్ర

# న్యాయ వ్యవస్థల మీద అనుమానాలు కలిగేలా తీర్పులు : మాజీ మంత్రి కొల్లు

**అనంతపురం, అక్టోబరు 9 ప్రభాతవార్త బ్యూరో:** న్యాయ వ్యవస్థల మీద అనుమానాలు కలిగేలా నేడు తీర్పులు వస్తున్నాయని, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర అభిప్రాయపడ్డారు. సోమవారం రాం నగర్‌లో కొనసాగుతున్న రిలే నిరాహ్వార దీక్ష శిభిరాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయస్థానంలో కొన్ని తీర్పులు అనుమానాలు కలిగించే విధంగా ఉన్నాయని, 43వేల కోట్లు దోచుకుని, 38 కేసులలో ముద్దాయిగా, 10 సంవతసత్రాలు బెయిల్ మీద ఉన్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిపై ఎటువంటి చర్యలు తీసుకోలేక పోతున్నారని, ఎటువంటి తప్పు చేయని కేవలం ఆరోపణలతో చంద్రబాబును ఇప్పటికీ నెల రోజులుపాటు జైల్లో ఉంచారన్నారు. ముఖ్యమంత్రి అన్ని వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అందరిపై చర్యలుంటాయని, ఏఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు అక్రమ కష్టడీని తెలుగు వారంతా అవమానంగా భావిస్తున్నారని, 44 సంవత్సరాల సుదీర్ఘ రాజకీయచరిత్ర 14సంవత్సరాలు ముఖ్యమంత్రిగా, 30లక్షలకోట్ల బడ్జెట్‌ప్రవేశ పెట్టిన ఘనత చంద్రబాబుదన్నారు. పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు మెరుగైన స్కిల్ పెంపొందించాలనే లక్ష్యంతో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఏర్పాటుచేశారని, లక్షలాదిమంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చారని వేలాది మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధజంచారన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అనేది లేకపోతే బెంగుళూరు, హైదరాబాద్‌లోనూ శిక్షణ తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా ఏర్పాటు చేసిన సెంటర్లలో రోబోటిక్, కార్ల డిజైన్, ఆర్టిఫ‌జషియల్ ఇంటెలిజెన్స్ వంటి అధునాతన సౌకర్యాలు ఉన్నాయని, అప్పట్లో నేను మంత్రిగా వాటిని పరిశీలించానన్నారు. మన బిడ్డల కోసం స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు తేవడం తప్పా అన్నారు.



## టిటిడి ట్రస్టులకు రూ. 31 లక్షలు విరాళం

**తిరుమల, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** టిటిడి ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రాజమండ్రికి చెందిన డాక్టర్ నారాయణ రాజ్ రూ. 11 లక్షల 11 వేల 116 పశ్చిమగోదావరికి చెందిన వెన్న హరిబాబు ఎస్వి అన్న ప్రసాదం ట్రస్టుకు రూ. 10 లక్షలు సోమవారం విరాళంగా అందించారు. అదే విధంగా ముంబైకి చెందిన ప్రముఖ గాయని లతా మంగేష్కర్ వీలునామ మేరకు, వారి సోదరి ఉషా మంగేష్కర్ రూ. 10 లక్షలు టిటిడి ట్రస్టులకు అందించారు.

ఇందుకు సంబంధించిన డిడిని తిరుమల అన్నమయ్య భవనంలో టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డికి దాతలు అందజేసారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శేషబాబు, మిలింద్ నవ్రేకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామనామస్మరణతో సాగిన అయోధ్యకాండ అఖండ పారాయణం

**తిరుమల, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీ వారి అనుగ్రహంతో సృష్టిలోని సకల జీవరాశులు సుభిక్షంగా ఉండాలని, సకల కార్యాలు సిద్ధించాలని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై సోమవారం ఉదయం 7 నుండి 9 గంటల వరకు 4వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తజనరంజకంగా జరిగింది. శ్రీ హనుమత్ సమేత సీతారామలక్ష్మణుల ఉత్సవమూర్తుల సమక్షంలో కార్యక్రమం అద్యంతం రామనామస్మరణతో సాగింది. ఇందులో 12,13వ సర్గలలోని 142 శ్లోకాలను పారాయణం చేశారు. యోగవాసిష్ఠం - ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. వేద పండితులు అఖండ పారాయణం చేయగా పలువురు భక్తులు భక్తిభావంతో వారిని అనుసరించి శ్లోక పారాయణం చేశారు. ధర్మగిరి వేద పాఠశాల పండితులు ఆచార్య రామానుజాచార్యులు, అనంత గోపాల కృష్ణ పివిఎస్ఎస్ మారుతి శ్లోక పారాయణం చేశారు. అఖండ పారాయణంలో ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేద అధ్యయన సంస్థకు చెందిన వేదపారాయణదారులు, రాష్ట్రీయ సంస్కృతి విశ్వవిద్యాలయానికి చెందిన పండితులు పాల్గొన్నారు. పారాయణం ప్రారంభానికి ముందు టిటిడి అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు లావణ్య బృందం ఓ రామ నీ నామమేమి రుచిరా చివర్లో రామ రామరత్న జతిత సింహాసన భజన కీర్తనలను వీనుల విందుగా ఆలపించారు.

# చంద్రబాబుకు శత్రు పీడన విముక్తి కలగాలి

## సర్వమత ప్రార్థన నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే వనమాడి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కాకినాడ, అక్టోబరు 9, ప్రభాతవార్త:** చంద్రబాబుపై వైఎస్సార్సీ ప్రభుత్వం బనాయించిన అక్రమ కేసులు నుండి విముక్తి కలగాలని కోరుతూ కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు 27వ రోజు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద సోమవారం సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ యువత భవిష్యత్తు కోసం స్కిల్ డెవలప్‌మెంట్ ఏర్పాటు చేసి అనేకమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన నారా చంద్రబాబు నాయుడుపై రాజకీయ ప్రతీకార చర్యతో జగన్మోహనరెడ్డి అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం జరిగిందని, చంద్రబాబుకు శత్రు పీడన విముక్తి కలిగి అక్రమ కేసులు నుండి త్వరగా బయటికి వచ్చి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించి, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుతూ నేడు సర్వమత ప్రార్థనలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరి భవానిశంకర్, పి.అబ్రహాం యాంగిచో పాల్, మౌజన్, ఇమామ్, మల్లిపూడి వీరు, తాజుద్దీన్, ఎండి అన్సర్, ఎస్కే రహీం, హోతా రవి, ఖాన్, కాసారపు సింహాద్రి, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, పసుపులేటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 17 నుంచి రైల్వే సహకార సొసైటీ పాలక మండలి ఎన్నికలు

## తెలంగాణ హై కోర్టు స్టే వెకేట్

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 9 ప్రభాతవార్త :** దక్షిణమధ్య రైల్వే ఉద్యోగుల సహకార పరపతి సొసైటీ పాలక మండలి ఎన్నికలపై తెలంగాణ రాష్ట్ర హై కోర్టు విధించిన స్టే ఎత్తి వేయడంతో, ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. రానున్న కాల వ్యయధిలో సొసైటీ పాలకమండలిని ఎన్నుకొనేందుకు ఈ నెల 17, 19 తేదీల్లో ఎన్నికలను నిర్వహించనున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సోమవారం సాయంత్రం రీ షెడ్యూల్ ఎ న్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. ముందుగా నిర్ణయించిన నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 10, 12 తేదీల్లో సొసైటీకి ఎన్నికలు జరగాల్సిన ఉంది. సొసైటీ సభ్యుడు తెలంగణ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించడంతో, ఈ నెల 06న జస్టిస్ బి.విజయసేన్ రెడ్డి ఏకసభ్యబెంచ్ స్టే విధించడంతోపాటు, తదుపరి విచారణను సోమవారానికి (ఈనెల 09న )వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. దీతంఓ సోమవారం జరిగిన వాదోపవాదాల అనంతరం స్టేను వెకెట్ చేయడంతో, ఎన్నికల నిర్వహణ అనివార్యం అయింది. ఈ నేపథ్యంలో ఈ నెల 11 నుంచి 18 వరకు సికింద్రాబాద్‌లోని 14 నియోజకవర్గాలతోపాటు, విజయవాడ, నాందేడ్ డివిజన్‌లలోని రెండేసి చొప్పున, గుంతకల్లు డివిజన్‌లో ఏర్పాటు చేసిన ఒక పోస్టల్ బ్యాలెట్ కేంద్రాలలో ఎన్నికల ప్రక్రియను చేపట్టనున్నారు. అనంతరం ఈ నెల 17న జోనల్ ప్రధాన కేంద్రంలో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు, ఈ నెల 19న, డివిజన్ల పరిధిలోని ఓపెన్ లైన్ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. ఈ నెల 25 నుంచి 29 వరకు ఉదయం 9 గంటల నుంచి సికింద్రాబాద్‌లోని సౌత్ లాలాగూడ రైల్వే ఇన్‌స్టిట్యూట్ కేంద్రంలో ఎన్నికల కౌంటింగ్, ఫలితాలను వెల్లడిస్తామని ఎన్నికల అధికారి తమ రీ షెడ్యూల్ ఎన్నికల నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు.

# పూర్తిస్థాయిలో డ్రైనేజి మరమ్మతులు

**రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 9 ప్రభాతవార్త:** రైల్వేకోడూరు పట్టణంలోని ప్రధాన రహదారికి డ్రైనేజి వ్యవస్థ పూర్తిస్థాయిలో వర్షపునీటితో నిండపోవడం, అటు తర్వాత డ్రైనేజి నీరు పూర్తిస్థాయిలో నిండిపోయి రోడ్లపైకి వెళుతున్న సందర్భంలో ఉపసర్పంచ్ తోట శివసాయి, ఇఒ. వరప్రసాద్‌లు ప్రత్యేకదృష్టి సారించి పూర్తిగా డ్రైనేజిని పూర్తిస్థాయిలో మురికిని తీసివేయడంతో డ్రైనేజిలోని మురికినీరు నిల్వకుండా వెళుతుం డడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ముఖ్యంగా పూర్తిస్థాయిలో డ్రైనేజి నిలిచిపోవడంతో మురికినీరు, దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్న సందర్భంలో పూర్తిగా డ్రైనేజిని ఇఒ. వరప్రసాద్ పరిశీలించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా బయటకు తీసిన మురికిని ట్రాక్టర్లతో ద్వారా బయటకు తరలించడంతో పట్టణవాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ నౌషద్‌అలీ, మేస్త్రిలు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# నేటి నుండి హంద్రీనీవాకు ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో నీరు!

## హంద్రీనీవా కాలువ వెంబడి పర్యటించిన సిఇ శ్రీనివాసులురెడ్డి

### 21న మళ్లీ డిస్ట్రిబ్యూటరీలు, తూములకు విడుదల కానున్న నీరు



ఉరవకొండ మండలం ఆమిద్యాల గ్రామ సమీపంలో హంద్రీనీవా కాలువవద్ద అధికారులతో మాట్లాడుతున్న హంద్రీనీవా సిఇ శ్రీనివాసులురెడ్డి

**ఉరవకొండ, అక్టోబరు 9 ప్రభాతవార్త:** నేటి నుండి హంద్రీనీవా కాలువకు ఆన్ అండ్ ఆఫ్ పద్దతిలో నీరు విడుదల కానుంది. ఈక్రమంలోనే సోమవారం హంద్రీనీవా ఛీఫ్ ఇంజనీర్ శ్రీనివాసులురెడ్డి సిబ్బందితో కలిసి 32, 33, 34 ప్యాకేజీల పరిధిలోని అనంతపురం జిల్లా ఉరవకొండ, వజ్రకరూరు మండలాల్లో హంద్రీనీవా ప్రధాన కాలువ నుండి డిస్ట్రిబ్యూటరీలు, చెరువుల నీరు వెళ్లే తూములను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ శ్రీశైలం జలాశయం నుండి నీటి లభ్యత అంత ఆశాజనకంగా లేకపోవడంతో అన్నమయ్య జిల్లాతోపాటు చెర్లోపల్లి, పుంగనూరు రిజర్వాయర్లు, కుప్పం, వివిధ ప్రధాన ప్రాజెక్టులకు నీటిని తీసుకుపోయి వచ్చే వేసవిలో తాగునీటి ఎద్దడి ఏర్పడకుండా చూడటంలో భాగంగా ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిని ప్రారంభిస్తున్నామన్నారు.

ప్రధాన కాలువలో నీరు యధాతధంగా పారుతుందని అయితే డిస్ట్రిబూటరీలు, తూములకు మాత్రమే నీటి విడుదలను నిలిపివేసి పదిరోజుల తరువాత ఈనెల 21న మళ్లీ నీటిని అందిస్తామన్నారు. కాలువ పొడవునా పంటలు సాగు చేసుకొంటున్న రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. ఆన్ అండ్ ఆఫ్ పద్ధతి ద్వారా నీటి పొదుపు జరుగడంతోపాటు ప్రభుత్వం ఆదేశాల మేరకు నీటిని దిగువ ప్రాంతాలకు తీసుకుపోవడానికి ఆస్కారం ఏర్పడుతుందన్నారు. కాలువ పొడవునా పర్యవేక్షణ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ దేశానాయక్, ఇఇ రామక్రిష్ణయాదవ్, డిఇఇలు క్రిష్ణదాస్‌గుప్త, గురునాథ్‌రెడ్డి, తిరుమలేశ్వర్‌రెడ్డి, శ్రీనివాసులు నాయక్, ఏఈలు సిబ్బంది ఉన్నారు.

# ఇసుక స్కామ్‌లో జగన్ జీవితాంతం జైల్లోనే

## మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 9, ప్రభాతవార్త :** గొప్ప విజన్ ఉన్న నాయకుడు అవినీతి మరకలు లేని చంద్రబాబు నాయుడు మీద అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టారని, జగన్ పార్టీ వాళ్లు మాత్రం అన్ని రకాలుగా అవినీతి చేసి ప్రజలను దోచుకుంటున్నారని ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గంలో ఇసుకాసురుల అవతారం ఎత్తి ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని కొత్తపేట మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఆరోపించారు. ఇసుక దోపిడీతో పాటు ప్రభుత్వ సొమ్మును అన్ని రకాలుగా దోచుకుంటున్నారని, దీనికి తగిన మూల్యం జగన్ చెల్లించుకోవడానికి జీవితాంతం జైల్లోనే ఉండబోతున్నారని సత్యానందరం జోస్యం చెప్పారు. ఈ సైకో జగన్ 16 నెలలు జైల్లో ఉండి వచ్చి ముఖ్యమంత్రి అయ్యి పాలన చేతకాక, స్వబుద్ధి అయిన దోపిడీ మాత్రమే నాలుగున్నర ఏళ్ల పాలనలో ప్రథమ ఎజండాగా సాగించారని సత్యానందరావు దుయ్యబట్టారు. జగన్ పార్టీకి చెందిన వారందరూ, ముఖ్యంగా తన అనుచరులు తాము చేసిన అవినీతికి త్వరలోనే జైలుకి వెళ్లటానికి సిద్ధంగా ఉండాలని సత్యానందరావు హెచ్చరించారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే పలు రైళ్ల గమ్యస్థానాల పొడిగింపు

## జైపూర్-కాచిగూడ వీక్లీ ఎక్స్‌ప్రెస్ కర్నూలు వరకు

## నాందేడ్-తాండూరు ఎక్స్‌ప్రెస్ రాయచూరు-పర్భనిల వరకు

## కరీంనగర్-నిజామాబాద్ ఎక్స్‌ప్రెస్ బోధన్‌ల వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 9 ప్రభాతవార్త:** .తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం రైల్వేశాఖ వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగిస్తున్న పలు రైల్ల మగ్యస్థానాలకుపొడిగించింది. ఇప్పటికే పూణె హడాప్పర్-హైదరాబాద్-పూణె హడాప్పర్ ఎక్స్‌ప్రెస్‌ను ఖాజీ పేట వరకు పొడిగంచిన రైల్వే శాఖ, తాజాగా ఈనెల 9 సోమవారం నుంచి జైపూర్-హైదరాబాద్ డెక్కన్ కాచిగూడ-జైపూర్‌ల మధ్య తిరిగే నెంబర్ 19713/14 జైపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను, నాందేడ్-తాండూర్-నాందేడ్‌ల మధ్య తిరిగే నెంబర్ 17664/17663 డైలీ ఎక్స్‌ప్రెస్‌ను, కరీంనగర్-నిజామాబాద్-కరీంనగర్‌ల మధ్య తిరిగే నెంబర్ 07893/94 రోజు వారీ డెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ప్రజల సౌకర్యార్థం పొడిగించారు.

**జైపూర్-కర్నూల్-జైపూర్ వీక్లీ ఎక్స్‌ప్రెస్ :**

ప్రతి శనివారం జైపూర్ నుంచి కర్నూలుకు బయల్దేరే నెంబర్ 19713 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జైపూర్‌నుంచి ప్రతి శనివారం రాత్రి 10:35 గంటలకు బయల్దేరి, కాచిగూడ సోమవారం ఉదయం 6:15/30, షాద్‌నగర్ 07-19/20, మహబూబ్ నగర్ 7-58/08:00, గద్వాల 09-09/10, కర్నూలు సిటీకు 11:20 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో ప్రతిసోమవారం మధ్యాహ్నం కర్నూలు సిటీ నుంచి జైపూర్‌కు బయల్దేరే నెంబర్ 19714 వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు కర్నూలు సిటీ నుంచి సాయంత్రం 4:15 గంటలకు కర్నూలు సిటీ నుంచి బయల్దేరి, గద్వాల 04:59/5:00, మహబూబ్ నగర్ 6:18/20, షాద్‌నగర్ 07:25-25, కాచిగూడ రాత్రి 9:00/20 గంటలకు బయల్దేరి జైపూర్‌కు బుధవారం ఉదయం 6:45 గంటలకు చేరుకుంటుంది. జైపూర్-కాచిగూడ-జైపూర్‌ల మధ్య రైళ్ల రాకపోకలలో ఎలాంటి మార్పులు, చేర్పులు లేవని రైల్వే వర్గాలు తెలిపాయి.

**నాందేడ్-రాయచూరు డైలీ ఎక్స్‌ప్రెస్ :**

ప్రస్తుతం నాందేడ్-తాండూరుల మధ్య నడుపుతున్న ఎక్స్‌ప్రెస్‌ను అటు పర్భని, ఇటు రాయచూరుల వకు పొడిగించారు. నాందేడ్ నుంచి రాయచూరు వెళ్లే నెంబర్ 17664 డైలీ ఎక్స్‌ప్రెస్, నాందేడ్ నుంచి ప్రతి రోజు రాత్రి 10:40 గంటలకు బయల్దేరి, తాండూరు ఉదయం 07:20/23, సేరం 8:09/10, చిత్తాపూర్ 08:29/30, యాద్గీర్ 08:49/50, సైదాపూర్ 10:09/10, రాయచూరుకు మధ్యాహ్నం 12:15 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో రాయచూరు నుంచి పర్భని వెళ్లే నెంబర్ 17663 ఎక్స్‌ప్రెస్ ప్రతి రోజు మధ్యాహ్నం 3:30 గంటలకు రాయచూరు నుంచి బయల్దేరి, సైదాపూర్ సాయంత్రం 04:15/20, యాద్గీర్ 04:39/40, చిత్తాపూర్ 6:8/10, సేరం 6:39/40, తాండూరు 07:38/40, నాందేడ్ తెల్లవారుజామున 04:55/5:00, పర్భనికు ఉదయం 6:35గంటలకు చేరు కుంటుంది.

**బోధన్-కరీంనగర్‌లో-బోధన్ డైలీ డెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ :**

కరీంనగర్-నిజామాబాద్-కరీం నగర్‌ల మధ్య తిరుగుతున్న నెంబ.07893/94 డెమో డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను బోధన్ వరకు పొడిగించారు. బోధన్ నుంచికరీం నగర్ వెళ్లే నెంబర్ 07893 డెమో డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ బోధన్ నుంచి త్రపి రోజూ తెల్లవారుజామున 4:15 గంటలకు బయల్దేరి, గాంధీ పార్కు మార్పు 4:19/20, జనకంపేట జంక్షన్ 4:39/40, నిజామాబాద్ 04:50/05:00, కరీం నగర్‌కు ఉదయం 7:35 గంటలకు చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో కరీం నగర్ నుంచి బోధన్‌కు వెళ్లే నెంబర్ 07894 డెమో డైలీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసు కరీంనగర్ నుంచి మధ్యాహ్నం 03:35 గంటలకు బయల్దేరి, నిజామాబాద్ 7:30/40, జనకంపేట జంక్షన్ 7:49/50, గాంధీ పార్కు హోల్టు 08:09/10, బోధన్‌కు రాత్రి 8:50 గంటలకు చేరుకుంటుంది.

# నేడు ఎన్జీఓ హోంలో రౌండ్ టేబుల్ సమావేశం

## రాజ్యాంగ పరిరక్షణ వేదిక పిలుపు

**అనంతపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త బ్యూరో:** దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ పోలీసుల సంస్థలు, ప్రశ్నించే మేధావులపై కేసులు పెట్టడం చూస్తూ ఉన్నాము. కేసులు ఎదుర్కొంటున్న వారిలో జర్నలిస్టులు, రచయితలు, కళాకారులు, వృత్తి నిపుణులు ఉన్నారని రాజ్యాంగ పరిరక్షణ వేదిక, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నించడమే వారు చేసిన నేరం. ప్రజాస్వామ్యానికి ప్రశ్నేప్రాణం, కానీ ప్రశ్నిస్తున్న వారికి ఈ రోజు ముప్పు ఏర్పడుతోంది. రాజ్యాంగం ఇచ్చిన భాష ప్రకటన స్వేచ్ఛ, పౌర హక్కులకు భంగం కలుగుతున్నది. మన అనంతపురంలో పౌర సమాజానికి సుపరిచితులైన, చంద్రశేఖర్ (రిటైర్డ్ ప్రిన్సిపాల్), అబ్దుల్ రసూల్( అడ్వకేట్) లాంటి వారుకూడా ఈ వేధింపులను ఎదుర్కొన్నారు. వారు మానవ హక్కుల కార్యకర్తలుగా ఉండటం కేంద్ర ప్రభుత్వం దృష్టిలో నేరమైంది. ప్రభుత్వ చర్యలు నిరసిస్తూ, వీరికి సంఘీభావం తెలియజేస్తూ నేడు (అక్టోబర్ 10) మంగళవారం సాయంత్రం 4:30 గంటలకు ఎన్జీఓ హోంలోజరిగే రౌండ్‌టేబుల్ సమావేశానికి అందరినీ ఆహ్వానిస్తున్నాము. రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పౌర సంఘాల కార్యకర్తలు, ప్రముఖులు, హాజరై సంఘీభావం తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

10-10Pg4 :Layout 1 1/1/02 7:00 AM Page 1



వార్త

మనలోని సహజశక్తులే మన అనారోగ్యానికి నిజమైన ఔషధాలు.

-హిపోక్రేట్స్

# ఆకస్మిక ఆందోళనలతో ఇక్కట్లు!

ఎందరో నాయకులు మహానుభావులు ఆత్మబలిదానంతో త్యాగాలతో నిర్విరామకృషితో సాధించి పెట్టిన సమ్మె, రాస్తారోకో, ధర్నా లాంటి నిరసన కార్యక్రమాలు జరిపే హక్కు సామాన్యుల జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఒక నియమనిబంధనంటూ లేకుండా ఎవరికివారు, ఎక్కడ పడితే అక్కడ, ఎప్పుడు పడితే అప్పుడు ఈ కార్యక్రమాలు చేపడుతుండడంతో సాధారణ ప్రజలు అల్లాడిపోతున్నారు. అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల పరిష్కారం కోసం ముందుగా ప్రకటించి సమ్మెలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంలో ఎంతో అర్థం ఉంది. చర్చల ద్వారా తమ సమస్యలు పరిష్కారం కానప్పుడు సమ్మె మార్గాన్ని ఎంచుకోవడంలో తప్పులేకపోవచ్చు. కానీ చెప్పాపెట్టకుండా ఇలాంటి కార్యక్రమాలు ఆకస్మికంగా చేపడితే సాధారణ ప్రజలు ఎంతటి ఇబ్బందులకు గురవుతున్నారో పట్టించుకోవడం లేదు. ఈ సంస్కృతి గతంలో నగరాల్లోనే ఉండేది. ఇప్పుడు గ్రామాలకు కూడా పాకిపోయింది. చివరకు తమ గ్రామాల్లో వీధిలైట్లు వెలగడం లేదని, మురికి కాల్వలు పరిశుభ్రం చేయడం లేదనో రోడ్లపైకి వచ్చేస్తున్నారు. గంటలతరబడి రహదారులపై ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారు. ఇందువల్ల ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు పట్టించుకోవడం లేదు. అత్యవసరంగా ఆస్పత్రులకు వెళ్లేవారు సుదూర ప్రాంతాలకు వెళ్లేందుకు టిక్కెట్లు ఎంతో ముందుగా బుక్ చేసుకొని సకాలంలో రైల్వేస్టేషన్‌కు చేరుకోవాలని తపన పడుతున్నవారు, విమానప్రయాణికులు, కార్యాలయాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యాలయాలకు వెళ్లే విద్యార్థులు, ఇలా ఒక్కరేమిటి దేశవ్యాప్తంగా చూస్తే రాస్తారోకోలో ఇరుక్కుంటున్న లక్షలాది మంది ప్రయాణికులు పడే మానసిక ఒత్తిడి వర్ణనాతీతం. గతంలో కేరళ హైకోర్టు కూడా ఈ ఆకస్మిక ఆందోళన పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. పాలకవర్గాలు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయినప్పుడు ఇలాంటి సంఘటనలు జరుగుతుంటాయి. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బంది గూర్చి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లితే చర్యలు తీసుకుంటారన్న నమ్మకం ఉంటే బాధితులు అలా వ్యవహరించరు. ప్రభుత్వంపై ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి ఒత్తిడి తీసుకువస్తే తప్ప తమ సమస్యలకు పరిష్కారం దొరకదనే భయాందోళనలే వారిని ఈ ఆందోళన కార్యక్రమంలోకి దించుతున్నాయి. అసలు ఈ సమ్మెలు, నిరసన కార్యక్రమాల ఆవిర్భావానికి ఎంతో సుదీర్ఘచరిత్ర ఉంది. రాజులు, సంస్థానాలు, పెత్తందారులు, దోపిడీలకు గురవుతూ కట్టుబానిసలుగా జీవనం సాగిస్తున్న రోజుల్లో 1853లో ఆంగ్లేయులు భారత్‌లో రైలుమార్గాన్ని వేయడంతో పరిశ్రమలు, వ్యాపార సంస్థలు ఆరంభమై వాటితోపాటు కార్మికవర్గం పుట్టింది. 1857లో విద్యుత్‌తోపాటు పారిశ్రామికీకరణ కార్మికవర్గం కూడా ఊపిరి అందుకుంది. అప్పట్లో కార్మికుల ప్రయోజనాలను ఉద్దేశించిన చట్టాలు ఏమీ లేవు. యజమాని చెప్పిందే వేదం. పదహారు నుంచి పద్దెనిమిది గంటల వరకు పని చేయాల్సిందే. 1858లో వర్క్‌మెన్ బ్రీచ్ ఆఫ్‌యాక్ట్, 1881లో ఫ్యాక్టరీ చట్టాలు అమలులోకి వచ్చాయి. ఇది భారతదేశానికి సంబంధించినంతవరకు తొలి కార్మికచట్టం. దీంతో కార్మికులకు కొంత స్వేచ్ఛ లభించినా ఆశించిన మేరకు పరిస్థితులు మెరుగుపడలేదు. చట్టపరంగా సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు లేకపోయినా లోకమాన్య బాలగంగాధర్ తిలక్‌కు బ్రిటిష్ పాలకులు ప్రవాస శిక్ష విధించడంతో ముంబయిలో కార్మికలోకం సంఘటితమై నిరసన తెలిపింది. సంఘటిత నిరసన సమ్మె అలా భారత్‌లో ప్రారంభమైంది. ఆ తర్వాత ధరలు విపరీతంగా పెరిగినా, జీతాలు పెంచకపోవడంతో 1919లో మొదటిసారి వేతనాల కోసం సమ్మె ప్రారంభమైంది. 1926లో కొత్త కార్మిక చట్టానికి రూపకల్పన చేశారు. స్వాతంత్య్రం వచ్చిన తర్వాత ఇదే చట్టం పారిశ్రామిక వివాదాల చట్టంగా రూపాంతరం చెందింది. ఇలా ఎందరో మహానుభావులు త్యాగాల ఫలితంగా సమ్మె, ఇతర నిరసన కార్యక్రమాలు చేపట్టే హక్కులు లభించాయి. కానీ ఆనాటి సమ్మెలకు కానీ, నిరసనలకు కానీ ధర్నా లాంటి కార్యక్రమాలకు ప్రజామద్దతు ఎంతో ఉండేది. కానీ రాను రాను పరిస్థితులు మారుతున్నాయి. ఈ హక్కును కొందరు నిర్వీర్యపరుస్తున్నారేమోననిపిస్తున్నది. నలుగురు కూడి సొంత సమస్యల కోసం రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహిస్తున్నారు. గత యేడాది జనవరిలో ఊహించని విధంగా ఏకంగా దేశప్రధాని నరేంద్రమోడీ ఈ ఆకస్మిక రాస్తారోకోలో ఇరుక్కుపోయారు. బహుశా భారతదేశ చరిత్రలోనే ఏ ప్రధానికి అలాంటి అనుభవం ఎదురుకాలేదనే చెప్పొచ్చు. పంజాబ్ రాష్ట్రంలో ఫిరోజ్‌పూర్ ప్రాంతంలోని హుస్సేనీవాలాకి ప్రధాని వెళ్లి అక్కడ ర్యాలీలో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించాల్సి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో బయలుదేరిన ప్రధాని వాహన శ్రేణికి ఆకస్మాతుగా ఒక వంతెన వద్ద కొందరు రైతులు దిగ్బంధం చేశారు. ఇరవై నిమిషాలు రోడ్డుపైనే వేచి ఉన్న ప్రధాని చివరకు కార్యక్రమాన్ని రద్దుచేసుకొని తిరిగి ఢిల్లీ వెళ్లిపోవాల్సి వచ్చింది. ప్రధానమంత్రికిఇలాంటి సంఘటన జరిగిందంటే మామూలు జనం పరిస్థితి ఏమిటి? సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయ డంలో ఎలాంటి తప్పులేదు. కానీ అందుకో పద్ధతి ఉండాలి. దానిని ఆచరించాలి. అంతేకానీ ఇష్టానుసారంగా వ్యవహరిస్తాననడం సమంజసం కాదు. ప్రజలనుఇబ్బంది పెట్టడం ఏ రకంగా చూసినా న్యాయం కాదు. పేద, మధ్యతరగతి ప్రజల్లోనే కాదు అందరిలోనూ ఈ ఆకస్మిక రాస్తారోకోల పట్ల అసహనం పెరుగుతున్నది. రాజకీయ పార్టీలు, నేతలతోసహా అందరూ ఆలోచించాల్సిన సమయమిది.

> అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

> విజయ సాధనతో మృతి చెందిన రాజకీయ నాయకుడే రాజనీతిజ్ఞుడు.



థామస్ బి.రీడ్

## ప్రజావాక్కు



### దొడ్డిదారిలో రిజిస్ట్రేషన్ల పరంపర

ఈ మధ్యకాలంలో ఏదైనా ఉమ్మడి స్థిరాస్తి విషయంలోనో లేదా సొంత స్థలాల విషయంలోనే దొడ్డిదారిన ఒకరికి తెలియకుండా మరొకరి ఆస్తిని రిజిస్టర్ చేయించుకోవడం అనేది ఒక సర్వసాధారణ విషయంగా మారిపోవడం అత్యంత బాధాకరమైన విషయం. రిజిస్ట్రేషన్ ఆఫీసులో ఒకరి మించి మరొకరు అన్నట్లుగా లాభాలకు రుచి మరిగిన కొంతమంది కాసులకు కక్కుతిపడి చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తూ నలుగురికి చెందాల్సిన ఉమ్మడి ఆస్తులను ఏదోఒకరి పేరిటమాత్రమే రిజిస్ట్రేషన్ చేస్తూ మిగతా అందరి జీవితాలతో ఆటలాడుకోవడంఅనేది ఈ మధ్యకాలంలో అక్కడక్కడ అడపదడప కొన్నికేసులలో మనకళ్ల ముందు బయటపడుతూనే ఉన్నాయనే మాట సత్యదూరం కాదు. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, పోలీసు యంత్రాంగం రిజిస్ట్రేషన్ ఆఫీసులలో ఎల్లవేళలా ప్రత్యేక నిఘా ఉంచి సొంత ఉమ్మడి ఆస్తుల రిజిస్ట్రేషన్ విషయంలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా ఒరిజినల్‌గా ఆస్తులు ఉన్న ప్రజలు ఎలాంటి మోసాల, దగాల బారినపడకుండా చూడాల్సిన గురుతర బాధ్యత ఎంతైనా ఉంది.

-బుగ్గన మదుసూధన రెడ్డి, నంద్యాలజిల్లా

### చట్టాల్లో మార్పు తేవాలి

అవినీతి ఆరోపణలతో జైలుకెళ్లిన నేరస్తులకి బెయిల్ ఇవ్వకూడదు. ఇస్తే వారు సాక్షులను బెదిరించడం, డబ్బులను బాగా ఖర్చుపెట్టి తీర్పుని తమకుఅనుకూలంగా వచ్చేలా చేసుకోవడం, ప్రభుత్వాధినేతలఅండదండలతో కేసులనుంచి పూర్తిగా విముక్తి పొందడం వంటి పనులు చేయవచ్చు. అందుకని ఇలాంటి వారికి బెయిల్ ఇవ్వడం కాకుండా వారు ఏ నేరం చేయలేదని రుజువయ్యాక ఒకేసారి జైలు నుంచి విడుదల చేయాలి. కానీ మన చట్టాల్లో ఇలా చేయడానికి వీలు లేదు. నేరం చేసిన వారు బెయిల్ పొంది బయట స్వేచ్ఛగా తిరగొచ్చు. పార్టీ పెట్టుకోవచ్చు. చట్టసభలకు ఎన్నిక కావచ్చు.

-మిథునం, హైదరాబాద్

### మానవ అక్రమ రవాణాను అరికట్టండి

మానవ అక్రమ రవాణా ముఠాలు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పేట్రేగిపోతున్నాయి. సాధారణంగా వెట్టిచాకిరి, అక్రమ దత్తత, సరోగసి, అవయవ విక్రయాలు తదితర అవసరాల కోసం మనుషుల అక్రమ రవాణా జరుగుతుంది. ఈ మధ్యకాలంలో ఎక్కువగా వ్యభిచారం, యాచక వృత్తిలోకి నెట్టేయడమే లక్ష్యంగా జరుగుతుంది. సంబంధిత అధికారులు అక్రమ రవాణాదారులను అరెస్టు చేసి తగిన శిక్షపడేలా చేయాలి.

-తలూగు రమణారావు, విజయనగరం జిల్లా

### సెలవుల్లో శిక్షణ కార్యక్రమాలు తగదు

ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎస్సీ, ఎస్టీ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులు తొమ్మిదవ తేది నుండి మూడు విడతల్లో అక్టోబరు నెలచివరి వరకు నిర్వహించేలా రాష్ట్ర విద్యాశాఖ, జిల్లా విద్యాశాఖాధికారులు మండలాల వారీగా షెడ్యూల్ ఇచ్చారు. కానీ మధ్యలో దసరా సెలవులు ఉన్నాయి. ఎప్పటి నుండోవస్తున్న దసరా సెలువులకు ఉపాధ్యాయులందరూ వారి కుటుంబ సభ్యులందరితో కలిసి దసరా నవరాత్రి ఉత్సవాలలో పాల్గొనడం జరుగుతున్నది. కానీ విద్యాశాఖ చేపట్టిన శిక్షణా కార్యక్రమం వలన ఉపాధ్యాయులు దసరా ఉత్సవాలు, కుటుంబాలకు ఆ సమయంలో దూరమయ్యే అవకాశం ఉంది. కాబట్టి ప్రభుత్వం దసరా సెలవుల్లో ఉపాధ్యాయ శిక్షణా కార్యక్రమాలను వాయిదా వేయాలి.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

### నిరాటంకంగా కొనసాగించాలి

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పుకు నాంది పలికే దిశగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుంచి 10వ తరగతివరకు చదువుతున్న విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం అందించే పథకాన్ని నిన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ ప్రజాప్రతినిధులు అందరూకలిసి 29 నియోజకవర్గాల్లో ఒక్కొటి చొప్పున 29 పాఠశాలల్లో లాంచనంగా ప్రారంభించారు తెలంగాణ రాష్ట్రంలో 28,807 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 22,05,801 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ పథకం వల్ల సర్కారుబడుల్లో చదువుతున్న వారందరికిలబ్ధిచేకూరనుంది. గ్రామాల్లోఉంటున్న తల్లిదండ్రులు వ్యవసాయ పనుల నిమిత్తం పొద్దున్నే పనులకు వెళ్తుంటారు. కావునా వీరికి తమ పిల్లలకు ఉదయాన్నే వంటచేసిపెట్టే తీరిక ఉండదు. కావునా ప్రభుత్వం ఈ పథకాన్ని అన్ని పాఠశాలల్లో నిరాటంకంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి.

-కూరపాటి శ్రవణ్, హైదరాబాద్

### ఇది కక్ష సాధింపేనా!

వైయస్ఆర్‌సిపి వారు తప్పవేరేవారు చంద్రబాబుఅరెస్టునుసమర్థించడం లేదు. సిఐడి, పోలీసులు చేసిన పనికరెక్టు అనటం లేదు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కుమ్మక్కై చంద్రబాబునాయుడిని అరెస్టు చేయించామని అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇప్పట్లో ఆయనబయటకి రాకుండా ప్రయత్నాలు చేస్తున్నామనుకుంటున్నారు. ఇలా చేయడంప్రభుత్వాలకు అప్రతిష్ఠ మాత్రమే.

-మహబూబ్ అలీఖాన్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం

*సమస్యల పరిష్కారం కోసం ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం అలవరుచుకోవాలి. సమస్యను భూతద్దంలో చూసే ధోరణి విడనాడాలి. సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరుకుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. సకాలంలో ఆహారపు అలవాట్లు మంచి ఆహారం, మంచి స్నేహితులు, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాల్లో పాల్గొనాలి. జీవితంలో వేగాన్ని తగ్గించుకోవాలి. వేగమే జీవితం కాకూడదు. బంధాలు అనుబంధాలను బలోపేతం చేసుకోవాలి. వ్యసనాలకు స్వస్తి పలకాలి. సంతృప్తి సంతోషం, నమ్మకం జీవన శైలిలో అంతర్భాగం కావాలి. సమాజసేవ, ధార్మిక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి.*

**నేదునూరి కనకయ్య**

ఆరోగ్యమే మహాభాగ్యం అనేది నాటి నినాదం. కానీ నేడు మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అంటున్నారు మానసికవైద్య నిపుణులు. ఆరోగ్యం బాగుంటేనే మనిషి జీవితంలో ఆనందం వెల్లివిరుస్తుంది. నేడు పరిస్థితులు మనిషిని టెన్షన్‌ల్లోకి నెట్టివేస్తున్నాయి. హైటెక్ యుగంలో మానవ జీవితం పరుగుల మయమై పోటీ నెలకొన్నది. ఉదయం మేల్కొనప్పటి నుండి రాత్రి పడుకునే వరకు మానవులు ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నారు. కుటుంబ సభ్యులతో గడుపని దయనీయ స్థితిలో ఉన్నారు. మారుతున్న కాలానుగుణంగా అన్ని విషయాలలో మానవుడు వేగాన్ని పెంచారు. అన్నిరంగాల్లో సంపూర్ణ పోలికత్వం 'పోటీతత్వం పెరిగిపోయింది. భౌతిక సంపదపై మోజు పెరిగింది. అందరికంటె ఎక్కువ ఆర్థిక సంపద కలిగి ఉండాలన్న వాణిజ్య వాదం రాజ్యమేలుతుంది. భౌతికసంపదపట్ల కాంక్ష పెరిగి నైతికత, విలువలు క్షీణించి మానసిక ఆందోళనతో ఒత్తిడి మనిషి పాలిట శాపంగా పరిణమించింది. ఇందుకోసం అందరికీ మానసిక ఆరోగ్యం, స్వస్థత ప్రపంచ ప్రాధాన్యత అనే లక్ష్యంతో అక్టోబరు 10వ తేదీ నాడు ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహించబడుతుంది. 150 దేశాలకు చెందిన సభ్యులున్న ప్రపంచ మానసిక ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో మొదటిసారి 1992లో జరిగింది. మానసిక ఆరోగ్యం ప్రపంచవ్యాప్తంగా ప్రజల జీవితాలపై చూపే ప్రభావం వల్ల అన్నిదేశాల ఆరోగ్య మంత్రిత్వ శాఖలు పౌర సమాజం స్వచ్ఛంద సంస్థలు మానసిక ఆరోగ్యంపై అవగాహన చైతన్య సదస్సులు, ఆరోగ్యసూత్రాల పట్ల అవగాహన శిక్షణ శిబిరాలు నిర్వహిస్తారు. 70శాతం ఆరోగ్య సమస్యలు కేవలం ఒత్తిడి వల్ల వస్తున్నాయని పలు ఆరోగ్యసర్వేలు వెల్లడిస్తున్నాయి. ప్రతి ఒక్కరు కాలంతోపాటు పరుగులు పెడుతున్నారు. నేటికాలంలో ఒత్తిడి అన్ని వయసుల వారికి సర్వసాధారణమైపోయింది. ఇలాగే ఒత్తిడితో కాలం గడిపే వారికి భవిష్యత్తులో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఒత్తిడి వల్ల ఎమోషన్స్ పెరిగి యాంగ్సైటీ డిప్రెషన్‌కు దారితీస్తుంది. ఒత్తిడిని ప్రారంభంలో అదుపు చేయకపోతే ఒత్తిడి ముదిరి డిప్రెషన్‌కు దారితీస్తుంది. దీనివల్ల తలనొప్పి ఆందోళన, అలసట, చిరాకు, చికాకు, బిపి, మధుమేహం వంటి అనారోగ్య సమస్యలకు దారితీస్తుంది. జీవితంలో లక్ష్యాన్ని చేరుకోవాలంటే కాలంతోపాటు పరిగెత్తాల్సిందే. పోటీ ప్రపంచంలో జీవన పోరాటంలో విజయం సాధించాలంటే పోటీ పడాల్సివస్తోంది. ప్రతిభ సామర్థ్యాలను పెంచుకోవడానికి తప్పక పోటీ పడాల్సిందే. ఈ క్రమంలో ఎదురయ్యే ఒత్తిడిని అదుపులో ఉంచుకోకపోతే అనారోగ్యం చుట్టుముట్టే ప్రమాదం ఉంది. ఒత్తిడిని తట్టుకోవడానికి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. మానసిక ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేయరాదు. శారీరక మానసిక ఆరోగ్యాలు ఒకదానిపై ఒకటి ఆధారపడి ఉంటుంది. దీర్ఘకాలిక సమస్యలు కొన్నిసార్లు మెదడుపై ప్రభావం చూపుతాయి. అలాగే మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా దెబ్బతీస్తుంది. కాబట్టి అటు శారీరకంగా



ఇటు మానసికంగా దృఢంగా ఉండాలి. మనం మానసికంగా ప్రశాంతంగా ఉండాలి. ప్రతి సమస్యకు పరిష్కారం ఉందనే విషయాన్ని బలంగా నమ్మాలి. అందని వాటికి అర్రులు చాచి ఆందోళన చెందకుండా మనసును అదుపులో ఉంచుకోవాలి. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలంటే నిద్ర మనిషి జీవితంలో తప్పక ఉండాలి. ప్రస్తుత జీవన శైలిలో నిద్రపోవడం క్రమంగా తగ్గుతూ ఉంది. కనీసం మనిషికి రోజుకు ఏడు లేదా ఎనిమిది గంటలు నిద్రపోవాలి. నియమబద్ధమైన నిద్ర మంచి ఆహారం అలవాట్లు ఉండాలి. చింత ఆందోళనల మీద అదుపు కలిగి ఉండాలి. చిరునవ్వు ప్రతి వ్యక్తి భూషణం అవుతే దూషణలు దూరమై ఆనందం దరి చేరుతుంది. ఆహ్లాదకరమైన ఉల్లాస భరితమైన వాతావరణంలో ఆరోగ్యంగా ఉండగలరు. మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఒత్తిడి తగ్గాలంటే వ్యాయామం తప్పక చేయాలి. కనీసం రోజుకు 30 నిమిషాలపాటు ఉదయం నడకవ్యాయామం చేయాలి. యోగ ప్రాణాయామం శ్వాసమీద ధ్యాస, ధ్యానం చేయడం వల్ల మనసు ప్రశాంతంగా ఉండటానికి సహాయపడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు విటమిన్ బి2, బి12 విటమిన్లు మినరల్స్ విటమిన్స్ ఉండే ఆహారం పోషకాహారం తీసుకోవాల్సి ఉంటుంది. పాలలో ఉండే పదార్థం ప్రశాంతతనిస్తుంది. ఇందులో ఉండే బయోయాక్టివ్ వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం కలుగుతుంది. ఏదైనా ఒక పనిచేసే ముందు ఎలా చేయాలి? అన్నది ప్లాన్ చేసుకోవాలి. ఎప్పుడు చేయాలి? ఎంత సమయం కేటాయించాలి? ఇలా చేస్తే ఎలాంటి సమస్యలు ఎదురవుతాయి. మొన్నగు విషయాల మీద ప్రణాళిక వేసుకోవాలి. పనిచేసే చోట ఇబ్బంది పడకుండా చూసుకోవడం కోసం ప్రయత్నించాలి. ప్రణాళిక ప్రకారం వెళ్లితే సమస్యల పరిష్కారాలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. తీసుకునే ఆహారం కూడా ఒత్తిడి తగ్గించడానికి ఉపయోగపడుతుంది. మంచి ఆహారం తీసుకుంటే ఆరోగ్య సమస్యలు ఉండవు. కూరగాయలు, పప్పు దినుసులు చేపలు, మాంసం తీసుకోవాలి. కార్బొహైడ్రేట్స్ ప్రోటీన్స్ ఉన్న ఆహారం తిన్న వారికి ఒత్తిడి తక్కువగా ఉంటుంది. ఒత్తిడి తగ్గాలంటే ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం, ఉత్తమ ఆలోచనా విధానం సమాజ సేవ భావన, సమర్పణ భావం, సహనం సమన్వయం, సహకార దృక్పథం కలిగి ఉండాలి. సమస్యల పరిష్కారం కోసం ప్రతి వ్యక్తి పాజిటివ్ దృక్పథం అలవరుచుకోవాలి. సమస్యను భూతద్దంలో చూసే ధోరణి విడనాడాలి. సమస్యను అన్ని కోణాల నుంచి విశ్లేషిస్తే పరిష్కారం దొరుకుతుంది. ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుంది. సకాలంలో ఆహారపు అలవాట్లు మంచి ఆహారం, మంచి స్నేహితులు, మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని కలిగించే కార్యక్రమాల్లో పాల్గొనాలి. జీవితంలో వేగాన్ని తగ్గించుకోవాలి. వేగమే జీవితం కాకూడదు. బంధాలు అనుబంధాలను బలోపేతం చేసుకోవాలి. వ్యసనాలకు స్వస్తి పలకాలి. సంతృప్తి సంతోషం, నమ్మకం జీవన శైలిలో అంతర్భాగం కావాలి. సమాజసేవ, ధార్మిక సేవ ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి. సజ్జన సాంగత్యం ఆధ్యాత్మిక ధార్మిక గ్రంథపఠనం, సాంస్కృతిక సాహితీ, సృజనాత్మక కార్యక్రమాలలో మనస్సును లగ్నం చేయాలి. ఉత్తమ ఆలోచనలతో ఉత్తమ సమాజ స్థాపనకు పూనుకోవాలి. ఆత్మీయత అభిమానం ఆదరణ, మమత, ప్రేమ, వేదికగా భారతీయ కుటుంబ వ్యవస్థ పునరుద్ధరించబడాలి. మనోప్రశాంతతో ఆందోళనలకు స్వస్తి పలకాలి. మానసిక ఆరోగ్యమే మహాభాగ్యం అన్నది మన జీవనశైలి కావాలి. మానవ మను గడకు ఆరోగ్యకర జీవన వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం పౌర సమాజం ఉపక్రమించాలి. ●

# సంకెళ్లకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం

**ఎన్. సీతారామయ్య**

ప్రజాస్వామ్యం, మానవ హక్కులు పరిపూర్ణంగా అనుభవంలోకి వచ్చేవరకు పోరాటం కొనసాగవలసిందే. దీనికి విరామం ఉండరాదు. తరతమ బేధాల్లో స్వార్థపరశక్తులు ఏదో ఒక ముసుగులో ప్రపంచమంతటా చెలరేగుతూ వీటిని చెరబడుతున్నారు. ఆధునిక వ్యవస్థ ప్రపంచంలో ఎక్కడయినా సరే స్వేచ్ఛా స్వాతంత్య్రాలను కోరుకుంటుంది. అది పెట్టుబడిదారీ వ్యవస్థా విధానంలోనూ వ్యాపార స్వేచ్ఛతోపాటు మనుషులకు స్వేచ్ఛ ఉండాలనే ఉంటుంది. స్వేచ్ఛా సమానత్వాలు నేటి ప్రపంచపు నినాదాలు, సమస్యలు కూడా. ఇప్పటికీ ప్రపంచంలో మానవ హక్కులకు, స్వేచ్ఛా సమానత్వాలకు బోలెడన్ని ఆటంకాలు, అవరోధాలు కలుగుతూనే ఉన్నాయి. మరీ ముఖ్యంగా స్త్రీల హక్కులను, సమానత్వాన్ని నిరాకరిస్తూనే ఉన్నారు. మతం ఆధారంగా వారిని అణచివేయడం, హద్దులు గీయడం, ఆంక్షలు విధించడం కొనసాగుతూనే ఉంది. ఇరాన్‌లో మహిళల కోసం, వారి హక్కుల కోసం, ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిష్కరణ కోసం, ఉరిశిక్ష రద్దు కోసం అనేక సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ఇప్పటికీ జైలు శిక్ష అనుభవిస్తున్న 51 ఏళ్ల ఇప్పుడా ప్రతిఘటనా పతాకకు ప్రపంచ శాంతి పురస్కారం అందింది. నర్గిస్ మొహమ్మదికి నోబెల్ శాంతి బహుమతి లభించడం అమిత హర్షామోదాలను కలిగిస్తున్న పరిణామం. సంకెళ్లను వ్యతిరేకించి స్వేచ్ఛను కోరే ప్రతి ఒక్కరూ ఆనందించవలసిన సందర్భమిది. ఆధునిక స్త్రీ చరిత్రను పునర్లిఖిస్తుంది అన్న గురజాడ భావాన్ని నిజం చేస్తూనే ఉన్నారు నేటి మహిళలు. హిజాబ్ (తలగుడ్డ) సరిగా ధరించనందుకు ఇరాన్ నైతిక పోలీసులు అరెస్టు చేసిన 22 ఏళ్ల మాసా అమిని వారి కస్టడీలో మరణించిన తర్వాత పెల్లుబికిన మహిళల పోరాటానికి జైల్లో నుంచే నర్గిస్ మద్దతు సమీకరించారు. ఇంజినీరింగ్ చదువుకొన్న ఆమె కాలేజీ రోజుల నుంచి అణచివేతకు వ్యతిరేకంగా పోరాడారు. ఐదుసార్లు శిక్షలు పడ్డాయి. 13సార్లు జైలుకు వెళ్లారు. మొత్తం 35ఏళ్ల శిక్షపడింది. ఇప్పుడు టెహ్రాన్‌లోని ఎవిన్ జైల్లో ఉన్నారు. ఇరాన్ మహిళల హిజాబ్ వ్యతిరేక పోరాటం యేడాదికి మించి నిరవధికంగా కొనసాగుతున్నది. పురుషులు కూడా మద్దతు ఇస్తున్న ఈ పోరాటంలో 530మంది మరణించారు. 22వేల మంది అరెస్టయ్యారు. 22ఏళ్ల క్రితం మొదటిసారి నిర్బంధానికి గురైన నర్గిస్ మొహమ్మది 154 కొరడా దెబ్బలు తిన్నారు. నేటికీ జైల్లోనే ఉన్న నర్గిస్ మొహమ్మదిమానవ హక్కులకోసం, మహిళా హక్కుల కోసం నినదిస్తూనే ఉంది. ఆమె విదేశీ ప్రయాణాలపై ఉన్న ఆంక్షలు ఎత్తివేసినా తనసొంత దేశం ఇరాన్ భూభాగాన్ని వదిలిపోనని ప్రకటించిన దేశభక్తి ఆమెది. ప్రపంచంలోని మతాలలో పితృస్వామిక రాజ్య నిర్బంధానికి గురవుతున్న మహిళలందరికీ ఆమె పోరాటం గొప్ప స్ఫూర్తి. చైతన్యపూరిత ప్రేరణ. ఆమెకు నోబెల్‌శాంతి బహుమతి రావడం మహిళా ఉద్యమాలకు కొండంత బలం. ప్రభుత్వం నన్ను ఎంత అణగదొక్కాలనిచూస్తే, ఎంతగా శిక్షిస్తే నాలో పోరాట స్ఫూర్తి అంతకంతకూ పెరుగుతుంది. దేశంలో మహిళలు స్వేచ్ఛావాయువులు పీల్చుకునే వరకు ఈ పోరాటం ఆగదు అని చెప్పే ఇరాన్ దేశ మహిళా ఉద్యమకారిణి నర్గిస్ అత్యంత సాహసవంతురాలు. 'ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్' అనే ఆమె ఆలోచనని, 1979 నుండి అధికారంలో ఉన్న ఇరాన్ మతప్రభుత్వం నియంత్రించలేకపోయింది. 2022లో కుర్దిష్ అమ్మాయి మసాజినా అమిని, ఇరాన్ మోరల్ పోలి సింగ్‌కు బలైపోయినప్పుడు, ఇరాన్ మహిళలు రోడ్డు మీదకువచ్చి జుట్టుకత్తిరించుకుని చేసిన ఆందోళనకు నర్గిస్ పోరాటం ప్రేరణ. ఆ పోరాటంలో 500మంది మహిళలుచనిపోగా ఇరవై వేలమంది జైలుపాలయ్యారు. అయినా పోరాడు తూనే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏ మతంలో అయినా ఆ మత నియమాల పేరుతో మహిళలపై చేసే అణచివేతను ఎదిరించి పోరాడే మహిళలందరికీ దక్కిన గౌరవంగానే ఈ బహుమతిని భావించాలి. నర్గిస్ మొహమ్మది ఇంజినీరింగు చదివినా జర్నలిస్టుగా పనిచేస్తూ, మానవ హక్కుల కోసం పోరాడుతున్నారు. జైల్లో నుంచే పత్రికలకు వ్యాసాలు రాశారు. ఇప్పుడు ఆమెను జైల్లోనే పెట్టి ఉంచింది అక్కడి మితవాద ప్రభుత్వం. ప్రపంచంలోని ఏమతమైనా స్త్రీలకు సమానత్వాన్ని, స్వేచ్ఛను నిరాకరిస్తూనే ఉన్నది. ఈ కపట వ్యూహాలను పసికట్టవలసిన అవసరం ఉంది. ఇప్పుడు ఇరాన్‌లోనూ ఇతర కొన్నిదేశాల్లో ఈరకమైన నిర్బంధమే కొనసాగుతున్నది. ఇలాంటి సంకెళ్లకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడాల్సిందేనని నర్గిస్‌మొహమ్మది చెప్పిన సందేశం ఎంతో స్ఫూర్తిదాయకమైనది. ఆమె పోరాటానికి జేజేలు. నర్గిస్‌కు నోబెల్ బహుమతి ప్రకటన ఇరాన్ మహిళల ధైర్యసాహసాలను, వారి పట్టుదలను చాటుతున్నదని ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల కార్యాలయం ప్రకటించింది. ఇరాన్‌లోను, ఇతర మరికొన్ని చోట్ల హక్కుల కోసం పోరాడుతున్న మహిళలందరికీ ఇది పురస్కారమేనని అభిప్రాయపడింది. ●



మొహమ్మది నర్గిస్

# యువత భవితకు ఏదీ దిశానిర్దేశం?



డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

దేశ భవిష్యత్తు యువ శక్తిపై ఆధారపడి ఉంటుందనేది తెలిసిందే. జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారి శాతం పెరగడం యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థికాభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది, దేశాన్ని మునుముందు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పనిపాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. అటు ఆర్థికాభివృద్ధికి ఇటు సామాజిక భద్రతకు నష్టంవాటిల్లడం యువతలో అశాంతి పెచ్చరిల్లడం వల్లే కదా! జనాభా పెరుగుదలను అరికట్టడం వలన పిల్లల శాతం తగ్గి జనాభాలో యువకుల శాతం పెరుగుతున్నది. యువకుల్లో 15ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు ఉద్యోగం కోరుకుంటారు. ఎందుకంటే పేదల ఆస్తి, వారి శ్రమే అయితే శ్రమ ఒక్కటే సరిపోదు వృత్తిపరమైన నైపుణ్యం కావాలి. అంతకు ముందు అక్షరాస్యత తప్పనిసరి. ఇవి మన యువతకు ఉన్నాయా అంటే లేవనే చెప్పాలి. యువత నైపుణ్యం కొరవడి ఉద్యోగాలు పొందలేకపోతున్నారని బహుళజాతి కంపెనీలు, అనేక సర్వేలు చెబుతున్న మాటలు వాస్తవ దూరం కాదు. దేశంలో పాలకులు వ్యవహరించే తీరు వలన కోట్ల కొలది యువతీయువకులు నిరాశా నిస్పృహలతో నీరసించిపోతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురి కాబడుతున్నది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే పాలకులు త్రికరణశుద్ధిగా యువతీయువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. చదివిన చదువుకు సరైన ఉద్యోగం దొరకక కనీస సంపాదనకు సైతం నోచుకోక దుర్భర పరిస్థితిలో మన యువత ఉండటం శోచనీయం. డిగ్రీ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. సాంకేతిక పరిజ్ఞానం చాలా వేగంగా అభివృద్ధి చెందడం, జాబ్‌మార్కెట్ కూడా సాంకేతిక విద్య అభివృద్ధి చెందడం వలన యువతకు అనుకూలమైన కావలసిన నైపుణ్యాలను కల్పించగలిగితే సాంకేతిక సాధికారికతో దేశం మెరిసిపోతుంది. ఎందుకనగా ఇంజినీరింగ్ పట్టభద్రులు కూడా సగానికిపైగా నిరుద్యోగులు ఉన్నారు. ప్రపంచంలో అత్యంత అల్పస్థాయిలో సాంకేతిక నైపుణ్యాలను కలిగిన దేశం మనది. మొత్తం శ్రామికులలో కేవలం 4.69శాతం మాత్రమే శ్రామికులకు ఎంతో కొంత నైపుణ్యం కలిగి ఉన్నారు. మొత్తం శ్రామికులలో చైనాలు 24 శాతం, అమెరికాలో 52 శాతం,



యునైటెడ్ కింగ్డమ్ 68 శాతం, జర్మనీలో 75శాతం, జపాన్‌లో 80 శాతం, సౌత్‌కొరియాలో 96శాతం, శ్రామికులకు పూర్తి నైపుణ్యాలతో ఆర్థిక అభివృద్ధికి ఆయా దేశాలలో సహాయపడుతున్నారు. మనదేశంలో మాత్రమే అత్యంత తక్కువ స్థాయిలో నైపుణ్యం కలిగిన శ్రామికులు ఉన్నారు. కావున మనదేశంలో శ్రామికుల నైపుణ్యశాతం పెంచాలి. ముఖ్యంగా యువత సాంకేతిక నైపుణ్యాన్ని పెంచగలిగితే దేశాభివృద్ధి వేగంగా జరుగుతుంది. ప్రపంచ దేశాలలో ఎక్కువగా యువత ఉన్న దేశం మనది. 360 మిలియన్ల యువశక్తి దేశంలో ఉన్నదని అంచనా. మేక్ ఇన్ ఇండియా అచీవ్మెంట్ రిపోర్ట్ ప్రకారం రాబోయే 20సంవత్సరాలలో పారిశ్రామిక ప్రపంచంలో కార్మికశక్తి నాలుగు శాతం తగ్గుతుండగా మనదేశంలో మాత్రం 32 శాతం పెరుగుతుందని అంచనా. మన జనాభాఆర్థిక వ్యవస్థకు నిధిగా ఉన్న సమయం ఇదే. 68 శాతం జనాభా దేశంలో 15 సంవత్సరాల నుండి 64 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారి మూలాన శ్రామిక శక్తి ఎక్కువగా ఉన్న దేశం మనది. నేడు మనదేశ జనాభా 142.8 కోట్ల మందితో ప్రపంచంలో మొదటిస్థానంలో ఉన్నాం. నేడు మొత్తం జనాభాలో 54 శాతం కంటే ఎక్కువ మంది 25 సంవత్సరాల లోపల వారే. 25 శాతం జనాభా 14 సంవత్సరాల నుండి 26 సంవత్సరాల మధ్య వారే. కేవలం ఏడుశాతం జనాభా వారు మాత్రమే 65 సంవత్సరాలు పైబడిన వారు. ఈ విధంగా మన జనాభా ఎక్కువ శ్రామిక శక్తిని కలిగి ఉన్నందున దేశాభివృద్ధికి జనాభా నిధిగా ఉండటం మూలాన ఉపాధి అవకాశాలు కల్పించలేనందువలన ఉపాధి రంగంలో వీరి శాతం కేవలం జనాభాలో రెండు శాతం మాత్రమే. వీరికి మాత్రమే నైపుణ్యాలు అభివృద్ధి శిక్షణ పొంది ఉన్నారు. కావున యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం తక్షణ అవశ్యకత ఉన్నదని గమనించాలి. అప్పుడే మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధిచెందగలదు. యునెస్కో లెక్కల ప్రకారం మన దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీ మ్యాథమెటిక్స్ కోర్సులు చేస్తున్న వారు ప్రపంచంలోనే ఎక్కువ. సేవల రంగాలకు సంబంధించిన విద్యాసాంకేతిక పరిజ్ఞానం నేర్చుకుంటున్న వారు మనదేశంలో 26 మిలియన్లు దాటారు. తద్వారా దేశంలో ఎలక్ట్రానిక్స్ తదితర ఉత్పత్తులను చేయవచ్చును. అలా చేయకుండా మన ప్రభుత్వం ఈ వస్తువులను ఎక్కువగా విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారు. చైనా ఈ విషయంలో యువతకు తగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించి ఇలాంటి వస్తు ఉత్పత్తిని విరివిగా తయారు చేసి ప్రపంచ మార్కెట్లో తనదైన స్థానాన్ని నిలబెట్టుకోగలిగింది. మన మేకిన్ ఇండియా పెట్టుబడిదారులకు ఉపయోగపడే విధంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌గా మారింది. ప్రభుత్వరంగ సంస్థలు లాభాలు ఆర్జించేవాటిగా చూడడం వలన వాటి నిర్వీర్యం చేస్తున్నారు. వాటి ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ప్రభుత్వాలు పెట్టుబడులు పెడితే మానవ వనరులను ఉపయోగించుకుంటే నిరుద్యోగ సమస్య నిర్మూలించి వివిధ వస్తువులను ఉత్పత్తి చేయవచ్చును. అప్పుడే యువతకు భవిత ఉంటుంది. వారికి ఆదాయాలు ఉంటాయి. తద్వారా ఆదాయ అసమానతలు తగ్గిపోతాయి. అంతేగాని మనదేశంలో బిలియనీర్ల సంఖ్య ఎక్కువ అయితే అది ఆర్థికాభివృద్ధి కాదు. ప్రజలకు ఆదాయం లభించడం వల్లనే ఆ ఆర్థికాభివృద్ధి జరుగుతుందని గమనించాలి. ●

10-10Pg5:Layout 1 1/1/02 7:01 AM Page 1



# హమాస్‌తో ఆఖరి యుద్ధానికి ఇజ్రాయెల్ రెడీ

## రంగంలోకి దిగిన లక్ష మంది సైనికులు.. గాజా కథ ముగిసినట్టేనా?

## దాడుల్లో 1100 మందిపైగా మృతి

## 130మంది ఇజ్రాయెలీలను బంధించిన హమాస్




**టెల్‌అవీవ్, అక్టోబరు 9:** హమాస్ (పాలస్తీనా మిలిటెంట్ గ్రూపు) తాను తీసిన గోతిలో తానే పడబోతోందా? అనవసరంగా ఇజ్రాయెల్‌తో కయ్యానికి కాలు దువ్విందా? తన అధీనంలో ఉన్న గాజాను చేజేతులా ఇజ్రాయెల్‌కు అప్పనంగా అప్పగించబోతోందా? ప్రస్తుత పరిస్థితులను గమనిస్తుంటే.. ఆ ప్రశ్నలన్నింటికీ అవుననే జవాబులు వినిపిస్తున్నాయి. తొలుత హమాస్ మెరుపుదాడి చేసి ఇజ్రాయెల్‌కు పెద్ద కుదుపే ఇచ్చింది కానీ, ఇప్పుడు ఇజ్రాయెల్ వేగంగా పుంజుకుంటోంది. అమెరికా సహకారంతో ఇది గాజాపై విజృంభిస్తోంది. యుద్ధం మొదలైన మూడు రోజుల స్వల్ప వ్యవధిలోనే ఇది హమాస్ ఆక్రమించిన భూభాగాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. ఇప్పుడు మొత్తం గాజానే ఆక్రమించేందుకు సన్నద్ధమవుతోంది. ఇందుకోసం ఏకంగా లక్ష మంది సైనికుల్ని రంగంలోకి దింపింది.

అంతేకాదుగాజాపై పూర్తి దిగ్బంధనం విధించబోతున్నట్లు ఇజ్రాయెల్ సోమవారం ప్రకటించింది. ఇంతకుముందే గాజాకు విద్యుత్ సరఫరాను నిలిపివేసిన ఇజ్రాయెల్.. ఇప్పుడు ఆహార, ఇంధన సరఫరాలపై కూడా నిషేధం విధించింది. ఈ విషయంపై ఇజ్రాయెల్ రక్షణమంత్రి యోవ్ గాలంట్ మాట్లాడుతూ గాజా స్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేయాలని నేను ఆదేశాలు జారీ చేశాను. ఇప్పుడు గాజాకు కరెంటు, భోజనం, ఇంధనం సరఫరాలు ఉండవు. అన్ని అంటే హమాస్ అధీనంలో ఉన్న గాజాను సైతం పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని ఇజ్రాయెల్ భావిస్తోంది. ఇప్పటికే తాము హమాస్ రహస్య స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేసామంటూ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలోనే హమాస్ గ్రూపు లేకుండా పూర్తిగా సర్వనాశనం చేసి, గాజాను కూడా ఆక్రమించాలని ఇజ్రాయెల్ పన్నాగం పన్నింది. మరి ఈ కుట్రను హమాస్ ఎదుర్కొంటుందా? లేకపోతే ఇజ్రాయెల్ ముందు లొంగిపోతుందా?అనే తెలియాలంటే మాత్రం వేచి చూడాల్సిందే.ప్రస్తుతం జరుగుతున్న యుద్ధంలో భాగంగా రెండు వైపులా భారీగానే ప్రాణనష్టంతోపాటు ఆస్తినష్టం చవి చూడాల్సి వస్తోంది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్ దేశం ఏర్పడినప్పటి నుంచి పాలస్తీనా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం జరుగుతూ వస్తోంది. చాలా అంశాల్లో ఈ రెండు దేశాల మధ్య సఖ్యత కుదరని పక్షంలో యుద్ధాలకు తలపడుతున్నాయి. అయితే యుద్ధం జరిగిన ప్రతీసారి ఇజ్రాయెల్ పైచేయి సాధిస్తూ వస్తోంది. క్రమంగా భూభాగాలను ఆక్రమిస్తూ తిరుగులేని దేశంగా అవతరిస్తూ వస్తోంది. తాజాగా హమాస్ మెరుపుదాడికి దిగడంతో ఆ ఉగ్రవాద గ్రూపు ఉనికే లేకుండా చేయాలని నిర్ణయించింది. అదే జరిగితే గాజా కథ కూడా దాదాపు ముగిసి నట్టే అవుతుంది. అంటేఅది కూడా ఇజ్రాయెల్‌లో కలిసిపోయే అవకాశం ఉందని నిపుణుల మూసేయడం జరిగింది. జంతువుల రూపంలో ఉన్న మనుషులతో మేము పోరాడుతున్నాం. కాబట్టి.. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుంది అని చెప్పుకొచ్చారు. ఇజ్రాయెల్ తీసుకున్న ఈ నిర్ణయంతో గాజా ఊహించని సంక్షోభంలో పడిపోతుంది. ఓవైపు యుద్ధం, మరోవైపు సంక్షోభం మధ్య గాజా విలవిల్లాడడం ఖాయం. దీనికి తోడు లక్ష మంది సైనికులను బరిలోకి దించి హమాస్‌తో ఇజ్రాయెల్ ఆఖరి పోరాటానికి సిద్ధం అవుతోంది. అభిప్రాయపడుతున్నారు.

**వెలుగులోకి హమాస్ 'సూపర్‌నోవా' నరమేధం:** హమాస్ ముష్కరులు జరిపిన అత్యంత పాశవిక నరమేధం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌పై దాడిచేసి 260 మందికిపైగా ప్రజలను చంపేశారు. చివరికి ఎమర్జెన్సీ ద్వారాల వద్ద కూడా ఉగ్రవాదులు నక్కి ప్రాణాలు రక్షించుకునేందుకు అక్కడికి వచ్చిన వారిని ఉగ్రవాదులు కాల్చి చంపారు. అప్పటివరకు ఉల్లాసంగా సాగుతున్న ఓ మ్యూజిక్ ఫెస్టివల్‌లో ఆకాశం నుంచి రాకెట్లు దూసుకురావడం మొదలైంది. సంగీతాన్ని ఆస్వాదిస్తున్న అమాయక ప్రజలు ఆ ముప్పును గ్రహించలేకపోయారు. మరోవైపు దజన్లకొద్దీ సాయుధ ముష్కరులు దూసుకొచ్చి కాల్పులు మొదలుపెట్టారు. దీంతో ప్రజలు ప్రాణాలు కాపాడుకోవడానికి పరుగులు తీసారు. కానీ, ఎగ్జిట్ ద్వారం చిన్నది కావడంతో ముష్కరులకు చిక్కి చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అత్యవసర ద్వారం వద్ద కూడా ముందుగానే ఉగ్రవాదులు నక్కి మరీ ప్రజలను చంపారు. ఇజ్రాయెల్‌పై హమాస్ ముష్కరులు జరిపిన దాడుల్లో మొత్తం 700 మంది ఇజ్రాయెలీలు చనిపోగా.. ఈ ఒక్క మ్యూజిక్ ఫెస్టివల్ ప్రాంగణంలోనే ఇప్పటి వరకు 260 మృతదేహాలను గుర్తించారు.

**వ్యాన్లలో 50 మంది ఉగ్రవాదులు..!:** ఇజ్రాయెల్‌లో వ్యవసాయం పండుగ, యూదులు ఈజిప్టు నుంచి వలస రావడాన్ని స్మరించుకునే సందర్భాలు కలిసిరావడంతో వరుసగా సెలవులు వచ్చాయి. ఇవి ఏడు రోజులపాటు ఉంటాయి. ఈ సందర్భంగా ఇజ్రాయెల్–గాజా సరిహద్దు సమీపంలో నెగెవ్ ఎడారిలో కిబ్బట్జ్ రీమ్ సమీపంలోని ఓ విశాల ప్రాంగణంలో 'ట్రైబ్ ఆఫ్ నోవా' కంపెనీ 'ది సూపర్ నోవా' పేరిట మ్యూజిక్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేసింది. ఈ పార్టీకి సుమారు 3,000 మంది హాజరైనట్లు కాన్ న్యూస్ వెల్లడించింది. శనివారం ఉదయం పార్టీ జోరుగా సాగుతున్న సమయంలో రాకెట్ల దాడి మొదలైంది. కానీ, మ్యూజిక్ హోరులో వినిపించలేదు. అంతలోనే ఒక్కసారిగా ఎయిర్ డిఫెన్స్ సైరన్లు మోగడం మొదలైంది. ఆ తర్వాత విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కొన్ని నిమిషాల్లో పలు వ్యాన్లలో 50 మంది సాయుధ ముష్కరులు అక్కడికి వచ్చినట్లు ఓ బాధితురాలు ఛానల్ 12కు వెల్లడించారు. ఈ సమయంలో వీక్షకులపై తూటాల వర్షమే కురిసింది. ప్రజలు పారిపోవడానికి వీల్లేకపోవడంతో ఒకచోటకు వచ్చి ఆగిపోవాల్సిన పరిస్థితి నెలకొంది.వాహనాల్లో ఎక్కి తప్పించుకొనేందుకు యత్నించినా.. అవి ముందుకు కదిలే పరిస్థితి లేదు. దీంతో వాటిని వదలి పారిపోయారు.

**హమాస్ స్థావరాలపై దాడులు తీవ్రం:** దక్షిణ ప్రాంతంలో హమాస్ మిలిటెంట్లపై ప్రతిదాడులను తీవ్రం చేసినట్లు ఇజ్రాయెల్ సైనిక ప్రతినిధి రిచర్డ్ హెచ్ట్ తెలిపారు. సుమారు ఏడు నుంచి ఎనిమిది చోట్ల మిలిటెంట్లతో ఇజ్రాయెల్ దళాలు పోరాడుతున్నట్లు చెప్పారు. గాజా సరిహద్దు వెంబడి ఊహించిన దాని కంటే ఎక్కువ చోట్ల చొరబాట్లు జరిగాయని, వాటిని తిప్పికొట్టేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉందని తెలిపారు. మరోవైపు హమాస్ మిలిటెంట్లకు వారి మద్దతుదారుల నుంచి ఆయుధాలు లభించకుండా అడ్డుకుంటామని చెప్పారు. భవిష్యత్తులో ఇజ్రాయెల్‌పై దాడులు చేయడానికి హమాస్ వద్ద ఎలాంటి ఆయుధాలు లేకుండా పూర్తిగా నిర్వీర్యం చేస్తామని హెచ్చరించారు. ఈ క్రమంలోనే గాజాలోని వెయ్యికిపైగా హమాస్ స్థావరాలపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు చేసిందని తెలిపారు. మరోవైపు బీరీ కిబుట్జ్ ప్రాంతంలో 70మందికిపైగా హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించారని, ఐడిఎఫ్ దళాలు వారితో తీవ్రంగా పోరాడుతున్నాయని పేర్కొన్నారు. ఇజ్రాయెల్–హమాస్ మిలిటెంట్ల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో గాజా సరిహద్దులోని ఐదు పట్టణాలను ఇజ్రాయెల్ దళాలు ముందస్తుగా ఖాళీచేయించాయి.ఈ పరిస్థితుల్లో ఇరువైపులా సుమారు లక్ష మందికిపైగా నిరాశ్ర యిలైనట్లు ఐక్యరాజ్యస మితి ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటి వరకు ఇరువైపులా జరిగిన దాడుల్లో 1,100మంది మృతి చెందారు. వీరిలో 700 మంది ఇజ్రాయెల్‌కు చెందిన వారు కాగా, పాలస్తీనాకు చెందిన వారు 400మంది ఉన్నారు. సుమారు 130 మంది ఇజ్రాయెల్ వాసులను బందీలుగాచేసుకున్నట్లు హమాస్‌మిలి టెంట్లుప్రకటించారు.వీరిలోఇజ్రాయెల్ సైనికులు కూడా ఉన్నారు.

**వెలుగులోకి హమాస్ దురాగతాలు:** ఇజ్రాయెల్‌పై మెరుపు దాడికి దిగిన హమాస్ ఉగ్రవాదులు అక్కడి పౌరులపై జరిపిన దురాగతాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ముష్కరులు ఇళ్లల్లోకి చొరబడి పాయింట్ బ్లాంక్‌లో కాల్పులు జరిపి అమాయక పౌరులను పొట్టనబెట్టుకుంటున్నారని ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ శాశ్వత ప్రతినిధి గిలాడ్ ఎర్డాన్ ఆవేదక చెందారు.' క్రూరమైన ఈ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులను వీధుల్లో పిట్టల్ని కాల్చినట్లు కాల్చి చంపుతున్నారు. పురుగుల్ని నలిపినట్లుగా ఇళ్లల్లోకి చొరబడి ప్రజలను పాయింట్ బ్లాంక్‌లో కాల్చేస్తున్నారు. తల్లిదండ్రుల నుంచి పిల్లలను బలవంతంగా లాక్కొని వారిని బంధిస్తున్నారు. గత రెండు రోజులుగా మా దేశం హమాస్ దాడిలో వందలాది మంది పౌరులను పోగొట్టుకుంది. ఇవన్నీ యుద్ధ నేరాలే' అని గిలాడ్ ఎర్డాన్ ఆందోళన వ్యక్తం చేశారు. ష్లోమి, షాచర్ అనే దంపతుల ఇంట్లోకి హమాస్ ఉగ్రవాదులు చొరబడి వారిని అతి కిరాతకంగా చంపేశారు. వీరి ఫోటోలను ఇజ్రాయెల్ ప్రభుత్వం సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసింది.' ఈ జంటను హమాస్ ఉగ్రవాదులు బలి తీసుకున్నారు.వీరి పిల్లలు ఇప్పుడు అనాథలయ్యారు. ఇలాంటి చిత్రాలను షేర్ చేయడం చాలా బాధాకరం. కానీ మాకు మరో అవకాశం లేదు. బాధితులు, వారి కుటుంబాల కోసం తప్పట్లేదు' అని రాసుకొచ్చింది. ఇదిలా ఉండగా, హమాస్ మిలిటెంట్లపై ఇజ్రాయెల్ ప్రతిదాడులను తీవ్రతరం చేసింది. గాజాలోని హమాస్ స్థావరాలపై బాంబుల వర్షం కురిపిస్తోంది. అటుఇజ్రాయెల్ లోనూ హమాస్ దాడులు కొనసాగుతున్నాయి. దీంతో ఇరువైపులా ప్రాణ నష్టం అంతకంతకూ పెరుగుతోంది.






# బుద్ధి మార్చుకోని ట్రూడో..యుఎఇతో 'భారత్' గురించి చర్చ!



**టొరంటో, అక్టోబరు 9:** ఖలిస్థానీ ఉగ్రవాది నిజ్జర్ హత్య వెనుక భారత ఏజెంట్ల హస్తం ఉందంటూ ఢిల్లీతో కయ్యానికి కాలుదువ్విన కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో మరోసారి కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. ' చట్టాలను సమర్థించడం, గౌరవించడంపై ఆయన సామాజిక మాధ్యమాల్లో చేసిన పోస్ట్ ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను పెంచేలా ఉంది. అంతేకాకుండా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ బిన్ జాయెద్‌తో ' భారత్–కెనడా దౌత్య వివాదం' గురించి చర్చించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించడం విశేషం. ' యుఎఇ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్‌తో ఫోన్లో మాట్లాడాను. ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి మేం పరస్పరం ఆందోళన వ్యక్తం చేశాం. పౌరుల ప్రాణాలను రక్షించాల్సిన ఇజ్రాయెల్‌లో ప్రస్తుత పరిస్థితి గురించి మేం పరస్పరం ఆందోళన వ్యక్తం చేశాం. పౌరుల ప్రాణాలను రక్షించాల్సిన ఆవశ్యకత గురించి చర్చించాం. ఇక భారత్ అంశం, చట్టాలను సమర్థించడం, పరస్పరం గౌరవించుకోవడం వంటి అంశాల ప్రాముఖ్యతను గురించి కూడా మేం చర్చించుకున్నాం' అని ట్రూడో రాసుకొచ్చారు. నిజ్జర్ హత్యపై ట్రూడో చేసిన వ్యాఖ్యలతో భారత్–కెనడా మధ్య దౌత్యపరమైన ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ, ఈ ట్వీట్ ఇరు దేశాల మధ్య వివాదాన్ని మరింత పెంచేలా ఉంది. నిజ్జర్‌ను తమ దేశ పౌరుడని పేర్కొన్న ట్రూడో, కెనడా భూభాగంలో జరిగిన ఈ హత్యలో విదేశీ ప్రభుత్వాల ప్రమేయం తమ సార్వభౌమత్వాన్ని ఉల్లంఘించడమేనని వ్యాఖ్యానించారు. ఇప్పుడు చట్టాల గురించి భారత్‌నుద్దేశించి పరోక్ష వ్యాఖ్యలతో మరోసారి రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారు. కాగా ఇటీవల యుకే ప్రధాని రిషి సునాక్‌తోనూ ట్రూడో ఈ వివాదం గురించి చర్చించారు. ' భారత్‌లోని కెనడాదౌత్యవేత్తల తాజా పరిస్థితులను రిషి సునాక్‌కు జస్టిస్ ట్రూడో వివరించారు. ఈ క్రమంలోనే దౌత్య సంబంధాల విషయంలో వియన్నా కన్వెన్షన్ సూత్రాలు సహా సార్వభౌమాధికారం, చట్టపాలనను అన్ని దేశాలు గౌరవించాలనే వైఖరికి బ్రిటన్ కట్టుబడి ఉన్నట్లు సునాక్ పునరుద్ఘాటించారు. ఇరుదేశాల మధ్య పరిస్థితులు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు' అని డౌనింగ్ స్ట్రీట్ గత వారం తెలిపిన విషయం విదితమే.

## 4 నెలలు గడుస్తోన్నా.. ఇంకా మార్చురీలోనే 28 గుర్తుతెలియని మృతదేహాలు!



**భువనేశ్వర్, అక్టోబరు 9:** ఒడిశా మూడు రైళ్ల దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతూనే ఉంది. దేశ రైల్వే చరిత్రలో అత్యంత ఘోర ప్రమాదంగా ఇండియన్ రైల్వే ఒడిశాలోని బహనాగ మూడు రైళ్ల యాక్సిడెంట్‌ను పేర్కొంది. ఈ యేడాది జూన్ 2వ తేదీన ఒడిశాలోకి బాలాసోర్ జిల్లాలోని బహనాగ బజార్ రైల్వేస్టేషన్ సమీపంలో మూడు రైళ్లు ఢీకొన్న విషయం విదితమే. ఈ ఘటనలో 297 మంది మరణించగా, 1100 మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగి 4 నెలలు గడుస్తున్నా, ఇంకి 28 మృతదేహాలను గుర్తించలేదు. ప్రమాదం తర్వాత మృతదేహాలను భువనేశ్వర్‌లోని ఎయిమ్స్‌కు తరలించారు. వాటిల్లో 28 మృతదేహాలు ఇప్పటికీ మార్చురీలోనే ఉన్నాయి. ఈ మృతదేహాలను తొలగించే బాధ్యతలను రైల్వే విభాగం భువనేశ్వర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించింది. వీరిని శాస్త్రీయంగా ఖననం చేసేందుకు పౌర సంస్థ ప్రామాణిక కార్యాచరణ విధానాన్ని జారీచేసింది. ఆ మృతదేహాలకు సంబంధించిన వారు ఎవ్వరూ రాకపోవడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో అధికారులే ఆ 28 డెడ్‌బాడీస్‌కు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఎస్ఒపి జారీచేశారు. సిబిఐ అధికారుల సమక్షంలో మృతదేహాలను కార్పొరేషన్‌కు అప్పగిస్తామని, మంగళవారం అంత్యక్రియలు నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని బీఎమ్సీ మేయర్ సులోచన దాస్ మీడియాకు తెలిపారు. రైలు ప్రమాదంపై దర్యాప్తు చేస్తున్న సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ మృతదేహాలకు శాస్త్రీయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించాలని కోరుతూ ఖుర్దా జిల్లా కలెక్టర్‌కు లేఖ రాసింది. దీంతో బీఎమ్సీ ఈ మేరకు మృతదేహాల ఖననం ప్రక్రియను ప్రారంభించిందని అధికార వర్గాలు తెలిపాయి.

## బిజెపి తొలి జాబితాలో ఏడుగురు ఎంపిలకు చోటు

**న్యూఢిల్లీ, అక్టోబరు9:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగడంతో రాజకీయ పార్టీలు ప్రచార వ్యూహాలకు పదునుపెట్టడం, అభ్యర్థుల ఎంపిక కసరత్తును వేగవంతం చేస్తున్నాయి. ఇక రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు బిజెపి సోమవారం అభ్యర్థుల తొలి జాబితాను విడుదల చేసింది. 41మంది అభ్యర్థులతో కూడిన ఈ జాబితాలో ఏడుగురు ఎంపిలకు చోటు కల్పించారు. అయితే ఈ జాబితాలో మాజీ సిఎం వసుంధర రాజే అనుయాయుల పేర్లు కనిపించలేదు. ఇక జాబితాలో ఎంపిలు రాజవర్ధన్ రాథోడ్, దియాకుమార్, బాబా బాలకాంత్, నరేంద్రకుమార్, భగీరథ చౌధరి, కిరోడిలాల్ మీనా, దేవిజ్ పటేల్‌ల పేర్లున్నాయి. విజయరాజె సింధియా అనుయాయులుగా పేరొందిన ఎమ్మెల్యే నర్పత్‌సింగ్ రాజ్వీ, రాజ్‌పాల్‌సింగ్ షెకావత్‌లకు తొలి జాబితాలో స్థానం లభించలేదు. రాజస్థాన్‌లోనవంబర్ 23న పోలింగ్ జరగనుండగా డిసెంబర్ 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

# టోల్‌ట్యాక్స్ వసూళ్లు నిలిపివేయకపోతే టోల్ బూత్‌లు తగలబెడతాం : రాజ్‌ఠాక్రే



**ముంబయి, అక్టోబర్ 9:** మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్‌ఠాక్రే మహారాష్ట్ర ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో టోల్‌ట్యాక్స్ వసూళ్లను నిలిపివేయాలని సోమవారం డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ కార్యకర్తలు టోల్ బూత్‌లను తగలబెడతారని హెచ్చరించారు. అలాగే చిన్న వాహనదారుల నుంచి టోల్ కలెక్షన్లు అడ్డుకుంటారని చెప్పారు. కాగా, మీడియాతో మాట్లాడిన రాజ్‌ఠాక్రే, టోల్‌ట్యాక్స్ వసూళ్లు పెద్ద స్కామ్ అని ఆరోపించారు. ప్రతియేటా అవే కంపెనీలకు టోల్ వసూళ్ల కాంట్రాక్ట్‌లు ఎలా దక్కుతున్నాయని ప్రశ్నించారు. ఇప్పటికే రోడ్ ట్యాక్స్ చెల్లిస్తుండగా టోల్‌ట్యాక్స్ ఎందుకు చెల్లించాలి అని నిలదీశారు. ఈ డబ్బంతా ఎక్కడకు వెళుతోందని ప్రశ్నించారు. అయినప్పటికీ రహదారులు అధ్వాన్నంగా ఉన్నాయని విమర్శించారు. చిన్న వాహనాలకు టోల్ ట్యాక్స్ ఎత్తివేస్తామంటూ అధికారంలో ఉన్న నాయకులు గతంలో ఇచ్చిన హామీల వీడియో క్లిప్‌లను ప్లే చేయాలంటూ తనదైన శైలిలో అనుచరులతో అన్నారు. మరోవైపు సిఎం ఏక్‌నాథ్ షిండేతో దీని గురించి తాను మాట్లాడతానని రాజ్‌ఠాక్రే తెలిపారు. ఆయన స్పందన చూసిన తర్వాత తమ పార్టీ కార్యకర్తలు రంగంలోకి దిగుతారని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని టోల్ బూత్‌ల వద్దకు వారు వెళ్తారని, చిన్న వాహనదారుల నుంచి టోల్ ట్యాక్స్ వసూలు చేయడాన్ని అడ్డుకుంటారని అన్నారు. ఒకవేళ ప్రభుత్వం తమ కార్యకర్తలపై చర్యలు తీసుకుంటే అప్పుడు టోల్‌బూత్‌లను తగలబెడతామని ఆయన హెచ్చరించారు.

# మయూర్ గ్రూప్‌పై ఐటి శాఖ దాడులు



**భువనేశ్వర్, అక్టోబరు 9:** యుపిలోని కాన్పూర్‌లో మయూర్ గ్రూప్‌పై ఆదాయపు పన్ను శాఖ ఆకస్మిక దాడులు జరిపింది. వరుసగా నాలుగో రోజు కూడా తనిఖీలు చేపట్టారు. ఈ దాడిలో దాదాపు 26 కిలోల బంగారం, రూ.4 కోట్లకుపైగా నగదు స్వాధీనం చేసుకున్నారు. రూ.41 కోట్ల పన్ను ఎగవేతకు ప్రయత్నించి మయూర్ గ్రూప్ యజమాని అడ్డంగా బుక్కయ్యాడు. మయూర్ గ్రూపులో జరిగిన సోదాల్లో ఆదాయపన్ను శాఖ అధికారులు కూడా ఉలిక్కిపడ్డారు. పన్ను ఎగవేతలో అంత పెద్ద మొత్తంలో నగదు, బంగారం దొరుకుతుందని వారు కూడా ఊహించలేదు. ఇప్పటికే 35 చోట్ల 150 మందికిపైగా అధికారులు దాడులు చేస్తున్నారు. 2019లో కూడా సాప్టాను ఉల్లంఘించిన కేసుల్లో కంపెనీ డైరెక్టర్లను అరెస్టు చేశారు. ఇప్పుడు మరోసారి రూ.41 కోట్ల పన్ను ఎగవేత కేసేఉ బయట పడింది. ఈ నగదు9ను అతడు ఓ సీక్రెట్ రూమ్‌లో దాచినట్లు ఆదాయపు పన్ను శాఖ అధికారులు గుర్తించారు. అధికారులు గది కీని వెదికేందుకు నానాతంటాలు పడ్డారు. తాళం కీ కూడా మరో సీక్రెట్ ప్లేస్‌లో దాచినట్లు గుర్తించారు. అతను తాళం చెవిని ఓ కుండలో దాచాడు. ఐటి బృందం గది గోడలోని అద్దం డిజైన్‌లోని తాళాన్ని చొప్పించగా రహస్య గది తెరచుకుంది. కళ్లు చెదిరే సంపద చూసి ఐటి అధికారులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. దాదాపు 26 కిలోల బంగారం, 4.5 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాటు రూ.41 కోట్ల ఎస్ఎఎఫ్‌టిఎ( సౌత్ ఏసియన్ ఫ్రీ ట్రేడ్ ఏరియా) ఫీజు ఎగవేతకూడా ఈ కేసులో వెలుగు చూసింది. ఈ మొత్తం ఆపరేషన్‌లో అనేక అక్రమాలు, పన్ను ఎగవేతలు బయటపడ్డాయి. 50 మంది అధికారులు 35కిపైగా వేరువేరు చోట్ల ఏకకాలంలో ఈ దాడులు చేశారు. ఇందులో రూ.8 కోట్ల విలువైన 26.307 కిలోల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. రూ.4.53 కోట్ల నగదు స్వాధీనం చేసుకున్నారు. సదరు కంపెనీ అక్రమ సంపాదనను దాచడానికి చాలా హైటెక్ సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించిందని తెలుసుకున్న అధికారులు ల్యాప్‌టాప్‌లు, కంప్యూటర్‌లను కూడా సీజ్ చేశారు. రూ.41కోట్ల పన్ను ఎగవేసినట్లు గుర్తించిన ఐటి అధికారులు గంటల తరబడి గ్రూప్ యజమానిని విచారించారు. ఈ క్రమంలో ఎంఎస్ కెపిఐఎల్ ద్వారా రూ.18 కోట్ల నకిలీ కొనుగోళ్లు వెలుగులోకి వచ్చాయి. పన్ను ఎగవేసేందుకు బోగస్ కొనుగోళ్లు జరిపారని, కోట్ల విలువైన కొనుగోళ్లు చూపిన సదరు కంపెనీ అందుకు సంబంధించిన పత్రాలను సమర్పించడంలో విఫలం అయింది. ప్రస్తుతం ఈ కంపెనీ వ్యవహారంపై ఐటి దాడులు కొనసాగుతున్నాయి.

# దేశంలో కులగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ మద్దతు

## కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** మరికొన్ని రోజుల్లో జరగనున్న 5 రాష్ట్రాల ఎన్నికలతోపాటు వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలు ఉన్న వేళ కులగణన అంశం ప్రస్తుతం కీలకంగా మారింది. ఇటీవల బీహార్‌లో అధికారంలో ఉన్న నితీశ్‌కుమార్ ప్రభుత్వం ఆ రాష్ట్రంలో కులగణన చేపట్టి నివేదికను విడుదల చేసింది. ఈ క్రమంలోనే దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పలు రాష్ట్రాలు కులగణన చేపట్టేందుకు ముందుకు వస్తున్నాయి. ఒడిశాలో అధికారంలో ఉన్న నవీన్ పట్నాయక్ ప్రభుత్వం ఇప్పటికే ఒబిసి గణన చేపట్టగా, త్వరలోనే విడుదల చేస్తామని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ కూడా కులగణన అంశాన్ని ప్రధాన అస్త్రంగా చేసుకుని బిజెపిని ఇరుకున పడేయాలని చూస్తోంది. అయితే కులగణన నిర్వహించేందుకు బిజెపి వ్యతిరేకం కావడంతో అదే తమ ఎన్నికల్లో ప్రధాన ఆయుధంగా మార్చుకోవాలని హస్తం పార్టీ యోచిస్తోంది. దేశంలో కులగణనకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. సిడబ్ల్యుసి తీసుకున్న ఈ నిర్ణయాన్ని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అధికారికంగా ప్రకటించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టడమనేది ప్రగతిశీలక, శక్తివంతమైన అడుగుగా ఆయన అభివర్ణించారు. ఇది కీలకమైన ముందడుగుగా చత్తీస్‌గఢ్, హిమాచల్‌ప్రదేశ్, రాజస్థాన్ ముఖ్యమంత్రులు అధ్యక్షతన ఎఐసిసి కార్యాలయంలో సోమవారం జరిగిన సిడబ్ల్యుసి సమావేశానంతరం రాహుల్‌గాంధీ మీడియాతో మాట్లాడుతూ, నాలుగు రాష్ట్రాల్లోని తమ ముఖ్యమంత్రులు కులగణనను కీలకంగా తీసుకుని దీనిపై తగు చర్యలు తీసుకుంటారని చెప్పారు. దేశవ్యాప్తంగా కులాల వారీ సర్వేను మోడీ నిర్వహించకపోవడాన్ని రాహుల్ తప్పుపట్టారు. తప్పుదారి పట్టించే వ్యూహాలతో కులాల సర్వే నిర్వహణకు మోడీ గండికొడుతున్నారని అన్నారు. కులగణనకు ఆయన సిద్ధంగా లేరు. మాకున్న నలుగురు ముఖ్యమంత్రులలో ముగ్గురు ఒబిసిలు ఉన్నారు. 10 మంది బిజెపి ఎంపిల్లో ఒక్కరే ఒబిసి క్యాట గిరికీ చెందినవారున్నారు. ఒబిసిల నుంచి బిజెపి సిఎంలు ఎందురు ఉన్నారు. ఒబిసిలకు మోడీ చేసిందేమీ లేదు. ప్రధానమైన సమస్యల నుంచి వారి దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారు అని రాహుల్ అన్నారు.సిడబ్ల్యుసి సమావేశంలో ఖర్గేతోపాటు కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ప్రియాంకగాంధీ వాద్రా, రాహుల్ గాంధీ,కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సిఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఫేర్‌వెల్‌కు మోగిన నగారా: మల్లిఖార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** భారతీయ జనతాపార్టీ, ఆ పార్టీ భాగస్వాములకు ఉద్వాసన పలికేందుకు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నగారా మోగిందని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తేదీలను ఎన్నికల కమిషన్ సోమవారం ప్రకటించగానే ఖర్గే సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో స్పందించారు. అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రకటనతో బిజెపి, దాని భాగస్వామ్య పార్టీల ఫేర్‌వెల్‌కు నగారా మోగింది. చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తెలంగాణ, మిజోరాం ఓటర్ల ముందుకు కాంగ్రెస్ పార్టీ పూర్తి శక్తిసామర్థ్యాలతో వెళుతుంది. ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం, అభివృద్ధి అనేవి కాంగ్రెస్ పార్టీ ఇచ్చే గ్యారంటీలు అని ఆ ట్వీట్‌లో ఖర్గే తెలిపారు. 2024 ఎన్నికల్లో దేశంలో భారీ మార్పునకు ప్రజలు స్వీకారం చుట్టబోతున్నారని, అయిదు రాష్ట్రాల్లోనూ బిజెపిని అధికారం నుంచి తొలగించనున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సూర్జేవాలా మీడియాతో మాట్లాడుతూ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని 8.5 కోట్ల మంది ప్రజలు బిజెపిని ఇంటికి సాగనం పేందుకు సిద్ధంగా ఉన్నారని, శివరాజ్‌సింగ్ చౌహాన్ అలిసిపోయారని, రిటైర్డ్ కానున్నారని జోస్యం చెప్పారు. మధ్యప్రదేశ్‌లో 2018లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ 114 సీట్లు గెలుచుకుని కమల్‌నాథ్ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చింది. అయితే జ్యోతిరాదిత్యసింధియా, ఆయన విధేయులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో ఆ పార్టీ ప్రభుత్వం మైనారిటీలో పడింది. సింధియా, ఆయన విధేయులు బిజెపిలో చేరడంతో 2020లో అసెంబ్లీలో బలపరీక్షకు ముందే కమల్‌నాథ్ రాజీనామా చేశారు.దీంతో శివరాజ్‌సింగ్ చౌహాన్ సారథ్యంలో బిజెపి తిరిగి అధికారంలోకి వచ్చింది. 230 స్థానాల మధ్యప్రదేశ్ అసెంబ్లీకి నవంబర్ 17న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. చత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లో ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ తిరిగి 2018 తరహాలో విజయం సాధించాలనే పట్టుదలతోఉంది.కాగా ఈశాన్య రాష్ట్రమైన మిజోరంలో నవంబర్ 7న, తెలంగాణలో నవంబర్ 30న ఎన్నికలు జరగనున్నాయి.

# స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం మృత్యుంజయునికి అభిషేకం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 9 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్య కళ్యాణం పచ్చతోరణంలా భక్తుల సందడితో కళ కళలాడుతుంది.సోమవారం ఉదయం నుంచి ఆలయంలో భక్తుల సందడి చోటు చేసుకుంది. సాధారణంగా సోమవారం ఉదయం అభిషేకాలకు భక్తులనుంచి విశేష స్పందన వచ్చింది. ఆదివారం రాత్రి నుంచే భక్తులు తరలి వచ్చారు. ఉదయం నుంచి ఆలయంలో భక్తుల తాకిడిని కట్టడి చేయటానికి ఓ వైపు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,మరో వైపు ఇఓ కె వి సాగర్‌బాబులు పర్యవేక్షించారు.ఆలయఆదా యానికి గండికొట్టె సంప్రదాయాలకు దళారులకుచెక్ పెట్టెం దుకు డెప్యూటీ ఇఓ వెంకట సుబ్బయ్య, ఎఇఓ ధనపాల్‌లు పట్టుదలగా పనిచేసారు. దాంతో ఆలయంలో ప్రత్యేకంగా ప్రవేశించే వారికి చెక్ పడింది.

**అభిషేకాలకు విశేష స్పందన:** ఆలయంలో సోమవారం శివయ్యకు ప్రీతి పాత్రమైన రోజు కాబట్టి దూర ప్రాంతాలు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు అభిషేకాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. దాంతో శివయ్యకు విశేష సంఖ్యలో అభిషేకాలు నిర్వహించారు.కాగా ఆలయంలో నిత్యకళ్యాణం పచ్చ తోరణంలా పూజలు అభిషేకాలు నిర్వహించబడుతుంది. ఓ వైపు స్వామి అమ్మవార్లకు అభిషేకాలతో పాటు రాహుకేతుదోష నివారణ పూజలు, శనీశ్వరునికి ప్రత్యేకాభిషేకాలు, ఇక స్వామి అమ్మవార్లకు నిత్యకళ్యాణం, మృత్యుంజయస్వామికి అభిషేకాలతో పునీతమౌతుంది.

**నిత్యకళ్యాణంకు పచ్చతోరణం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రవేశిస్తే ఎనలేని మధురానుభూతి కల్గుతుంది.ఇక్కడి ఆలయ నిర్మాణామో స్వామి అమ్మవార్ల మహాత్మ్యమో కాని ఆలయంలోని కంచుగడప దాటితే ఇక బయటి ప్రపంచం గుర్తుకురాదు. ఆధ్యాత్మిక చింతక కల్గుతుంది. ఇక ఆలయంలో ప్రవేశిస్తూనే ఎదురుగా చిన్మయముద్ర కల్గిన గురు దక్షిణామూర్తి దర్శనం లభిస్తుంది. ఇక ఎడమవైపును ఆకాశ గణపతి, ఆకాశ గంగ దర్శనం లభిస్తుంది. పక్కనే స్వామి అమ్మవార్ల విగ్రహాలను ఏర్పాటు చేసి నిత్యకళ్యాణం నిర్వహిస్తున్నారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యకళ్యాణోత్సవం దృశ్యం

సోమవారం ఆలయంలోని స్వామి అమ్మవార్ల నిత్య కళ్యాణోత్సవానికి విశేష స్పందన వచ్చింది. గణపతి పూజలు, నవగ్రహపూజలు, యజ్ఞోపవేత పూజలు, మాంగల్యధారణ కార్యక్రమూలు నిర్వహించారు.

**మృత్యుంజయునికి ప్రత్యేకాలంకారాలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయస్వామికి సోమవారంప్రత్యేకాభిషేకాలు,అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు.ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పచ్చకర్పూరంతో అబిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజ మాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.

# శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కనకదుర్గమ్మ సేవకు!

## శ్రీకాళహస్తి ఆలయ ఇఓగా సాగర్‌బాబే కొనసాగింపా?

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 9 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి ఆర్‌డిఓగా పని చేస్తున్న కె.యస్ రామారావును ప్రభుత్వం విజయవాడ దుర్గామల్లేశ్వర కనకదుర్గమ్మ ఆలయ ఇఓగా నియమిస్తూ ఈ నెల 8న ఉత్తర్వులు జారి చేసింది. వెంటనే ఆయనను విధుల్లో చేరాలని ఆదేశించారు.కానీ ఆర్‌డిఓ కె విజయవాడలో చేర వచ్చునని ఇక్కడకు సమాచారం అందింది. ఇక్కడ ఆర్‌డిఓ డ్యూటీల నుంచి మాత్రం రిలీవ్ అయ్యారు.

**ధార్మిక వాది:** శ్రీకాళహస్తి ఆర్‌డిఓగా ఏడాది నుంచి పని చేస్తున్న కె.యస్.రామారావు ధార్మిక వాది తన అభిరుచికి అనుగుణంగా శ్రీకాళహస్తీశ్వరుని



ప్రిన్సిపల్ కార్యదర్శి,దేవాదాయశాఖ కమిషనర్‌లకు జాయినింగ్ రిపోర్టును అందిస్తున్న ఆర్‌డిఓ కె.యస్.రామారావు

యస్.రామారావు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసినా తనకు కుటుంబ సమస్యలున్నాయని తన తండ్రి 97 ఏళ్ళ వయస్సులో ఉన్నారని ప్రభుత్వానికి మొరబెట్టుకున్నారు.కానీ ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయాలనే లక్ష్యంతో సోమవారం ప్రిన్సిపల్ కార్యదర్శి కరికాలవల్లవన్, దేవాదాయశాఖ కమిషనర్ సత్యనారాయణ సమక్షంలో జాయినింగ్ రిపోర్టు ఇచ్చినట్లు సమాచారం. మంగళవారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు సమాచారం. ప్రభుత్వం విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం ఇఓగా సమర్ధవంతంగా పని చేసిన భ్రమరాంబను అక్కడి రాజకీయ నాయకుల వత్తిడితో బదిలీ చేసారు. ఆమె స్థానంలో శ్రీనివాస్ అనే అధికారిని నియమించారు. కానీ ఆయనను దేవాదాయశాఖ చేర్చుకోవటానికి సుముఖత చూపలేదు. కారణం అక్కడి నాయకుల ఆమోదం లేదనే చర్చ సాగింది. దాంతో వెంటనే గతంలో రెండు సంవత్సరాల పాటు శ్రీశైలం ఇఓగా పని చేసిన అనుభవం, టిటిడి ధర్మప్రచార ఇన్‌చార్జిగా పని చేసిన కె.యస్ రామారావును నియమించారు. అయితే శ్రీకాళహస్తి అర్‌డిఓగా పని చేస్తున్న కె.యస్ రామారావును శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా నియమించుకొనుటకు స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి ప్రయత్నించారు. కానీ రామారావుకు విజయవాడ కనకదుర్గమ్మ ఆలయ ఇఓగా ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వటంతో ఇక శ్రీకాళహస్తీశ్వరాలయ ఇఓగా ఆర్ జెసి. కె.వి సాగర్‌బాబే కొనసాగుతారనేచర్చ సాగుతుంది. మరి ఏం జరుగుతుందో అని పరిశీలకులు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.అయితే రామారావు సేవలో తరించే వారు. ఆలయానికి సంబంధించిన ప్రతి కార్యక్రమానికి హాజరై దిశ దేశ నిర్దేశం చేసే వారు. అంతేకాక చుట్టుపక్కల ఉన్న శైవాలయాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించే వారు. అంతేకాక శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే రెండు శివరాత్రులను సమర్థవంతంగా నిర్వహించుటకు దేవస్థానం అధికారులు, పాలకులకు ఎ ంతో సహాకరించారు. అంతేకాక ధర్మకర్తల మండలితో సత్సంబంధాలు కల్గి ఉంటూ పలు గ్రంధాల రూపకల్పనలో కె.యస్.రామారావు సహాకరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో చోటు చేసుకున్న పరిస్థితిని చక్కబెట్టడంలో కె.యస్.రామారావు సమర్థవంతంగా పనిచేస్తారని స్థానికులు కూడా భావించారు.ఆర్‌డిఓ రామారావు గతంలో శ్రీశైలం ఇఓగా సమర్థవంతంగా పని చేసారు. టిటిడి ధర్మ ప్రచార పరిషత్ ఇన్‌చార్జిగా ధార్మిక కార్యక్రమాలను పండిత పామరులకు అందించటంలో ఆయన సేవ సాటిలేనిదని చెప్పవచ్చు. దైవం ఆయన సేవలను శ్రీకాళహస్తీశ్వరుని పాదాల చెంత కాదని విజయవాడలోని దుర్గా మల్లేశ్వరస్వామి లో అవసరముందని అక్కడకు అవకాశం కల్పించారు. రామారావు తాను పని చేసిన ప్రతి చోటు నిర్వివాదాంసులుగా రాణించారు.శ్రీకాళహస్తిలోని రెవెన్యూ సమస్యల పరిష్కారంలోనూ, పరిశ్రమలకు స్థలాలు కేటాయింపుల్లో చుట్టుపక్కల మండలాల తహాశీల్దార్లతో సమన్వయంగా పని చేసారు. అనతి కాలంలోనే అందరి మన్ననలను అందుకున్న కె.యస్, రామారావు బదిలి ఎవరూ ఊహించలేదు.

# బిసి కుల జనగణనకు సిడబ్ల్యుసి ఏకగ్రీవ తీర్మానం చరిత్రాత్మకం

### ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ, అక్టోబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి :** దేశంలో బిసిల కుల జనగణన కోరుతూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సోమవారం చేసిన ఏకగ్రీవ నిర్ణయం పట్ల ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ తరపున హార్షం వ్యక్తం చేస్తున్నామని ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. దేశంలోని బలహీనవర్గాల సామాజిక న్యాయ ప్రస్థానంలో కాంగ్రెస్ పార్టీ నిర్ణయం ఒక గొప్ప ముందడుగుగా నిలిచిపోనున్నది. 2011లో జరిగిన జనగణనలో సామాజిక అంశాల వారీగా జనగణన జరిగి 2015లో నివేదిక మోడీ ప్రభుత్వం ముందుకి వచ్చినప్పటికి ఇప్పటివరకు దానిని బయట పెట్టకపోవడం బలహీనవర్గాలు వ్యతిరేక విధానానికి నిదర్శనమని స్పష్టం చేస్తున్నాం. సోమవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ అత్యున్నత విధాన నిర్ణయ కమిటీ అయిన సిడబ్ల్యుసి ఏకగ్రీవ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన రాహుల్‌గాంధీ దేశంలో బిసిల జనగణన ఎంతో చారిత్రక ప్రాధాన్యత కలిగినదని చెప్పడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో వెంటనే బిసిల కుల జనగణన చేపడుతున్నట్లు చెప్పడం బిసిల ఆకాంక్షను పార్టీ దేశవ్యాప్తంగా ముందుకు తీసుకెళుతుందని రుజువైంది. కాంగ్రెస్ పార్టీకి ప్రస్తుతం ఉన్న నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులలో ముగ్గురు బిసి వర్గానికి చెందినవారు కావడం బిసిలకు కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యానికి నిదర్శనం. ప్రస్తుత 10 రాష్ట్రాల్లో బిజెపి అధికారంలో ఉన్నప్పటికి ఒకేఒక బిసి ముఖ్యమంత్రి కావడం చూస్తుంటే బిసిల పట్ల బిజెపి విధానం ఏమిటో స్పష్టమవుతోంది. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీసుకున్న నిర్ణయం పట్ల రాష్ట్రంలోని బిసి వర్గాలు సంపూర్ణంగా హర్షం వ్యక్తం చేస్తాయని నమ్ముతున్నాం.

# రూ.500 కోట్ల ప్రజాసొమ్ముని తగలేసిన ఎపిడిసి

## టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్‌కుమార్ వీడియో ప్రదర్శన

**అమరావతి, అక్టోబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజల సొమ్ము వారికి తెలియకుండానే ఎంతో చాకచక్యంగా ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేస్తుందో రాష్ట్రమంతా తెలియాలనే, జగన్‌రెడ్డి తన పబ్లిసిటీ పిచ్చి కోసం ఈ నాలుగున్నరేళ్లలో రూ.500 కోట్ల జనం సొమ్ముని తన ప్రచార పిచ్చికి తగలేశారని టిడిపి అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ తెలిపారు.సోమవారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎపిడిసి (ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్) పేరుతో అక్షరాలా నాలుగున్నరేళ్లలో వైకాపా సర్కార్ రూ. 500 కోట్ల ప్రజాధనాన్ని ప్రచార మోజుకి తగలేసిందన్నారు. ప్రజల సొమ్ముని నిస్సిగ్గుగా తన పబ్లిసిటీ కోసం వాడుకోవటం ఈ సోకాల్డ్ సిఎంకే సాధ్యమైందన్నారు.

**వైకాపా సోషల్ మీడియా సిబ్బంది... ఎపి డిజిటల్ కార్పొరేషన్ ఉద్యోగులు:** వైకాపా ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో కేవలం అభ్యంతరకర ప్రకటనల కోసమే రూ.500 కోట్ల ప్రజల సొమ్మును తగలేసిందన్నారు.. దీన్ని ప్రజలు, ప్రతిపక్షాలన్నీ స్కాం అంటుంటే,... ప్రభుత్వమేమో ముద్దుగా స్కీమ్ అంటోందన్నారు.. టిడిపి ప్రభుత్వం గతంలో వివిధ ప్రభుత్వ శాఖలకు ఆయా శాఖలకు సంబంధించిన అంశాల కంటెంట్ తయారీ కోసం కంటెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిందన్నారు.. సదరుకార్పొరేషన్ కంటెంట్ తయారుచేసే శాఖలకు ఇచ్చినందుకు గాను, వాటినుంచి నిర్ణీత రుసుం




వసూలు చేసేవన, జగన్‌రెడ్డి అధికారంలోకి రాగానే అలాంటి కార్పొరేషప్‌ను ఎపి డిజిటల్ కార్పొరేషన్‌గా మార్చారని అన్నారు.ఇలా మార్చాలంటే కేబినేట్ అప్రూవల్ తీసుకోవాలన్నారు. కానీ అదేమీ జరగలేదని మాకున్న సమాచారాన్నిబట్టి తెలుస్తోందన్నారు. వివిధ ప్రభుత్వవ శాఖల పనితీరు పెంపొందించటానికి టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్పొరేషనను వైకాపా ప్రభుత్వం తమ పారీన సోషల్‌మీడియా కార్యకర్తలకు పునరావాస కేంద్రంగా మార్చేసిందన్నారు.. దాదాపు 125 మంది వైకపా వారిని డిజిటల్ కార్పొరేషన్‌లో నియమించారని తెలిపారు. వీరిని నియమించటానికి ఎలాంటి నిబంధనలు, రాతప రీక్షలు నిర్వహించలేదన్నారు. ఇలా నియమించిన వారిలో ఎక్కువ మంది కరుడగట్టిన జగన్‌రెడ్డి వీరాభిమానులే అన్నారు. గతంలో టిడిపి యువ నేత నారా లోకేష్ పై పనిగట్టుకుని విషప్రచారం చేసిన ఇంటూరి రవికిరణ్ వాళ్లలో ఒకరన్నారు.. ఎపి డిజిటల్ కార్పొరేషన్‌లో పనిచేసి చాలా మంది వైకాపా సోషల్ మీడియాలో కూడ కీలక స్థానాల్లో ఉన్నారని తెలిపారు. వీళ్లందరితోపాటు ఐ డ్రీమ్ అనే యూట్యూబ్ కంటెంట్ ఛానల్ యజమానిని నేరుగా ఎపి డిజిటకార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ , చైర్మన్‌గా నియమించారన్నారు. డిజిటల్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వ కార్యకలాపాల ముసుగులో అధికార పార్టీ తన కార్యకలాపాలను చక్కబెట్టుకుంటోదని అన్నారు.

**డిజిటల్ కార్పొరేషన్ ప్రకటనలు...** ఐ ప్యాక్ ప్రకటనల్లోని సమాచారం ఒక్కటే అని అన్నారు. ఎపి డిజిటల్ కార్పొరేషన్‌ప్రభుత్వం , సిఎంని కీర్తిస్తూ, గూగుల్‌కు ప్రకటనలు ఇచ్చినట్టే వైకాపా కోసం పనిచేస్తునన ఐ ప్యాక్ సంస్థ కూడ ఆ పార్టీ ప్రచార ప్రకటనలు కొన్ని గూగుల్‌కు ఇస్తోందన్నారు . కానీ డిజిటల్ కార్పొరేషన్ ఇచ్చే ప్రకటనల్లోని సమాచారం... ఐప్యాక్ సంస్థ వైకాపా తరపున ఇచ్చే ప్రకటనల్లోని సమాచారం ఒకేలా ఉండటమే ఇక్కక కీలక అంశమని అన్నారు. ఐప్యాక్ సంస్థ వైకాపా కోసం గూగుల్ కు ఇచ్చిన ప్రకటనల్లో దాదాపు 5 నుంచి 6వేలవరకు అంశాల్లోని సమాచారం ఒకేలా ఉందన్నారు. ఇదే అంశాన్ని గూగుల్ కూడ గమనించి డిజిటలష్ కార్పొరేషన్ అనేది ప్రభుత్వ సంస్థ అయితే అది రాజకీయ పార్టీల మాదిరిగిగా పొలిటికల్ యాడ్స్ ఇవ్వటమేంటి అనే సందేహం వెలిబుచ్చిందన్నారు.. గూగుల్ సంస్థ లేవనెత్తిన సందేహాలకు ఎపి డిజిటల్ కార్పొరేషన్ సరైన సమాధానం ఇవ్వలేక పోయిందన్నారు. దాంతో గూగుల్ మీరు ఇచ్చే ప్రకటనలు ప్రసారం చేయమని, నిలిపివేస్తామి డిజిటల్ కార్పొరేషన్ ను హెచ్చరించిందన్నారు. ఈ విధంగా ప్రభుత్వ సంస్థ ముసుగులో ఎపి డిజటల్ కార్పొరేషన్‌ను హెచ్చరించిందన్నారు. ఈ విధంగా ప్రభుత్వ సంస్థ ముసుగులో ఎపి డిజిటల్ కార్పొరేషన్ ఈ నాలుగున్నరేళ్లలో దాదాపు రూ. 500 కోట్ల వరకు ప్రజల సొమ్ముని జగన్‌రెడ్డి పబ్లిసిటీ పిచ్చికోసం తగలేసిందన్నారు.

# 28 సాయంత్రం ఆలయ కవాట బంధనం

### 29న 9 గంటల నుండి భక్తులకు దర్శనాలు

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 9, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయూజ పౌర్ణమి అనగా ది.28.10.2023 శనివారం రాత్రి రాహుగ్రస్త చంద్రగ్రహణము సందర్భంగా ఆలయ వైదిక కమిటీ సూచన మేరకు ఆగమ శాస్త్ర ప్రకారం ప్రధానాలయంతో పాటు ఉపాలయాలు అమ్మవారికి ప్రదోష కాల హారతులు నిర్వహించిన అనంతరం సాయంత్రం 6.30 గంటలకు కవాట బంధనం జరుగుతుంది. 29న ఉదయం 3 గంటలకు ప్రధాన మరియు ఉపాలయాలు కవాట ఉద్ఘాటన చేసి దేవతామూర్తులకు స్నపనాభిషేకములు నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల లోపు ఆర్జిత సేవలు నిలుపుదల చేయడమైనది. ఉదయం 9 గంటల అనంతరం భక్తులకు దర్శనం మరియు ఆర్జిత సేవలు ప్రారంభించడం జరుగుతుంది.

**దసరా నవరాత్రుల పర్యవేక్షణ:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఆశ్వీయూజ మాస దసరా నవరాత్రుల ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి, దసరా చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ చంద్రశేఖర్ ఆజాద్‌తో కలసి దసరా-2023 ఉత్సవాలను పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను





క్యూలైన్ షెడ్డు పనులు పర్యవేక్షిస్తున్న చైర్మన్, ఆశీర్వచన మండపంలో రాష్ట్ర మంత్రి ఉషశ్రీచరణ్

క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఇందులో భాగంగా సీతమ్మవారి పాదాల వద్ద కేశఖండ ఏర్పాట్లు, హోల్డింగ్ ఏరియా, ప్రసాదం కౌంటర్లు, స్నానఘాట్లు, షవర్లు, క్యూలైన్ ఏర్పాట్లు పార్కింగ్ ప్రదేశాలు తదితరప్రదేశాల వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. వీరితో ఆలయ ఈఈ లింగం రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు. క్యూలైన్ల మరియు షెడ్ల యొక్క పనులను ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు పరిశీలించి, వీలైనంత త్వరగా మరియు అత్యంత పటిష్టంగా నిర్మించాలని ఆలయాధికారులకు సూచనలు చేశారు.

**ఆలయంలో ప్రముఖులు :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానమునకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కెవి ఉషశ్రీ చరణ్ రాగా ఆలయాధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతించి అమ్మవారి దర్శనం కల్పించారు.

అనంతరం వీరికి వేదపండితులు ఆశీర్వచనాలు అందచేయగా అధికారులు ప్రసాదము శేషవస్త్రము అందచేశారు.

# విద్యా విధానంలో ఎపి ప్రపంచంతో పోటీపడుతోంది: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు9,ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యా విధానంలో ఆంధ్రప్రదేశ్ ప్రపంచంతో పోటీ పడుతున్నామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.గత 52 నెలల్లో మన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సాధించిన అపార మేథ ప్రపంచాన్ని ఆశ్చర్య చకితులను చేసింది.ఇది తనకు అత్యంత సంతోషదాయకమైన విషయమే కాక,లక్ష్యసాధనలో అడుగులు తడబడకుండా వేస్తున్నాననే నమ్మకం కలిగిందన్నారు.ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించిన విద్యార్థిని,విద్యార్థులు ఇటీవల అమెరికా పర్యటించారు.వారు ఐక్యరాజ్యసమితి సదస్సుతో పాటు, ప్రపంచబ్యాంకు,ఐఎంఎఫ్:, కొలంబియా విశ్వవిద్యాలయాల సద్సులు, అంతర్జాతీయ యువజన సమావేశాల్లో పాల్గొన్నారు.ఏపీలో పూర్వ ప్రాథమిక విద్యా విధానం నుంచి ఉన్నత విద్యావరకు తీసుకుని వచ్చిన సంస్కరణలను, సీఎం జగన్ విద్యకు అందించే సహకారాన్ని అమెరికాలో అనర్గళంగా ఇంగ్లీషు మాట్లాడుతూ వివరించారు.అమెరికా శ్వేత భవనంలో వారి యాత్ర సాగింది.సోమవారం సాయంత్రం సీఎం జగన్‌ను ఆయన మజిలీ కార్యాలయంలో కలుసుకుని తమ



సీఎం జగన్‌ను కలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వం తరపున అమెరికాలో కీలకసదస్సుల్లో పాల్గొని వచ్చిన విద్యార్థులు

విదేశీయాన ముచ్చట్లు తెలిపారు.మన పాఠశాలల ఆధునీక సదుపాయాల గురించి.మన సీఎంజగన్ గురించి చెబుతున్నప్పుడు అగ్రదేశాల,అభివృద్ధి చెందిన విద్యార్థులు అబ్బురాని గురయ్యారని తెలిపారు.విమానం గురించి వినడం,ఆకాశంలో వెళ్తున్నప్పుడు చూడటం తప్పించి.దానిలో విదేశాలకు వెళ్తామని అనుకోలేదని విద్యార్థులు చెబుతున్నప్పుడు వినడానికి సీఎం జగన్ ముచ్చట పడ్డారు.ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో మీరు మంచి ఫలితాలను సాధించాలని ఆశీస్సు అందించారు.విద్యాశాఖా మంత్రి బొత్స నారాయణ,అమెరికాలో పర్యటించి వచ్చిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శివలింగమ్మ, చంద్రలేఖ, గణేష్. రాజేశ్వరి, గాయత్రి, రిషితారెడ్డి, యోగీశ్వర్,షేక్ అమ్మాజాన్,మనస్విని సీఎం జగన్ ను కలుసుకుని తమ అనుభవాలు వివరించారు.

# ప్రజల ద్రోహి జగన్‌రెడ్డికి 5కోట్ల జనానికి యుద్ధం

### టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెనాయుడు ప్రకటన

**అమరావతి, అక్టోబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగున్నరేళ్ళుగా జగన్‌రెడ్డి కంటికి వైకాపా ప్రజా ప్రతినిదులు కన్పించలేదని, తాడేపల్లి ప్యాలెస్‌లోకి వారికి అనుమతిలేదని ఎపి టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు.పంచాయతీల నిధులు రూ., 8,600 కోట్లు దారిమళ్లింపును ప్రశ్నించిన వైకాపా సర్పంచ్‌లపై లాఠీ చార్చి చేయించారన్నారు. అక్రమం కేసులో జైల్లో పెట్టారనాననరు. ఎన్నికలు సమీపించటంతో ఇపుడు వైకాపాలోని ప్రజా ప్రతినిధులపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారని దుయ్యబట్టారు. పేదలపై జగన్‌రెడ్డికి కొంగజపం అని పేదలపై చూపేది కపట ప్రేమ అని అన్నారు. పేదలకుజగన్‌రెడ్డిచేసింది నమ్మకద్రోహం అన్నారు.. జగన్‌రెడ్డినిమించిన పెత్తందారుల మరెవరూ లేరన్నారు. పేదల ద్రోహి జగన్‌రెడ్డి మాత్రమే అని విమర్శించారు.

# తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బందోబస్తుకు పోలీసులు సన్నద్ధం

**హైదరాబాద్, అక్టోబరు 9, ప్రభాతవార్త:** తెలంగాణ అసెంబ్లీకి వచ్చే నవంబర్ 30న జరగనున్న ఎన్నికల బందోబస్తు ఏర్పాట్లకు పోలీసు శాఖ సన్నద్ధ మవుతోంది. దేశంలోనే తొలిసారిగా అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమె రాలను ఏర్పాటు చేయడం, వీటిని ఆయా జిల్లాలు, కమిషనరేట్లలోని కం ట్రోల్ రూంలకు అనుసంధానించడం ఒక ఎత్తయితే అక్కడి వ్యవస్థలను హైదరాబాద్‌లోని డిజి కంట్రోల్ రూంకు నేరుగా అనుసంధానం చేయడం మరోఎత్తు. వాస్తవానికి 2018 అసెంబ్లీ ముందస్తు ఎన్నికల వేళలోనే ఈ ఏర్పాట్లు మొదలయ్యాయని చెప్పాలి. అయితే అప్పట్లో చాలావరకు ఈ ఏర్పాట్లు పూర్తికాలేదు. ఈసారి వీటిని పూర్తిస్థాయిలో పటిష్టంగా అమలు చేసేందుకు పోలీసు శాఖ సమాయత్తమవుతోంది. 2011లో హైదరాబాద్‌లో బల్దియా ఎన్నికల సమయంలో పశ్చిమ మండల పరిధిలో కొన్ని ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా అమలుచేసి ఫలితాలు సాధించిన ఈ హైటెక్ భద్రత ఆ తరువాత 2018 అసెంబ్లీ ఎన్నికల్లో చాలావరకు అమలవగా ఈసారి పూర్తిస్థాయిలో అమలుకానుంది. ఈ వ్యవస్థ వల్ల ఎక్కడ ఏంజరిగినా హైదరాబాద్ నుంచి పసిగట్టి తగిన చర్యలు తీసుకునేందుకు అవకాశం వుంటుందని అధికారులు భావిస్తున్నారు.

ఎన్నికలంటే ఆషామాషీ వ్యవహారం కాదన్న సంగతి అందరికి తెలిసిందే. అందునా అసెంబ్లీ ఎన్నికలంటే మరింత కష్టసాధ్యమైన వ్యవహారమన్నది కూడా విదితమే. ఈ ఎన్నికల నిర్వహణ సర్కారీ విభాగాలకు ముఖ్యంగా శాంతి భద్రతలు పర్యవేక్షించే పోలీసు విభాగానికి కత్తిమీద సాములా వుంటోందనేది బహిరంగ రహస్యమే. ఎ న్నికల సమయంలో అల్లర్లు, గొడవలు, పార్టీల నాయకుల మధ్య బాహాబాహీలు కూడా వుంటాయి. వీటివల్ల సామాన్య జనం ఎన్నో ఇక్కట్లు పడడం, దీనివల్ల పోలింగ్ శాతం తగినంత లేక పోవడంతో పాటు కొన్నిసార్లు ప్రజా జీవనంపై ప్రభావం కూడా చూపడం ఎప్పటి నుంచో జరుగుతోంది. అయితే అల్లర్లు, గొడవలు, ఘర్షణలను ని లువరించేందుకు పోలీసులు చాలా సార్లు

> **అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు**
>
> **ఆయా జిల్లాలు, కమిషనరేట్లకు; డిజి కంట్రోల్‌రూమ్‌కు అనుసంధానం**
>
> **ఎక్కడ ఏంజరిగినా క్షణాల్లో పసిగట్టి చర్యలు తీసుకునే అవకాశం.. హైదరాబాద్‌లో గతంలోనే తొలిసారిగా అమలు**

బలప్రయోగం చేసిన ఉదంతాలు కూడా వున్నాయి. వీటన్నింటిని నివారించేందుకు పోలీసు శాఖ ముందస్తు కసరత్తులు చేబట్టి నా అనేకానేక కారణాల వల్ల పూర్తిస్థాయిలో ఆశించిన ఫలితాలు సాధించలేక పోయింది. వీటి నివారణకు తొలిసారిగా 2011 బల్దియా ఎన్నికల సమయంలో హైదరా బాద్‌లోని పశ్చిమ మండల పరిధిలో గల సున్నిత, అతి సున్నితమైన కొన్ని ప్రాంతాలలో పోలీసు శాఖ పెద్ద సంఖ్యలో సిసి కెమెరాలు ఏరా ్పటు చేసి వాటిని పోలీసు కంట్రోల్ రూంకు అనుసంధానం చేసింది.

ఈ ప్రాంతాలలో అమర్చిన కెమెరాల వల్ల ఆయా ప్రాంతాలలో జరిగిన పోలింగ్‌తో పాటు అక్కడ జరిగిన అన్ని ఘటనలు పో లీసు కంట్రోల్ రూంలోని అధికారులు నేరుగా తెలుసుకునేందుకు వీలు కలిగింది. దీనివల్ల ఆయా ప్రాంతాలలో కొన్ని అవాంఛనీయ ఘటనలను పోలీసులు ముందుగానే నివారించ గలిగారు. సిసి కెమెరాలు వున్న ప్రాంతాలలో పోలీసుల నిఘా వున్నా కంట్రోల్ రూంలోని అధికారుల నిరంతర పర్యవేక్షణ వల్ల అల్లరిమూకల కదలికలను ముందుగానే పసిగట్టేందుకు వీలు కలిగింది. దీనివల్ల ఆయా ప్రాంతాలలో ఎలాంటి గొడవలు లేకుండా ఎన్నికలు సాఫీగా జరిగాయి. 2011 బల్దియా ఎన్నికల వేళ హై దరాబాద్‌లో వందల సంఖ్యలో మాత్రమే సిసి కెమెరాలు వుండేవి. ఆ తరువాత 2014లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన సమయంలో తొలిసారిగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల నాటికి హైదరాబాద్‌లో వేల సంఖ్యలో సిసి కెమెరాలు ఏర్పాటయ్యాయి. ఆ సమయంలో మరికొన్ని ప్రాంతాలకు హైటెక్ భద్రతను విస్తరించారు. ము ఖ్యంగా పాతబస్తీలో ఈ వ్యవస్థ వల్ల పోలీసు శాఖకు చాలా వరకు మేలు జరిగిందని చెప్పాలి. ఇక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక పోలీసు విభాగం ఇదివరకెన్నడూ లేనంతగా బలోపేతం అవడంతో పాటు దేశంలోని ఏ పోలీసు శాఖకు లేనంత సాధన సంపత్తిని సొంతం చేసుకుంది. ఇందులో మొదటగా చెప్పాల్సింది లక్షల సంఖ్యలో వున్న సిసి కెమెరాలు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడు ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల ఆధ్వర్యంలో 30 లక్షల వరకు సిసి కెమెరాలు వున్నాయంటే వీటికి లభిస్తున్న ప్రాధా ్యత ను ఊహించుకోవచ్చు. ఇదే సమయంలో నిత్యం కొన్ని వందల సిసి కెమెరాలు ఎక్కడో ఒకచోట ఏర్పాటవుతూనే వున్నాయి. ఇక పోలీసు శాఖ ఆధ్వ ర్యంలో అన్ని ముఖ్యమైన కూడళ్లు, కీలక ప్రాంతాలు, ప్రాముఖ్యం వున్న ప్రభుత్వ, ప్రైవేటు విభాగాల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు వీటిని నేరుగా ఆయా పోలీసు స్టేషన్లలో ఏర్పాటు చేసిన వ్యవస్థలకు అనుసంధానం చేసింది. అక్కడి నుంచి జిల్లా పోలీసు, కమిషనరేట్లలోని కంట్రోల్ రూంలకు అనుసంధానం చేశారు. ఈ వ్యవస్థలను ని రంతరం పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా కొందరు సిబ్బందిని 24 గంటలు పనిచేసేలా నియమించారు. జిల్లా పోలీసు, కమిషనరేట్లలోని పోలీసు కంట్రోల్ రూంలలో వున్న వ్యవస్థలను హైదరా బాద్‌లోని డిజి కంట్రోల్ రూంకు అనుసంధానించారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా వున్న లక్షలాది సిసి కెమెరాలను డిజి కంట్రోల్ రూంతో పాటు బంజారాహిల్స్‌లో కొత్తగా ఏర్పాటైన కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయడం దేశంలో ఇదే తొలిసారిగా చెప్పాలి.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
మంగళవారం, 10 అక్టోబర్, 2023


రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని

## మర్యాదపూర్వకంగా కలిసిన గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి


11లో


సోమవారం విజయవాడలో జరిగిన వైసీపీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం ఇన్‌చార్జ్ కె.కె.రాజు తదితరులు

## ఢిల్లీలో కాళ్లబేరానికి ప్రాకులాడుతున్న టీడీపీ


11లో

యువ గళాన్ని విస్మరించి నాన్మగళం అందుకున్న లోకేష్ -అవినీతి చంద్రబాబు కోసం పురందేశ్వరీ ఢిల్లీ యాత్రలు -విశాఖలో భారీ ఐటీ బిజినెస్ పార్కు : ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖలో 2,300 కోట్లతో

# భారీ ఐటీ బిజినెస్ పార్కు

**మధురవాడలో ఏర్పాటు చేయాలని నిర్ణయం**



విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి

విశాఖ అభివృద్ధికి ప్రభుత్వం వేగవంతంగా చర్యలు చేపట్టింది. ముఖ్యంగా ఐటీ పరిశ్రమలపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా భారీ ప్రాజెక్టులకు తీసుకురావానికి ప్రభుత్వం అడుగుల వేస్తోంది. దసరా నుంచి విశాఖ నుంచే పాలన మొదలవుతుందని నేపధ్యంలో 2,300 కోట్ల తో భారీ ఐటీ బిజినెస్ పార్కు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 18.93 ఎకరాల విస్తీర్ణంలో ఐస్పేస్ పేరుతో ఈ బిజినెస్ పార్కును అభివృద్ధి చేస్తారు. ఈ బిజినెస్ పార్కును మధురవాడలో హిల్‌నెంబర్ -3లో మిగతా 11లో

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కాగడాల ప్రదర్శన


11లో

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు



సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు

## పంచాయితీ అభివృద్ధి సూచికలు

**జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున**



విశాఖపట్నం అక్టోబర్ 9, ప్రభాతవార్త

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా గ్రామ పంచాయితీల్లో జరిగే అభివృద్ధిని అంచనా వేసేందకు 23 రకాల అభివృద్ధి సూచికలకు అనుగుణంగా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రగతి నివేదికలను ఈ నెల 12వ తేదీ లోగా నిర్ణీత ప్రొఫార్మాలో నివేదించాలని అధికారులను ఆదేశించారు. 2023 మార్చి 31నుంచి ఇప్పటి వరకు ఉన్న డేటాను పరిగణలనలోకి తీసుకొని సంబందిత కచ్చితమైన విరాలను అందించాలన్నారు తొమ్మిది రకాల అంశాల్లో ప్రగతి కనబరిచిన పంచాయితీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిగతా 11లో

పేదలందరి ఇళ్ళ నిర్మాణాలను

## త్వరితగతిన పూర్తి చేయండి

**జీవీఎంసీ కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ**


11లో

## విద్యనభ్యసించే విద్యార్థులా? బరువులు మోసే కూలీలా?

**దారకొండ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థుల చేత వెట్టిచాకిరి.. -గ్యాస్ బండలు, బస్తాలు మోయడం కూరగాయలు కోయడం...ఎంత దౌర్భాగ్యం...?**



గూడెంకొత్తవీధి, అక్టోబర్ 9,ప్రభాతవార్త

విద్యార్థుల భవితకై రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో ఉన్నతమైన సౌకర్యాలతో కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా పోటీ పడి విద్యార్థుల సౌకర్యార్థం వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా సక్రమంగా నాణ్యమైన విద్య సంపూర్ణంగా వసతి కలగజేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ అల్లూరి సీతారామరాజు జిల్లా అశ్రమ పాఠశాలలో విద్యార్థులపై వేధింపులపై పాఠశాల యాజమాన్యాలకు మార్పు రావడం లేదు. ఏదో ఘటనతో నిత్యం వార్తల్లో నిలుస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల బెంబేలెత్తిస్తున్న పరిస్థితి. తాము మిగతా 11లో

## రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సదస్సులో సీఎం జగన్మోహన్‌రెడ్డిని కలిసిన కెకె రాజు





విశాఖపట్నం అక్టోబర్ 9, ప్రభాతవార్త

విజయవాడల ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి ప్రజా ప్రతనిధులు సదస్సులో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమవన్వయకర్త రాష్ట్రనెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు నాయకులతో కలిసి పాల్గొని సదస్సు అనంతరం రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 55 ఫిర్యాదులు

**స్వయంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సిపి రవిశంకర్ అయ్యన్నార్**


11లో

## పాయకరావుపేట ప్రభుత్వ పాఠశాలలో ఘోరం..!

**కాంట్రాక్టర్ నిర్లక్ష్యం... ఉపాధ్యాయుల పర్యవేక్షణ లోపంతో విద్యార్థి దుర్మరణం**




8లో

రెండవ విడత నాడు-నేడు

## పనులు వేగంగా పూర్తి చేయండి

**జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ ఆదేశం**


11లో

## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవం


11లో

## చంద్రబాబు విడుదలకోసం హోమం



గాజువాక అక్టోబర్ 9,ప్రభాతవార్త

స్కిల్ డవలప్మెంట్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, తేదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ, ఆయన సురక్షితంగా, నిర్దోషిగా విడుదల కావాలనికోరుతూ హోమం నిర్వహించారు. గాజువాక తేదేపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, విశాఖ పార్లమెంటరీ తేదేపా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సోమవారం వేదపండితుల పర్యవేక్షణలో ఈ హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని తుంగలోతొక్కి అన్యాయంగా చంద్రబాబును అరెస్టు చేసారని రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. సైకో ముఖ్యమంత్రి ఎన్ని కుట్రలు చేసిన తప్పకుండ నిర్దోషిగా చంద్రబాబు నాయుడు విడుదల అవుతారని అన్నారు. సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికలలో ఓటుతో ప్రజలు బుద్ది చెబుతారని, రానున్నది తెదేపా పాలన అని అన్నారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులిస్తేనే సహకారం..విద్యార్థుల 'కల'సాకారం..!

### గురుకులపాఠశాల 'పేరెంట్స్‌మీటింగ్'లో ప్రిన్సిపాల్ మోహన్

కొయ్యూరు, అక్టోబర్10, ప్రభాతవార్త



పాఠశాల అభివృద్ధికార్యక్రమాల్లోనూ, విద్యాభ్యాసానికై తీసుకుంటున్న సరికొత్తమార్పులలోనూ పాఠశాలయాజమాన్యానికి విద్యార్థుల తల్లిదండ్రులు తగుసహకారం అందిస్తేనే, తద్వారా పాఠశాల విజయవంతంగా కొనసాగుతూ విద్యార్థుల 'కల'సాకారమవుతుందని కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ అభిప్రాయపడ్డారు. సోమవారం పాఠశాలకు చెందిన తొమ్మిది, పదితరగతుల విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. సిబిఎస్ఇ సిలబస్‌తో తొమ్మిదో తరగతి ప్రారంభమైందని వివరించారు. విద్యార్థుల వివరాలను ఆన్‌లైన్ చేసేందుకుగాను ముందుగా తల్లిదండ్రులతో విద్యార్థుల అనిరకాల వివరాలను పరిశీలించేయించారు. పాడేరు డివిజన్‌లో సిబిఎస్ఇ సిలబస్‌కి సంబంధించి కొయ్యూరు గురుకులపాఠశాల నోడల్‌గా ఎంపికైందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికై తీసుకుంటున్న చర్యలు, అలాగే విద్యాభ్యాస తీరులో చేపడుతున్న వినూత్నచర్యలగూర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే తల్లిదండ్రుల నుండి వ్యక్తమైన వివిధ రకాల అనుమానాలను నివృత్తిచేసారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకమిటీ చైర్మన్, వైస్‌చైర్మన్, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కక్ష సాధింపు కోసమే చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు

### టిడిపి ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు - సివేరి దొన్ను దొర



అరకులోయ, అక్టోబర్ 9, ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టీ అధినాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై కక్ష సాధింపు కోసమే తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేసారని ఆ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు సివేరి దొన్ను దొర అన్నారు. చంద్రబాబు కు మద్దతు గా అరకులోయ లో రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం దీక్షా శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి 14 ఏళ్ళు సిఎం గా పనిచేసిన చంద్రబాబు ని అక్రమంగా అరెస్టు చేసారన్న విషయం ప్రజలు గమనిస్తున్నా రన్నారు. అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు ఇంకా ప్రారంభం కాలేదని, ఒక్క ఎకరం కూడా టిడిపి హయంలో సేకరించలేదని, అలాంటి రింగు రోడ్డులో రెండు వేల కోట్లు కుంభకోణం జరిగిందని వైసిపి ప్రభుత్వం ఎలా ఆరోపిస్తుందో అర్థం కావ డం లేదన్నారు. కేవలం కక్ష సాధింపు కోసమే తప్పుడు కేసులు పెడుతున్నట్లు ఆయన చెప్పారు. వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యం గా టిడిపి శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు. అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తున్న టిడిపి శ్రేణులు ప్రతి ఇంటికి వెళ్లి కక్ష సాధింపు చర్యలు ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఈ కార్య క్రమంలో పెదలబుడు మేజర్ పంచాయతీ సర్పంచ్ పెట్టెలి దాసుబాబు, మాదల సర్పంచ్ శ్రీనివాసరావు, మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ భూర్జ లక్ష్మి, సివేరి ఇచ్ఛావతి, ఉప సర్పంచ్ విజయ నిర్మల, చందు పాడి, పాండు సుబ్బారావు, కిల్లో జగన్, కిల్లో కుమార్, గంగమ్మ, దామెదర్, త్రినాథ్, మాణిక్యం, బాబురావు, శంకరావు, లైచోన్, కిల్లో దన్ను, అర్జున్, జగబందు, కోగేశ్వరరావు పాల్గొన్నారు.

## అభివృద్దే లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ పయనం

### రాష్ట్ర కోశాధికారి - రమేష్



అరకులోయ, అక్టోబర్ 9, ప్రభాతవార్త:

అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ఆమ్ ఆద్మీ పార్టీ పయనిస్తున్నట్లు ఆ పార్టీ కోశాధికారి సేరా రమేష్ తెలిపారు. సోమవారం అరకులోయ లో ఆ పార్టీ అల్లూరి జిల్లా ఇంచార్జి సాల్మాన్ సుజాత ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న రమేష్ మాట్లాడుతూ దేశం లో, రాష్ట్రం లో అభివృద్ధే ప్రదాన ఎజెండాగా ఆమ్ ఆద్మీ పార్టీ పనిచేస్తుందని చెప్పారు. దేశంలో నాలుగు రా ష్ట్రాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ తన ఉనికిని చాటుకుందని, ఇతర రాష్ట్రాల్లో కూడా ఉనికిని చాటుకుంటుందని చెప్పారు. నేడు ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ పార్టీగా అవతరించి ప్రజల ఆదరణను అందుకుంటుందన్నారు. ఆంద్రప్రదేశ్ లో ఆమ్ ఆద్మీ పార్టీ ని బలోపేతం చేయడం లో బాగంగా పర్యటనలు జరుపుతున్నట్లు తెలిపారు. దీనిలో బాగంగానే అల్లూరి జిల్లా పర్యటన జరిపినట్లు చెప్పారు. ఏఎస్ఆర్ ఇంచార్జి సాల్మాన్ సుజాత ఆధ్యర్యంలో గిరిజన గ్రామాల్లో సేవా కార్యక్రమాలు విస్తృతంగా జరుగుతున్నాయన్నారు. గిరిజనలకు సేవ చేయాలన్న ఆమె తపన అభినందనీయ మన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వరద రాజు మాట్లాడుతూ పార్టీ పేరులోనే సామాన్యుల పార్టీ అని ఉందని, ప్రజలకు సేవ చేయడమే తమ పార్టీ ఉద్ధేశ్యమని చెప్పారు. రాజ్యాంగం కల్పించిన చట్టాలను, హక్కులను తమ పార్టీ పటిష్ట పరుస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో 175 స్థానాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పోటీ చేస్తుందని, ప్రజలు మద్దతు తెలపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కార్యక్రమంకు అధ్యక్షత వహించిన సాల్మాన్ సుజాత మాట్లాడుతూ గత ఏడేళ్ళుగా తాను స్వచ్ఛంద సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేసారు. అయితే రాజకీయంగా సేవలను మరింత విస్తృతం చేయాలన్న ఉద్ధేశ్యంతో రాజకీయాల్లోకి వచ్చినట్లు చెప్పారు. ఆమ్ ఆద్మీ పార్టీ సిద్దాంతాలు చాలా బాగునా న్నయని, పేద ప్రజలకు మంచి చేసే పార్టీ ఆమ్ ఆద్మీ పార్టీ అని, అందుకే ఈ పార్టీలోకి వచ్చినట్లు ఆమె స్పష్టం చేసారు. ఈ కారయక్రమంలో ఆమ్ ఆద్మీ పార్టీ దుంద్రిగుడ మండల నాయకులు వంతల ప్రసాద్, శ్రీకాకుళం జిల్లా నాయకులు డి రమణ పాల్గొన్నారు.

## పాయకరావుపేట ప్రభుత్వపాఠశాలలో ఘోరం!!



### కాంట్రాక్టర్ నిర్లక్ష్యం,,పర్యవేక్షణాలోపంతో విద్యార్థి దుర్మరణం

పాయకరావుపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ఓకాంట్రాక్టర్ నిర్లక్ష్యం పాఠశాల ఉపాధ్యాయుల పర్యవేక్షణలోపం వల్ల అభంశుభం తెలియని ఓచిన్నారి విద్యార్థి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. సంఘటనకు సంభందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లిజిల్లా పాయకరావుపేటలోని దుర్గాకోలనీలో ప్రభుత్వ ప్రాథమికపాఠశాల ప్రక్కన కొత్తగా నూతనపాఠశాల భవనం నిర్మాణంజరుగుతుంది. నిర్మాణదశలో ఉన్న ఈబిల్డింగ్ ఎంట్రన్సులో సుమారు ఏడుఅడుగుల ఎత్తులో సిమెంట్‌తో వేసిన రెండుఅడుగుల వెడల్పు నాలుగు అడుగుల పొడవు గల లింటల్‌రాయిని ఓచిన్నపాటి కర్రపెట్టి అమర్చారు. అమర్చిన రాయికి చిన్నపాటికర్ర సఫోర్టింగ్‌తప్ప ఏఆధారంలేదు. కర్రపొరపాటున జారితే రాయి క్రింద పడిపోతుంది. ఈవిషయం ఆబిల్డింగ్ నిర్మిస్తున్న కాంట్రాక్టర్లకు పర్యవేక్షిస్తున్న ఉపాధ్యాయులకు తెలిసికూడా నిర్లక్ష్యం వహించారు. కాగా ఈబిల్డింగ్ ఆనుకుని ఉన్న పాఠశాలలో నాలుగవతరగతి చదువుతున్న 8ఏళ్ళ చిన్నారి తులసి సిద్దూప్రసాద్ నూతనంగా నిర్మాణం జరుగుతున్న బిల్డింగ్‌వైపు సరదాగా వచ్చాడు.ఇంతలో నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగ్ ముఖద్వారంలో వేసిన లింటల్‌రాయి సఫోర్టింగ్ కర్ర ఊడిపోయి రాయి విద్యార్థిపై పడింది. దీంతో సిద్దూప్రసాద్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. కాగా సిద్దుప్రసాద్ కుటుంభసభ్యులు తమకొడుకు బ్రతికే ఉన్నాడన్న ఆశతో దెబ్బతగిలిన వెంటనే తుని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అప్పటికే సిద్దుప్రసాద్ మరణించినట్లు ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారు. దీంతో సిద్దుప్రసాద్ కుటుంభం శోకసంద్రంలో మునిగిపోయింది. తమకొడుకు మృతికి కారణమైన వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. మృతిడి కుటుంబాన్ని ఆప్రాంత ఎంపిటిసి రమాకుమారి పరామర్శించారు. ఈసంఘటనకు కారణమైన పాఠశాల ఉపాధ్యాయులు, కాంట్రాక్టర్‌పై గట్టిచర్యలు తీసుకోవాలని రమాకుమారి డిమా ండ్‌చేసారు. మృతుడు సిద్దు తండ్రి తులసి సతీష్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్ఐ రమేష్ కేసునమోదుచేసి దర్యాప్తు సాగిస్తున్నట్లు తెలియచేసారు.

## అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలి



చోడవరం, అక్టోబరు 9, ప్రభాతవార్త

ఏపీ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలకు గురవుతున్నారు. రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వానికి చాలా సార్లు రైతుల పండించిన పంటకు ఎకరాకు పదివేలు రూపాయలు రైతుకు సహాయం అందించాలని ఒకేసారి రెండు లక్షల 50వేల వరకు రుణమాజీ చేయాలని ఎరువులు విత్తనాలు పురుగు మందులు సబ్సీడీపై ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్న రైతు సమస్యల పట్ల నేటికీ పరిష్కారం జరగలేదు, అదే విధంగా పాలు రైతులకు లీటరుకు 70రూపాయలు ఇవా ్వలని ప్రభుత్వానికి తెలియజేసిన నేటికీ కూడా సమస్య పరిష్కారం కాలేదని నకిలీ పురుగు మందులు ఎరువులు ప్రైవేటు షాపు నుంచి అమ్ముతున్నా అధికారులు పట్టించుకోక పోవడంతో రైతులు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అధికారులు పురుగుమందు షాపులపై తనిఖీ చేయాలని అటువంటి షాపులపై కేసు నమోదు చేయాలని రైతు సంఘం డిమాండ్ చేస్తోంది. దీనికి సంబంధించి 15వ తేదీన అనకాపల్లిలో రైతు సంఘం ఆధ్వర్యంలో మొదట వమాసభను నిర్వర్తించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని అనకాపల్లి జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించాలని అనకాపల్లి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చెరకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేచలపు వెంకటరమణ, రైతు సంఘ: నాయకులు నరాలశెట్టి సత్యనారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిన్నంగుడ గ్రామంలో బాబు తో నేను

### కరపత్రాలతో ప్రచారం నిర్వహించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, అక్టోబర్ 9, ప్రభాతవార్త:

అరకులోయ మండలం లోని సుంకరమెట్ట పంచాయతీ పరిదిలోకి వచ్చే కిన్నంగుడ గ్రామంలో సోమవారం తెలుగుదేశం పార్టీ అదినాయకుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా బాబు తో నేను కార్యక్రమం జరిగింది. టిడిపి మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, టిడిపి అరకులోయ నియోజకవర్గం ఇంచార్జి కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని చంద్రబాబు అరెస్టు పై కర పత్రాలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనం చంద్రబాబు నాయుడు అరెస్టు అని, దీనిపై ప్రజలకు తెలియజేస్తూ ఇంటింటికి బాబు తో నేను కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజాస్వామ్యానికి ఇది చీకటి రోజులని, ఏపి చరిత్రలో అత్యదిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాయుడు పై తప్పుడు కేసులు బనాయించి అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఇది ప్రపంచంలో ఉన్న ప్రతి తెలుగు వారికి జరిగిన అవమానమని, టిడిపి పార్టీ కి ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ ను చూసి ఓర్వలేక అసహనంతో వైసిపి ప్రభుత్వం ఈ విదంగా వ్యవహరిస్తుందని చెప్పారు. చంద్రబాబు నాయుడు కడిగిని ముత్యంలా బైటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పొద్దు అమ్మన్న, కిల్లో సాయిరాం, రమేష్, ద్రౌపతి, కళావతి, అప్పలరాజు, సౌజన్య, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి బరోసా జగనన్న ఆరోగ్య సురక్ష



### యంపిపి గోము వెంకటలక్ష్మి

రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త

ప్రతీ ఇంటా ఆరోగ్యానికి బరోసా నిచ్చే కార్యక్రమమే జగన్నన ఆరోగ్య సురక్ష కార్యక్రమ లక్ష్యమని రాజవొమ్మంగి యంపిపి గోము వెంకటలక్ష్మి అన్నారు. సోమవారం రాజవొమ్మంగి మండలం వంచంగి సచివాలయం వద్ద సర్పంచులు కూంట్రు కాంతం, తొంటా ఆదిరాజుల అద్యక్షతన జరిగిన వైద్యశిబిరాన్ని యంపిపి వెంకటలక్ష్మి ప్రారంబించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో యంపిపి మాట్లాడుతూ ఇంటింటా సర్వే చేసి వైద్య నిపుణులుతో మెరుగైన ఉచిత వైద్యసేవలను అందించడానికి ప్రభుత్వ ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని వినియోగించు కోవాలన్నారు. మారేడుబాక సర్పంచ్ ఆదిరాజు మాట్లాడుతూ గడపగడపలో ఆరోగ్యమే ప్రభుత్వ ఉద్ధేశ్యమన్నారు. ఆరోగ్య సమస్యల పరిష్కారానికి జగనన్న ఆరోగ్య సురక్ష ఒక వేదిక అని తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి అన్నారు. సంక్షేమ పథకాలుతో బాటు ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు తెలిపారు. అనంతరం వైద్యశిబిరాల్లో సేవలను ప్రజాప్రతినిధులు చూసారు. ఐసిడియస్ సూపర్‌వైజర్ నాగజయలక్ష్మి ఆద్వర్యంలో ఏర్పాటు పోషకాహారస్టాల్‌ను చూసి వర్కర్లు తయారు చేసిన తయారు చేసి వంటకాలను రుచి చూసారు. డా.సుజి, డా.రవీంద్ర, గైనికాలజిస్టు సిహెచ్.మౌనిక, జనరల్ సర్జన్ ధర్మకిషోర్‌లు సంయుక్తంగా 202 మందికి వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. కంటి వైద్యనిపుణులు నానాజీ 59 మందికి కంటిపరీక్షలను చేసారు. మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ పి.సోమరాజురెడ్డి ఆద్వర్యంలో దోమతెరలు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో యంపిపి గోము వెంకటలక్ష్మి, తహాశీల్ధారు వై.వి.సుబ్రమణ్యాచారి, సర్పంచులు కూంట్రు కాంతం, తొంటా ఆదిరాజు, యంపిటిసి కోసూరి చిన్నాలమ్మ, పంచాయతీ వైసిపి కన్వీనర్లు కూంట్రు అర్జున్, మంపా నరసింహ, చవల జయబాబు, గోము అక్కమ్మ, బిత్తరి జయబాబు, కోసూరి ధర్మరాజు, చవల చిన్నారావు, పాతగొలుసుల రమేష్‌బాబు, జర్తా వెంకయ్యమ్మ, పంచాయతీ కార్యదర్శి డి,కృష్ణమూర్తి, సచివాలయ ఉద్యోగులు సుమ్మర్ల రాంబాబు, లోతా నాగసుబ్బలక్ష్మి, చెక్కా రమేష్, దూరిపూడి శ్రీనివాస్‌రెడ్డి, బచ్చలి దబ్బారావు, తమదాల రవికుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ సుధాకర్, యంపిహెచ్ఇఒ లక్ష్మణరావు, సరస్వతి, మురళి, రమ్య, భవాని, కంచెం శ్యామూల్, సింగిరెడ్డి పద్దరాజు, 104 డిఇఒ శ్రీనివాస్, శివకనకరాజు, ఎఎన్ఎమ్‌లు నూకరత్నం, రాజులమ్మ, కుమారి, పి.వి.వి.లక్ష్మి, ఆశవర్కర్లు, అంగన్వడీ వర్కర్లు, వలంటీర్లు పాల్గొన్నారు.

## బొరుగుపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్షపై సర్వే : వైద్యపరీక్షలు

రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త



అల్లూరి జిల్లా రాజవొమ్మంగి పంచాయతీ బొరుగుపల్లి గ్రామంలో జగన్నన ఆరోగ్య సురక్ష కార్యక్రమా నికి ముందుగా రాజవొమ్మంగి పిహెచ్‌సి వైద్యసిబ్బంది ఇంటింటా సర్వే చేసారు. సిహెచ్ఓ రామారావు పర్యవేక్షణలో బిపి, హెచ్‌బి, సుగర్ పరీక్షలను చేసారు. 80 మంది పరీక్షలను వివరాలను నమోదు చేసి టోకెన్ల ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓ రామారావు, ఎఎన్ఎమ్ మహేశ్వరి, హెల్త్అ సిస్టెంట్ సాగిన లక్ష్మయ్య, ఆశవర్కరు లోతా రామయ్యమ్మ, అంగన్వడీ వర్కరు పప్పుల లక్ష్మి పాల్గొన్నారు.

## విద్యార్థిమృతిపై కలెక్టర్ ఆరా!!

### సంఘటనా స్థలాన్నిపరిశీలన

పాయకరావుపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త



నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ బిల్డింగ్ సిమెంటురాయి పడి మృతిచెందిన విద్యార్థి సిద్దుప్రసాద్ మృతిపై జిల్లాకలెక్టర్ ఆరాతీసారు. సోమవారం రాత్రి ఆయన విద్యార్థి మృతిచెందిన నిర్మాణంలో ఉన్న పాఠశాలకు వెళ్ళి సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా బాలుడి మృతదేహం ఉన్న ఆసుపత్రికి వెళ్ళి మృ తదేహాన్ని చూడటంతోపాటుగా బందువులను తల్లిదండ్రులను పరామర్శించారు. ప్రమాదసంఘటన వివరాలు తెలుసుకున్న కలెక్టర్ ఒక ప్రత్యేక కమిటీని వేసి కమిటీ ఇచ్చిన రిపోర్టుపై చర్యలు తీసుకుంటామని అదేవిధంగా మృతుని కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిసింది. సంఘటనా స్థలానికి డిఈఓ వెంకలక్ష్మమ్మ, నర్సీపట్నం ఆర్‌డిఓ తదితరులు పరిశీలించారు. పేటసిఐ అప్పలరాజును ఇందుకు సంభందించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## గంజాయి నివారణకు టోల్‌ఫ్రీ నెంబరుకు తెలుపండి

### : అల్లూరి జిల్లా ఎస్పీ తుహాన్ సిన్హా

రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త

గంజాయి సాగు, రవాణా, అమ్మకం ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే టోల్‌ఫ్రీ నెంబరు 93811 23100కు ఫోన్ చేసి తెలిపితే వెంటనే చర్యలు తీసుకుంటామని అల్లూరి జిల్లా ఎస్పీ తుహాన్ సిన్హా విడుదల చేసి ప్రకటనపై రాజవొమ్మంగి సిఐ షేక్ బాజీలాల్, యస్.హెచ్.ఓ తొర్లపాటి గోపి నరేంద్ర ప్రసాద్, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాధరావులు విస్రృతంగా ప్రచారంతో బాటు ప్రజలకు అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. సమాచారం తెలిపే వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచుతామని అంటున్నారు.

## నేడు రైతులంతా ఈకెవైసి చేయించుకోవాలి

నక్కపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త



ఈపంటనమోదు తర్వాత రైతులకు వ్యవసాయ పధకాలు వర్తించడంకోసం ఈకేవైసి నమోదు తప్పనిసరిగా అధికారులు తెలియచేసారు. రైతులసౌలభ్యంకోసం మండలంలోని అన్ని రైతుభరోసా కేంద్రాలలో సిబ్బంది రైతులకు ఈకేవైసి చేస్తున్నారు. రైతులు బయోమెట్రిక్ విధానంద్వారా కానీ ఆధార్‌లింక్ అయిన ఫోన్‌నెంబర్ ఓటిపి ద్వారా కానీ రైతులు ఈకేవైసి చేయించుకోవాలన్నారు. రైతులు వారియొక్క ఆధార్‌తీసుకుని వెళ్ళి ఈకేవైసి చేయించుకోవాలని తెలిపారు. వ్యవసాయపధకాలు సున్నావడ్డీపంటరుణాలు, వైఎస్ఆర్ ఉచితపంటలభీమా, రైతుభరోసా, పండించిన పంటని ప్రభుత్వం కొనాలన్నా అలాగే ఇన్పుట్ సబ్సిడీ అందాలంటే ఈకేవైసి నమోదు తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. ఆర్‌బికె సిబ్బందికి రైతుభరోసా కేంద్రాలలో అలాగే క్షేత్రపర్యటనచేసి ప్రజాప్రతినిదులకు రైతులకు తెలియచేసి వాలంటీర్ల సహాయంద్వారా ఈకేవైసి నమోదుచేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలియచేసారు.

## రంపచోడవరం జిల్లా సిపియం కార్యదర్శి బొప్పన కిరణ్

రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త



ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో జిల్లాల విభజనలో భాగంగా రంపచోడవరం నియోజకవర్గ ప్రజలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేసాయని రంపచోడవరం జిల్లా సిపియం కార్యదర్శి బొప్పన కిరణ్ ఆరోపించారు. సోమవారం రాజవొమ్మంగి మండలకేంద్రంలో సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు అధ్యక్షతన సిపియం పార్టీ సమావేశం జరిగింది. ఈసందర్బంగా జిల్లా కార్యదర్శి కిరణ్ మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు, పోలవరం వంటి గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్యం, త్రాగునీరు కనీస మౌళిక సౌకర్యాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మూడు ఐటిడిఏలను కలిపి రంపచోడవరం జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసారు. సిపియం ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. జీవోనెంబరు 3, గిరిజన హక్కులు, చట్టాల పటిష్ఠ అమలుకి పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈనెల 15 తేదీన రంపచోడవరంలో జరిగే బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో లోతా రామారావు, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు బి.బాబూరావు, రామరాజు, కె.నూకరాజు, ఎం.సింహాచలం, పి.ప్రసాద్, దేవి, నాగమణి, నాగరత్నం పాల్గొన్నారు.

పొటో : 9రాజవొమ్మంగి 5 : చినరెల్లంగిపాడులో స్వామీజిని కాళ్ళు కడుగుతున్న భక్తులు

## సృష్టిలో హింస దుర్గుణాలను వదలటమే విశ్వహిందూపరిషత్ లక్ష్యం



### స్వామీజీ ఆత్మానందస్వామి

రాజవొమ్మంగి, అక్టోబరు 9, ప్రభాతవార్త

సృష్టిలో హింస, దుర్గుణాలను వదలటమే విశ్వహిందూపరిషత్ లక్ష్యమని ఆత్మానందస్వామి అన్నారు. విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న శౌర్యజాగరణ యాత్ర సోమవారం రాజవొమ్మంగి మండల కేంద్రానికి చేరుకోవడం జరిగింది. షిర్డీసాయిబాబా ఆలయం, వెంకటేశ్వరస్వామి ఆలయాలను ఆత్మానందస్వామి దర్శించుకోవడం జరిగింది. అనంతరం చినరెల్లంగిపాడు, శరభవరం గ్రామాల్లో యాత్ర సాగింది. అన్ని ప్రాంతాల్లో స్వామీజిని కాళ్ళు కడిగి ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్బంగా చినరెల్లంగిపాడులో జరిగిన కార్యక్రమంలో స్వామీజీ మాట్లాడుతూ భక్తిలో ప్రతీ ఒక్కరికీ జ్ఞానం వస్తుందన్నారు. అయోధ్యలో విగ్రహాల ప్రతిష్ఠ జరిగిన రోజున ప్రతీ గ్రామంలో ఉన్న ఆలయాల్లో మామిడి తోరణాలను కట్టి దీప, దూప, నైవేద్యంతో పూజలను చేయాలన్నారు. ఈకార్యక్రమంలో భవన్నారాయణ, అడ్డూరి వీరవెంకట సత్యనారాయణ (సత్యంబాబు), బి.వి.యస్.ఎన్.గుప్త, పాశెం శేషగిరి, చీడిపల్లి శాంతకుమారి, ఉపామహేశ్వరి, లక్ష్మి, భారీ ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల్లో జగనన్నే మానమ్మకం

### విజయవాడ వైసిపి ప్రతినిధుల సదస్సులో

### పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళిభాగ్యలక్ష్మి

పాడేరు,అక్టోబర్ 9,ప్రభాతవార్త:



గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో వైసిపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలుపై రాష్ట్ర ప్రజల్లో జగనన్నే మానమ్మకం ఏర్పడిందని పాడేరు ఎమ్మెల్యే,అల్లూరిసీతారామరాజు జిల్లా వైసిపి అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు.విజయవాడలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధుల సదస్సుసభలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రసంగించారు.రాష్ట్రానికి 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమానికి దిశనిర్ధేశం చేయడం ద్వారా కార్యకర్తలు ఏ రకంగా ప్రజల్లోకి వెళ్లాలి నాలుగు సంవత్సరాలు దిగ్విజయంగా వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేసుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆశిస్సులతో రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జరగడం ద్వారా జగనన్నే మా నమ్మకం తో అనేక కార్యక్రమాలు చేసుకోవడం జరిగిందన్నారు.గతంలో ఎంతో మంది ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించినా,,ఎన్ని పార్టీలు ఉన్నా ఎన్నికల్లో మెనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చిన ఘనత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దక్కిందన్నారు.పరిపాలన విధానంలో ఒక మార్పు తీసుకువచ్చి గాంధీజీ కలలుగన్న గ్రామ స్వారాజ్యాన్ని తీసుకువచ్చి పరిపాలన ప్రతీ ఇంటికి చేరవేసిన ఘనత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తెలిపారు.ఈ నాలుగేళ్ల ప్రభుత్వ పథకాలు దిగ్విజయంగా అమలు చేస్తూ పాలనలో ఎక్కడా అవినీతికి తావులేకుండా పాలన అందించిన ఘనత సిఎం వైఎస్ జగన్ కేదక్కిందన్నారు.గతంలో పరిపాలన చేసిన ముఖ్యమంత్రులకు ఈ ప్రభుతా ్వనికి సిఎం జగన్ పాలనకు ఎంతో వ్యత్యాసం ఉందన్నారు.గతంలో పాలించిన ముఖ్యమంత్రులు బడుగు బలహీన వర్గాల కోసం ఆలోచించని ముఖ్యమంత్రులను చూసామనా ్నరు.వైసిపి ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ,బిసి,మైనార్టీలకు ప్రాధాన్యత ఇస్తూ రాజకీయంగా,ఆర్థికంగా,సామాజికంగా అవకాశాలు ఇచ్చి సాధికారిత చైతన్యం తీసుకువచ్చిన ఘనత సిఎం వైఎస్ జగన్‌దేనన్నాం3జు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన దిశ బడుగు బలహీలన వర్గాలకి రాజకీయాల్లో సదవకాశాలు కల్పించి అంతదరికీ వైసిపిలో సమాన స్థానాన్ని ఇచ్చినటువంటి ఏకఐక నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అని ఎమ్మెల్యేభాగ్యలక్ష్మి అన్నారు.ఓటువేసిన ప్రజలకు జవాబుదారీగా ఉండాలనే లక్ష్యంతో ప్రజాప్రతినిధులందరినీ గత రెండు సంవత్సరాలుగా ప్రజల మద్యే ఉండేలా నిత్యం ప్రజలతో ఉండేలా చేస్తూ జగనన్నే మానమ్మకం,.జనగన్న సురక్ష కార్యక్రమాలు అమలు చేస్తూ తామంతా ప్రజల మద్యే ఉండేలా ఆదేశాలు జారీ చేస్తూ చక్కటి పాలన అధిస్తున్న రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రజలు మద్దతు ఇవ్వాలని మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిగా చేయడానికి కార్యకర్తలంతా సిద్దంగా ఉండాలని ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ఈ సభా వేధికపై నుంచి పిలుపు నిచ్చారు.

## పోలీసుశాఖ సరికొత్తవిధానం..'గంజాయి' నివారణా విభాగం..!

### అక్రమార్కుల వివరాలిస్తే పారితోషికం-వివరాలు గోప్యం

కొయ్యూరు, అక్టోబర్9, ప్రభాతవార్త

అల్లూరిసీతారామరాజు జిల్లాలో గంజాయి నివారణకు అల్లూరిజిల్లా పోలీసుశాఖ సరికొత్త విధానాన్ని తెరపైకితెచ్చింది. గంజాయి సాగుచేసేవారి, క్రయవిక్రయాలు జరిపేవారి, రవాణాచేసేవారి వివరాలను 9381123100 సెల్‌నెంబర్‌కు కాల్‌చేసి తెలియజేయాలని కోరుతూనే, గంజాయి అక్రమార్కుల వివరాలు తెలిపినవారి వివరాలను గోప్యంగా ఉంచడంతోపాటు వారికి తగిన పారితోషికం కూడా ఇవ్వనున్నట్లు ఈమేరకు ప్రత్యేకంగా పోస్టర్లద్వారా, సామాజికమాద్యమాల ద్వారా ప్రచారం చేస్తున్నారు. ఇందులోభాగంగా ఈయొక్క పోస్టర్ ప్రతిని సోమవారం స్థానిక విలేకరులకు కొయ్యూరు సిఐ ఎ.స్వామినాయుడు, కొయ్యూరు,మంప ఎస్ఐలు రాజారావు, లోకేష్‌కుమార్ వాట్సాప్ ద్వారా ప్రదర్శించారు. ఇదిలా ఉండగా గంజాయి నివారణకు జిల్లాఎస్పీ నేతృత్వంలో అమలుచేస్తున్న ఈ సరికొత్త విధానంతో గంజాయిసాగుకు అలాగే క్రయవిక్రయాలు, రవాణాకు బ్రేక్‌పడే అవకాశాలు కనబడుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఫ్లాగ్‌షిప్ పోర్టబుల్ ఎస్ఎస్‌డి టి9ని విడుదల చేసిన సాంసంగ్

జగదాంబ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

భారతదేశపు అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ సాంసంగ్ తమ ఎక్స్టెటర్నల్ స్టోరేజ్ డివైజ్, పోర్టబుల్ సాలిడ్-స్టేట్ డ్రైవ్ (ఎస్ఎస్‌డి) టీ9ను ఈరోజు పరిచయం చేసింది. ఇది స్టోరేజ్ ఆప్షన్స్ 4టిబి వరకు అందిస్తుంది. వేగవంతమైన డేటా ట్రాన్స్‌ఫర్ వేగాన్ని మరియు కావాల్సినంత స్టోరేజ్ సామర్థ్యాన్ని అందిస్తుంది. యూజర్స్‌కు కావాల్సిన నమ్మకం మరియు సౌకర్యాన్ని నర్ధారిస్తుంది.టి9 నాజూకైన డిజైన్‌తోపాటు మెరుపువేగంతో యూఎస్‌బి3.2 జెన్2 ఇంటు2 ఇంటర్‌ఫేస్‌నున కలిగి ఉంది.2,000 ఎంబి/ఎస్‌రీడ్/రైట్ వేగాల వరకు పెరిగిన ఉత్పాదకతను అందిస్తుంది. ఇది టి9 కంటెంట్ తయారీదారులకోసం విచారరహితమైన ఎంపికను చేసింది. సృజనాత్మకతకోసం సమయం కేటాయిస్తుంది.తమ అభిలాషలను పెంపొదించే మెమోరీ పరిష్కారాలు కేటాయించడం ద్వారా ఆధునిక కంటెంట్ సృష్టికర్తలను శక్తివంతం చేస్తుందని, 'పునీత్‌సేథీ, వైస్‌ప్రెసిడెంట్, కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స ఎంటర్‌ప్రైజ్ బిజినెస్ శామ్‌సంగ్ ఇండియా అన్నారు.

## అభిరామ్ ఆధ్వర్యంలో దుర్గాదేవి పందిరిరాట

ఆరిలోవ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు పరిధిలోగల సాలిపేట ఈశ్వరదేవినగర్‌లో దుర్గాదేవి నవరాత్రులు మహోత్సవాలు పురస్కరించుకొని అమ్మవారి పీఠాధిపతి కప్ప అభిరామ్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛణాల మధ్య పందిరిరాటవేశారు. ఈ నెల 15వ తేది నుండి 29వ తేదీ వరకు అంగరంగ వైభవంగా ఉత్సవాలు జరుపుతున్నట్లు అభిరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రరాష్ట్ర సాంస్కృతిక విభాగం డైరెక్టర్ ధూళి రఘు, స్థానిక గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో 'బాబుతో నేను' కరపత్రాలు పంపిణీ

ఆరిలోవ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ స్థానిక 13వ వార్డు ఆరిలోవ లక్ష్మినగర్‌లో వార్డు మహిళ అధ్యక్షురాలు మజ్జి రమణి ఆధ్వర్యంలో 'బాబుతో నేను' అని ప్లే కార్డులు పట్టుకొని సైకో పోవాలి. సైకిల్ రావాలి అంటూ ఇంటింటికి ప్రచారం చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. జగన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు పంగా రధమ్మ, కుర్రి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో వెలగపూడి ఆధ్వర్యంలో వెల్లువెత్తిన టీడీపీ నిరసన

ఆరిలోవ, అక్టోబర్ 8, ప్రభాతవార్త




టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు మద్దతుగా తూర్పు నియో జకవర్గం పరిధిలోగల ఆరిలోవలో తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి సైకో పోవాలి.. సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రజలకు ఎన్నికలు ముందు ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిన జగన్‌రెడ్డికి ప్రజలే తప్పక బుద్ధి చెపుతారని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఒమ్మి అప్పలరాజు, ఏడువాడక సన్యాసిరావు, గాడి సత్యం, ఒమ్మి పోలరావు, లింగం సత్యనారాయణ, రాగతి అచ్యుతరావు, ముగడ రాజారావు, నమ్మి గణేష్ తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## వచ్చే పార్లమెంటు ఆంధ్ర, ఒడిశా, అసెంబ్లీ ఎన్నికలకు సెమీఫైనల్స్!

### -తెలంగాణ సహా ఐదు రాష్ట్రాల్లో శాసనసభ ఎన్నికలు

### -ఎంపీ విజయిసాయిరెడ్డి



విశాఖపట్నం అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో మరో తెలుగు ప్రాంతం తెలంగాణ ఛత్తీస్ గఢ్ సహా ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ డిసెంబర్ మొదట వారంలో పూర్తవుతుందనిఈ ఐదు రాష్ట్రాల్లోనూ రెండు తెలుగు రాష్ట్రాలకు సరిహద్దుల్లో ఉన్న ఒక్క ఛత్తీస్‌గఢ్ లో మాత్రమే నక్సలెట్ల సమస్య కారణంగా రెండు దశల్లో పోలింగు జరుగుతుందని చీఫ్ ఎలక్షన్ కమిసనర్ ప్రకటించారు. రెండు సరిహద్దు రాష్ట్రాలతో సహా ఎన్నికలు జరిగే 5రాష్ట్రాల ఫలితాలపై ఏపీ ప్రజలకు ఆసక్తి ఉండడానికి కారణం లేకపోలేదు 2024 ఏప్రిల్ మే మాసాల్లో జరిగే 18వ లోక్‌సభ ఎన్నికలకు ఐదారు నెలల ముందు ఈ ఎలక్షనలను వచ్చే పార్లమెంటు ఎన్నికలకు సెమీఫైనల్స్‌గా పరిగణించడం వల్ల తెలుగువారి దృష్టి వీటిపై ఉంటుంది. డిసెంబర్ 3న వెలువడే ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలే 2024లోక్‌సభ ఎన్నికల ఫలితాలకు దిక్సూచిగా ఉంటాయనుకోవడానికి వీలులేదు. ఎందుకంటే ఐదు సంవత్సరాల క్రితం 2028లో చివర్లో జరిగిన 5రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ ఎక్కడా విజయం సాదించలేదు. ఒకే లోక సభ స్థానమున్న అతి చిన్న రాష్ట్రం మిజోరంలో మాత్రమే ఎన్డీఏ భాగస్వామి మిజోనేషన్ ఫ్రంట్ విజయం సాధించింది. ఓట్ల లెక్కింపు తర్వాత ఈ ఐదింటిలో పెద్ద రాష్ట్రాలైన మధ్యప్రదేశ్, లో రాజస్తాన్ లో 25ఎంపీ సీట్లు కాంగ్రెస్ బీజేపీలలో ఏ ఒక పార్టీకి సొంతంగా మెజారిటీ రాకున్నా హస్తం పార్టీ తన ప్రధాన ప్రత్యర్థి కన్నా ఎక్కువ స్థానాలు గెలుచుకుని అక్కడ చిన్నాచితకా పార్టీలు, ఇండిపెండెంట్ల పనిచేయగలిగింది. అయితే ఏడాది తర్వాత దివంగత కాంగ్రెస్ నేత మాధవరావు సింధియా కుమార్డు కేంద్ర మాజీ మంత్రి జ్యోతిరాదిత్యసింధియా బీజేపీ లో చేరిన తర్వాత ఆయనతోపాటు 15మందికి పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ నాయకుడని అనుసరించి శాసనసభ్యత్వానికి రాజీనామా చేశారు తరువాతీ జరిగిన ఉప ఎన్నికల్లో వారంతా బీజేపీ టికెట్ పై అసెంబ్లీకి ఎన్నికవడం వంటి పరిణామాల కారణంగా మాజీ సీఎం శివరాజ్‌సింగ్ చౌహాన్ నేతృత్వంలో బీజేపీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చింది. బీజేపీ ఇంత సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న రాష్ట్రం ఇదే 2000నంబంర్ 1 వరూ మధ్యప్రదేశ్ లో అంతర్భాగంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో కూడా 2003 చివరి నుంచి 2018ఆఖరు వరకూ బీజేపీ 15ఏళ్లు అధికారంలో ఉంది అయితే కిందటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయం సాధించింది. ఇక బీజేపీకి మొదట్నించీ గట్టి రాజకీయ పునాదులున్న రాజస్తాన్ 1993 డిసెంబర్ అసెంబ్లీ ఎన్నికల నుంచీ బీజేపీ కాంగ్రెస్‌పార్టీలు ఒకదాని తర్వాత ఒకటి అధికారంలోకి రావడం ఆనవాయితీగా మారింది. ప్రతి ఐదు సంవత్సరాలకు రాష్ట్రంలో పాలకపక్షాన్ని మార్చడం రాజస్తానీయులకు అలవాగుగా మారింది. కిందటిసారి జరిగిన ఛత్తీస్‌గఢ్ మధ్యప్రదేశ్ రాజస్దాన్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకూ పొంతన లేకపోవడం అప్పటి విశేష రాజకీయ పరిణామం ఈ మూడు చోట్ల అధికారంలోకి రాలేకపోయిన బీజేపీ లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం అక్కడి మొత్తం 65పార్టీమెంటు సీట్లలో 61కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. ఛత్తీస్‌గఢ్‌లో ని మొత్తం 90అసెంబ్లీ సీట్లలో 68 కైవసం చేసుకున్న తర్వాత అర్నెల్లు తర్వాత మొత్తం 11లోక్‌సభ సీట్లలో లోక్‌సభ సీట్లలో రెండే రెండు గెలుచుకోవడం దిగ్భాంతి కలిగించింద అంటే ఈ ఉత్తరాది హిందిరాష్ట్రాల్లో వాటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాలకూ వెంటనే జరిగిన పార్లమెంటు ఎన్నికల ఫలితాలకూ కిందటిసారి అసలు పోలిక లేకుండా పోయింది. మరి 2023-2024 ఎన్నికల్లో కూడా అలాంటి ఫలితాలే వస్తాయా? ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికలు 18వ లోక్‌సభ కు జరిగే ఎన్నికల దిశను నిర్ధేశిస్తాయా? అనే ప్రశ్నలకు జవాబు చెప్పడం కష్టమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## తోటగరువు పాఠశాలలో హ్యాండ్ వాష్ ప్రోగ్రాం

ఆరిలోవ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డు పరిధిలోగల తోటగరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం మ్యాజిక్ బస్ ఆధ్వర్యంలో హ్యాండ్ వ్యాష్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి.కె. దుర్గభవాని మాట్లాడు తూ పాఠశాలలో విద్యార్థులు సబ్బుతో చేతులు కడగడం ద్వారా ఆరోగ్యకరంగా ఉంటామని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బాక్స్ టిఎండి ఆర్. శంకర్, డి. సాయిరామ్ , కె.యూష్మ పాల్గొన్నారు.

## డివిజనల్ పిఆర్‌ఓగా భాధ్యతలు స్వీకరించిన నారాయణరావు


జగదాంబ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



సమాచార పౌర సంబంధాల శాఖ, విశాఖపట్నం కార్యాలయంలో నూతన డివిజనల్ పిఆర్‌ఓగా డి.నారాయణరావు సోమవారం భాధ్యతలు స్వీకరించారు. నారాయణరావు ఇంత వరకు విజయనగరంలో ఎపిఆర్వోగా పనిచేసి పదోన్నతిపై జిల్లాకు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ డా.ఎ.మల్లిఖర్జునను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేసి శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా భాధ్యతలు స్వీకరించిన నారాయణరావును సమాచార పౌరసంబంధాల శాఖ జాయింట్ డైరెక్టర్ వి.మణిరామ్ అభినందించారు. ఇతర అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఆకట్టుకున్న మనోమెలోడీస్ సినీ సంగీత విభావరి

జగదాంబ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మనో మెలోడీస్ ఆద్వర్యంలో సోమవారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో మనోపల్లవులు శీర్షికన నిర్వహించిన సినీ సంగీత విభావరి కార్యక్రమం ఆద్యంతం అందరిని ఆకట్టుకుంది.ఇందులో బొమ్మిడి సత్యనారాయణ , మనుపల్లా పాడిన మల్లెపూలు ఘొల్లుమన్నవి, ఎంటి.నాయుడు,కాంతి పాడిన ప్రేమా ఎందుకని, గోపాల కృష్ణ, మాధురి పిడిన జిల్లాయిలే జిల్లాయిలే, బాబ్జి,రమణి పాడిన అందగాడా నిండు చందురూడావంటి గీతాలు రసహృదయాలను రంజింపచేసాయి.వీరితోపాటు జగదీష్‌కుమార్ అంబికా, శ్వేత, జాస్మిన్, గంగాధర్ , వేణుగోపాల్, నాగు తదితరులు పాడిన పల్లవులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఘంటసాల స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకుడు చెన్నాతిరుమలరావు, సీనియర్ నాయకులు కొణతాలరాజు, షోషల్ మీడియా స్టేట్ చైర్మన్ సన్‌మూర్తి,సిహెచ్ సంగీతరావులు పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసారు.

## శ్రీ కళ్యాణవెంకటేశ్వరస్వామి దేవాలయంలో లక్ష తులసి పూజ



అగనంపూడి , అక్టోబర్ 9, ప్రభాతార్త

అగనంపూడి శాంతి నగర్‌లో వెలిసినటువంటి శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి స్వామి దేవాలయంలో పవిత్రోత్సవ భాగంగా మూడో రోజు అయనటువంటి సోమవారం లక్ష తులసి పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా ఈకే చారి దంపతులతో అలాగే శాంతినగర్ కాలనీలో గ్రామ ప్రజలు అందరూ విచ్చేసి ఈ లక్ష తులసి పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు. ఇందులో ఆలయ కమిట ఈసాయిబాబు నాయుడు నర్సింగ్‌రావు కృష్ణారావు సోమశేఖర్ గురునాధ్ సత్యనారాయణ మేడిశెట్టి ఉమామహేశ్వరరావు ఇందులో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## చిన్నపాటి స్కాంకు ప్రపంచ స్థాయి నాయకుడిని లోపలవేస్తారా?

### -ఎంపి విజయసాయిరెడ్డి



జగదాంబ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

చంద్రబాబుకోసం దేశంలోని టాప్ 10 లాయర్లలో నలుగురు, వారి బ్యాటరీ ఆఫ్ అడ్వకేట్స్‌తో మూడు కోర్టుల్లో అనేక వ్యాజ్యాలు నడుపుతున్నారు. అన్యాయంగా ఎలా అరెస్టు చేసారు? చిన్నపాటి స్కాంకు ప్రపంచస్థాయి నాయకుడిని లోపల వేస్తారా? అంటూ సామాజిక వర్గ ప్రముఖులు ఆర్తనాదాలు చేస్తున్నారు. చట్టం అందరికి ఒకటి కాదా అని రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

## అబద్దాన్ని నిజమని నమ్మించే జగన్‌రెడ్డి

### -టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్



అనకాపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

పచ్చి అబద్దాన్ని సైతం నిజమని నమ్మించి జనాలను మోసం చేయడంలో జగన్‌రెడ్డి మించిన వారు ఎవరూలేరని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసన మండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ వైసీపీ ప్రభుత్వంపై ఘాటుగా విమర్శలు చేశారు. అసలు రాష్ట్రానికి జగన్ ఎందు కావాలి? ప్రత్యేక హోదా తీసుకువచ్చి రాష్ట్రంలో ఉన్న యువతరానికి 5లక్షలు ఉద్యోగాలు ఇచ్చినందుకా?వెనుకబడి జిల్లాలకు ఈ విభజన చట్టంలోని నిధులు తీసుకువచ్చినందుకా? విశాఖపట్నం రైల్వే జోన్ తీసుకువచ్చి యుతవకు ఉద్యోగ ఈవకాశాలు కల్పించినందుకా? గంగవరం పోర్టు 32వేల కోట్ల విలువగల ప్రభుత్వ ఆస్తిని కారు చౌకగా ఆదానికి 646 కోట్లకి కట్టబట్టినందుకా?విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ మీ పార్లమెంటు సభ్యులు రాజ్యసభ సభ్యులు 32 మంది ఉండి నిలదీసినందుకా విభజన చట్టంలోని హామీలను విఫలమమైనందుకా? అధికారంలోకి వచ్చిన వారం రోటుల్లోనే ఉద్యోగులకు సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి ఉద్యోగులను నమ్మించి నాలుగున్నర సంవత్సరాలు తర్వాత జిపిఎస్ అని మాట మార్చినందుకా? సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామని దశలవారిగా నిషేధం చేస్తామని మద్యం ఆదాయం తోటే బ్యాంకులకు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకున్నందుకా? ఆంధ్రప్రదేశ్ ను అప్పులు కుప్పగా మార్చి ప్రజలపై పది లక్షల కోట్లు పైగా రుణభారం మోపినందుకా? పోలవరం ప్రెజెక్టు ను అమరావతి రాజధానిని నిర్వీర్యం చేసేసి రాష్ట్ర రైతాంగానే నిండా ముంచినందుకా రాష్ట్రంలో ఉన్న చక్కెర ఫ్యాక్టరీ లు ఆధునీకరణ చేస్తామని చెప్పి మోసగించి మూసివేసినందుకా ఇలా రా ష్ట్ర ప్రజలను మోసగించి జగన్‌రెడ్డిఅవసరం వైసీపీ అడగడం చూస్తేంటే జగన్‌రెడ్డి ఎమ్మెల్యేలు ఎంపీలు రాష్ట్రాన్ని 2లక్షల 50వేల కోట్టు రూపాయలు దోచుకుని దాచుకున్నందుకా జగన్ అవసరం రాష్ట్రానికి అని నాగజగదీష్ ప్రశ్నించారు. 2019మార్చిలో 76 రూపాయలు ఉన్న పెట్రోల్ ధరను 112 రూపయాలు పెంచినందుకా 68 రూపాయలు పెంచినందుకా ఎన్నడూ లేని విధంగా చెత్తపన్ను మరుగుదోడ్డు పన్ను ఖాళీ స్థలంపై పన్ను అద్దె ఆధారంగా భూమి విలువ ఆధారిత పన్ను వేసినందుకాఏపీ కు జగన్ కావాలి? నాలుగున్నర సంవత్సరాలు పెన్షన్ 2000 నుంచి 300చేస్తానని దగా చేసి ప్రతి సంవత్సరం 250చెప్పుని పెంచుకుంటూ పోతానని చెప్పడం మోసం కాదా 3వేలు ఇవ్వనందుకా జగన్ కావాలి? ఇక నిత్యవసర వస్తువులు ధరలు సకాలంలో అదపు చేయలేక పేదల జీవన ప్రమాణాలు దెబ్బతీసినందుకా? సంక్షేమమిచ్చి పది రెట్లు పన్నులు ప్రజల నుంచి దోచుకున్నందుకా జగన్ కావాలి?సాక్షి పేపర్ మాత్రమే ప్రజలు చదవాలని వాలంటీర్లుకు ప్రభుత్వం ధనం 200రూపాయలు చొప్పున ఇచ్చి వందల కోట్లు దోచుకున్నందుకా?ఏపీ కి జగన్ అవసరం లేదని ఇప్పటికే ప్రజలు విసిగి వేసారి భయం గుప్పెట్లో ఉన్నారని, ప్రజల సహనం కోల్పోయారని జగన్‌కు బై బై ,చెప్పే రోజులు వచ్చేయని నీ అవసరం అక్కరలేదని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. ఈసమావేశం పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కే కే వి ఏ నారాయణరావు జిల్లా అధికార ప్రతినిధి కడిమిశెట్టి సింగ్ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దాడి జగన్ రైతు నాయకులు బుద్ధ మహాలక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### -జిల్లా ఎస్పీ కె వి మురళీకృష్ణ

అనకాపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించువలసిందిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు. స్పందన ఫిర్యాదులపై తీసికున్న చర్యలపై నిర్ణీత సమయంలో నివేదికను అందించాలని అధికారులకు సూచించిన జిల్లా ఎస్పీ నేటి పోలీసు స్పందన కార్యక్రమానికి53ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు చీటింగ్ తదితర ఫిర్యా దులు అందాయి. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కారవేదిక స్పందన కార్యక్రమం లో భాగంగా జిల్లా ఎస్పీ నేరుగా ఫిర్యాదు దారుల నుంచి అర్జీలనున స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగతెలుసుకొని వారి సమస్యలను క్షుణంగా పరిశీలించారు ఫిర్యాదు దారులు సమస్యలను ఎప్పీ ముందు స్వేచ్ఛగా విన్నవించుకోగా ఎస్పీ సానుకూలంగా స్పం దించి సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని బాదితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈకార్య క్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) బి విజయభాస్కర్ ఎస్పై వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్యాస్‌బ్యాక్‌తో ఫెస్టివ్ బొనాంజా ను ప్రారంభించిన ఐసిఐసిఐ బ్యాంక్

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

పండుగ సీజన్ ప్రారంభంతో తమ కస్టమర్‌లకు అద్భుతమైన ఆఫర్‌లు డిస్కౌంటులు , 26వేలు వరకు క్యాస్‌బ్యాక్‌లతో ఫిస్టివ్ బొనాంజాను ప్రారంభించనట్లు ఐసిఐసిఐ బ్యాంక్ ప్రకటించింది. బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ యూపీఐ ని రూపే క్రెడిట్ కార్డులు ద్వారా ఉపయోగించడం కార్డులెస్ ఈఎంఐ ద్వారా కస్టమర్లు తమకు ఇష్టమైన బ్రాండ్‌లన నుంచి వివిధ వస్తువులను కొనుగోలు చేయడం ద్వారా ఈ ప్రయోజనాలను పొందవచ్చు, ఈ ఆఫర్‌లు బ్యాంక్ కార్డులను ఉపయోగించిన ఎడల నో-కాపస్ట్ ఈఎంఐ ల రూపంలో కస్టమర్‌లకు అందుబాటులో ఉంటాయి పండుగ సీజన్ లో కస్టమర్‌ల వివిధఅవసరాలను తీర్చడానికి బ్యాంక్ ఈ ఆఫర్‌లను తీర్చిదిద్దింది.ప్రముఖ బ్రాండ్‌లతో కలిసి ఈ ఆఫర్స్ అందిస్తుంది. ది బిగ బిలియన్ డేస్ సేల్ కోసం ఫ్లిప్‌కార్డుతో మింత్రా బిగ్ ఫ్యాషన్ ఫెస్టివల్ అక్టోబర్ 6నుంచి 19వరకు ఆమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ అక్టోబర్ చివరివారం వరకు బ్యాంక్ భాగస్వామ్యం కలిగి ఉంది.

## మద్యపాన నిషేధం అమలు ఎక్కడ జగన్ ?

### -మద్యం వల్ల కెజిహెచ్‌లో 3 నెలల్లో 1075 మంది అనారోగ్యంపాలయ్యారు

జగదాంబ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మద్యపాన నిషేధం అమలు చేస్తేగాని మళ్లీ ఓటు అడగను అని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చెప్పారని, ఒక్కమద్యం మీద 98 వేల కోట్లు అంటే ఒక చిన్నరాష్ట్రం బడ్జెట్‌తో సమానం అన్నారు. ఈ నాణ్యత లేని మద్యం వల్ల ఉదర కిడ్నీ సమస్యలతో హాసి ్పటల్‌పాలు అవుతున్నారన్నరు. ఒక్క కెజిహెచ్‌లో గడిచిన మూడు నెలల్లో 1075 మంది మద్యం వల్ల అనారోగ్యంతో చేరారరన్నారు. రానున్న రోజుల్లో మద్యం అమ్మకాలు కూడా తాకట్టుపెట్టిమరి డబ్బులు తెచ్చుకుంటున్నాడు. నెలకు 5 వేలకోట్లు మద్యం వల్ల జగన్‌సొంత జేబులోకి వెల్తోందని ఆరోపించారు.ఆఖరికి పదో తేదీ వచ్చినా ఉద్యోగులకు జీతాఉ లేవని ఎద్దేవా చేసార. ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదనను వ్యక్తం చేసారు.చంద్రబాబు హయాంలో హ్యాపీ ఇండెక్స్ ఉంటే..ఇప్పుడు జగన్ హయాంలో స్ట్రెస్ ఇండెక్స్ నడుస్తుందని విమర్శించారు. పథకాలు పరు చెప్పి బటన్ నొక్కుతాడని అది ఒక్కరికే వెళ్తుందన్నారు.కానీ వేల మందికి ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నాడన్నారు.

రోజా వ్యాఖ్యలపై అనిత:

ఎన్టీఆర్ కుమార్తెను సభలో అవమానకరంగా మాట్లాడినప్పుడు ఈ రోజాకు మద్దతుగా మాట్లాడు తున్న వారు ఆ రోజు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.రేణుదేశాయ్ కోసం రోజా తప్పుగా మాట్లాడినప్పుడు ఎందుకు స్పందించలేదన్నారు. ఆరోజు అసెంబ్లీ ఓ దళిత ఎమ్మెల్యే గా ఉన్న నన్ను అవమానపరిస్తే ఎందుకు మాట్లాడలేదన్నారు. ఈరోజు రోజాకు అండగా నిలుస్తున్న వారికి నాఫేస్‌బుక్ ఐడి షేర్ చేస్తాను స్పందించాలని అన్నారు.

## ఘనంగా దుర్గాదేవి పందిరిరాట

ఆరిలోవ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



స్థానిక 10వ వార్డులో శాంతినగర్ సిద్ధార్థ యూత్ ఆధ్వ ర్యంలో సోమవారం దుర్గాదేవి నవరాత్రులు మహో త్సవాలు పురస్కరించుకొని వేదపండితుల మంత్రోచ్ఛ ణాల మధ్య అమ్మవారి పందిరిరాట వేశారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిధిగా వైసీపీ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకట రావు హాజరై ఆయన చేతుల మీదుగా పందిరిరాట వేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఒమ్మి శ్రీను, సీరా రాంబాబు, ఒమ్మి పోలరాజు, వీరమల్లు చిన్నా, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నలభీములు ఈ విద్యార్ధులు

### -గీతం మాస్టర్ ఛెఫ్ పోటీలలో సత్తాచాటిన యువత

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త




విద్యార్థులలో పోషకాహారం పట్ల అవగాహన ఆహర పదార్దాలను వ్యర్ధం గా పారవేయకుండా జాగ్రత్త వహించడం వివిధ ప్రాంతాల రుచులు వాటిని పండే విధానం ప్రావీణ్యం వంటివి ప్రోత్సహించడానికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం లో సోమవారం నిర్వహించిన మాస్టర్ ఛెఫ్ 2023పోటీలలో యువత సత్తా చాటారు నలభీముల మాదిరి వివిధ కూరలు స్వీట్లతో పాటు పళ్ళు రసాలు పోషకారహర పదార్ధాలతో న్యాయనిర్ణేతల నాలుకలకు పనిపెట్టారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులతో పాటు కర్ణాటక, ఒడిస్సా, బెంగాల్, కేరళ కు చెందిన విద్యారులు మాస్టర్ ఛెఫ్ టైటిల్ కోసం పోటీపడ్డారు. వంటకాలలో నైపుణ్యంతో పాటు పోటీలలో పాల్గొన్న వారు వంటింటి భద్రత నిర్వహణలో అవగాహన కలిగి ఉండటం ఆహర పదార్దాల నాణ్యత పోషకవిలువలు సరిక్తొ రుచులు పుడ్ సేఫ్టీ అండ్‌స్టాండర్డ్ ఆధారిటీ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలను పాటించడం వంటి అంశాలు ఆధారంగా విజేతలను ఎంపిక చేసినట్లు గీతం హస్పిటాలిటీ విభాగం కార్పొరేటర్ ఎగ్జిక్యూటివ్ ఛెఫ్ ఎ రూపేశ్వరరావు తెలిపారు. పోటీలకు హాజరైన గీతం ప్రో వైస్ ఛాన్సాలర్ ప్రొఫెసర్ వై. గౌతమ్‌రావు విజేతలను అభినందించి బహుమతులు అందజేశారు.

## వర్చ్యువల్ రియాలిటీ పై గీతంలో వర్క్‌షాప్

విశాఖపట్నం అక్టోబర్ 9, ప్రభాతవార్త



సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులతో వర్చ్యువల్ రియాలిటీ ఒకటి అని విద్యార్థులు విఆర్ ఐ ఆవగాహన పెంచుకుని అవకాశాలను విస్తృతం చేసుకోవాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ విభాగం అధిపతి ప్రొఫెసర్ జె బి సెవెన్స్ లైప్ పేర్కొన్నారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ప్రతికమూ ్యనికేషన్ ఇంజినీర్ గీతం విద్యార్థి విభాగం ఆద్వర్యంలో సోమవారం జరిగిన వర్చ్యువల్ రియిలిటీపై వర్క్‌షాప్ ను ఆమెముఖ్య అతిధిగా పాల్గొని ప్రారంభించారు వర్చ్యువల్ రియలిటీ ప్రయోజనాలు వివరించారు. కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రఫెసర్ డాక్టర ఎమ్ క్రాంతి కిరణ్ విద్యారంగంలో వర్చ్యువల్ రియాలిటీ వల్ల ఉపయోగాలను నూతన అధ్యయన విశేషాలను తెలియజేశారు. గూగుల్‌కార్డ్బు యూనిట్ సాఫ్ట్ వేర్ ల ద్వారా వర్చువల్ రియాలిటీ పై అవగాహన ఎలా పెంచుకోవచ్చునో వివరించారు. కార్యక్రమంలో ఐఐటి ఐ ఫ్యాకల్తీ సలహదారు డాక్టర పి రాజు కోఆర్డినేటర్ డాక్టర ఎమ్ శారద, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వంశీకృష్ణయాదవ్ తో ఇసుకతోట గ్రామ పెద్దలు మర్యాదపూర్వక కలయిక

### -గ్రామాభివృద్దిలో తమ వంతు సహాయ సహకారాలు ఉంటాయిని హామీ

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



శివాజీపాలెం ఎమ్మెల్సీ క్యాంప్ కార్యాలయంలో ఇసుకతోట గ్రామపెద్దలు పలు అంశాలును ఎమె ్మల్సీ వంశీకృష్ణ యాదవ్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పరిధిలో త్వరలో పలు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు ఆయా పనులకు పూర్తి సహాయ సహకారాలు అందజేయాలని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ ని గ్రామపెద్దలు కోరారు. మునుపెన్నడూ లేని విధంగా గ్రామ పెద్దల పర్యవేక్షణలో ప్రజా అవసరాల మేరకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని అన్నారు ఇసుకతోట గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం స్మశాన వాటికి అభివృద్ధి చేయాలని కోరగా తమ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్సీ హామీ ఇచ్చారు. గ్రామ సంఘం అధ్యక్షులు ఈగల శివ కార్యదర్శి బొట్ట గణేష్, అధ్యక్షులు రాము, అధ్యక్షులు, ప్రసాద్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలకు స్పష్టమైన సమాధానం జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

### -స్పందనకు 467దరఖాస్తులు ఫిర్యాదులు



విశాఖపట్నం అక్టోబర్ 9, ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులు ఫిర్యాదులకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని జిల్లా కలెక ్టర్ రవిపట్టన్‌శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజలనుంచి వినతలు ఫిర్యాదులు స్వీకరించారు. సంక్షేమ కార్యక్రమాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో గుర్తించిన అనర్హులకు పథకం వారికి ఎందుకు వర్తించదు లేక వారి అనర్హతలను గూర్చి వివరంగా తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి , అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ్‌రాజ్, డిఆర్‌ఓ బి దయానిధి, డిఆర్‌డిఏపిడి బి లక్ష్మీపతి, కూడా వినతలును స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి 467దరఖాస్తులు ఫిర్యాదులు వచ్చాయి ఈకార్య క్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



మిసెస్ వైజాగ్ 2023 లో ఎంపికైన సుందరీమణులు మిసెస్ వైజాగ్ గా సాక్షి బాజాజ్, పస్ట్ రనర్ ఆప్ లక్కీ, సెంకండ్ రనర్ ఆప్ సవితా గెలుపొందారు.


రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పాత్రికేయులు కావలెను.

అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

రిపోర్టర్లు కావలసిన కేంద్రాలు

అల్లూరి సీతారామరాజు జిల్లా పరధిలో ఖాళీ ఉన్నమండల కేంద్రాల వివరాలు, డుంబ్రిగుడ జి.మాడుగుల, వై.రామవరం, గంగవరం, మారేడుమిల్లి, దేవీపట్నం, మండల కేంద్రాలు

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 15-10-2023 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త కార్యాలయంలో ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

'వార్త' కార్యాలయము

సంప్రదించాల్సిన ఫోన్ నెం. 9440084974

## బిజెపి ప్రభుత్వ విధానాలపై ఉనికి కోల్పోతున్న ఆదివాసీలు

### ఆదివాసి రక్షణ చట్టాలకు బిజెపి తూట్లు : మాజీ పార్లమెంట్ సభ్యుడు మిడియం బాబురావు



పాడేరు,అక్టోబర్9,(ప్రభాతవార్త

దేశవ్యాప్తంగా ఆదివాసీల జీవన విధానం మనుగడపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాలు తీవ్ర అసంతృప్తిని, వ్యతిరేకతను కలిగిస్తున్నాయని సిపిఎం మాజీ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ మిడియం బాబురావు విమర్శించారు. ఆదివాసీ ప్రాంత సమగ్రఅభివృద్ధి సిపిఎం ప్రత్యామ్నాయ విధానం అనే అంశం పై సిపిఎం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పల నర్స అధ్యక్షతన సోమవారం స్థానిక కాఫీ హౌస్‌లో నిర్వహించిన రాష్ట్ర సదస్సుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మిడియం బాబురావు మాట్లాడుతూ ఆదివాసి రక్షణ చట్టాలకు బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తోందని ఆయన విమర్శించారు. ఆదివాసీలకు రక్షణ చట్టాలుగా ఉన్న రాజ్యాంగంలో ఐదవ షెడ్యూల్ ఆరవ షెడ్యూల్ ఆధారంగా వచ్చిన గిరిజన చట్టాలు హక్కులను బిజెపి ప్రభుత్వం హరిస్తోందని అన్నారు. జీవో నెంబర్ 3 రద్దు చేయడంతో టీచర్ పోస్టులు 50శాతం మాత్రమే గిరిజనులకు అందుతున్నాయని మిగిలిన 50శాతం గిరిజనేతరులకు ఇవ్వడాన్ని దీన్ని పునరుద్ధరించాలని ఆదివాసీలు పోరాటాలు చేస్తున్నారని అన్నారు. జీవో నెంబర్ 3 పునరుద్ధరణకు ఆర్డినెన్స్ తీసుకురావాలని సిపిఎం డిమాండ్ చేస్తోందని చెప్పారు. అంతేకాకుండా ప్రణాళిక సంఘం రద్దయిపోవడంతో ట్రైబల్ సబ్ ప్లాన్ ను బిజెపి ప్రభుత్వం రద్దుచేసి ట్రైబల్ స్పెషల్ స్కీం పేరుతో కొనసాగిస్తున్నప్పటికీ నిధులు పూర్తిస్థాయిలో ఇవ్వడం లేదని అన్నారు. గిరిజన చట్టాలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఈ ఏడాది తీసుకొచ్చిన అటవీ పరిరక్షణ సవరణ చట్టాన్ని ఇటీవల పార్లమెంట్ ఆమోదించిన ఈ చట్టం వల్ల ఇప్పటివరకు ఉన్న గిరిజన హక్కులు హరించబడతాయన్నారు. ఆదివాసీల భాష సంస్కృతి ఆహార పలవాట్లపై ఆర్ఎస్ఎస్ బిజెపి కలిసి దాడి చేస్తున్నాయని గిరిజనల్లో విదేశీయులు గా క్రిస్టియన్లుగా చిత్రీకరించడం ఎస్టీ సర్టిఫికెట్లు జారీ నిరాకరించడం వంటి చర్యలను సిపిఎం తీవ్రంగా ఖండిస్తోందని ఆయన చెప్పారు. ఆంధ్ర రాష్ట్రంలో షెడ్యూల్ ప్రాంత సమస్యలు పోలవరం నిర్వాసితుల సమస్య పరిష్కారం కోసం సిపిఎం చేపడుతున్న ప్రజారక్షణ బేరి యాత్ర కోసం ఈ రాష్ట్ర సదస్సు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే.లోకనాథం మాట్లాడుతూ ఆదివాసీల అభ్యున్నతితోనే దేశానికి ఎంతో ఖ్యాతి లభిస్తుందని అయితే ప్రస్తుత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గిరిజనుల పట్ల అవలంభిస్తున్న తీరు వల్ల దేశవ్యాప్తంగా గిరిజనులు వ్యతిరేక పోరాటాలు ఎక్కువయ్యాయని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించకపోవడం వల్ల గిరిజనులు నిత్యం ఆరోగ్య రవాణా సమస్యలను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఆరోగ్య సమస్యలు పెరిగాయని వైద్య సేవలు పొందడానికి ఆదివాసి ఎన్నో అవస్థలు ఎదుర్కొనే పరిస్థితి ఉందని అన్నారు. అందుకే జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని చెప్పారు. ఆదివాసి ఆరోగ్య సమస్యలపై చేసిన పోరాటాల వల్లే పాడేరులోని మెడికల్ కళాశాల కూడా వచ్చిందని పోరాడితే ఏదైనా సాధించగలమన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంతెన సీతారాం మాట్లాడుతూ ఆదివాసీ సమగ్రాభివృద్ధి లక్ష్యంతో రాష్ట్రంలో ఈనెల 21 నుండి సీతంపేట ఐటీడీఏ పరిధి లోని పాలకొండ నుంచి సిపిఎం ప్రజా రక్షణ బేరి యాత్ర ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రజారక్షణ యాత్ర విజయవాడ చేరుతుందని 11 రోజులపాటు యాత్ర కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంల సమగ్ర అభివృద్ధి మార్గాలపై తీర్మానాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కిల్లు సురేంద్ర ప్రవేశపెట్టారు. కార్యక్రమంలో ఆదివాసీ సంఘాలనేతలు జెడ్పీటీసీ డి.గంగరాజు వి.ఉమామహేశ్వరరావు, బోంగి చిన్నయ్య పడాల్, హైమావతి చిన్నం నాయుడు, అవినాష్, అప్పన్న, లక్ష్మణమూర్తితో పాటు పార్వతీపురం మన్య, సీతంపేట, శ్రీకాకుళం, అనకాపల్లి, విశాఖపట్నం, రంప చోడవరం జిల్లా తోపాటు అల్లూరి సీతారామ రాజు జిల్లా నుండి వివిధ మండలాల పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బాల త్రిపుర సుందరి దేవి, పరమశివుడు దేవాలయాల్లో బొర్రా ప్రత్యేక పూజలు

పాడేరు,అక్టోబర్9,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం పాడేరు మండలం చింతలమామిడి కూడలి సమీపంలో వెలసిన శ్రీ బాల త్రిపుర సుందరి దేవి, పరమశివుడు దేవాలయాల్లో తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీద రాజకీయ కక్ష సాధింపులో భాగంగా పెట్టిన అక్రమ కేసుల నుండి కడిగిన ముత్యంలా బయటకు రావాలని మళ్ళీ ప్రజల మనిషిగా ప్రజల్లో ప్రజానాయకుడిగా తిరగాలని ప్రత్యేక పూజలు టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు సోమవారం నిర్వహించారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నల్ల బెలూన్స్ పట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపిన దేశం శ్రేణులు



మాడుగుల, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా దేశం శ్రేణులు నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా 27వ రోజు సోమవారం మాడుగులలో నియోజకవర్గ ఇన్చార్జి పివిజి కుమార్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు నల్ల బెలూన్లు పట్టుకొని గాలిలో ఎగరవేస్తూ నిరసన తెలిపారు. అనంతరం దీక్ష శిబిరాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ 40సం.లు రాజకీయ చరిత్ర కలిగిన నిప్పులాంటి నాయకుడు నారా చంద్రబాబు నాయుడు మీద అవినీతి మచ్చ మోపాలని నెపంతో ఈ దుర్మార్గపు ముఖ్యమంత్రి సైకో జగన్మోహన్ రెడ్డి వ్యూహరచన చేసి అధికారాన్ని వాడుకుంటూ నారా చంద్రబాబునాయుడు మీద అవినీతి మచ్చ మోపాలని చూస్తున్నారన్నారు. ఎప్పటికైనా ధర్మమే గెలుస్తుంది న్యాయమే గెలుస్తుంది. న్యాయం గెలిచేంతవరకు కూడా నారా చంద్రబాబు నాయుడు వెంటే ఉండి బాబుతో మేము సైతం అంటూ పోరాడుతూనే ఉంటాం అని చెప్పి అన్నారు. అలాగే చంద్రబాబుకి న్యాయం జరిగేంత వరకు ఈ నిరసన నిరాహార దీక్షలు కొనసాగుతూనే ఉంటాయన్నారు. త్వరలో నారా చంద్రబాబు నాయుడు మచ్చలేని నాయకుడిగా బయటికి వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు, మండల పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి జగ్గారావు, మండల పార్టీ సెక్రెటరీ ఉండురు దేముడు, ఎక్స్ ఎంపీపీ పుప్పాల అప్పల రాజు, అనకాపల్లి జిల్లా మహిళా అధికార ప్రతినిధి పోలుపర్తి సత్యవతి, అనకాపల్లి జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కసిరెడ్డి అప్పలనాయుడు, ఎక్స్ వైస్ ఎంపీపీ కసిరెడ్డి గణపతి, పివిజిఎన్ రాజు, క్లస్టర్ ఇంచార్జులు బిసెట్టి శ్రీనివాసరావు, రమేష్, యూనిట్ ఇంచార్జులు అప్పన రమణ, మజ్జి బాబ్జీ, కళ్యాణ్ చక్రవర్తి, రంజిత్ వర్మ, కాసుబాబు, సుంకర సింహాచల నాయుడు, రాష్ట్ర పార్టీ ఐటీడీపీ, ఎస్సీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పైలా నారాయణ మూర్తి, ఎక్స్ సర్పంచ్ నందరపు సన్యాసిరావు, రొంగలి అప్పల నాయుడు, బుద్దల రమణ, రామలక్ష్మి, వెంకటరావు, జోగి నాయుడు, రాజ్ కుమార్, సత్తి బాబు, గోవింద, వలసయ్య, సత్తిబాబు, నారాయణ మూర్తి, తమనాన ప్రసాద్, దండి అప్పారావు, ఈశ్వరరావు, మరువాడ ఈశ్వరరావు, సన్ని, అనపగడ్డ అప్పారావు, యల్లపు రాము పాల్గొని నిరసన తెలిపారు.

## 11న యలమంచిలిలో జాబ్ మేళా

మాడుగుల, అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో ఉద్యోగ కల్పనలో భాగంగా ఈనెల 11న అనకాపల్లి జిల్లా ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమ్మాయిలకు మాత్రమే గల యోకొహామా కంపెనీతో మినీ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి టి.చాముండేశ్వరరావు సోమవారం తెలియజేసారు. ఈ ఇంటర్వ్యూలకు బిటెక్, డిప్లొమా ఎనీ డిగ్రీ వరకు చదువుకొని 5.3 ఎత్తు ఉండి 18 నుండి 24సం. లోపుగల యువతులు మాత్రమే పాల్గొనవలెను. మరిన్ని వివరాలకు 70363 63272, నంబర్లను సంప్రదించగలరు.

## పాదయాత్ర విజయవంతానికై పోస్టర్ ఆవిష్కరణ ఎమ్మార్పీఎస్

మాడుగుల, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మాదిగల పాదయాత్ర విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం అనకాపల్లి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గొట్టువాడ సామ్రాట్ మాడుగులలో పోస్టర్ ఆవిష్కరణ చేపట్టారు. 27 సంవత్సరాలుగా ఎస్సీల ఉమ్మడి ఏబిసిడి వర్గీకరణ చేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మాదిగలను మోసం చేస్తున్నారని శీతాకాల సమావేశాల్లో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ బిల్లు పార్లమెంట్లో ప్రవేశపెట్టాలని, ఎన్నికల హామీ అమలను ప్రభుత్వం అమలు చేయాలని లేదంటే ఉద్యమంతో బుద్ధి చెబుతామన్నారు. రాష్ట్ర సీనియర్ నాయకులు ఎం.ఎం.దాసు మాదిగ, మహాజన్ సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై ఘాటీలు మండల అధ్యక్షులు జల్దీఅప్పారావు, వై మాణిక్యం, అప్పారావు, గోవిందా, నాగేష్ కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## గోరుముద్ద పాఠశాలలకు వంట పాత్రలు పంపిణీ

చోడవరం, అక్టోబరు 9, ప్రభాతవార్త



చోడవరం మండలంలోజగనన్న గోరుముద్ద పథకం అమలు చేయచున్న 59 పాఠశాలలకు వంట పాత్రలు సోమవారం పంపిణీ చేశారు. విద్యార్థుల నమోదు ప్రకారం పాఠశాలలను ఆరు రకాలుగా ఎ నుంచి ఎఫ్‌గా వర్గీకరించి పంపిణీ చేసారు. ఎకిట్టులో ఐదు రకాలు, బి కిట్‌లో ఐదు, సి కిట్‌లో ఆరు, డికిట్‌లో ఆరు,ఇ కిట్‌లో 11, ఎఫ్ కిట్‌లో 11 పాత్రలు కలవు. ఇందులో హస్తాలు, గరిటెలు కుర్పీలులు, స్టీల్ బేసిన్‌లు, వంట పాత్రలు, మూతలు కలవు. ఈ పంపిణీ చేసిన పాత్రలు నాణ్యతను బరువును పరిశీలించి నిర్ధారణ చేయుటకు మండల స్థాయి కమిటీను ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో మండల విద్యాశాఖాధికారులు జయలక్ష్మి, సింహాచలం, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామిరెడ్డి, ప్రాధమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు లక్ష్మి సింహాచలం నాయుడు ఉన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో సి.ఆర్.పి.కె.వి. ఎం.నాయుడు,శిరీషా, నాగలక్ష్మి, రవి శంకర్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి వైఎస్సార్ బీమా అందజేత



గొలుగొండ, అక్టోబర్ 9,ప్రభాతవార్త

కొత్త మల్లంపేట గ్రామంలో ఇటీవలే మరణించిన ముద్దుర్తి సనారికి వైఎస్సార్ బీమా పథకంలో ప్రాథమిక సాయాన్ని సర్పంచ్ పోలిరెడ్డి రాజబాబు బాధిత కుటుంబానికి అందజేశారు. ఎంపీటీసీ బొడ్డు ఎర్రి నాయుడుతో కలిసి కుటుంబాన్ని పరామర్శించి వైఎస్సార్ బీమా పథకంలో భాగంగా మృతిని కుటుంబానికి పదివేల రూపాయలు తక్షణ సహాయం అందజేయడం అందజేశారు. వైఎస్సార్ బీమాలో వీరికి లక్ష రూపాయలు సహజ మరణంకు మంజూరు చేయటం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ కూరాకుల రాజా, గ్రామ వాలంటీర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

## పప్పు శెట్టిపాలెంలో జగనన్న ఆరోగ్య సురక్ష

గొలుగొండ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ప్రతి పేదవాడింటికి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా గ్రామాల్లోనే వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తుందని సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి అన్నారు. పప్పు శెట్టిపాలెంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో ఆమె పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు అందుబాటులో ఉచితంగా అన్ని రకాల వైద్య సేవలు అందిస్తుందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్లు మధుసూదన్ రావు, ధనుంజతో పాటు మరికొంతమంది ప్రత్యేక వైద్య నిపుణులు ద్వారా ఈ మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఇప్పటికే పంచాయతీ గ్రామాల్లో ఆరోగ్యశాఖ సిబ్బంది సర్వే నిర్వహించి వారు కేటాయించిన టోకెన్ ద్వారా ఈ శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు అందజేశారు. అలాగే మెరుగైన వైద్య సేవలు కావలసిన వారికి అందుకు అనువైన వైద్య పరీక్షలు వైద్యం అందించే ఆసుపత్రులను సూచించారు. కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు, ఎంపీడీవో ఎస్ డేవిడ్ రాజు, పిఓపిఆర్డి రఘురాం, సచివాలయ కార్యదర్శి శ్యాం కుమారి, సిబ్బంది, ఆరోగ్యశాఖ సహాయ సిబ్బంది ప్రజలు పాల్గొనగా, అంగన్వాడి సూపర్‌వైజర్, సిబ్బంది ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు.

## శిలాఫలకాలు భద్రంగా ఉన్నాయి : ఈవోపీఆర్డి రఘురాం



గొలుగొండ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పప్పు శెట్టి పాలెం పంచాయితీ భవనం ఎదుట ఉన్న శిలాఫలకాలు ఎవరు తొలగించలేదని ఒక అధికారిగా పడిపోయే స్థితిలో ఉన్న వాటిని పంచాయతీ భవనంలోనే పొందుపరిచామని ఈఓపిఆర్డి రఘురాం తెలిపారు. అయితే ఆదివారం ఉదయం సమావేశానికి వచ్చిన తనకు శిలాఫలకాలు మేకులపై అమర్చి ఉండడం గమనించి పడిపోతే వివాదం తలెత్తుతుందని ఉద్దేశంతోనే తీసి ఆఫీసులో ఉంచామన్నారు. అప్పట్లో ప్రారంభోత్సవం జరిగి తన అనంతరం వాటిని తొలగించారు అంటూ వివాదం తలచిన అనంతరం వాటిని మేకలపై అమర్చి ఉంచారని టిడిపి పార్టీ మాజీ సర్పంచ్ కొండలరావు తెలిపారు. ఈ విషయం గతంలో కూడా పోలీసులకు ఫిర్యాదు వరకు వెళ్లిందని దీంతో తొలగించిన పలకలు అప్పటి కార్యదర్శి టీవీ రమణ మేకులపై ఉండేలా అమర్చి వదిలేసారు అన్నారు. మరల మరోసారి శిలాఫలకాలతో లగించింది ఎవరో తెలియక విషయంపై అధికారులు అడిగినట్లు చెప్పారు. దీనిపై రఘురాం వివరణ ఇస్తూ పంచాయతీ ఆఫీస్ లోనే శిలాఫలకాలు భద్రంగా ఉన్నాయని సంబంధిత నాయకులు వాటిని అమర్చుకుంటే తమకేమీ అభ్యంతరం లేదని తెలిపారు.

## ప్రజాసేవలో విశాఖ వైసిపీనేత శరగడం పత్నిరావు

ములగాడ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ప్రజాసేవకై పరితపిస్తూ నిత్యం పేద ప్రజలకు, అనాధులకు తనవంతు సహాయ సహకారాలను అందిస్తున్న విశాఖ వైకాపా నగర ప్రధాన కార్యదర్శి శరగడం పత్నిరావుకు స్థానికులు అభినందనల వర్షం కురిపిస్తున్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 60వ వార్డుకు చెందిన పత్నిరావు ఒక ప్రక్క విశాఖ వైకాపా ప్రధాన కార్యదర్శిగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, మరోప్రక్క ప్రజా సేవలు కొనసాగిస్తున్నారు. పేద, బడుగు బలహీన వర్గాలకు గత కొంత కాలంగా ఆర్థికంగా ఆదుకోవడమే కాకుండా నిత్యవసర సరుకులు, దుప్పట్లు, ఆహార పొట్లాలు, రోగులకు పండ్లు తదితర ప్రజాసేవలు అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీహరిపురం గుల్లలపాలెం క్రీడా మైదానంలో ప్రతీరోజు తెల్లవారు జామునే మైదానంనకు వచ్చిన వారికి మజ్జిగ, మంచినీరుతో పాటు ఆదివారం క్రీడాకారులకు రాగిజావ తదితర బలవర్ధక ఆహారాన్ని అందజేస్తున్నారు. దీంతో మైదానం నకు వచ్చిన క్రీడాకారులు, నడక దారులు ఆయన సేవలను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ప్రజా సేవలో పాలు పంచుకోవాలని, తన సంపాదనలో ఎంతో కొంత ప్రజా సేవకు ఉపయోగించడం ద్వారా మనశ్శాంతితో పాటు సమాజంలో గుర్తింపు వస్తుందని అన్నారు. తాను కరోనా ముందు నుంచి ప్రజలకు సేవలను అందిస్తున్నానని, అంతేకాకుండా అవినీతి నిర్మూలనకు అవగాహన కూడా కల్పిస్తున్నానని అన్నారు. పశ్చిమ వైకాపా సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆదేశాలమేరకు, ఆయన స్ఫూర్తితో ఈ కార్యక్రమాలను చేపడుతున్నానని అన్నారు. తాను సేవలను మరింత విస్తృత పరిచి బడుగు బలహీన వార్గాలకు అండగ నిలవడమే లక్ష్యమని శరగడం పత్నిరావు అన్నారు.

## గాజువాకలో శౌర్య జాగరణ యాత్ర

### -యాత్రను ప్రారంభించిన కెఎన్ఆర్ దంపతులు

గాజువాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త



విశ్వ హిందూ పరిషత్, భజరంగ దళ్ షష్ఠబ్ది మహోత్సవాలలో భాగంగా గాజువాకలో శౌర్య జాగరణ యాత్ర చేపట్టారు. పాత కర్నవానిపాలెం రామాలయం వద్ద యాత్రను నియోజకవర్గ భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు, సతీమణి జ్యోతి ప్రారంభించారు. కాషాయ రంగు వస్త్రాలు, తలపాగాలను ధరించి జై శ్రీరామ్ అంటూ భక్తులు నినాదాలు చేశారు. మహిళల కోలాటం,భక్తుల శ్రీరామ నామస్మరణల మధ్య యాత్ర చినగంట్యాడ పెదగంట్యాడ బిసిరోడ్డ్, కొత్తగాజువాత, పాతగాజువాక, శ్రీనగర్ వడ్లపూడి అన్ని కోలనీల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా నరసింగరావు మాట్లాడుతూ హైందవ సంస్కృతి సంప్రదాయం,ఆలయాల విశిష్టత గూర్చి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని అన్నారు. విశ్వహిందూ పరిషత్ 1964 లో స్థాపించారని 2024 కి అరవై ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగ దేశ వ్యాప్తంగా శౌర జాగరణ యాత్ర పదిహేను రోజుల పాటు జరుగుతుందని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలో అయోధ్య రామ మందిరం నిర్మాణం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పి విశాఖ మహా నగర్ జాయింట్ సెక్రటరీ కె శ్రీనివాసరావు, ఉక్కునగరం ప్రముఖ్ సెక్రెటరీ భాస్కర రాజు, వాసుబాబు, భాస్కరభట్ల శర్మ,పార్టీ నాయకులు గూటూరు శంకర రావు, నాగేశ్వరరావు, రోహిణీ,కట్టా పద్మ,భువనేశ్వరి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుకు నిరసనగా కొవ్వుత్తులతో ర్యాలీ

గాజువాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త

స్కిల్ డవ్ లవ్ స్కాం కేసులో మాజీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టారు. సోమవారం విశాఖ పశ్చిమ నియోజకవర్గం పారిశ్రామిక ప్రాంతం శ్రీహరిపురం జంక్షన్ నుండి గుల్లలపాలెం మార్కెట్ గాంధీ విగ్రహం వరకు కాగడాలతో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించడం జరిగినది. తెదేపాశ్రేణుల ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పాల్గొని మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అరెస్ట్అక్రమం, అమానుషం అని అన్నారు. ఇది ముమ్మాటికీ రాజకీయ కక్షలో భాగమని అని అన్నారు. ఈ సైకో ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజలే బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెదేపా విజయం ఖాయం అని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవుతారని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతం మహిళలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లాలం లావణ్య ఆధ్వర్యంలో కొవ్వుత్తులతో నిరసన ర్యాలీ

ములగాడ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూ, విశాఖ పశ్చిమ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు లాలం లావణ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని సోమవారం కొవ్వుత్తులతో కాగడాలతో నిరసన తెలియజేశారు. శ్రీహరిపురం నుంచి మహాత్మాగాంధీ మార్కెట్ వరకు సాగిన ఈ నిరసన ర్యాలీలో విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్ట్‌ను అనేక వర్గాలు ఖండిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా భేషరతుగా చంద్రబాబు నాయుడును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు రాంమోహన్ నాయుడు, మజ్జి మాలి నాయుడు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూ పోర్ట్ పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన సిపి



గాజువాక అక్టోబర్ 9, ప్రభాతవార్త

సౌత్ సబ్ డివిజన్ పరిధి న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ ను విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఏ రవిశంకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. సోమవారం న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్‌కు చేరుకొని పలు కేసుల పరిస్థితిని సిఐని అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని, అలాగే నేరాలు నియంత్రణ లో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలని, విధులు సక్రమంగా నిర్వహించని వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని సిబ్బందికి హెచ్చరించారు.

## వైఎస్సార్సీపి ప్రతినిధుల సదస్సుకు అల్లూరి జిల్లా వైసీపీ ప్రతినిధులు

దేవీపట్నం, అక్టోబర్ 9 ప్రభాతవార్త



విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన వైఎస్సార్సీపి ప్రతినిధుల సదస్సుకు హాజరైన అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్(బాబు) రంపచోడవరం నియోజకవర్గ ప్రతినిధులు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షులు కందుల బాబ్జి దేవీపట్నం మండలం ఎంపీపీ కుంజము మురళి వైస్ ఎంపీపీ గారపాటి మురళీకృష్ణ జడ్పిటిసి సిరసం సత్యవేణి పెద్దబ్బాయి దొర, ఇతర ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ ఆరు నెలల కాలంలో చేపట్టవలసిన కార్యచరణ కోసం ఈ కార్యక్రమం కోసం చర్చించడం గ్రామస్థాయి నుంచి కార్యకర్తలు నాయకులను కలుపుకొని రాబోవు కాలంలో దశల వారిగా చేపట్టవలసిన కార్యక్రమం గురించి వాటిని ఏ విధంగా రూపొందించాలో వివరించారు.

## వేంపాడు నూకలమ్మ గుడిలో టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు.... గ్రామంలో ర్యాలీ, మానవహారం





నక్కపల్లిల్ల, అక్టోబర్ 9, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నివసిస్తూ సోమవారం ఉదయం టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షు రాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ సారధ్యంలో జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వేంపాడు క్లస్టర్ ఇంచార్జ్ గింజల లక్ష్మణరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఐనంపూడి అప్పలరాజుల మండలంలోని మండలంలోని వేంపాడు నూకాలమ్మ గుడిలో చంద్రబాబు త్వరగా జైలు నుంచి విడుదల కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ తనకి సంపూర్ణమైన ఆరోగ్యం ఆ దేవుడు ప్రసాదించాలని కోరుతూ పూజలు నిర్వహించారు. జనసేన టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ప్రతిపక్ష పార్టీ అయిన టిడిపి పైన రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు చంద్రబాబు అక్రమ అక్రమ అరెస్టు రుద్దుతున్న పలు కేసులు విషయంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరుతూ ఆలయం వద్ద ర్యాలీ మానవహారం నిర్వహించారు. ఇదిలా ఉండగా మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ఈ ముఖ్యమంత్రి కక్ష పూర్తిగా వ్యవహరిస్తున్నారని ప్రపంచమంతా చంద్రబాబు నీతికి నిజాయితీకి కట్టుబడిన వ్యక్తిని అటువంటి వ్యక్తిని జైలు పాలు చేయడం దారుణమని అన్నారు. ఈ భారత దేశంలో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్న ఆంధ్ర రాష్ట్రాన్ని నలు దిశల అభివృద్ధి చేసిన నాయకుడు ఒక విజన్‌తో ముందడుగు వేసిన మహోన్నతమైన వ్యక్తిని జైల్లో పెట్టి ఆనందం పడడం అది ఒక పైశాచిక ఆనందమే తప్ప ప్రజల హర్షించి ఆనందం కాదని 2024లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. న్యాయం గెలుస్తుంది చంద్రబాబు త్వరగా బయటికి వస్తారని వెంకటేష్ అన్నారు. నాయకులు, టిడిపి నాయకులు ఎంపీపీ దేవర సత్యనారాయణ మాజీ మండల పరిషత్తు ఉపాధ్యక్షులు వైబోయిన రమణ, ఎంపీటీసీలు, కొంద్రకాసులు కుంచె మధు, పల్లా రాంబాబు, గింజల శ్రీనివాసరావు, ధారబాల నరసింహ మూర్తి, శివ రామకృష్ణ రాజు, ఇస్సరపు పాపారావు, కె.శ్రీను, కే. బాబురావు, దెందుకూరి సీతారాం, అల్లాడ తాతారావు, దేనికొండ బాబురావు, పెంకె లోవరాజు, పెట్ల నగేష్, దావీదు, పల్లా నాగరాజు, జనసేన నాయకులు పళ్ళ నాగరాజు, పోలవరపు అప్పలరాజు, శివాజీ, ఇస్సరపు రమణ, పొడగట్ల రమణ, దివాణం, వెలగా శ్రీనివాసరావు, కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, కురందాసు నూకరాజు, మీసాల ఉమామహేశ్వరరావు, కొప్పిశెట్టి వీరబాబు అడ్డూరి లోవరాజు, కర్రీ వెంకట సత్యనారాయణ, పెద్దిరెడ్డి రమేష్, అల్లాడ తాతారావు, సన్యాసిరావు, రాము, నగిరెడ్డి వెంకటరమణ, అడ్డూరి భూషణం నున్న కాశీ విశ్వనాథ్, టైలర్ అప్పన్న, గిడుతూరి బాబ్జి పాల్గొన్నారు.

## బాబోయ్ .. ఇదేం ఎండలు

### బయటకు రావాలంటే హడల్ -వేసవిని తలపించేలా ఠారెత్తిస్తున్న భానుడు

నక్కపల్లి, అక్టోబర్ 9,ప్రభాతవార్త

వర్షాకాలం..వర్షాలు లేవు.. అక్టోబరు మాసం.. తెల్లారితే చల్లని గాలులు, చలి తీవ్రత కనిపించాలి. కాని పరిస్థితి తిరకాసుగా వుంది. వాతావరణంలో చోటు చేసుకున్న మార్పులు కారణంగా వేసవిని తలపించేలా భానుడు ఠారెత్తిస్తున్నాడు. వర్షాలతో తడిసి ముద్దవ్వాల్సిన పుడమి వేడితో సెగలు కక్కుతోంది. బయటకు రావాలంటే ప్రజలు హడలిపోతున్నారు. గత రెండు నెలల నుంచి నక్కపల్లి మండలంలో ఇదే పరిస్థితి నెలకొంది. అక్టోబరు నెల మొదటి రోజు నుంచి సూర్య భగవానుడు ప్రచండ నిప్పులు కురిపిస్తున్నాడు. పగటి ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతున్నాయి. కనిష్టస్థాయిలో వుండాల్సిన ఉష్ణోగ్రతలు అక్టోబరు నెలలో సగటున రోజూ 33 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ వాతావరణం వేడెక్కిపోయి కనబడుతోంది. బయటకు వెళ్లిన వారు ఆందోళన చెందుతున్నారు. వర్షాలు లేకపోవడం, వర్షాకాలంలో వాతావరణం అగ్నిగుండంగా మారడంతో ఈ ఎండల్లో తిరిగిన వారు జ్వరాల బారిన పడుతున్నారు. పాఠశాలలకు వెళ్తున్న పిల్లలు కూడా తీవ్రమైన ఎండలకు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వరుణుడి కరుణ కోసం ఎదురుచూస్తున్నా నిరాశే ఎదురవుతోంది. మరో ఐదు రోజుల్లో వర్షరుతువు కూడా ముగిసి, శరదృతువు రానుంది. భవన నిర్మాణ కార్మికులు, కర్షకులు, ఇతర కార్మికులు కూడా వేసవిలో కూడా ఇటువంటి ఎండలు చూడలేదు బాబోయ్ అంటున్నారు.

## దేవవరంలో నవరాత్రులకు రాటోత్సవం

నక్కపల్లి, అక్టోబరు 9ప్రభాతవార్త



మండలంలోని దేవవరం గ్రామంలో సోమవారం దేవీ నవరాత్రి వేడుకలకు సంబంధించి రాటోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. సర్పంచ్ గొర్ల రాఘవకుమారి, నర్సింహమూర్తి దంపతులు, మాజీ సర్పంచ్ దేవర సత్యనారాయణ మాజీ ఎంపిటిసి దండు బలరామరాజు, ఆచంట రామకృష్ణ తదితరులు పూజా కార్యక్రమాలు ని ర్వహించిన అనంతరం పెద్దల సమక్షంలో రాటోత్సవ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ నెల 15వ తేదీ నుంచి 23 వరకూ గ్రామస్తులందరి సహకారంతో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు నిర్వహి వస్తామని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు.

## యనమల కృష్ణుడు కలిసిన బీసీ నాయకులు



నక్కపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికలు ఇంచార్జ్ యనమల కృష్ణుడును నక్కపల్లి మండలానికి చెందిన బీసీ నాయకులు మర్యాదపూర్వం కలిశారు. నియోజవర్గానికి ఇన్చార్జిగా ఎన్నిక కావడం చాలా శుభపరిణామని అంటూ సత్కరించారు. ఆయన కలిసిన వారిలో కురుందాసు నూకరాజు, దేవర సత్యనారాయణ, వైబోయిన వెంకటరమణ, గోసల చిన్న తాతారావు గింజల లక్ష్మణరావు, బొందు కాశీ విశ్వనాథ్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



నక్కపల్లి మండలంలోని అనేక గ్రామాలకు చెందిన భక్తులు సుమారు 1400 మంది సోమవారం దుర్గాభవానీ దీక్షలు చేపట్టారు. గొడిచెర్ల, ఉపమాక శివాలయం, గోపాలపట్నం శివాల యాల్లో పూజలు అనంతరం గురుభవానీలు, అర్చకస్వాములతో భక్తులు దీక్షలు స్వీకరించారు. ఉపమాక శివాలయంలో వందల సంఖ్యలో భక్తులు దీక్షలు స్వీకరించారు. శరన్నవరాత్రి దీక్షలు చేపట్టిన భక్తులంతా తమ గ్రామాలు, ఆలయాల్లో అమ్మవారి పీఠాలు, కలశస్థాపన చేసి కఠోర నియమ, నిబంధనలను పాటి విస్తూ పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది. దీక్షలు ముగిసిన తరువాత గురుభవానీలతో అమ్మ వారి బంధాలు శిరస్సున ధరించి మొక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో గురుభవానీలు దవర సింగి రాంబాబు, బొడ్డా రాం ప్రసాద్, పెదిరెడ్డి రమేశ్ పాల్గొన్నారు.

## ఢిల్లీలో కాళ్లబేరానికి ప్రాకులాడుతున్న టీడీపీ

7వ పేజీ తరువాయి..

విశాఖపట్నం,అక్టోబర్ 9, ప్రభాతవార్త ప్రతినిధి

మరో పదేళ్లదాకా విముక్తి దొరకని దజనుకుపైగా స్కాముల నుంచి బయటకు పడేస్తే తన పార్టీని బీజేపీలో విలీనం చేస్తానని ఎల్లో మీడియా ప్రముఖుల ద్వారా చంద్రబాబు కాళ్లబేరానికి వెళ్లిన్నట్లు ఢిల్లీలో తీవ్రంగా ప్రచారం జరుగుతోందని వైకాపా జాతీయ ప్రధాన కార్యదరి ్శ, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆరోపించారు. సోషల్ మీడియా వేదికగా సోమవారం పలు అంశాలపై స్పందించారు. ఆరులక్షల కోటు పోగేసిన అనుభవించలేని పరిస్థితిలో ఉన్న చంద్రబాబు తాను బయటకొస్తే చాలనుకుంటున్నారని ఆయన తెలిపారు. అవినీతి చంద్రబాబు కోసం పురంధేశ్వరీ ఢిల్లీ యాత్రలు చేస్తుందని విమర్శించారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టుల కోసమో , వారి పార్టీ అభివృద్ధి కోసమో పురంధేశ్వరీ ఢిల్లీ యాత్రలు చేస్తే బాగుండేదన్నారు. అవినీతి కేసులో అరెస్టయిన చంద్రబాబు కోసం ఢిల్లీ యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కనీసం ఒక జాతీయ పార్టీ లో ఉన్నానన్న స్పృహ కూడా లేకుండా ఆమె చేసిన డిమాండ్లు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఆయన వ్యాఖ్యానించారు. రానున్న 2024 ఎన్నికల్లో క్లీన్‌స్వీప్ లక్ష్యంగా సీఎం జగన్ పార్టీ శ్రేణులకు విజయవాడలో జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో ఆయన చెప్పారు. మళ్లీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతపై సమావేశం శ్రేణులకు మార్గనిర్ధేశం చేశారని, రాష్ట్రానికి జగనే కావాలి కార్య క్రమాన్ని చేపట్టాల్సిన తీరుపై దిశానిర్ధేశం చేశారన్నారు. విశాఖ నగరంలో 2300 కోట్లతో భారీ ఐటీ పార్కుఏర్పాటు కానున్నదని, మధురవాడలో 19 ఎకరాల్లో ఈ పార్కు అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. 40శాతం ఈక్విటీ తో ప్రత్యేక కంపెనీలు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఏపీఐఐసీ 239 కోట్లు, మిగిలిన 1380 కోట్లు రుణ రూపంలో సమీకరించనున్నట్లు ఆయన తెలిపారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనకు ...

7వ పేజీ తరువాయి..

సోమవారం జరిగిన సమావేశంలో ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. పంచాయితీ అబివృద్ధి సూచికలకు అనుగుణంగా లోకలైజ్డ్ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు అందరూ కృషి చేయాలని ఈసందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. అభివృద్ధి సూచికల రూపకల్పన సుస్దిరాభివృద్ది లక్ష్యాల సాధనకు సంబందించిన అంశాలను జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో జిల్లా పంచాయితీ అధికారి కలెక్టర్ కు వివరించారు. సమావేశలో జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ డీఆర్వో కె మోషన్‌కుమార్, అరీడవోహుషేన్ సాహెబ్, జిల్లా పరిషత్ జిల్లా పంచాయితీ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## పేదలందరికీ ఇళ్ళు నిర్మాణాలను ...

విశాఖపట్నం అక్టోబర్ 9, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు కార్యక్రమంలో భాగంగా పేదలందరికీ ఇళ్లను నిర్మించి త్వరలో లబ్దిదారులకు అందిచనున్నందున విశ్వాఖపట్నం ఆనందపురం మండలం గిడిజాల, తంగుడుబిల్లి గ్రామాలలో నిర్మింతమవుతున్న పేదలందరికీ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అన్నారు. సోమవారం ఆయన గిడిజల 2, 3 తంగుడుబిల్లి వద్ద లేఅవుట్‌లలో నిర్మితమవుతున్న పేదలందరికీ ఇళ్ళు నిర్మాణాలను హౌసింగ్ కార్పొరేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు జివిఎంసీ చీఫ్ ఇంజనీర్ పి రవికృష్ణరాజు, యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జివిఎంసీ చీఫ్ ఇంజనీర్ పి రవికృష్ణరాజు యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ షాపునాయుడు లతో కలిసి పరిశీలించారు.కమిషనర్ మందుగా ఆయా లేఔట్ నందు సంబందిత నమూనాలను పరిశీలించిన అనంతరం ఇళ్ల నిర్మాణాల దశలను గమనించి వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. గిడిజాల–2 లేఔట్ నందు 12889ఇళ్ల నిర్మాణాలు, గిడిజాల–3, లేఅవుట్ నందు 2098 ఇళ్ల తంగుడుబల్లి లేఅవుట్ నందు 16,996ఇళ్ల నిర్మాణాలు చేపట్టినవి అన్నీ వివిద దశలో ఉన్నాయని హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు కమిషనర్ కు వివరించారు. గిడిజాల 2, 3 లైఒట్ల్ నందు చేపట్టిన నిర్మాణాలు ఒకనెలకాలపరిమితిలో తంగుడుబిల్లి లేఅవుట్ నందు చేపట్టిన నిర్మాణాలు డిసెంబర్ నెలాఖరు నాటికి పూర్తిచేయాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు ఈకార్యక్రమంలో హౌసింగ్ కార్పొరేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో 2,300 కోట్లతో ...

7వ పేజీ తరువాయి..

పీపీపీ విధానంలో అభివృద్ధి చేయడానికి అసక్తి ఉన్న సంస్థల నుంచి బిడ్లను ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. భాగస్వామ్య కంపెనీ ఎంపిక అయిన తర్వాత నిర్మాణ పనులను ప్రారంభిస్తారు. మల్టీనేషనల్ కార్పొరేషన్ సంస్థలను ఆకర్షించేలా ఈ ఐటీ బిజినెస్ పార్కును చేయనున్నారు. ఇందులో ఏపీఐఐసీ 26శాతం, భాగస్వా మ్యం కంపెనీది 74 శాతం వాటా. ఈ ప్రాజెక్టు ఖరు ్చలో ఏపీఐఐసీ 239 కోట్ల రూపాయలను ఈక్విటీ రూపంలో అందించనున్నది. భాగస్వామ్యకంపెనీలు 681 కోట్ల రూపాయలు సమకూరించనున్నాయి. మిగిలిన 1380 కోట్ల రూపాయలను అప్పుగా సేకరిస్తారు. ఐటీ బిజినెస్ పార్కులో కమర్షియల్ కాంప్లెక్సు తోపాటు సమావేశ మందిరాలు, బిజినెస్ హోటళ్లు, సర్వీస్ అపార్టుమెంట్లు, ఓపెన్ ఎయిర్ థియేటర్, ఫుడ్ అండ్ బెవరేజెస్ ఫెసిలిటీలతో పాటు అన్ని సౌకర్యాలను ఏర్పాటుచేయనున్నారు. ఇదీ ఇలా ఉండగా,ఐటీతోపాటు ఐటీ ఆధారిత పరిశ్రమల ఆకర్షణలో విశాఖ ముందంజలో ఉంది.ఇప్పటికే అదానీ డేటా సెంటర్‌తోపాటు ఐటీ పార్కు, రహేజా గ్రూపు ఇన్‌ఆరి ్బట్ మాల్ తోపాటు ఐటీపార్కును ఏర్పాటు చేస్తున్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కాగడాల ప్రదర్శన

విశాఖపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 44వ వార్డు అక్కయ్యపాలెం బస్టాప్ వద్దగల స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా విశాఖ పార్లమెంటరీ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కోయిలాడ వెంకటేశ్ ఆధ్వర్యంఒ కాగడాల ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మాజీ మంత్రి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏం మచ్చాలేని పలొలిటికల్ లెజెండ్రీ నారా చంద్రబాబునాయుడు ఏని అక్రమంగా అరెస్టు చేసి నేటికి 31రోజులు పూర్తికావసు్తంది కేవలం తన ఆర్దిక నేరాలకు శిక్ష పడి 16నెలలు జైలు శిక్ష అనుభవించి బయటకు వచ్చి ముఖ్యమంత్రి అయి కేవలం రాజకీయ కక్షతో తనకున్న మురికిని అందరికీ అంటించాలని ఉద్దేశంతో దురుద్ధేశంతో చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి ని అభివృద్ధి ఫలాలు అనుభవిస్తున్న ఐటీ రంగ విద్యార్థులు ఉద్యోగుస్తులు విదేశాల్లో స్థిరపడి బాగా సంపాదించుకుంటున్న వారు కూడా చంద్రబాబునాయుడు ని స్కామ్ లో అక్రమంగా అరెస్టు చేశారని సదరు స్కాం యొక్క అమౌంట్ ని తమ జీతాల నుంచి భరిస్తామని ముందుకు రావడం ఆయన యొక్క గొప్పతనాన్ని నిరూపిస్తుంది. అంతేకాక నేడు జగన్మోహన్‌రెడ్డి బెస్ట్ జోక్ వేశారు. బెస్ట్ జోక్ అంటే తన చేసిన అభివృద్ధి బస్సు యాత్ర ద్వారా ప్రజలకు తెలియపరచాలని చెప్పడం చాలా హాసా ్యస్పదంగా ఉంద 98.5శాతం అమలు చేశామని మొన్నటి వరకు చెప్పి నేడు 99శాతం పూర్తి చేశాం అనడంలో హాస్యం వస్తుంది ఇంకా 99శాతం కాకుండా ఆ ఒక్క శాతం కూడా కలిపి 100శాతం అని కూడా జోక్‌చేయడానికి వాళ్ళు ఎందుకు వెనకాడారో అర్థం కావడం లదు మీరు బస్సు యాత్ర కాదు మీరుప్రభుత్వంలోకి రాకముందు చేసిన పాదయాత్ర లాగానే ఇప్పుడు కూడా దమ్ముంటే ప్రజల సమక్షంలో పబ్లిక్ గా పాదయాత్ర చేసి ప్రజల వద్దకు వచ్చి తాము చేసిన అభివృద్ధి చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం కేవలం కక్షపూరిత చర్యతో చంద్రబాబు నాయుడు మీద పెట్టిన కేసు నిలవదని ఎప్పటికైనా న్యాయం నిలుస్తుంది. కాబట్టి చంద్రబాబు బయటకు వచ్చి ముఖ్యమంత్రి త్వరలోనేజగన్మోహన్‌రెడ్డి భారీ మూల్యం చెల్లించుకోబోతున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమం లో జనసేన విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్, డాక్టర్ సెల్ అధ్యక్షులు బొడ్డేపల్లి రఘు, విశాఖ ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జి విజయబాబు, ఆడారి కిషోర్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు భారీగా మహిళలు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ రూ.10 లక్షల చెక్కును కిడ్నీ రోగికి అందచేత

### -జిల్లా కలెక్టర్ డా.మల్లిఖార్జున

జగదాంబ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విశాఖ అర్బన్, హెచ్‌బి కాలనీకి చెందిన టి.లీలావతి తన కుమారుడికి రెండు కిడ్నీలు దెబ్బతిన్న కారణంగా సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వారికి చికిత్స నిమిత్తం సిఎం రిలీఫ్ ఫండ్ రూ10 లక్షలు చెక్కు మంజూరుకావడంతో వాఇ కుటుంబ సభ్యులకు జిల్లాకలెక్టర్ డా.మల్లిఖార్జున పదిలక్షల చెక్కును సోమవారం ఉదయం తన ఛాంబర్‌లో అందచేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ పేద ప్రజలు ఆరోగ్యంగా ఉండటమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. నిరుపేదలకు ఆర్థిక భారం లేకుడా వైద్యానికి అయ్యే ఖర్చులను సిఎం అందిస్తున్నారని అన్నారు. సంజీవిని నిధి నుండి నిరుపేదలకు ఆర్థిక సాయం: పిఎం పాలెంకుచెందిన వై.లక్ష్మివసుంధర తన తమ్ముడు చనిపోయినందు వల్లపోషణ ఆరిథక స్తోమత లేనందువల్లజిల్లా కలెక్టర్‌కు ఆర్థిక సాయం నిమిత్తం దర ఖాస్తు చేసుకు న్నారు. ఇకి జిల్లా కలెక్టర్ స్పందించి సంజీవిని నిధినుండి రూఙ15,000 చెక్కును వై.లక్ష్మి వసుం ధరకు అందే సారు. అధేవిధంగా కొమ్మాదికి చెందిన జె.బాబీరాణి గుండెజబ్బుతోభాధపడు తూ జిల్లాకలెక్టర్‌కు ఆర్థిక సాయం నిమిత్తం దరఖాస్తుచేసుకోగా ఆమెకురూ.15 వేల చెక్కు నుకలెక్టర్ అం దచేసారు. జిల్లా కలెక్టర్ అందించిన సహాయం పటల వారు కృతజ్ఞతలు తెలిపారు.

## రెండవ విడత నాడు నేడు పనులు వేగంగా పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశం

పాడేరు,అక్టోబర్9,ప్రభాతవార్త

రెండవ విడతలో మంజూరు చేసిన మన బడి నాడు నేడు పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. పూర్తి చేసిన పనులకు సంబంధించిన బిల్లులు సకాలంలో ఆన్లైన్లో నమోదు చేయాలని స్పష్టం చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులతో సోమవారం మనబడి నాడు నేడు రెండవ విడత పనుల పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రంపచోడవరం, చింతూరు డివిజన్ల పరిధిలోని అధికారులతో వర్చువల్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాల వారీగా అందుబాటులో ఉన్న నిధులపై ఎంఇలను అడిగి తెలుసుకున్నారు. నాడు నేడు పనులకు నిధుల కొరత లేదని జాప్యం చేయకుండా పనులు చేయాలన్నారు. ఎలక్ట్రి కల్ వైరింగ్ పనులు, మరుగుదొడ్ల నిర్మాణాలు, పాఠశాలలకు తాగునీటి, ఇతర మౌళిక సదుపాయాల పనులు నిర్దిష్టమైన సమయాలనికి పూర్తి చేయాలని చెప్పారు. అంగన్వాడీల భవన నిర్మాణాలకు నిధులు కేటాయించిన ఉత్తర్వుల మేరకు నిధులు బదలాయించాలని చెప్పారు. బ్యాంకుఖాతాలలో ఉన్న నిధులపై ఆరా తీసారు. 10,11 తేదీలలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మన బడి నాడు పనులను పర్యవేక్షించి పనుల పురోగతిపై ఎంఇఓలకు నివేధించాలని సూచించారు. వచ్చే సోమవారం సమీక్షిస్తానన్నారు. డ్రాపౌట్ల విద్యార్థుల సమాచారం ఇవ్వకపోతే చర్యలుపాఠశాలల వారీగా డ్రాపౌట్ల విద్యార్థులన వివరాలు ఇవ్వని విద్యాశాఖాధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భవనాలు లేని పాఠశాలలు, కొత్త పాఠశాలలు ఎన్ని అవసరం ఉందో పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. చైల్డ్ ఇన్ఫో వెబ్ సైట్లో ఉన్న విద్యార్థుల వివరాలకు, వాస్తవానికి ఎంత మంది విద్యార్థలు ఉన్నారు, వ్యత్యాసాలు ఎందుకు వస్తున్నాయని ప్రశ్నించారు. ఉపాధ్యాయులు విధిగా ఎఫ్ఆర్ఎస్ వేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి బి.గౌరీ శంకర రావు, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ డి.వి.ఆర్.ఎం.రాజు, సమగ్ర శిక్ష ఎపి ఓఎస్.ఎల్.ఎన్ పాత్రుడు, మండల విద్యాశాఖాధికారులు, సహాయ గిరిజన సంక్షేమాధికారులు, మండల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యనభ్యాసించే విద్యార్థులా? బరువులు మోసే కూలీలా?

7వ పేజీ తరువాయి

అల్లారుముద్దుగా పెంచుకుంటున్న తమ పిల్లలు ఉన్నత చదువులు చదువుకొని తమకు అండగా నిలుస్తారనుకుంటే ఆశ్రమ పాఠశాలలలో తమ పిల్లల చేత వెట్టిచాకిరి చేయిస్తున్న దృశ్యాలు తల్లితండ్రుల కంటిలో కునుకు లేకుండా చేస్తున్నాయి. అలాంటి ఘటనే జీకేవీధి మండలం దారకొండ బాలర ఆశ్రమ పాఠశాలలో చోటుచేసుకుంది. విద్యార్థుల చేత గ్యాస్ బండలు, బియ్యం బస్తాలు మోయిస్తూ కూరగాయలు కోయిస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఫోటోలు వీడియోలు బయటకు రావడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల చేత పాఠశాల సిబ్బంది ఇలా పనులు చేయించడం సమంజసమేనా అంటూ ప్రశ్నిస్తున్నారు? ఈ అంశంపై అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ప్రాజెక్టు అధికారి అభిషేక్‌లు సమగ్ర విచారణ జరిపి బాధ్యులంపై కఠినచర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు వివరణ కోరగా ఈ సమస్యపై పాడేరు ప్రాజెక్టు అధికారి వారి ఆదేశాల మేరకు విచారణ చేపడుతున్నమని విచారణ అనంతరం బాధ్యులైన వారిపై చర్యలు తప్పవని ఏటిడబ్ల్యూఓ జయలక్ష్మి అన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించగా తాము లేని సమయంలో విద్యార్థులు స్వతహాగా గ్యాస్ బండలు బియ్యం బస్తాలు మోయడం జరిగిందని విద్యార్థులపై తాము ఎటువంటి ఒత్తిడికి పాల్పడలేదని వివరణ ఇచ్చారు.ఏదేమైనా గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులపై జరుగుతున్న వేధింపులు, విద్యార్థుల సమస్యలపై త్వరితగతిన సమగ్ర విచారణ జరిపి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండాకలెక్టర్ పిఓ పూర్తిస్థాయి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## విశాఖ సిటీ పోలీస్ స్పందనకు 55 ఫిర్యాదులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ కమిషనరేట్ పోలీస్ సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ రవిశంర్ అయ్యన్నార్ స్వయంగా స్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ స్పందన కార్యక్రమంలో క్రైమ్స్ డీసీపీ నాగన్న, అడ్మిన్ ఏడిసిపి ఎమ్మార్క్ రాజు,లీగల్ అడ్వైజర్ పి.వి రామకృష్ణలతో కలిసి సీపీ రవిశంకర్ నగర పోలీసు అధికారులు, పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు, ఎస్పైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం నిర్వహించారు. సీపీ స్వయంగా ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని పరిష్కరించవలసిందిగా ఆదేశాలిచ్చారు. స్పందనలో ఫిర్యాదుదారులు ఇచ్చిన 55 ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## హత్య కేసులో నిందితుడికి యావజ్జీవం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధుస్తూ నాల్గవ అదనపు జిల్లా కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. ఆనందపురంలో నివసించే మీసాల సూర్యనారాయణ, మీసాల అప్పలనాయుడు అనే ఇద్దరు వ్యక్తులు 2012వసం.లో బోడ రాము నాయుడు ఇంటి ముందు నుంచి వెళ్తున్నారు. ఆ సమయంలో వారి ఇరువురిని రాము నాయుడు అపి మీరు ఎందుకు ఈ మార్గం గుండా వెళ్తున్నారు అని అడుగుగా ఇది అందరూ వెళ్ళే దారి అందులో తప్పు ఏంటి అని ప్రశ్నించగా వారి మధ్య కొంత వాగ్వాదం జరిగింది. దీంతో నిందితుడు బొడ రామునాయుడు మీసాల అప్పలనాయుడు తల వెనుక భాగం పైన గొడ్డలితో దాడి చేయడంతో తీవ్ర రక్తస్రావమై స్పృహ తప్పి పడిపోయాడు. మీసాల సూర్యనారాయణ ప్రతిఘటించగా అతని నుదుటి పైన గొడ్డలితో దాడి చేయగా, వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌లో కేజీహెచ్‌కు తరలించగా మీసాల అప్పలనాయుడు చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆనందపురం పోలీసు స్టేషన్‌కు పిర్యాదు చేయగా విచారణ అనంతరం సదరు వ్యక్తి పాత పగలు వలన హత్య చేసినట్లు రుజువు కావడంతో ముద్దాయికి కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించి సంచలన తీర్పు నిచ్చారు.

## వైకాపా రాష్ట్ర సదస్సుకు వైకాపా రాష్ట్ర నాయకులు వీసం



నక్కపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి వైకాపా సదస్సుకు పాయకరావుపేట నియోజవర్గం నుంచి రాష్ట్ర పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ హాజరయ్యారు. ఆయనతోపాటు దత్తుడు బాబు రాజు పాల్గొన్నారు.

## సాగర్ కౌచ్ బందోబస్తుపై సిబ్బందికి సూచనలు



ఎస్.రాయవరం, అక్టోబర్ 08, ప్రభాతవార్త

సాగర్ కౌచ్ బందోబస్తు సందర్భంగా పోలీస్, మెరైన్ సిబ్బందికి నక్కపల్లి సీఐ అప్పన్న ఆధ్వర్యంలో సర్కిల్ ఆఫీసులో మెరైన్ సీఐ నారీమణి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తీర ప్రాంతాల్లో గస్తీ నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఏదైనా సమాచారం ఉంటే అధికారులకు తెలియజేయాలనీ, ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కపల్లి సర్కిల్ ఆఫీస్ సిబ్బంది, పాయకరావుపేట పోలీస్ సిబ్బంది, మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాం కార్యక్రమంతో సమస్యల పరిష్కారం : ఎంపిడివో రామచంద్రమూర్తి

ఎస్.రాయవరం, అక్టోబర్ 8, ప్రభాతవార్త



మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో ఈ నెల 11వ తారీఖున జరిగే జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమాన్ని ప్రజలందరికి తెలియజేసేలా గ్రామ వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది గ్రామంలో దండోరా వేసి ప్రజలకు తెలియజేయాలని ఎస్.రాయవరం ఎంపిడివో రామచంద్ర మూర్తి తెలిపారు. ఈ జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టితో పాటుగా జాయింట్ కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తమ సమస్యలను వ్రాత పూర్వకంగా ధరఖాస్తు చేసుకోవాలని, ఫిర్యాదు పత్రంతోపాటుగా ఆధార్ నకలు జతపరచాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు తమ సమస్యలు పరిష్కరించుకునేందుకు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్యామ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ళుపై ప్రమాదకరం ఉన్న విద్యుత్ వైర్లు వెంటనే తొలగించాలి

ఎస్.రాయవరం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారం గ్రామంలో వైయస్సార్ కాలనీలో ప్రజలు నివశిస్తున్న ఇళ్ళపై నుండి,ఇళ్ళు మధ్య నుండి ప్రమాదకరమైన విద్యుత్ వైర్లు వేళాడుతున్నాయి. దీని కారణంగా అక్కడ ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతూ భయాందోళనలుతో బితుకూ బితుకూ అంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ఏ సమయంలో ఏ విధమైన ప్రమాదం సంభవిస్తాదో అని జీవిస్తున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు తెలిపారు. వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లును ప్రజలకు ఇబ్బందిలేని విధంగా ప్రక్కకు తొలగించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మిన సత్యవతి,మొల్లి లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని ...

గాజువాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త

వైకాపా జాతీయప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం విజయవాడలో జరిగిన పాతాధికారుల సమావేశంలో ఆయనని కలిశారు. రాన్ను ఎన్నికల్లో జగన్ ముఖ్యమంత్రిని చేసేవిధంగా పార్టీ విజయానికి పార్టీ శ్రేణులను సమాయత్తం చేయాలని విజయసాయిరెడ్డి సూచనలు చేసినట్లు నాగిరెడ్డి తెలిపారు.

## రహదారుల నిర్మాణపు పనుల్లో పటిష్టమైన నాణ్యతలు పాటించండి

### పాడేరు ఐటిడిఏ పిఓ - వి అభిషేక్



అరకులోయ, అక్టోబర్ 9, ప్రభాతవార్త:

రహదారుల నిర్మాణపు పనుల్లో పటిష్టమైన నాణ్యతలు పాటించాలని పాడేరు ఐటిడిఏ పిఓ వి అభిషేక్ అదేశించారు. సోమవారం పిఓ అబిషేక్ మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులను తనిఖీ చేసారు. గడప గడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎంపి నిధులతో సుంకరమెట్ట గ్రామం నుండి రంపుడు గ్రామం వరకు నిర్మిస్తున్న రోడ్డు పనుల నాణ్యతను పరిశీలించారు. నాణ్యతలు పాటించడంలో ఎక్కడా రాజీ పడొద్దని ఈ సందర్భంగా పిఓ అదికారులకు ఆదేశించారు. అదే విదంగా సిసిడిపి నిధులతో యండపల్లి వలస గ్రామంలో నిర్మిస్తున్న రోడ్డు పనులు తనిఖీ చేసారు. అదే విదంగా మండలం లోని బొండాం పంచాయతీ రేగ గ్రామంలో ఈ నెల 10 వ తేదీన నిర్వహించనున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ఏర్పాటును పరిశీలించారు. వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ధీర్ఘ కాలిక వ్యాదులతో బాధపడే వారికి మెరుగైన వైద్యం అందించాలని చెప్పారు. అనంతరం రేగ పాఠశాల విధ్యార్ధులతో ముచ్చటించారు. విద్యా ప్రమాణాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇ ఇ కె వేణుగోపాల్, ఎంపిడిఓ వెంకటేష్, తహసీల్ధారు వేణు గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ు, సీరా రాంబాబు, ఒమ్మి పోలరాజు, వీరమల్లు చిన్నా, స్థానిక గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టు అమానుషం

### -సంఘీభావం తెలిపిన వంగలపూడి అనిత

జగదాంబ, అక్టోబర్ 9, ప్రభాతవార్త



చంద్రబాబు అరెస్టు అమానుషం అని జిల్లా తెలుగుదేవంపారీ ప్రధాన కార్యదర్శి పాశర్లప్రసాద్‌అన్నారు. తెలుగుదేశంపార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తు సోమవారం జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పాశర్లఆద్వర్యంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు ప్రధానకార్యదర్శులు నిర్వహించిన నిరసన కార యక్రమంలో జిల్లా ప్రధాన కార ్యదర్శి పాశర్లప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జగన్‌రెడ్డి ఓటమి భయంతోనే చంద్రబాబును అరెస్టుచేసారుని ఆరోపించారు. అవినీతి జరిగినట్టు ఎక్కడా ఆధారాలు లేకపోయినా అరెస్టు చేయడం అమానుషం అన్నారు.రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలన్ని ప్రజలంతా గమనిస్తున్నారని, వారి ఆవేదనను రాను న్న ఎన్నికల్లో చంద్రబాబుకు ఓటు వేసి గెలిపించి తిరిగి ముఖ్యమంత్రిగా చూద్దామని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారన్నారు.చంద్రబాబు వచ్చేవరకు పోరాటం చేస్తూనే ఉంటామ న్నారు.అన్యాయంగా అరెస్టు చేసిన జగన్‌రెడ్డి ప్రభుత్వానికి నూకలు చెల్లడానికి రోజులు దగ్గరపడ్డాయ న్నారు. కార్యక్ర మానికి రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈకార్యక్రమంలో విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు పైలా ముత్యాలనాయుడు, వాండ్రాసి అప్పలరాజు, తోటరత్నం, బొట్ట వెంకటరమణ,బొడ్డేటి మోహన్,అనుబంధ సంఘ నాయకులు నక్కల లక్ష్మణరావు, సర్వసిద్ది అనంతలక్ష్మి, మొల్లేటికుమార్‌స్వామి, కోట నరేష్, తమ్మిన విజయకుమార్, పి. జయరాజ్‌జాన్, అనుసూరి మధు, బొట్టపరదేశియాదవ్ ,కాళీప్రసాద్, జనార్ధన్,శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు

జగదాంబ, అక్టోబర్ 9, ప్రభాతవార్త




తూర్పునియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణబాబు ఆద్వర్యంలో రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసన కార్యక్రమాన్ని లాసన్స్‌బే కాలనీ బీచ్‌కామత్ హోటల్ సమీపంలో గల శ్రీభరత్ కార్యాలయం వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ చంద్రబాబునాయుడి అక్రమ అరెస్టును వాడవాడలా ఎమ్మెల్యేలు అభిమానులు, నాయకులు, కార్యకర్తలు అనేక రూపాల్లో నిరసనలు తెల్పుతునా ్నరన్నారు. చంద్రబాబుపై ఆధారాలు లేని ఆరోపణలతో అరెస్టుచేయడం దారుణమన్నారు. చంద్రబాబు కడిగిన ముత్యంలా త్వరలో బయటికి వస్తారన్నారు. వైఎస్సార్‌సీపి నాయకులు, ఎమ్మెల్యేలు,ఎంపిలు దోపిడీలకు, దౌర్జన్యాలకు, భూకబ్జాలకు పాల్పడుతు విశాఖలో రెచ్చిపోతున్నారని, ఇదంతా జగన్‌మోహనరెడ్డి చలవేనని ఎద్దేవా చేసారు. ఎలాగో ఒకలాగ లోకేష్‌ను కూడా అరెస్టు చేయించాలని చూస్తున్నారన్నారు. ఎవరిని అరెస్టులు చేసినా చంద్రబాబు బయటికి వచ్చే వరకు ఉద్యమం ఆగదన్నారు. దేశం గరి ్వంచదగ్గ నేత చంద్రబాబు అని కొనియాడారు.వైసిపి ప్రభుత్వానికి ఓటమి భయం పట్టుకుందన్నారు. సాగునీటి ప్రాజెక్టుల విద ్వంసంపై యుద్ధభేరి రూ.40 వేలకోట్ల ఇసుక దోపిడీని సాక్ష్యాధారాలతో చంద్రబాబు బట్టబయలు చేసారన్నారు. ఈ కార్యక్రమంలో చోడేపట్టాభిరామ్, మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళామణులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీలకు స్పష్టమైన సమాధానం జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి

### స్పందనకు 467దరఖాస్తులు ఫిర్యాదులు

విశాఖపట్నం అక్టోబర్ 9, ప్రభాతవార్త



స్పందన కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులు ఫిర్యాదులకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆయన ప్రజలనుంచి వినతలు ఫిర్యాదులు స్వీకరించారు. సంక్షేమ కార్యక్రమాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో గుర్తించిన అనర్హులకు పథకం వారికి ఎందుకు వర్తించదు లేక వారి అనర్హతలను గూర్చి వివరంగా తెలియజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, అసిస్టెంట్ కలెక్టర్ బి స్మరణ్‌రాజ్, డిఆర్ఓ బి దయానిధి, డిఆర్‌డిఏపిడి బి లక్ష్మీపతి, కూడా వినతలును స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి 467దరఖాస్తులు ఫిర్యాదులు వచ్చాయి ఈకార్య క్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కాలుష్య నిర్మూలనకు సహకరించండి

### జీవీఎంసీ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం అక్టోబర్ 9, ప్రభాతవార్త

నిర్మూలనకు నగర ప్రజలకు సహకరించాలని జీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ పేర్కొన్నారు. సోమవారం ఆయన నగర కాలుష్య నిర్మూలనలో భాగంగా తమ కా ్యంపు కారా ్యలయం నుంచి సైకిల్‌పై జీవీఎంసీ ప్రధాన కారా ్యలయానికి చేరుకున్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని నగరంలో శబ్ధ కాలుష్యం వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా నగర ప్రజలు సాధ్యమైనంత వరకు ప్రజా రవాణాన్ని ఉపయోగించాలని కాలుష్య రహిత వాహనాలను వినియోగించాలని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కాలుష్య నియంత్రణకు జివిఎంసీ ఇప్పటికే ఎన్నొ చర్యలు చేపట్టిందని అందులో భాగంగా ప్రతి సోమవారం ఉద్యోగులతో పాటు అధికారులు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగిస్తున్నారని పేర్కొన్నారు. అలాగే కాలుష్య నియంత్రణకు స్వచ్ఛంద సంస్థలు పరిశ్రమలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు పరిశ్రమలు వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు సహకరించాలని కోరారు.



## నేడు సోములగూడెం సచివాలయంలో జగనన్న అరోగ్య సురక్ష వైద్య శిబిరం



వి.ఆర్.పురం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండల పరిధిలోని రామవరం గ్రామ పంచాయితీ, సోములగూడెం గ్రామంలోని సచివాలయంలో నేడు జగనన్న అరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహిచనున్నారు. ఈ మేరకు సోమవారం వైసిపి మండల కన్వినర్ మాదిరెడ్డి సత్తిబాబు, ఆ పార్టీ మండల సచివాలయాల కన్వీనర్ బొడ్డు సత్యనారాయణలు ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా, పత్రికా ముఖంగా వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ వైద్య శిబిరంలో అన్ని వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు చేసి, రోగులకు అవసరమైన మందులను ఉచితంగా అందివ్వనున్నట్లు వారు తెలిపారు. శిబిరానికి నాయకులు, ప్రజా ప్రతినిధులు, రామవరం సచివాలయ పరిధి వాలంటీర్లు, సిబ్బంది పాల్గొనాలని వారు కోరారు.

## నిబంధనలను ఉల్లంగించిన డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకోండి

### రీజనల్ కో-ఆర్డినేటర్, వైఎస్ఆర్సిపి వైవి సుబ్బారెడ్డి

మాధవధార, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఆదివారం కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సి.ఐ.ఐ) ఆధ్వర్యంలో ఆర్కే బీచ్ కాళీమాత గుడి వద్ద రహదారి భద్రత అవగాహన కార్యక్రమం చెప్పట్టడం జరిగింది. ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో రహదారి భద్రత నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రత్యేకంగా సెల్ ఫోను మాట్లాడుతూ వాహనం నడిపే వారిపై జరిమానా విధించాలని, పదేపదే నిబంధన ఉల్లంఘిస్తే వారి డ్రైవింగ్ లైసెన్సులను సస్పెండ్ చేయాలని, అలాగే ఎన్‌జిఓలు రహదారి భద్రత అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున మాట్లాడుతూ జిల్లాలో గత ఏడాది జనవరి నుండి ఆగస్టు వరకు 996 ప్రమాదాలు జరుగుగా ఈ ఏడాది అదే కాలానికి 767 ప్రమాదాలు జరిగి 229 తగ్గుదల, అలాగే రహదారి ప్రమాద మరణాలు గత ఏడాది జనవరి నుండి జూన్ వరకు 303 జరుగుగా ఈ ఏడాది 147 మాత్రమే (54%) తగ్గుదల జరిగాయి. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం రహదారి భద్రత సమావేశాలను జరుపుతున్నామని, అందులో తీసుకున్న నిర్ణయాల ప్రకారం 99 ప్రధాన జంక్షన్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసాము, అవసరమైన చోట్ల సైనేజెస్, మార్కింగులు, చేసామని, రహదారి భద్రతకు గాను రూ.21 కోట్ల విలువ కలిగిన పనులని ఇప్పటికే పూర్తి చేసామని, మరో ఏడు కోట్ల పనులను త్వరలో పూర్తి చేస్తామని, జి.వి.యం.సి, ఎన్.ఎచ్.ఏ.ఐ, ఆర్అండ్‌బి, రవాణా పోలీసు శాఖల సమన్వయంతో రహదారి ప్రమాదాలను తగ్గించే దిశగా కృషి చేస్తామని తెలియజేశారు. పోలీసు కమీషనర్ ఐ.ఎన్.ఆర్ మాట్లాడుతూ ప్రమాదం జరినగిప్పుడు మరణించిన వ్యక్తీతో పాటుగా వారి కుటుంబం కూడా నష్టపోతున్నారని, జిల్లాలో సంవత్సరానికి 300 మంది చనిపోతుంటే మరో 600 మంది క్షతగాత్రులు హాస్పిటల్ లో ఉంటున్నారని, వారి కోసం ప్రభుత్వం వారి కోసం ఆరోగ్య శ్రీ లేదా ఇతర పధకాల ద్వారా ప్రభుత్వ ఖజానా మీద కూడా ఆ భారం పడుతుందని, ఎన్.జి.ఓ.లు, సిఐఐ, సంస్థలు పాఠశాలలో, కాలేజీలలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని ఆయన కోరారు. డి.టి.సి రాజారత్నం మాట్లాడుతూ పోలీసు మరి రవాణా శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు, తనిఖీలు నిత్యం చేపడుతున్నామని తెలియజేశారు. ప్రమాదాలను సున్నా వరకు తగ్గించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలియజేశారు. అనంతరం ప్లకార్డులతో, బ్యానర్లతో ర్యాలీ నిర్వహించారు. ఏ.పి.చాంబర్స్, వైజాగపట్నం ఛాంబర్ అఫ్ కామేర్స్ అండ్ ఇండస్ట్రీస్ సభ్యులు, పోలీసు శాఖ సిబ్బంది, రవాణా శాఖ మోటారు వాహన తనిఖీ అధికార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న సత్య హరిశ్చంద్ర నాటకం



మాధవధార, అక్టోబర్ 9, ప్రభాతవార్త

పోరు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పింఛనర్ల ఆధ్వర్యంలో పోర్టు కళా వాణిలో ఆదివారం నిర్వహించిన సత్య హరిశ్చంద్ర పద్య నాటకం ఆద్యంతం అలరించింది. పింఛనర్లలోని కళాకారులను ప్రోత్సహించేందుకు ఈ నాటకం ప్రదర్శించడం జరుగుతుందని పోర్టు పింఛనర్ల సంఘం అధ్యక్షుడు చౌదిరి అప్పారావు తెలిపారు. పోర్టు మాజీ ట్రస్టీ సీహెచ్ మసేన్ మాట్లాడుతూ ఉద్యోగుల సహకారంతో పోర్చుతో పాటు కళాకారులు ఎంతగానో అభివృద్ధి చెందారన్నారు. విశాఖపట్నం పోర్టుకు ఎంతో చరిత్ర ఉందని, కేంద ప్రభుత్వం దీన్ని ప్రయివేటుపరం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. పోర్టును కాపాడు కోవడానికి ప్రతి ఒక్క ఉద్యోగి, పింఛనర్ పోరాటాలు చేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ సంఘం కార్యదర్శి రాజేంద్రప్రసాద్, కళాకారులు, సభ్యులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతమైన రంప అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

రంపచోడవరం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఏజెన్సీలోని పర్యటక ప్రాంతాలు అభివృద్ధికి ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు వివిధ శాఖలకు సంబంధించిన అధికారులకు సిబ్బందికి సహకరించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే కోరారు. సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో రంప గ్రామంలో వెలసిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధికి మా రంప గ్రామ ప్రజలకు తోడ్పాటును అందించాలని ప్రాజెక్టు అధికారి వారిని గ్రామస్తులు కోరగా వెంటనే ప్రాజెక్ట్ అధికారి వారు స్పందించి రంప గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ముందుగా రంప గ్రామంలో కొండపైన ఉన్న శివాలయం పర్యటక ప్రాంతం గురించి ప్రాజెక్ట్ అధికారిసూరజ్ గనోరే ఆరా తీశారు. ఈ శివాలయానికి వచ్చే భక్తుల నుండి టికెట్ రూపంలో వచ్చిన డబ్బులు ఒక కమిటీ ఏర్పాటు చేసుకొని రిజిస్ట్రేషన్. ప్రభుత్వం నుండి అనుమతులు తప్పనిసరిగా ఉండాలని ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే తెలిపారు. ఇక్కడ వచ్చిన డబ్బులు గ్రామ కమిటీ ఫారెస్ట్ అధికారులు ఎంపీడీవోతో ఒక జాయింట్ అకౌంట్ తప్పనిసరిగా ఉండా లని ప్రాజెక్ట్ అధికారి తెలిపారు. రంప శివాలయం కొండమీద ఫారెస్ట్ శాఖకు సంబంధించిన భూమి ఉండని అదేవిధంగా అడవి హక్కులు చట్టం ద్వారా కొండపోడు పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని అందుకు ఫారెస్ట్ శాఖకు అందరు సహకరించాలని ఆయన అన్నారు. ఈ పర్యటక ప్రాంతానికి టూరిస్ట్ ద్వారా వచ్చిన డబ్బులతో ప్రతి సంవత్సరం ఆడిట్ చేయించి అదేవిధంగా శివరాత్రి ఉత్సవాలకు ఇక్కడ వచ్చిన డబ్బులు ద్వారా ఏర్పాటు చేసుకొని విధంగా ఉపయోగించుకోవచ్చని ఆయన అన్నారు. టూరిజం ప్రాంతంలో పారిశుధ్య కార్యక్రమాలు కూడా పక్కాగా నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ వచ్చిన డబ్బులు బ్యాంకు నుండి తీసుకోవాలంటే కమిటీ సభ్యుల తీర్మానంతో డబ్బులు విత్ డ్రా చేయాలని ఆయన అన్నారు. మా రంప గ్రామంలో మరొక త్రాగునీటి వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని ప్రస్తుతం ఉన్న వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు చేయించాలని. మా గ్రామంలో సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని. రంపచోడవరం నుండి రంపవచ్చు మార్గ మధ్యలో రోడ్డు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు ప్రాజెక్ట్ అధికారి వారు దృష్టికి తీసుకురావడం జరిగింది. మా గ్రామానికి సంబంధించిన సమస్యలు లిఖిత పూర్వకంగా ప్రాజెక్ట్ అధికారికి గ్రామస్తులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ సి.హెచ్. శ్రీనివాసరావు, సబ్ ఇన్స్పెక్టర్ రాజు, రంప గ్రామస్తులు మిరియాల సోమన్న దొర, మడి.లక్ష్మయ్య, మామిడి తమ్మిరెడ్డి, కొమరం శాంతిరాజు, జర్ర, వినోద్, పోడియం రాజన్న దొర, మట్ల వాణిశ్రీ, ఐ.రమణ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

రంపచోడవరం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఏజెన్సీలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన సమస్యల దరఖాస్తులు వ్యక్తిగతమునకు సంబంధించిన సమస్యల దరఖాస్తులను స్వీకరించి కొన్ని సమస్యలను వెంటనే పరిష్కరించి మరి కొన్ని సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను పరిష్కార మార్గాల అన్వేషించి సమస్యలు పరిష్కారం కొరకు సంబంధిత అధికారులకు పంపడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఐటిడిఎ సమావేశపు హాలులో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులతో స్పందన కార్యక్రమం రంప చోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్, రంపచోడవరం ఐటీడీఏ ఏపీఓ జనరల్ సిహెచ్ శ్రీనివాసరావు ఇరువురు కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ ఈవారం సుమారు 56 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు అదేవిధంగా ఈ వారం భూములకు సంబంధించిన దరఖాస్తులు ఎక్కువగా రావడం జరిగిందని తెలిపారు. వై.రామ వరం మండలం ఎగువ ప్రాంతంలోని మంగంపాడు గ్రామంలో గ్రామ సచివాలయం ఏర్పాటు చేయాలని. తుల్లూరు గ్రామంలో సోలార్ సెట్లు రిపేర్ చేయాలని మంగంపాడు గ్రామంలోని త్రాగునీరు కు సంబంధించిన రెండు మోటార్లు రిపేర్ చేయాలని. మంగంపాడు గ్రామంలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని. డ్రైనేజీలు మా గ్రామంలో ఏర్పాటు చేయాలని పిటిజిల కోటాలో మంజూరైన గిరిజనులకు వర్క్ లు చేయుట కొరకు అనుమతులు మంజూరు చేయాలని బొర్నగుండి పంచాయితీలోని 18 గ్రామాలలో మినీ అంగన్వాడి కేంద్రాలు మంజూరు చేయాలని సరం కోట అర్జ్జయి రెడ్డి పెన పందిప్ప బల్ల వీరయ్య దరఖాస్తు సమర్పించారు. అడ్డతీగల మండలం డి.కొత్తూరు గ్రామంలో ఎంపీపీ స్కూల్లో మరుగుదొడ్లు వంటశాల ఏర్పాటు చేయాలని సర్పంచ్ అచ్చియమ్మ స్కూల్ కమిటీ చైర్మన్ జి.భద్రమ్మ దరఖాస్తు సమర్పించారు. రంపచోడవరం మండలం నుండి నేషనల్ హైవే 516 రోడ్డుకు ఇరువైపుల భూములు స్థలాలు నష్టపోయిన గిరిజనులకు పూర్తిస్థాయిలో ప్యాకేజీ అమలు చేయాలని సర్పంచ్ వంతల అచ్చియమ్మ బాపన్న దొర ధర్మరాజు దరఖాస్తు సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జాన్ రాజ్. డి.ఎస్ శాస్త్రి, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవన్, పిహెచ్ఓ. తీర్థమ్మ, ఈపీడీ వెలుగు ఎ.శ్రీనివాసరావు, డిపిఎం అపర్ణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు జి.డేవిడ్ రాజ్, ఎండి.యూసఫ్, సుబ్బయ్య, పివిఓ రాంబాబు, సీనియర్ మేనేజర్ మద్ద నాగ వెంకట రాజారెడ్డి, ఎంపీడీవో హారికృష్ణ, డాక్టర్ ఇందిరా, డివిజనల్ సివిల్ సప్లై అధికారి సి.హెచ్.శ్రీహరి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సాయి సతీష్, శ్రీరామచంద్రమూర్తి, పంచాయతీరాజ్ డిప్యూటీ ఇంజనీర్ శ్రీనివాస్, ఏపీ ఈపీడీసీఎల్ డిఇ శ్రీనివాసరావు, పోస్టుమార్టక శాఖ వైద్యాధికారిని డాక్టర్ గోపిక, పీఎంయు అధికారిని చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో అందరికి ఆరోగ్యం



ఎటపాక, అక్టోబర్ 9, ప్రభాతవార్త

జగనన్న సురక్షతో అందరికి ఆరోగ్యం చేకూరుతుందనీ గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ పేర్కొన్నారు. ఎటపాక మండలం గన్నవరం సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గన్నవరంలో సర్పంచ్ గడ్డం భద్రమ్మ అధ్యక్షతన, లక్ష్మీ పురం పీహెచ్ వైద్యులు డా.గౌతమి గపర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం కార్యదర్శి శిరీష, ఎంపీటీసీ కంటే రాజు, క్రిష్ణ వరం సర్పంచ్ కుర్సం క్రిష్ణ, గన్నవరం ఉప సర్పంచ్ కందుకూరి స్వర్ణ, డాక్టర్లు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ఆశ వర్కలు, అంగన్వాడీ సిబ్బంది,వలంటీర్స పాల్గొన్నారు. గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

## చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన విక్రమ్



చింతపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

చింతపల్లి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా విక్రమ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన గతంలో కాకినాడ జిల్లా తాళ్లరేవు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వైద్యులుగా విధులు నిర్వహించారు ఇంతవరకు ఇక్కడ ఉన్న ఇన్చార్జి సూపరింటెండెంట్ డాక్టర్ రుక్మిణి ఈ బాధ్యతలు నిర్వహించారు. సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే వార్డులు, లాబులు పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. వైద్యులు రోగులకు అన్నివేళలా అందుబాటులో ఉంటారని రోగులు పట్ల వైద్యులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటానని ఆయన తెలిపారు.

## పేట బయ్యవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

యలమంచిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఎలమంచిలి మండలం పేటబయ్యవరం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యువి రమణమూర్తిరాజు, సోమవారం ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యువి రమణ మూర్తి రాజు మాట్లాడుతూ జగన్ అన్న సురక్ష ద్వారా నిరుపేదల ఇంటి వద్ద వైద్యం జరుగుతుందని, పేదవాడికి అవసరమైన విద్య ఆరోగ్యం సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో ఏ పథకం పెట్టిన అందరికీ ఉపయోగపడే విధంగా ఉంటుందని అందరు సద్వినియోగపరుచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదేపు గోవిందు, ఎంపీడీవో సత్యనారాయణ, తాసిల్దార్ రాణి అమ్మాజీ, సర్పంచులు గొన్నాబత్తుల శివ, మొగలపల్లి సత్యనారాయణ, మర్రి రాజు, మండల పార్టీ అధ్యక్షులు కొల్లి త్రినాథ్, వైసిపి నాయకులు శేఖర్, బాలికోన్నత పాఠశాల కమిటీ చైర్మన్ గంధం శివ, సచివాలయం ఉద్యోగులు, వెలుగు ఉద్యోగస్తులు, నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## 15కి.మీ పాదయాత్రను నిర్వహించిన తెదేపా ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు



యలమంచిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కొలుకులూరు విజయబాబు సోమవారం పురుషోత్తపురం నుండి యలమంచిలి పట్టణంలో గల తెలుగు దేశం పార్టీ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు. సుమారు 15 కిలోమీటర్ల తన పాద యాత్రను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అరెస్ట్ నిరసనగా పాదయాత్ర నిర్వహించి అనంతరం కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షలో మౌన దీక్షను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద 30వ రోజున యలమంచిలి నియోజకవర్గ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు చెప్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు పాల్గొన్నారు. ఈదీక్షను ఉద్దేశిస్తూ చలపతిరావు మాట్లాడుతూ ఒక నీతిమంతుడైన చంద్రబాబు అక్రమకేసులో జైల్లో పెట్టడం వల్ల మేము బయట ఉన్న జైల్లోనే ఉన్నట్టు ఉందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో పూర్తిగా ప్రజాస్వామ్యం మంటలో కలిసిపోయిందని అన్యాయాన్ని ఎదిరించే గొంతునొక్కి ప్రయత్నం చేస్తుంది అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. రాజ్యాంగబద్ధంగా ప్రతి మనిషికి వాక్ స్వతంత్రం హక్కు ఉంటుందని మా హక్కుని మంట కలుపుతుంటే చూస్తూ ఊరుకోమని చెప్పారు. ఈ రాష్ట్రంలో ప్రజలనీ సైకో పాలనకి బుద్ధి చెప్పే టైం ముందుందని చెప్పారు. ఒక గొంతుకి తోడు వందగొంతులు గళం ఎత్తుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కొలుకూలారి విజయబాబు మౌనదీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి ధూళి రంగనాయకులు, పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, సెక్రెటరీ ఆడారి రమణబాబు, జనసేన నాయకులు బొద్ధపు శ్రీను, లాలం సోమ నాయుడు, పాల్గొన్నారు. క్లస్టర్ ఇంచార్జిలు, ఆడారి ఆదిమూర్తి, బొద్ధపు రమణ, ఊడి రామకృష్ణ, రెడ్డి నానాజీ, టిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి పోన్నమల్ల కొండబాబు, కాళ్ళ సత్యనారాయణ, కూనిశెట్టి రమణ, కరణం రవి, సాగర్ హుస్సేన్, బీసెట్ చెన్నారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయం నిర్మించేందుకు స్థల పరిశీలన



హుకుంపేట, అక్టోబర్ 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలో జిల్లా రవాణశాఖ కార్యాలయం నిర్మించేందుకు జేసీ. శివశ్రీనువాస్ సోమవారం స్థల పరిశీలన చేశారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న తహశీల్దార్ కార్యాలయం ప్రాంగణం వద్ద తహశీల్దార్ కార్యాలయం, వెలుగు కార్యలయం నిర్మించేందుకు స్థల పరిశీలన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రవాణశాఖ కార్యాలయ నిర్మాణానికి 92 సెంట్లు, వెలుగు ఏఫ్‌పిఓ కార్యాలయం నిర్మాణానికి 20 సెంట్లు స్థలం కేట యించినట్లు తెలిపారు. కొద్ది రోజుల్లోనే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యలయం పనులు నిధులు సరిపోక ఆగిపోయి ఉండడంతో ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి వారు నిధుల నుండి ఐదు లక్షలు, ఎంపీపీ నిధుల నుండి పది లక్షలు, కలెక్టర్ నిధుల నుండి 10 లక్షలు మొత్తం 25 లక్షలతో పనులను పున:నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని ఆయన తెలిపారు. త్వరితగతనే పూర్తి చేయాలని అధి కారులను కోరారు. ఈ కార్యలయంలో జిల్లా రవాణశాఖ అధికారి లీలప్ర సాద్, తహశీల్దార్ రాజ్యలక్ష్మి, డీటీ రంగారావు, ట్రైబల్ వెల్ఫేర్ జేఈ ధృవ కుమార్, వీఆర్వో కొండబాబు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వద్దు : నర్సీపట్నం ఆర్డీవో జయరాం

నర్సీపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని నర్సీపట్నం ఆర్డీవో జయరాం అన్నారు. సోమవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. సమస్యలను సావధానంగా అలకించారు. ఈ సందర్భంగా ఆయన స్పందన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులను ఆదేశించారు.

## అయ్యప్ప స్వామి ఆలయ ముఖద్వారం తొలగింపుకు సహకరించాలి: నర్సీపట్నం ఆర్డీవో జయరాం



నర్సీపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

నర్సీపట్నం మెయిన్ రోడ్డు విస్తరణలో విభాగంగా అయ్యప్ప స్వామి దేవాలయం ముఖద్వారం తొలగించవద్దని గతంలో ఆలయ కమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం ఆర్డీవో జయరాం కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ విస్తరణ ప్రక్రియలో భాగంగా ఎటువంటి కట్టడాలైనా తొలగించాల్సి వస్తుందన్నారు. ఆలయ ముఖద్వారం తొలగింపుకు సహకరించాలని ఈ సందర్భంగా ఆర్డీవో సూచించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ సిఐ గణేష్, టిపిఒ వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు ధనిమిరెడ్డి మధు, శ్రీకాంత్, పైల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు మెట్టి శిబిరంలో పాల్గొన్న పైల

మాడుగుల, అక్టోబర్ 9, ప్రభాతవార్త



తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు అరెస్టుకు నిరసనగా చోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుచ్చెయ్యపేట మండలం బంగారుమెట్టలో చేపట్టిన రిలే నిరాహార దీక్షకు సోమవారం మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు హాజరై సంఘీభావం తెలిపారు. ఈ మేరకు దీక్షా శిబిరాన్ని తెలుగుదేశం, జనసేన నాయకులతో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన చంద్రబాబుపై కక్షతో జగన్ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుద్దా నాగజగదీశ్, చోడవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి బత్తుల తాతయ్యబాబు, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గునూరు మల్లునాయుడు, చోడవరం జనసేన పార్టీ అధ్యక్షులు పివిఎస్ఎన్ రాజు, చీడికాడ మాజీ ఎంపీపీ తమరాన దాసు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా మాన్యశ్రీ కాన్షీరాం వర్ధంతి



నర్సీపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షిరాం 17వ వర్ధంతిని సోమవారం బిఎస్పీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బొట్టా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం నాగరాజు మాట్లాడుతూ భారతదేశంలో బహుజన రాజ్యాధికారి తీసుకురావడం ద్వారా బహుజనులందరికి మేలు జరుగుతుందన్నారు. అంబేద్కర్, పూలే కలలుగన్న ఆశయాలను సాధించడం కోసం తన సర్వసాన్ని ధారబోసిన వ్యక్తి కన్షిరాం అని, కావున భారతదేశంలో బిఎస్పి పార్టీని నెలకొల్పి దాన్ని రాజ్యాధికారంలో తీసుకురావడం కోసం ఉత్తరప్రదేశ్లో నాలుగు సార్లు సీఎం కైవసం చేసుకోవడం జరిగిందన్నారు. దేశంలో పార్లమెంట్ని కూడా కైవాసం చేసుకున్న రోజే నిజమైన బహుజనులందరికి కూడా మేలు జరుగుతుందన్నారు. ఆ దిశగా నర్సీపట్నం నియోజకవర్గంలో ఉబహుజనులందరూ కృషి చేయాలని, రానున్న ఎన్నికల్లో బిఎస్పి పార్టీ ఏనుగు గుర్తుకు ఓటేసి దేశంలో ఉన్న మనువాదు పార్టీలు అయిన బిజెపి, ఆర్ఎస్ఎస్కు వత్తాసు పలుకుతున్నటువంటి రాష్ట్రంలో టిడిపి, టవైసిపి, జనసేన పార్టీలకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నియోజక వర్గం కన్వీనర్ కొల్లు గంగాధర్ మాట్లాడుతూ పేదలకు న్యాయం జరగాలంటే అది బిఎస్పి పార్టీ ద్వారానే సాధ్యం అవుతుందని, ఆ దిశగా ప్రజలందరూ బిఎస్పి పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు నవీన్, జగదీష్, అప్పలనాయుడు, హేమ, లక్ష్మి, సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మండలంలో యూటీఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్



నర్సీపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

యూటీఎఫ్ సభ్యత్వ క్యాంపెయిన్లో భాగంగా సోమవారం నర్సీపట్నం మండలంలో గల పలు హైస్కూళ్లను యుటిఎఫ్ అనకాపల్లి. జిల్లా అధ్యక్షురాలు వి.శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సందర్శించారు. విద్యా వ్యవస్థలో జరుగుతున్న అనేక విషయాల మీద ఉపాధ్యాయులతో చర్చిస్తూ సభ్యత్వ క్యాంపెయిన్ కొనసాగింది. ముఖ్యంగా సిపిఎస్ రద్దు చేస్తానని గద్దెనెక్కిన ప్రభుత్వం రద్దు చేయకపోగా జిపిఎస్ అనే గుదిబండను ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల మీద మోపిందని ఆరోపించారు. దీనివలన ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు తీరని నష్టం వాటిల్లుతుందని, కావున ఓల్డ్ పెన్షన్ స్కీమ్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులుకు 9వతేదీ దాటినా నేటికీ సెప్టెంబర్ నెల జీతాలు చెల్లించకపోవడం చాలా దారుణమని, ఎంతోమంది కట్టాల్సిన నెలసరి వాయిదాలు కట్టలేకపోవడం వలన అపరాధ రుసుములు, చెక్ బౌన్స్ వంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోవాల్సి. వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకా 10 శాతం మంది ఉపాధ్యాయులకైతే నాలుగు నెలల నుండి జీతాలుకు నోచుకోలేని దుస్థితి నెలకొందన్నారు. ఉపాధ్యాయులకు రావాల్సిన పీఆర్సీ, డీఏ వంటి అనేక రకాల బకాయిలు. పరిస్థితి అయితే చెప్పనక్కర్లేదు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధ్యాయ సమాజం! అంతా ఎంతో ఉత్తేజితులై భవిష్యత్ కార్యక్రమాల ఉద్యమ కార్యాచరణలో పెద్దఎత్తున పాల్గనుట ద్వారా చైతన్యం చూపాలని పిలుపునిచ్చారు. పాలకవర్గాల విద్యా విషయాల్లో బడుగు బలహీన వర్గాల ప్రజల పిల్లలకు నాణ్యమైన విద్య అందించుటలో చూపిస్తున్న ఉదాసీన వైఖరి ప్రస్ఫుటమవుతుందని దానికి ఉదాహరణయే 117 జీవో అని, దానివలన ప్రాథమిక విద్యా వ్యవస్థ కునారిల్లి పోతుందని, కోట్లాది రూపాయలు వెచ్చించి నాడు నేడు పథకం ద్వారా సర్వాంగ సుందరంగా వందలాది పిల్లలతో కళకళ లాడే ప్రైమరీ స్కూల్స్ నేడు 3,4,5 తరగతులను సమీప హైస్కూల్స్‌లో విలీనం చేయడం ద్వారా వెలవెలబోతున్నాయన్నారు. కొన్ని చోట్ల పూర్తిగా మూతపడిన స్కూల్స్ కూడా ఉన్నాయని తెలిపారు. ఇలాంటి విషయాల మీద యుటిఎఫ్ ప్రధాన నినాదాలు అయినా అధ్య యనం అధ్యాపనం సామాజిక స్పృహలో భాగంగా సమాజంలో జరుగుతున్న అన్ని విషయాలను కూలం కషంగా అధ్యయనం చేసి సమాజాన్ని చైతన్యం చేస్తూ ఉంటుదని తెలియజేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు గాయత్రి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు స్పర్జన్ రాజు, బెట్టా రామకృష్ణ, జల్లూరు ప్రసాద్, చిట్టియ్య పాల్గొన్నారు.

## సుంకరమెట్ట పంచాయితీలో టిడిపిలోకి భారీ చేరికలు

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, అక్టోబర్ 9, ప్రభాతవార్త

అరకులోయ మండలం సుంకర మెట్ట పంచాయతీకి చెందిన పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు సోమవారం తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా సుంకరమెట్ట పంచాయతీ పరిధిలోని కిన్నం గూడ గ్రామంలో బాబుతో నేను కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ గ్రామంలోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలతో చంద్రబాబు అరెస్టుపై ప్రచారం నిర్వహించారు. అనంతరం పంచాయతీకి చెందిన ప్రజలు, వైసిపి, ఇతర పార్టీ లకు చెందిన నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పై ప్రజలు విసిగి చెంది ఉన్నారు అన్నారు. ఈ తరుణంలో తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరుతున్నట్లు ఆయన తెలియ జేశారు. దీనిలో భాగంగానే కిన్నం గూడా గ్రామంలో పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయని అన్నారు. రాబోయేది తెలుగుదేశం పార్టీయేనని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తో పాటు అరకు మండల అధ్యక్షుడు బాబురావు, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు, అమ్మన్న క్లస్టర్ ఇంచార్జీలు సాయిరాం, రమేష్ యూనిట్ ఇంచార్జిలు ద్రౌపతి, కళావతి, అప్పలరాజు, మహిళలు సౌజన్య, రాధిక పాల్గొన్నారు.

### విద్యార్థినులకు వేధింపులకు గురి చేస్తున్న

## మమత నర్సింగ్ కాలేజ్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్‌కు మరోసారి ఫిర్యాదు



పాడేరు,అక్టోబర్9,ప్రభాతవార్త

గిరిజన విద్యార్థులకు పాడేరు ఐటిడిఎ ఆధ్వర్యంలో ఉచితంగా నర్సింగ్ అడ్మిషన్లు ఇస్తున్నామని మమత నర్సింగ్ కాలేజ్ యజమాన్యం 2018 - 19 విద్యా సంవత్సరంలో పత్రిక ప్రకటన ఇవ్వడంతో, పాడేరు ఐటిఐఎ ద్వారా బిఎస్సి నర్సింగ్ కౌన్సిలింగ్ పాడేరు పిఎంఆర్సి భవనంలో కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామని గిరిజన విద్యార్థులకు అన్ని ఉచితమే అని తమ తల్లిదండ్రులకు మాకు మోసం చేసి మమత నర్సింగ్ యాజమాన్యం తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకో వడం జరిగింది. విద్యార్థులకు విశాఖపట్నం నర్సింగ్ మా కాలేజీ ఉందని చెప్పి ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని కొద్ది రోజుల తర్వాత విజయవాడ అన్నారు. తర్వాత తెనాలి గుంటూరు ఆ తర్వాత కొంత మంది విద్యార్థులకు హైదరాబాద్ కాలేజీకు ఫీజులు కట్టాలని చెప్పడంతో అప్పుడు తమ కాలేజ్ ఎక్కడుందో విద్యార్థులకు తెలిసిన పరిస్థితి ఉంది. ముందుగా అందరికీ కన్వీనర్ కోటాని జాయినింగ్ చేసుకుని ఇప్పుడు అందరు తప్పదు ఫీజులు కట్టాల్సిందే యాజమాన్యం తేల్చి చెప్పిన పరిస్థితి ప్రశ్నించిన విద్యార్థులపై మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ కొంతమంది విద్యార్థులకు పరీక్షలు కూడా రాయనివ్వకుండా చేయడం జరిగింది. గత సారి పాడేరు ఐటిడిఎ పిఓకి కలెక్టర్‌కి ఫిర్యాదు చేయడంతో తమ తప్పులను కప్పిపుచ్చుకోవడం కోసం కొంతమంది విద్యార్థుల మీద అబండాలు మోపుతున్నారని అంతేకాకుండా మానసికంగా ఇబ్బంది గురి చేస్తున్నారు. కొంతమంది విద్యార్థులకు ఫీజులు కడితే గాని సర్టిఫికెట్లు ఇవ్వం ఉక్కుమ్ జారీ చేస్తున్న పరిస్థితి ఉంది. గిరిజన విద్యార్థులకు మాయమాటలు చెప్పి అడ్మిషన్లు చేసుకుని విద్యార్థులకు మానసికంగా ఇబ్బంది పెడుతున్న మమత కాలేజ్ యాజమాన్యంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి కూడ రాధాకృష్ణ, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా నాయకులు బూడిదే మాధవరావు, నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తల్లితండ్రులు పాల్గొనడం జరిగింది.

## యనమల కృష్ణుడు కలిసిన మత్స్యకార నాయకులు

నక్కపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త




టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం ఎన్నికలు ఇంచార్జ్ యనమల కృష్ణుడును నక్కపల్లి మండ లానికి చెందిన మత్స్యకార నాయకులు మర్యాద పూర్వం కలిశారు. నియోజవర్గానికి ఇన్చార్జిగా ఎన్నిక కావడం చాలా శుభపరిణామని అంటూ సత్కరించారు. ఆయన కలిసిన వారిలో గోసల చిన్న తాతారావు, బొందు కాశీ విశ్వనాథ్, శ్రీకాంత్ మెరుగు నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.




మండలంలోని చిన్నతీనార్ల సచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో డా.మురళీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పలు వైద్య పరీక్షలు నిర్వహించిన దృశ్యం. వీరుతోపాటు సర్పంచ్ ఎరుపల్లి ముసలయ్య, ఎండిఓ శ్రీనివాసరావు, ఏవో దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ అంబేద్కర్‌లు ఉన్నారు (నక్కపల్లి- ప్రభాతవార్త)

# పెన్షనర్లుకు 1వతారీకున పెన్షన్లు చెల్లించాలి

బొబ్బిలి, ఆక్టోబర్9ప్రభాతవార్త



రాష్ట్రస్థాయిలో ఉన్నపెన్షనర్లుకు 1వతేదిన చెల్లాంచాలని బొబ్బిలి యూనిట్ ప్రెసిడెంట్ రౌతురామ మూర్తినాయుడు ఆద్వర్యంలో తాహాశీల్దార్ కార్యాలయం ముంద ధర్నా చేసి వినతి పత్రం అందజేసారు. అనంతరం వారు మాట్లాడుతూ పిఆర్‌సి బకాయులు వెంటనే విడుదలచేయాలని అన్నారు. డిఆర్ నిధులు కూడా విడుదలయాలని డిమాండ్ చేయాలని అన్నారు. పెండుంగి మెడికల్ బిల్లులు చెల్లించడంలో జాప్యం జరుగుతుందని అన్నారు. ఎడిటేషనల్ కొంటమ్ పెన్షలు కొనసాగించాలని అన్నారు. సిపిఎస్ మరియు జిపిఎస్‌రద్దుచేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఎల్ జగన్నాధం, ఆర్‌కె ఎం నాయుడు, ఎల్ సూర్యనాయణ పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్యసురక్షతో ప్రజల ఆరోగ్యం

బొబ్బిలి, ఆక్టోబర్9ప్రభాతవార్త



జగనన్న ఆరోగ్య సురక్షాతోరా ష్ట్రంలో ఉన్న ప్రతీ ఒక్కరి ఆరోగ్యంపై నిఘా ఉంటుందని ఎంపిడిఓ రవికుమార్ అన్నారు. గ్రామ సర్పంచ్ బంకురు తిరుపతిరావు అద్యక్ష తన నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ల్ హెల్త్ వర్కర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈకార్యక్రమం బొబ్బిలి మండలం చింతాడ గ్రామంలో నిర్వహించారు.

# చంద్రబాబు ధైర్యవంతుడు జగన్ పిరికివాడు : మాజీ ఎమ్మెల్యే

శృంగవరపుకోట, అక్టోబర్ 9 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు ధైర్యవంతుడని సైకో జగన్ పిరికివాడని చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి తట్టుకోలేక చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులకు పాల్పడుతున్నారని ముఖ్యమంత్రి పదవికి జగన్మోహన్‌రెడ్డి అనర్హుడని మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ ఎస్.కోటలోని తహశీల్దార్ కారా ్యలయం ఎదురుగా నిర్వహిస్తున్న నిరసన రిలే నిరాహారదీక్షల కార్యక్రమం సోమవారంతో 27వ రోజుకు చేరుంది. ఈ కార ్యక్రమంలో నల్ల బ్యాడ్జీలు కండువాలు ధరించి రావాణాసురుడు రూపంలో ఏర్పాటు చేసిన జగన్ చిత్రపటాన్ని చూపిస్తూ మాజీ ఎమ్మెల్యే పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు మహిళలు, యువత మీతోనే మేము సైతం అంటూ చంద్రబాబుకు సంఘీబావం తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ అప్పలరాంప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, సీనియర్ నేతలు రెడ్డి వెంకన్న, మల్లేశ్వరరావు, ఇందుకూరి శ్రీనురాజు, బీశెట్టి అరుణ నియోజకవర్గంలో సుమారు 300 మందికి పైగా టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరుని స్వామికి దాతలు విరాళాలు



గరుగుబిల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త

నిర్మాణంలో ఉన్న తోటపల్లి వెంకటేశ్వరస్వామి వారి దేవాలయానికి రాతి ద్వారాలు తలుపులకు లక్ష్మి బాలాజీ వోల్స్‌లను ఇంజనీరింగ్ దంపతులు ఆరు లక్షల 65 వేల రూపాయలు విరాళం అందజేశారు.

# కరాటేలో కొత్తవలస విద్యార్థులు ప్రతిభ

కొత్తవలస, అక్టోబర్ 9 ప్రభాతవార్త




ఇండియన్ కరాటే చాంపియన్‌షిప్‌ను తాంద్రపాపారాయుడు ఫంక్షన్ హాల్, పెందుర్తి న్విహించారు. ఈ కార ్యక్రమం చీఫ్ ఆర్గనైజన్ కె.సురేష్ ఆధ్వర్యంలో చాంపియన్స్ కరాటే డోజో కొత్తవలస నుంచి 11 మంది సభ్యులు పాల్గొన్నారు. వీరందరూ పతకాలు సాధించారు. వారికోచ్ నూకరాజు వారిని అభినందించారు.

# సాధారణ ప్రసవాలపై దృష్టి పెట్టండి



పార్వతీపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సాధారణ ప్రసవాలపై దృష్టి సారించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి (డిఐఒ) డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. ఈమ ఏరకు ఆయన డోకిశీల పిహెచ్‌సిలో గర్భిణీలకు నిర్వహించిన పిఎంఎస్ఎంఎ కార్యక్రమాన్ని సోమవారం తనిఖీ చేశారు. గర్భిణీలకు నిర్వహిస్తున్న ఆరగ్యో తనిఖీలు, ల్యాబ్ పరీక్షలు పరిశీలించారు. ఎంసిపి కార్డులు, రికార్డులు తనిఖీ చేసి అందులో నమోదు చేసిన ఆరోగ్య వివరాల నివేదికలను పరిశీలించారు. రక్తహీనతగా గుర్తించి గర్భిణీలకు ఏ విధమైన చర్యలు చేపడుతున్నారని సిబ్బందిని ఆరా తీశారు. అక్కడ గర్భిణీలతో డిఐఒ మాట్లాడుతూ ప్రతిర ఓజు ఐరన్, కాల్షియం మాత్రం వేస్తున్నారా, వైద్య సిబ్బంది గృహ సందర్శన చేసి ఆరోగ్య పర్యవేక్షణ చేస్తున్నారా, అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. కొత్తగా నమోదైన గర్భిణీలకు పూర్తి స్థాయిలో ల్యాబ్ పరీక్షలు జరుగుతున్నయా తనిఖీచేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు బి.నిరాహారిక, బి.శిరీష, సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, ఎన్.జయ, జయగౌడ్, వైద్య సిబ్బంది ఆశా కార ్యకర్తలు ఉన్నారు.

# టీడీపీ శ్రేణులు మేము సైతం రిలేనిరాహారదీక్ష : సంధ్యారాణి

సాలూరు, అక్టోబర్ 9 ప్రభాతవార్త



సాలూరు పట్టణ బోసుబొమ్మ సెంటర్‌లో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మడి సంధ్యారాణి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం చంద్రబాబుకు తోడుగా నియంతపై పోరాటం కోసం రిలే నిరాహదరీక్ష నిర్వహించారు. ఈ సందర్భంఆ సంధ్యారాణి మాట్లాడుతూ మా అధినేతను అక్రమంగా అరెస్టు చేశారని ఆయన విఉడలయ్యేవరకు మేమంతా అండగా ఉంటూ ఎంత పోరాటం చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి అంటే ఏమిటో చూపారని మళ్లి ప్రజలు ఆయనను సీఎంగా చూడాలని పాలనలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా ఇంటికి పంపించే రోజులు దగ్గర పడుతున్నాయని జోష్యం పలికారు. టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఆర్.పి భంజ్‌దేవ్, నిమ్మాది చిట్టి, గుల్ల వేణు, పిన్నింటి ప్రసాద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లేడు కషాయం పోషకాల సమృద్ధి

పాచిపెంట, అక్టోబర్ 9 ప్రభాతవార్త



జిల్లేడు కషాయంలో ఉండే తెల్లని పాల వంటి చిక్కని లెటెస్ట్‌లో ఎన్నో రకాల వర్షకాలం ఉంటాయని ఎలాంటి ఖర్చు చేలేకుండా అన్ని రకాల పోషకాలను సమృద్ధిగా పంటకు అందించడానికి జిల్లేడు కషాయం ఉపయోగ పడుతుందని వ్యవసాయ అధికారిక ఎ.తిరుపతిరావు అన్నారు. మండలంలోని సోమ్వఆరం పాంచాలి రైతు భరోసా కేంద్రం వద్ద సిఆర్పీ తిరుపతిలో 500 లీటరుల జిల్లేడు ద్రావణాన్ని తయారు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఖరీదైనవని ఒక ఎకరానికి సుమారుగా మూడు వేల రూపాయల ఖర్చు అవుతుందని ఎలాంటి ఖర్చు లేకుండా అతి సులువుగా అద్భుతమైన పోషక ద్రావణంగా జిల్లేడు కషాయాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. 20 కేజిల జిల్లేడు ఆకులను నూరి 100 లీటర్ల నీటిలో 20 లీటర్ల గోమూత్రం కలిపి 48 గంటల పాటు మరుగుబట్టి వడగట్టిన పథకం పిచికారి చేసుకుంటే అన్ని పోషక లోపాలు సరివించబడతాయని ముఖ్యంగా పత్తిలో పోషక లోపాల వలన గూడ, పూత రాలిపోతుందని అలాగే వరి పంటలో చిరు పొట్ట దశలో అవసరమైన పోషక లోపల సవరణకు జిల్లేడు కషాయం ఎంతగానో ఉపయోగపడుతుందని దీని తయారీ కూడా అత్యంత సులువైంది, ఒక్క రూపాయి కూడా ఖర్చు లేనిదని అన్ని పంటలలో వాడుకోవచ్చని తయారైన రెండు మూడు రోజపులలో కషాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎ.శ్రీను డివిజనల్ యాంకర్ యశోదమ్మ సిఆర్పీ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు విడుదల కోసం ఉధృతంగా ఉద్యమం

## మాజీ మంత్రి పతివాడ, ఇన్‌చార్జ్ బంగార్రాజు



నెల్లిమర్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు విడుదల అయ్యే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని మాజీ మ ంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, టిడిపి నెల్లిమర్ల నియోజ కవర్గ ఇన్‌చార్ ్జ కర్రోతు బంగార్రాజు అన్నారు. చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా నెల్లిమర్లలో పార్ ్టి సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిబిరం సోమవారం 27వ రోజుకు చేరింది. ఈశిబిరంలో సోమవారం డెంకాడ మాజీ ఎంపిపి కంది చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో పార్ ్టి నాయకులు పతివాడ అప్పలనారాయణ, పల్లె భాస్కరరావు, పాణిరాజు, పతివాడ విద్యాసాగర్ నాయుడు, కొర్నాన ఆదిబాబు, చిల్ల పద్మ, చీకటి సుహాసిని తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు దీక్షల్లో కూర్చున్నారు. ఈ శిబిరాన్ని ఉద్దేశించి పతివాడ నారాయణస్వామినాతయుడు, కర్రోతు బంగార్రాజు మాట్లాడుతూ చంద్రబాబునాయుడు విడుదల అవ్వడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త పట్టుదలతో ఉద్యమంలో పాల్గొనాలని అన్నారు. వైసిపి ప్రభుత్వానికి ప్రధానంగా సిఎం జగన్‌కు టిడిపి సత్తా ఏమిటో చూపించాలని వారు సూచించారు. ముమ్ముందు పటిటష్ట పోరాటాలకు కార్యకర్తలు సిద్దంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, నెల్లిమర్ల, పూసపాటిరేగ , భోగాపురం మండల కమిటిల అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, మహంతి శంకరరావు, కర్రోతు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, రైతు విభాగం నాయకులు బొంతు వెంకటరమణ, తాడ్డి సత్యనారాయణ, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, చింతపల్లి రమణ, యువజన నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పసుపులేటి గోపి, దంతులూరి సూర్యనారాయణమూర్తి రాజు, రెడ్డి వేణు, అంబళ్ల మురళి తదితరులు పాల్గొన్నారు.

# సిరిమాను చెట్టుకు టిడిపి నేతల పూజలు

నెల్లిమర్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త



విజయనగరం పైడితల్లి అమ్మవారి ఉత్సవానికి నెల్లిమర్ల నగరపంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో గుర్తించిన సిరిమాను చెట్టును టిడిపి నాయకులు సోమవారం ఉదయం దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, నెల్లిమర్ల, భోగాపురం మండల కమిటిల అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్, కర్రోతు సత్యనారాయణ, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, కార్యదర్శి లెంక అప్పలనాయుడు, రైతు విభాగం నాయకులు బొంతు వెంకటరమణ, తాడ్డి సత్యనారాయణ, ఎస్‌సి సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న, మండల తెలుగుయువత అధ్యక్షుడు నల్లం శ్రీనివాసరావు, నగర పంచాయితీ ప్రధాన కార్యదర్శి అవనాపు సత్యనారాయణ, చింతపల్లి రమణ, యువజన నాయకుడు అట్టాడ శ్రీధర్ (బుజ్జి), పసుపులేటి గోపి, ,రెడ్డి వేణు, అంబళ్ల మురళి, పార్టీ జరజాపుపేట నాయకులు కాళ్ల రాజశేఖర్, మద్దిల శ్రీను, పోలుబోతు సత్యనారాయణ, మద్దిల రాంబాబు, పిన్నింటి అప్పలనర్సి, మహిళా నాయకులు కింతాడ కళావతి, కాళ్ల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి శ్రేణులు త్యాగాలకు సిద్దంగా ఉండాలి

## సీనియర్ నాయకుడు సూర్యనారాయణమూర్తిరాజు

విజయనగరం, అక్టోబరు 9 ప్రభాతవార్త



టిడిపి అధినేత చంద్రబాబునాయుడు కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎలాంటి త్యాగం చేయడానికైనా సిద్దంగా ఉండాలని పార్టీ సీనియర్ నాయకుడు దంతులూరి సూర్యనారాయణమూర్తి రాజు అన్నారు. నెల్లిమర్లలో గత 27రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షశిబిరాన్ని ఆయన సోమవారం సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతి మచ్చలేని చంద్రబాబుకు అవినీతి మరకను అంటించి వైసిపి ప్రభుత్వం కావాలనే చంద్రబాబును మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నదని సూర్య నారాయణమూర్తి రాజు ఆరోపించారు. టిడిపి పోరాటాలతోనే తమ సత్తాఏమిటో ప్రభుత్వానికి చూపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మాజీ మ ంత్రి పతివాడ నారాయనస్వామినాయుడు, ఇన్‌చార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీసీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, కర్రోతు సత్యనారాయణ, కడగల ఆనంద్‌కుమార్, కంది చంద్రశేఖరరావు, పతివాడ అప్పలనారాయణ, గేదెల రాజారావు, లెంక అప్పలనాయుడు, పాణిరాజు, పతివాడ విద్యాసాగర్ నాయుడు, కొర్నాన ఆదిబాబు, పసుపులేటి గోపి తదితరులు పాల్గొన్నారు

# డైట్‌లో జానపద నృత్య,నాటికల పోటీలు

నెల్లిమర్ల, అక్టోబరు 9 ప్రభాతవార్త

జనాభా విద్య పై అవగాహన లో భాగంగా ఇక్కడి వేవేణుగోపాలపురం ప్రభుత్వ డైట్‌లో ఈ నెల 11,12 తేదీల్లో జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మునిసిపల్ ఉన్నత పాఠశాలల 8,9 తరగతులు విద్యార్థులకు జానపద నృత్యం, నాటికల (రోల్‌ప్లే) పోటీలు నిర్వహిస్తున్నట్లు డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌టి నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల పాఠశాలల హెచ్‌ఎంలు7989350244, నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

# టెన్నికాయిట్ విజేత మౌనికకు అభినందనల వెల్లువ

గరివిడి, అక్టోబరు 9 ప్రభాతవార్త



దక్షిణాఫ్రికాలో జరిగిన అంతరజాతీయ టెన్నికాయిట్ పోటీల్లో మండలంలోని కొండలక్ష్మీపురం గ్రామానికి చెందిన రెడ్డి మౌనిక అనే విద్యార్థిని స్వర్ణ పతకం సాధించడం పట్ల గరివిడి మండల యుటిఎఫ్ నాయకులు సోమవారం రాత్రి ఆమె ఇంటికి వెళ్లి ఘనంగా సత్కరించారు. ఆమెకు జ్ఞాపికను బహూకరించారు యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు ఎ.సత్యశ్రీని వాస్, ప్రతినిధులు ఒమ్మి సురేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆమెను చీపురుపల్లి నియోజక వర్గానికి చెందిన సామాజిక కార్యకర్తలు, పలు పార్టీల నాయకులు ఘనంగా స్వాగతించారు. ఆమె ప్రతిభను పలువురు కొనియాడారు.

# బస్సు నుండి జారిపడ్డ యువకుడు మృతి



మెంటాడ, అక్టోబర్ 9 ప్రభాతవార్త

మండలంలోని లోతుగెడ్డ పంచాయితీ బోనాల శివ(26) అనే యువకుడు కదులుతున్న బస్సును ఎక్కుతుండగా జారి పడి బస్సు తనపై వెల్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లిదండ్రులు, సన్నిహితులు, గ్రామస్తులు ఆందోళన చెందు తున్నారు. ఈ సంఘటన ఆంధ్రా బస్టాండులో జరిగింది. ఎస్సై సిద్ధార్థకుమార్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

# మార్లాపల్లి రైతులకు కషాయాల తయారీపై శిక్షణ

లక్కవరపుకోట, అక్టోబర్ 9 ప్రభాతవార్త



మండలంలోని లింగంపేట క్లస్టర్ మార్లాపల్లి వరి పంటలో వచ్చిన పురుగులు, తెగుళ్ల నివారణకు కషాయాల తయారీపై వ్యవసాయశాఖ, ప్రకృతి వ్యవసాయ విభాగం ద్వారా సోమవారం రైతులకు శిక్షణ ఇచ్చారు. సబల సంస్థ కోఆర్డినేటర్ ఈశ్వరరావు నేతృత్వంలో మాస్టర్ ట్రైనర్ కోటిబాబు మాట్లాడుతూ రైతులు వరి పంటలో వచ్చిన తెగుళ్లు, పురుగుమందులు చూసి కంగారు పడాల్సిన అవసరం లేదని వాటి నివారణకు వివిధ కషాయాలు వాడడం వలన వాటిని పూర్తిగా నివారించి పంటను రక్షించి అధిక దిగుబడులు పొందడంతో పాటు ఆరోగ్యకరమైన పంటను పొందవచ్చునని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా కషాయాలు తయారు చేసి వాడడం వలన ఎలాంటి హానీ జరుగకుండా పూర్తిస్థాయిలో చీడపీడల నివారణ అవుతుందని పంటను రక్షించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సిఎ జానకి, సిఆర్పి మల్లేష్‌నాయుడు, రైతులు పాల్గొన్నారు.

# స్పందనకు 63వినతులు

సీతంపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త

స్థానిక ఐటిడిఎ కార్యాలయంలోని ఎస్‌ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ఐటిడిఎ పీవో కల్పనకుమారి ఆధ ్వర్యంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 63వినతులు వచ్చాయి. వృద్ధా ్ధప్య ఫించన్ మంజూరు చేయాలని సిరియాకండి గ్రామానికి చెందిన సవర ఢిల్లీశ్వరరావు కోరారు. ఆటో రుణం మంజూరు చేయాలని బెన్నడుగూడ గ్రామానికి సవర భీమారావు కోరారు. జాడుపల్లి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించాలని జానపరెడ్డి గాయత్రి కోరగా ఆర్థికసహాయం అందించాలని మల్లి గ్రామానికి చెందిన సవర వెంకటరావు కోరారు. గొర్రెల రుణం మంజూరు చేయాలని కాలనీ మాలువ గ్రామానికి చెందిన జన్ని రత్నాలు కోరగా వీధి కాలువలు నిర్మించాలని బొమ్మికకు చెందిన సవర బాపన్న కోరారు. స్పందనలో పీవోతో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

# ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా మమ్ముల

రామభద్రపురం, అక్టోబర్ 9 ప్రభాతవార్త



స్థానిక మండల పరిధి ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా మమ్ముల తిరుపతిరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం శివాలయం ప్రాంగణంలో నిర్వహించిన విలేకరుల ఆత్మీయసమావేశంలో విలేకరులు హాజరై తమ సమస్యల పరిష్కారానికి ఒక సంఘంగా ఏర్పడి నూతన కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. బూసాయవలస గ్రామానికి చెందిన తిరుపతిరావును అధ్యక్షునిగా, ఆరికతోటకు చెందిన పెంకి ఎజ్రా మణిబాబును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా పాతరేగకు చెందిన చొక్కాపు రామకృష్ణను, రామభద్రపురంకు చెందిన పెద్దింటి రామకృష్ణను సంయుక్త కార్యదర్శిగాను, కోట శిర్లాం గ్రామానికి చెందిన దాసరి లక్ష్మణరావును కోశాధికారిగా, ఎలక్ట్రానిక్ మీడియా మారిశెట్టి ఆనందరావును ప్రచార కార్యదర్శిగా, మడక రామ్మోహన్, పట్నాయకుని సత్యారావు, బెవర చిన్నారావు, నాగిరెడ్డి అప్పారావు, బెవర సురేష్‌లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం : జీసిసి ఎండి సురేష్‌కుమార్



సీతంపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ఏజెన్సీలో విరివిగా లభించే గిరిజనోత్పత్తులకు ట్రైఫాడ్ ద్వారా మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని జీసిసి ఎండి సురేష్‌కుమార్ అన్నారు. సోమవారం సీతంపేట ఏజెన్సీలో పర్యటించిన ఎండి స్థానిక ఐటిడిఎ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గిరిజన కళాకృతుల ప్రదర్శన మేళా కార్యక్రమంలో పాల్గొని స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు సీతంపేట మన్యంలో విడివికే కేంద్రాలు బాగా పనిచేస్తున్నాయన్నారు. ఏజెన్సీలో తయారయ్యే గిరిజన ఉత్పత్తులకు రాష్ట్రంలో మంచి డిమాండ్ ఉందని పేర్కొన్నారు. వీడివికేలకు జీసిసి నుండి పూర్తిసహకారం అందిస్తామన్నారు. అనంతరం ఐటిడిఎ పీవో కల్పనకుమారి మాట్లాడుతు వీడివికే సభ్యులు భవిష ్యత్తులో వ్యాపార వేత్తలుగా ఎదగాలన్నారు. మార్కెటింగ్ పై ప్రత్యేక దృష్టిపెట్టి అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైఫాడ్ రీజనల్ మేనేజర్ శ్రీనివాస్ శాంకే, ఐటిడిఎ ఏపీవో రోస్‌రెడ్డి, జీసిసి ఎండి సంధ్యారాణి, వెలుగు ఏపిడి వెంకటరమణ, డిప్యూటి డిఇఓ లిల్లీరాణి, ఏఎంవో కోటిబాబు, సిఎంవో చిరంజీవులు, జీసిడివో రాములమ్మ, స్పోర్ట్స్ ఇన్‌చార్జ జాకబ్‌దయానంద్ పాల్గొన్నారు.

# ఎన్నాళ్లయినా పోరాడుతాం..

## చంద్రన్న విడుదల వరకు నిరసనలు... అబ్జార్వర్ కలమట సాగర్

సీతంపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త



అక్రమ అరెస్టలకు వ్యతిరేకంగా ఎన్నాళ్లయినా పోరాడతామని పాలకొండ నియోజకవర్గ అబ్జార్వర్ కలమట సాగర్ అన్నారు. మండల కేంద్రం సీతంపేటలో తెదేపా బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ ఆధ్వర్యంలో గడచిన 30రోజులుగా చేస్తున్న బాబుతో నేను రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొని మాట్లాడారు. దీనికి ముందు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టను నిరసిస్తు తెదేపా శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్‌స్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు విగ్రహాలకు పూలమాలను వేసి నివాళులు అర్పించారు. రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని తెదేపా బాధ్యులు నిమ్మక జయక్రిష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు సవరతోట మొఖలింగం, ఎస్టీసెల్ అధ్యక్షులు బిడ్డిక చంద్రావు, తెదేపా నాయకులు క్రిష్ణ, బిడ్డిక అప్పారావు, యూనిట్ ఇన్చార్జిలు, సర్పంచ్‌లు, ఎంపిటీసిలు పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష సేవలు వినియోగించుకోవాలి : ఎంపిడివో గీతాంజలి

సీతంపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల ఎంపిడివో గీతాంజలి సూచించారు. సోమవారం మండలంలోని కిండంగి, గులుమూరు పంచాయతీల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తంగా 429మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ శిబిరంలో రోగులకు డా.రవీంద్ర, లావణ్యలు రోగులకు సేవలందించారు. ఈ సందర్భంగా గ్రామంలో పారిశుద్యం, జ్వరాల తీవ్రత వంటి అంశాల పై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సత్యం, వైద్య, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మరిన్ని పోరాటాలకు శ్రేణులు సన్నద్దం కావాలి



## టిడిపి రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ

గజపతినగరం, అక్టోబరు 9 ప్రభాతవార్త

చంద్రబాబు అరెస్టు, రిమాండ్‌లకు నిరసనగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షశిబిరం సోమవారం నాటికి 27 వ రోజుకు చేరింది. ఈ శిబిరాన్ని ఆయన సోమవారం సందర్శించి మాట్లాడారు. చంద్రబాబుపైకేసులు ఎత్తే వరకు తమపోరాటం కొనసాగుతుందని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉధృతంగా పోరాటాలు చేసేందుక పార్టీ నాయకులు , కార్యకర్తలు సిద్దంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్ ్టి నాయకులు మిత్తిరెడ్డి ఈశ్వరరావు, అరుణ, చిన్నంనాయడు, మజ్జి గోవింద్, కర్రి సత్యనారాయణ, లక్ష్మునాయుడు, కర్రి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.


# గజపతినగరంలో టిడిపి నాయకుల అర్ధనగ్న ప్రదర్శన

గజపతినగరం, అక్టోబరు 9 ప్రభాతవార్త



చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి సీనియర్ నాయకుడు ,మాజీ ఎంఎల్ఎ డాక్టర్ కొండపల్లి అప ్పలనాయుడు పర్యవేక్షణలో గంట్యాడ మండల క్లష్టర్ ఇన్‌చార్ ్జ రంధి చినరామునాయుడు ఆద్వర ్యంలో సోమవారం గంట్యాడ మండలం తామరాపల్లి జంక్షన్ నుంచి గజపతినగరం వరకు 100 మంది బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు . అనంతరం గజపతినగరంలో బైక్‌ల మీద అర్ధ నగ్న ప్రదర్శన చేసి రిలే నిరాహార దీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కరనాయుడు, కొప్పల వెలమ సాధికార కమిటి కన్వీనర్ అల్లు విజయ్‌కుమార్, క్లష్టర్ ఇన్‌చార్ ్జ బూడి గాంధీ, పార్టీ ఉపాధ్యక్షుడు గొర్రెపాటి శ్రీను, యూనిట్ ఇన్‌చార్జిలు ,నాయకులు పాల్గొన్నారు

# అక్రమ తవ్వకాలను వెంటనే ఆపాలి



గజపతినగరం, అక్టోబరు 9 ప్రభాతవార్త

మండలంలోని గడసాం, చినకాద గ్రామ సరిహద్దుల్లో ఉన్న కొండ వద్ద జరుగుతున్న అక్రమ తవ్వకాలను తక్షణమే నిలుపుదల చేయాలని డివైఎఫ్ఐ నాయకులు కోరారు. ఈమేరకు వారు ఎంపీడీఓ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర ్భంగా సంఘం నాయకుడు నాయుడు మాట్లాడుతూ తవ్వకాలు జరుపుతున్నవారిపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొండలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు

# నిమిషంలో మెరిసిపోవడానికి..



అందంగా కనిపించాలని కోరుకోని అమ్మాయుండదు. ఉద్యోగం, వ్యాపారాలతో తీరిక లేని వారికి ముందు నుంచీ సన్నద్ధ మవడం సాధ్యం కాకపోవచ్చు. అయినా నిరుత్సాహపడొద్దు. అలాంటప్పుడు నిమిషాల్లో మెరిసిపోవడానికి ఈ ప్యాక్‌లు ప్రయత్నించేయండి.

- అరటిపండు గుజ్జుకు కాస్త తేనె, చెంచా నిమ్మరసం కలిపి ముఖానికి, మెడకి పట్టించండి. పావుగంటయ్యాక చేతిని కాస్త తడి చేసుకుంటూ రుద్ది, చల్లటి నీటితో కడిగేస్తే సరి. మృతకణాలు తొలగడమే కాదు. చర్మాన్ని మృదువుగా, మెరిసేలా చేస్తుంది.
- పావుకప్పు కలబంద గుజ్జుకు స్పూను బాదం నూనె కలిపి ముఖానికి, మెడకి రాయాలి. వీటిల్లోని విటమిన్-ఇ చర్మాన్ని ఆరోగ్యంగా కనిపించేలా చేస్తుంది. పావుగంట ఉంచుకొని కడిగేసుకుంటే చర్మానికి కావాల్సిన తేమా అందుతుంది.
- చిన్న బొప్పాయి ముక్క రెండు స్పూన్ల ఓట్స్, స్పూను పంచదార, కాస్త తేనె కలిపి మెత్తగా మిక్సీ పట్టాలి. ముఖా నికి, మెడకి పట్టించి అయిదు నిమిషాలు మర్దనా చేసి, కాసేపు వదిలేయాలి. తర్వాత వృత్తాకారంలో రుద్దుతూ కడిగేస్తే సరి.
- ముల్తానీ మట్టికి కొన్ని పుదీనా ఆకులు, కొంచెం పెరుగు కలిపి మెత్తగా చేయాలి. దీన్ని ముఖానికి రాసుకొని ఆరాక కడిగేయండి. దద్దుర్లు, యాక్నే వంటివి ఉంటే చిన్నగా అవుతాయి. ముఖమూ కాంతిమంతమవుతుంది. తరచూ రాస్తోంటే మొటిమల తాలూకు మచ్చ తగ్గుతాయి. ❑

చెలి చిట్కా

యాపిల్స్ తరిగాక అవి త్వరగా రంగు మారిపోతాయి. అలా కాకుండా ఉండాలంటే.. వాటిపై కొద్దిగా నిమ్మరసం చల్లండి. లేదా కత్తికి కొద్దిగా నిమ్మరసం రాసి ఆ తర్వాత యాపిల్‌ను కోయండి. ❑



# వ్యాపారాన్ని వదిలి సమాజ సేవకు కదిలి..



ఆర్థికంగా ఉన్నత కుటుంబంలో పుట్టారామె.. అత్తమామలూ పేరు మోసిన వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరైనా ఏం ఆలోచిస్తారు? కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనో లేదంటే కుటుంబ వ్యాపారాన్ని లాభాల బాట పట్టించాలనో అనుకుంటారు. షైఫాలికా పండా కూడా ఇలాగే ఆలోచించి ఉంటే. తన విజయవంతమైన వ్యాపారవేత్తగానే మిగిలిపోయేవారు. కానీ తను ప్రజల సంక్షేమం గురించి ఆలోచించారు. వెనకబడిన వర్గాలకు చెందిన మహిళల అభ్యున్నతిపె దృష్టి పెట్టారు. అందుకే ఓ సామాజిక వేత్తగా ఇప్పుడు దేశ వ్యాప్తంగా ప్రజల నొళ్లలోనానుతున్నారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, స్థూల-సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించిన మహిళల్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారు. జి 20 సదస్సు నేపథ్యంలో. ఈసదస్సుకు సంబంధించిన పలు లక్ష్యాల గురించి ఇటీవలే పంచుకున్నా రామె. ఈ నేపథ్యంలో షైఫాలిక గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం.

షైఫాలికది ఢిల్లీ. ఇండియన్ మెటల్స్ అండ్ ఫెర్రో ఎలాయిస్ లిమిటెడ్ సంస్థ వ్యవస్థాపకులైన బన్సీధర్ పండా, ఇలా కోడలు ఆమె. చిన్నతనం నుంచీ వ్యాపారరంగంలోకి రావాలని కలలు కన్న ఆమె.. 2007లో ఓ సంస్థను ప్రారంభించారు. దాని అభివృద్ధికి సంబంధించిన ఫ్రేమ్‌వర్క్‌ని కూడా డిజైన్ చేసుకున్నారు. కానీ ఒకానొక సంఘటనతో తన మనసు మార్చుకున్నారు షైఫాలిక.

**అలా సేవ ఐపు అడుగు .....** అనుభవమే ఆలోచనకు బీజం వేస్తుందంటారు. తన జీవితం కూడా ఇలాగే మలుపు తిరిగిందంటున్నారు షైఫాలిక. ఓ రోజు ఒడిశాలోని ఓ గ్రామంలో ఉన్న మా దగ్గరి బంధువొకరు తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. స్థానికంగా ఆస్పత్రికి తీసుకెళ్దామంటే. అక్కడ వైదు సదుపాయాలు లేవు. దాంతో హుటాహుటిన ఢిల్లీ తీసుకు రావాల్సి వచ్చింది. మరి, డబ్బున్న వాళ్ల పరిస్థితే ఇలా ఉంటే.. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల ప్రజల పరిస్థితేంటి? అన్న ఆలోచన నా మదిలో మెదిలింది. అప్పటిదాకా నా మనసులో వ్యాపారం తప్ప మరో ఆలోచన లేదు. కానీ ఈ సంఘటన తర్వాత నేను ప్రపంచాన్ని చూసే దృష్టి కోణం మారింది. వ్యాపారం చేస్తే నేనొక్కదాన్నే ఎదగగలుగుతా. అదే గ్రామీణ ప్రాంతాల్లో సకల సదుపాయాలు కల్పించి. విద్య, వైద్యం వంటి అంశాల్లో అక్కడి వారిలో కనీసం అవగాహన కల్పిస్తే నాతో పాటు నా చుట్టూ ఉన్న వాళ్లూ ఎదగగులుగుతారనిపించింది. ఈ ఆలోనే 2011లో బన్సీధర్ అండ్ ఇలా పండా ఫౌండేషన్ పేరుతో స్వచ్ఛంద సంస్థను ప్రారంభించేలా చేసింది.. అంటున్నారు షైఫాలిక. తన అత్తగారి స్ఫూర్తితో, అత్తమామల పేరు మీద ప్రారంభించిన ఈ ఎన్జీవో ద్వారా ఇప్పటివరకు ఇడిశాలోని ఐదు జిల్లాలను అభివృద్ధి చేశారు. అక్కడి మహిళల అభ్యున్నతికీ పాటు పడుతున్నారామె.

**250 గ్రామాల్లో మార్పు....** తన ఎన్జీవో ద్వారా ఒడిశాలోని మారుమూల గ్రామాల అభివృద్ధికి నడుం బిగించిన షైఫాలిక.. ఆరోగ్యం, విద్య, తాగు నీరు పరిశుభ్రత, జీవనోపాధి.. తదితర అంశాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.. దేశవ్యాప్తంగా ఉన్న పలు స్వచ్ఛంద సంస్థలతో కలిసి పని చేస్తున్నారు. ఇల్లాలి చదువు ఇంటికే కాదు.. దేశానికే వెలుగు అన్న సూత్రాన్ని నమ్ముతారు షైఫాలిక అందుకే గ్రామ స్థాయిలోని మహిళలకు నాణ్యమైన విద్యను అందించడం కోసం పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూనే.. స్వయం శక్తితో ఎదిగేందుకు కావాల్సిన చేయూతను అందిస్తున్నారు. అంతేకాదు.. ఇంజినీరింగ్, మెడిసిన్, వివిధ రకాల కళల్లో ప్రావీణ్యం కనబరిచే పేద విద్యార్థుల ఉన్నత విద్య కోసం ప్రత్యేక స్కాలర్‌షిప్‌లు కూడా అందిస్తున్నారామె. ఆరోగ్యం, విద్య, నైపుణ్యాల్ని



పెంపొందించుకోవడం, జీవనోపాధి.. ఇవన్నీ ప్రతి ఒక్కరి కనీస హక్కులు. అవగాహన నడుపాయాల్లేక చాలామంది గ్రామీణ ప్రజలు వీటికి దూరమవుతున్నారు. అందుకే నా ఎన్జీవో ద్వారా ఇవన్నీ వారికి దగ్గర చేస్తున్నా. గ్రామాల్లో ఉండే మహిళల్లో 90 శాతం మంది నిరక్షరాస్యులే . వారికి నాణ్యమైన విద్య అందిస్తే.. స్వయం ఉపాధి అవకాశాల్ని అందిస్తారు. తద్వారా దేశం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఇలాంటి మహిళలకూ ఆయా అంశాల్లో చేయూతను అందిస్తున్నాం.. అలాగే వారికి ఆన్‌లైన్ ఉపయోగంపై పట్టు పెంచేందుకూ కృషి చేస్తున్నాం.. ఈ డిజిటల్ లిటరసీ విధానాన్ని వాళ్లు అందిపుచ్చుకుంటే వాళ్ల జీవితాల్లో ఎన్నో సానుకూల మార్పులు చోటుచేసుకుంటాయి.

అంటున్నారు షైఫాలిక. ఇలా తన సంస్థ ద్వారా ఇప్పటివరకు ఒడిశాలోని ఐదు జిల్లాల్లో.. సుమారు 250 గ్రామాలను అని రకాలుగా అభివృద్ధి చేశారామె.

**జి 20లో ప్రధాన అంశమదే !....** ప్రస్తుతం ఓ వైపు స్వచ్ఛంద సంస్థ పనులతో బిజీగా ఉన్నప్పటికీ.. తన కుటుంబ వ్యాపార మైన ఐఎంఎఫ్ఎ సంస్థలోని కార్పొరేట్ సమాజిక బాధ్యత విభాగానికి చీఫ్ ఆఫీసర్‌గానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు ఆమె. ఔత్సాహిక వ్యాపారవేత్తలు, స్థూల-సూక్ష్మ వ్యాపారాలు ప్రారంభించిన మహిళల్ని కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో పలు అవగాహన కార్యక్రాలు, వర్క్‌షాప్స్ నిర్వహిస్తున్నారు. నా దృష్టిలో మహిళలు రెండు రకాలు. ఒకటి-అవకాశాలు ఉన్నవారు, రెండోది- అవకాశాలు లేనివారు. అవకాశాలున్న వారు ఎలాగైనా ఎదగగలుగుతారు. కానీ అవకాశాలు లేని వారికి చేయూత, ప్రోత్సాహం, అన్ని విధాలుగా వారికి శిక్షణ అందించడం అవసరం. జి 20 సదస్సులో ఇదే ప్రధాన అంశం కానుంది. జి20 దేశాల్లో అవకాశాలు అందని, ప్రోత్సాహం లేని ఔత్సాహిక మహిళా వ్యాపరావేత్తల సమస్యల్ని గుర్తించి.. వారికి విద్య, జీవన నైపుణ్యాలు నేర్పించడం పైనే చర్చిస్తున్నారు. అలాగే వారికి ఆయా అంశాలపై మెంటర్‌షిప్ ప్రోగ్రామ్స్ కూడా నిర్వహిస్తున్నారు. ఇక ఆయా దేశాల నుంచి వచ్చిన మెంటర్స్ ప్రసంగాలు, వ్యాపారవేత్తల సక్సెస్ స్టోరీస్. ఔత్సాహిక మహిళలకు స్ఫూర్తినిస్తాయి అంటున్నారు షైఫాలిక . ❑

# నెయ్యి స్వచ్ఛమైందో కాదో..



దేశీ నెయ్యిలో పోషకాలతోపాటు యాంటీ ఆక్సిడెంట్ సమ్మేళనాలూ మెండు. దీని వల్ల రుచితోపాటు ఆరోగ్యమూ. ఇన్ని ప్రయోజనాలున్న ఈ నెయ్యి స్వచ్ఛమైందో కాదో తెలుసుకునేదెలా..

**నీళ్లతో పరీక్ష..** గ్లాసు నీటిలో చెంచా నెయ్యి వేయండి. నెయ్యి నీళ్లపై తేలితే అది స్వచ్ఛమైంది. అదే అడుగుకు చేరితే కల్తీ అని.

**వేడి చేయడం ..** పాన్‌లో రెండు మూడు చెంచాల నెయ్యి వేసి కాసేపు వేడి చేయాలి. ఆ తర్వాత ఓ రోజంతా దాన్ని అలా వదిలేయాలి. మరుసటి రోజు అది చిన్న చిన్న రేణువుల్లా మారి సువాసనలు వెదజల్లుతుంటే స్వచ్ఛమైందేనని. మద్దలానే ఉంటే కల్తీ అని.

**ఉప్పుతో..** రెండు చెంచాల నెయ్యిలో అర చెంచా ఉప్పు వేసి పక్కన పెట్టాలి. ఇరవై నిమిషాల తర్వాత నెయ్యి రంగు మారితే అది కల్తీ అనే అర్థం.

**ఇలా కూడా కనిపెట్టొచ్చు...**

- కాస్త నెయ్యిని అరచేతిలో వేసుకోండి. కాసేపటికి అది కరిగితే నాణ్యమైందని అర్థం.
- చెంచా నెయ్యిని పాన్‌లో వేసి వేడి చేయాలి. వెంటనే కరిగి ముదురు చాక్లెట్ రంగులోకి మారితే అది స్వచ్ఛమైంది. కరగడానిక ఇఎక్కువ సమయం పట్టి లేత పసుపు రంగులోకి మారితే మాత్రం తేడా ఉన్నట్లు. ❑

# వీటి నిల్వలో జాగ్రత్తలు

శాకాహారం, మాంసాహారం.. ఏదైనా ఘుమఘుమ లాడాలంటే మసాలాలు దట్టించాల్సిందే! అయితే వాటిని నిల్వ చేయడంలో కొన్ని జాగ్రత్తలు తప్పక తీసుకోవాలి. అవేంటంటే ! దాల్చినచెక్క, లవంగం, ధనియాలు, జీలకర్ర.. ఏ మసాలాలయినా గాలి చొరని గాజు సీసాల్లో ప్యాకెట్లు చింపి గాలికి వదిలేస్తే.. తేమ చేరి బూజు పడుతుంది. ఘాటైన వాసనలూ పోతాయి. ఫలితంగా వంటకాల్లో వాడినప్పుడు రుచిని కూడా క్రమంగా కోల్పోతాయి.



దినుసుల్ని నూనె లేకుండా వేటికవే దోరగా వేయించుకుని.. అప్పుడు పొడి కొట్టుకుంటే మంచి పరిమళం ఉంటుంది. ఎండుమిర్చీ, ధనియాలూ, సోంపూ, కరివేపాకూ, జీలకర్ర వంటివాటినీ విడిగా దోరగా వేయించుకుని తర్వాత తగుపాళ్లలో కలిపి మసాలా పొడిచేర్చి చాట్ మసాలాలా వాడు కోవచ్చు. ❑

పొడిలో కలుపు కోవాలి. ఆ కొట్టిన మసాలాపొడిని కూడా గాజు సీసాల్లోనో, చిన్నజాడీలోనో వేసుకుంటే మంచిది. కాసిన్ని ధనియాలూ, కొద్దిగా ఎండు మిర్చీ, జీలకర్ర కలిపి వేయించి పొడి చేసి పెట్టుకోండి. మీ పని సులువవుతుంది. ఈ పొడి చల్లితే వేపుళ్లు సువాసన వస్తాయి. ఈమిశ్రమానికి కాస్త మిరియాల

# కాజూ చికెన్



**కావలసిన పదార్థాలు:** చికెన్ (బోన్‌లెస్): ఒక కప్పు, జీడిపప్పు, పావుకప్పు, శెనపిండి రెండు టేబుల్ స్పూన్లు, కార్న్‌ఫ్లోర్, మైదా, ఒక టేబుల్ స్పూన్ చొప్పున, పచ్చిమిర్చి: రెండు , కారం రెండు టీస్పూన్లు, పసుపు: పావు టీస్పూన్, ఉప్పు తగినంత, అల్లం వెల్లుల్లి పేస్ట్ : అర టీస్పూన్, మిరియాల పొడి: పావు టీ స్పూన్, తరం మసాలా, పావు టీసూప్పన్, నూనె: సరిపడా, కరివేపాకు, కొత్తిమీర కొద్దిగా, ఫుడ్ కలర్: చిటికెడు

**తయారీ విధానం :** ముందుగా చికిన్‌ను బాగా కడిగి చిన్నచిన్న ముక్కల్లా కోసు కోవాలి. గిన్నెలో చికెన్, చికెన్, బీడి పప్పు, శెనపిండి, మైదా, కార్న్‌ఫ్లోర్, తురిమిన పచ్చిమిర్చి, కారం మిరియాల పొడి, అల్లం వెల్లుల్లి పేస్ట్ పసుపు, ఉప్పు, గరం మసాలా, ఫుడ్‌కలర్ వేసి బాగా కలిపి అరగంట పాటు పక్కన పెట్టుకోవాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి, వేడయ్యాక చికెన్ మిశ్రాన్ని విడివిడిగా వేసుకుని ఎర్రగా వేయించుకోవాలి. పై నుంచి కరివేపాకు, కొత్తిమీర తురుము చల్లుకుంటే కరకరలాడే కాజూ చికెన్ పకోడి సిద్ధం. ❑

# ఈ అలవాట్లతో ఆనందంగా..

కొంతమంది అమ్మయిలు తెల్లవారుతుందంటేనే బోరు కొడుతున్నట్లు అనిపిస్తుంది. రోజంతా ఏదో పోగొట్టుకున్నట్లు ఉంటుంది. ఈ ఆలోచన లొస్తున్నాయంటే ఈ కింది అలవాట్లు నేర్చుకోవడం మంచిదంటున్నారు నిపుణులు.

**నవ్వుతూ..** ముఖంపై చిరునవ్వు చెదరకూడదు. నవ్వడంవల్ల మెదడులో డోపమైన్ విడుదలై మరింత సంతోషాన్నిస్తుంది. అలాగని తెచ్చి పెట్టుకున్నట్లుగా కాకుండా మనస్ఫూర్తిగా నవ్వాలి.

ఆ భావం మనసును ఉత్సాహపరుస్తుంది. నిద్ర లేవగానే అద్దంలో చూసుకొంటూ.. ఓసారి నవ్వి చూడడి. ఉల్లాసంగా రోజు మొదలవ్వడమే కాదు, ప్రతికూల ఆలోచనలూ.. రావు. నవ్వు ముఖ కండరాలకు వ్యాయామంగా మారి రక్త ప్రసరణ కూడా బాగా జరుగుతుంది. దీంతో మీ ముఖారవిందం మరింత అందాన్ని తెచ్చిపెట్టుకుంటుంది. మరింకెందుకాలస్యం.. ఉదయం లేవగానే కోపం, విసుగులను దూరంగా నెట్టేసి, ఓసారి హాయిగా నవ్వేయండి.

**వ్యాయామం ...** ఉదయం శరీరమంతా బద్ధకంగా



అనిపించొచ్చు. కండరాలకు కాస్తంత కదలిక వచ్చేలా చిన్నచిన్న వ్యాయా మాలు చేస్తే చాలు. శరీరం ఉత్సాహాన్ని తెచ్చుకుంటుంది. లేదంటే రోజంతా ఆ బద్ధకం అలాగే ఉఏంది, ఏ పనీ చేయబుద్ధికాదు. నిరుత్సాహంగానూ అనిపిస్తుంది. వ్యాయామంతో రోజుని ప్రారంభిస్తే ఎంతో ఆరోగ్యం. ఒత్తిడి, ఆందోళన వంటివీ.. దూరమై సంతోషం, ఆత్మ విశ్వాసం దరిచేరతాయి. ఇవన్నీ ముఖంలో ప్రతిఫలించి అందం, ఆరోగ్యం రెండూ సొంతమవుతాయి.

**నిద్ర...** రాత్రి మంచంపైకి చేరడానికి రోజూ నిర్ణీత సమయాన్ని పాటింఆలి. 6-7 గంటల సమయాన్ని నిద్ర కేటాయిస్తేనే, తెల్లారే సరికి మెదడు ఉత్సాహంగా ఉంటుంది. రోజంతా చురుకుగా పని చేయగలుగుతుంది. లేదంటే అలసటగా అనిపించి, సమయం దొరికితే చాలు.. చిన్న కునుకు వేద్దామా అనిపిస్తుంటుంది. ఏ పనిపైనా.. ఆసక్తి రాదు.

**కృతజ్ఞతగా..** మనిషిగా జీవించగలిగే అదృష్టం కలుగుతున్నందుకు కృతజ్ఞతగా ఉండాలి. ఎన్నో అనారోగ్యాలు, కష్టాలు, సమస్యలమధ్య బతుకుతున్న ఆరికన్నా మన పరిస్థితి నయం కదా అనుకోవాలి. అప్పుడే జీవితాన్ని ప్రేమించగలుగుతాం. రోజూఐ ఎవరికైనా చిన్న సహాయాన్ని చేయాలనే నియమం ఎంతో ఆనందాన్నిస్తుంది. ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉంటూ.. ప్రతి నిమిషాన్నీ సంతోషంతగా మలుకోవడానికి ప్రయత్నిస్తే చాలు అంతా ఆనందమే. ❑

# దేవి పద్మాక్షి

ఆమె పద్మోద్భవ, పద్మముఖి, ఆ దేవి పద్మాక్షి, పద్మప్రియ. ఆ తల్లి పద్మహస్త, పద్మసుందరి, అంతటి మహిమా న్విత, మహామాత పద్మావతిగా శ్రీ వేంకటేశ్వరుని వక్షస్థలంపై కొలువుతీరింది. కోటి ప్రభలతో భక్తుల పాలిట కొంగు బంగారమై కరుణరసాన్ని కురిపిస్తోంది. అలమేలు మంగగా, ఆపదమొక్కులవాడికి సమంగా



ఆరాధనలు అందుకుంటోంది. తిరుమలలో తండ్రి శ్రీనివాసుడు అధినేత అయితే, తిరుచానూరులో తల్లి పద్మా వతి అధినేత్రి. అయ్యవారిది సూర్య ప్రభ అయితే అమ్మవారిది చంద్రప్రభ ! అలమేలు అర్థభాగమై లేనినాడు మంగ పతి వైభవమూ అసంపూర్ణమేనని భక్తుల విశ్వాసం. స్వామివారి తిరుమల క్షేత్రం ఎంత ప్రాచీనమో, శ్రీలక్ష్మికి నెలవైన తిరుచానూరూ అంతే ప్రాచీనం. ఒకే దివ్యశక్తి రెండు రూపాలుగా ఇరుక్షేత్రాల్లో ప్రకటితమవుతోంది. ఈ క్షేత్రానికి అలమేలుమంగపట్నమని కూడా పేరు. పూర్వం ఇక్కడ శుకమహరి ఆశ్రమం ఉన్నందున శ్రీశుకుని ఊరుగా పిలిచే వారట. అదే 'తిరుశుక నూరు'గా తిరుచ్చుకనూరు'గా కాలక్రమంలో 'తిరుచానూరు'గా మారిందంటారు. ఊరి నడిబొడ్డునున్న పద్మ సరోవరమనే కోనేటిలోనే సాక్షాత్తూ, శ్రీమహాలక్ష్మి బంగారు పద్మంలో అవతరించిందని పురాణ కథనం. ఆ దేవియే పద్మావతి, అలమేలుమంగ పేర్లతో పూజలు అందుంటోంది. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి నుంచి పద్మావతీదేవికి పసుపు కుంకుమలు, చందనం, చీరసారె, ప్రసాదాలు పంప టం ఆనవాయితీ. ఆ రోజు తిరుమల నుంచి అర్చకులు, భక్తులు కాలినడకన, ఏనుగులపై సారెను సంప్రదాయబద్ధం గా తిరుచానూరుకు మంగళ వాయిద్యాల తో తీసుకొస్తారు. వాటితో పద్మ సరోవర తీరాన పద్మావతి అమ్మవారికి, సుదర్శన భగవానునికి ఎంతో వైభవంగా తిరు మంజనం నిర్వహిస్తారు. ❑

ఆధ్యాత్మికం

# సానుకూల పెంపకం అవసరం

సానుకూల పెంపకమేపిల్లల ఎదుగుదలకు, వారు భవిష్యత్తులో పురోభివృద్ధి దిశగా అడుగులేయడానికి ఉపయోగపడిందని ఓ అధ్యయనం ద్వారా తెలిసింది. వారి పెంపకంలో ప్రధానంగా నాలుగు రకాలు కనిపించాయి. మీదే రకమో చూడండి..

**అధికార పూర్వకం..** ఈ తరహా పెంపకంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు కఠినంగా ఉంటూ తాము పెట్టిన నియమాలను శిరసావహించేలా చేస్తున్నారు. ఎదురు ప్రశ్నించడానికి తల్లిదండ్రులు అనుమతించరు. పిల్లల వల్ల పొరపాటు జరిగితే శిక్షించడానికి కూడా వెనుకాడరు. దీంతో పిల్లల్లో ఆత్మవిశ్వాసం కొరవడటం, ఆందోళన, ఒత్తిడి, భయం వంటివి ఎక్కువగా కనిపించాయి.

**అదో లోకం...** పిల్లలతో అతితక్కువ కమ్యూనికేషన్, వారి జీవనశైలితో ప్రమేయం లేకుండా తల్లిదండ్రులు బాధతారహితంగా ఉంటారు. ఈ పెంపకంలో పెరిగిన పిల్లలు ఎదుటి వారి భావోద్వేగాలకు ప్రతిస్పందించడంలో వెనకబడ్డారు. ఆందోళన, ఒత్తిడితో కనిపించారు. ఎదుటి వారిని ప్రేమించలేక పోవడంతోపాటు అనవరస ద్వేషాన్ని పెంచుకొని హింసకి కూడా వెనుకాడని ప్రమాదకరమైన స్వభావం ఈ పిల్లల్లో కనిపించింది.

**మితి మీరిన స్వేచ్ఛ..** పిల్లలు అడిగిన వాటన్నింటికీ అనుమతివ్వడం, క్రమశిక్షణ, నియమాలు లేకుండా పెంచడం కనిపించింది. పిల్లలతో తమకెటువంటి సంఘర్షణ ఎదురు కాకూడదని తల్లిదండ్రులు భావించారు. వారిపై నమ్మకతోపాటు ఎదురయ్యే అనుభవాలతో వారే పాఠాలు నేర్చుకుంటారనే ఉద్దేశంతో స్వేచ్ఛనిచ్చారు పిల్లల ప్రవర్తనలో చెడు కనిపిచినా హద్దులు గీయలేదు. ప్రతికూల పరిణామాలెదురైనా నిర్లక్ష్యంగా వ్యవహరిచారు. ఇలా పెరిగిన పిల్లల్లో ఆలోచన లేకుండా తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం, నియమాలను, హద్దులను అంగీకరించక పోవడం, దూకుడు స్వభావం అలవాటై పోయాయి.



**సానుకూల ధోరణి...** ముఖ్యమైన అంశాల్లో మాత్రమే చిన్నారులకు నియమాలు, నిబంధనలు విధించారు. భవిష్యత్తులో అవి ఎలా ఉపయోగపడతాయో సున్నితంగా అవగాహన కలిగించి, ఇష్ట పూర్వకంగా పాటించేలా చేశారు. సమయ పాలన విలువ తెలిసేలా చేశారు. వారికి ఎక్కవ సమయాన్ని కేటాయించడం వారు చెప్పేది వినడంతో పాటు, వారి భావోద్వేగాలకు స్పందించారు. పొరపాటు జరిగినప్పుడు మరోసారి అలా కాకుండా అవగాహన కలిగించారు. సొంత నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్స హిం చారు. ఇవన్నీ వారిలో అందరిపట్ల గౌరవ మర్యాదలు, ప్రేమ వంటివి కలిగేలా చేశాయి. ❑

## ఎరువుల దుకాణంలో తనిఖీలు చేపట్టిన కొత్తూరు అగ్రికల్చర్ అధికారి



కొత్తూరు, అక్టోబర్ 9,ప్రభాతవార్త

మండల ప్రధాన వాణిజ్య కేంద్రమైన కొత్తూరులోని గుడ్ల కృష్ణారావు ఎరువులు మరియు పురుగు మందుల దుకాణంలో మండల వ్యవసాయాధికారి ఎన్ శ్రీనివాసరావు సోమవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా పురుగు మందుల నమూనాలు సేకరించడం జరిగిందని స్థానిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలియజేసారు. అలాగే సేకరించిన నమూనాలు తిరుపతిలో ఉన్న ప్రాంతీయ కోడింగ్ కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రానికి పంపించిన నమూనాలో నాణ్యతా లోపాలు ఉన్నట్టు ధ్రువీకరణ జరిగితే పురుగు మందుల చట్టం ప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయని ఈ సందర్భంగా తెలిపారు. రైతులకు పురుగు మందులు విక్రయించినప్పుడు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని దుఖాణా యజమానులకు ఆయన సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎన్ శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణాధికారి బూడిద రమేష్లు పాల్గొన్నారు.

## అల్తి ఏరియాలో జిల్లేడు ద్రావణంపై గిరిజన రైతులకు అవగాహన

కొత్తూరు, అక్టోబర్ 9,ప్రభాతవార్త



అల్తి ఏరియాలో పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి ఎస్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏపి సిఎన్ఎఫ్ ప్రాజెక్టు సిబ్బంది మండల ప్రకృతి వ్యవసాయ రిసోర్స్ పర్సన్ జగన్ నేతృత్వంలో పలువురు ప్రకృతి వ్యవసాయ గిరిజన రైతులకు జిల్లేడు ద్రావణం తయారీ విధానంపై వాటి ఉపయోగాలు గురించి వివరిస్తూ నేరుగా గిరిజన రైతులతో తయారు చేయించడం జరిగింది. ప్రస్తుతం అధిక రసాయన పురుగు మందులు వాడటం వల్ల పర్యావరణంతో సహా మానవ ఆరోగ్యం నశించిపోతుందని అందుకే ప్రతీ రైతు ప్రకృతి వ్యవసాయ సాగు పద్ధతులను ఆచరించాలని ఆయన వివరించారు. జిల్లేడు ద్రావణంతో వరి లో ఎక్కువగా వచ్చే పొటాస్ లోపం, మరియు ఎర్ర కుళ్ళు తెగుళ్ల నివారించవచ్చునని జగన్ రైతులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాది హామీ ఫిల్డ్ అసిస్టెంట్ భీముడు, ఐసిఆర్పి ఆఫీసు రావు,ఖగేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొరసవాడలో జగనన్న ఆరోగ్య సురక్ష

### ఇంకా ప్రజల్లో అవగాహన కల్పించాలి అంటూ ఐటిడిఎ పిఓ

శ్రీకాకుళం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మండల కొరకవాడ గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్మికులు జరిగింది. ఈ కార్యక్రమానికి ఐటీడీఏ పీవో కల్పనా కుమారి పాల్గొని వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించాలని, అదే విధంగా ఆరోగ్య కార్డు పై అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో కాకుండా ప్రైవేట్ ఆసుపత్రిలో కూడా విలువైన ఉచిత వైద్యం పొంద వచ్చునని ఆరోగ్య సురక్షి లో పాల్గొన్న ప్రజలకు ఆమె వివరించారు. గ్రామ సర్పంచ్ జక్కర ఉమా అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు సవిరిగాన ప్రదీప్, జెఎస్సి కన్వీనర్లు ఏనుగు తల సూర్యం, వైద్యులు డాక్టర్ సదాశివ, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు గురాడి అప్పన్న, ఎంపీపీ ప్రతినిధి దొర పార్వతీశం, ఏఎంసి వైస్ చైర్మన్ ఎం తాతయ్య,నీలమణి దుర్గా ఆలయకమిటీ సభ్యులు పడ్డ నేతాజీ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, సర్పంచులు పణుకు మోహన రావు, శిష్ట తులసి నాయుడులతో పాటు వైద్య సిబ్బంది సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రకృతి సేద్యంలో మరో ప్రస్థానం దిశగా దుర్గాప్రసాద్

పాతపట్నం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



పాతపట్నం మండలం సింగిపురం, కాగువాడా గ్రామాల్లో ప్రకృతి సేద్యం లో మరో ప్రస్థానం దిశగా మాస్టార్ ట్రైనర్ దుర్గా ప్రసాద్ అడుగులు వేస్తూ ముందుకు సాగుతున్నారు. అందులో భాగంగా రైతులకు కషాయాలు, జీవామృతాలు తయారు చేయు విధానాన్ని నేర్పుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ముఖ్యంగా సుడిదోమ పంటను ఆశించి నాశనం చేస్తుందని, దీని నివారణకు ప్రతి రైతు తొటి కాడ కాషాయాన్ని తయారు చూసుకోవాలని అన్నారు. ఈ కషాయం కొట్టిన మూడు రోజుల్లో పంట పైన గల దోమ అంతరించి పోతుందని, రైతులు అధిక దిగుబడి పొందవచ్చునని తెలిపారు.ఈవిధానానికి 10 కేజీలు తాటాకుల, 15 లీడర్స్ దేశవాళీ ఆవు మూత్రం మోతాదు సరిపోతుందని అన్నారు.ఈ రెండింటిని కలిపి దంచి ముద్దగా చేసి నాలుగు నుంచి ఐదు పొంగులు వచ్చేవరకు మరిగించాలని, 24 గంటలు పాటు చల్లార్చిన తరువాత ఈ కషాయాన్ని పంటలకు వాడుకోవచ్చు నని చెప్పారు. ఈ కషాయాన్ని చేను పొట్ట దశలో తప్పనిసరిగా వాడాలని అన్నారు. అదేవిధంగా ఎన్నువస్తున్న దశలో సప్త ధాన్యంకురా కషాయం మజ్జిగ ద్రావణం గూర్చి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచులు, రైతులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం చంద్రబాబు విడుదల కావాలని పూజలు

పాతపట్నం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్టు, చేయని తప్పుకు శిక్ష అనుభవిస్తున్న అధినాయకుడు మచ్చలేని చంద్రుడుగా అవినీతి లేని పాలకుడుగా న్యాయస్థానంలో తీర్పు రావాలని వేడుకుంటూ రేపు ఉదయం 9 గంటలకు పాతపట్నంలో గల నీలమణి దుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో పూజలు జరుపబడునని ఈ కార్యక్రమానికి నియోజకవర్గ బాధ్యులుకలమట వెంకటరమణమూర్తి హాజరవుతున్నారని కావున మన మండలంలో గల నాయకులు కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని సైరాడ సతీష్ పాతపట్నం పట్టణ అధ్యక్షులు తెలిపారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం

వెళ్ళిలి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం పాలతలగాం సచివాలయంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో కేంద్ర మాజీ మంత్రి డా కిల్లి కృపారాణి, స్థానిక సర్పంచ్ గుండెల సుజాత, నక్కిల అప్పన్నతో కలిసి పాల్గొన్నారు. కృపారాణి మాట్లాడుతూ అందరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు ఇంటింటికి వెళ్లి వైద్య సిబ్బంది నిర్వహించి తదుపరి గ్రామాలలోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని, మందులను, అందించి ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్య సదుపాయం, జగనన్న ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లుగా చెప్పారు. స్థానికంగానే స్పెషలిస్ట్ డాక్టర్లతో ప్రజలకు కావాల్సిన వైద్యం అందించడం కోసమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమని ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతీ ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారి సమస్యలు ఉన్నవారికి నయమయ్యే వరకు తోడుగా ఉంటామని స్పష్టం చేశారు. వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేయాలని కోరారు. పిహెచ్ఎస్ అధ్యక్షులు నక్కిల సత్యంబెక్కిలి ఎమ్పీటిసి సభ్యులు శ్రీధర్ రెడ్డి, అప్పలనాయుడు, చింతాడ గణపతి, వార్డ్ మెంబర్ లోకేష్, గుప్పా, కృష్ణ మాధవ్, సుబ్బారావు, నాని,హేమ, ఈశ్వరరావు, కళా, వెంకీ, ముద్దు రమణ, ఆనంద్, రామారావ్, నరేష్, రుక్మిన్నరావు, పలువురు ప్రజాప్రతినిధులు, తాసీల్దార్, ఎంపిడిఓ లక్ష్మి బాయ్, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, అంగన్ వాడి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినాయక ఊరేగింపులో కొట్లాట.. రంగ ప్రవేశం చేసిన పోలీసులు

రాజాం, అక్టోబర్ 9, ప్రభాతవార్త

వినాయక చవితి సందర్భంగా మాధవ బజార్లో వినాయక నిమజ్జనం ఊరేగింపులో ఆగతాయి కుర్రవాళ్ళు మహిళలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలు చేయడంతో కొంత గొండర గోళం పరిస్థితులు ఏర్పడడంతో చివరకు కొట్లాటకు దారితీసింది. ఇది తెలుసుకున్న పోలీసులు రంగ ప్రవేశం చేసి అల్లరి మూకలను చెదరగొట్టారు.

## తలగాం ఆరోగ్య సురక్షలో 326 మందికి వివిధ రకాల పరీక్షలు : డాక్టర్ జ్యోతి


వంగర అక్టోబర్ 9 ప్రభాతవార్త



మండలంలో ఆరోగ్యసురక్ష కార్యక్రమంలోభాగంగా తలగాం గ్రామంలో వైద్యాధికారులు 326 మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు చేసినట్లు వైద్యాధి కారి సరికి జ్యోతి తెలిపారు. సోమవారం తలగాం గ్రామంలో డాక్టర్లు సిబ్బంది 326మందికి పరీక్షలు నిర్వహించారు.ఇందులో బీపీ, షుగర్లు బీ,క్యాట్ రాక్ట పరీక్షలు నిర్వహించారు. కంటి ఆపరేషన్ కొంతమందిని ఎంపిక చేసినట్టు ఆమెవివరించారు. జనరల్లో కొందగా ఎంపిక చేశామన్నారు.ఇందులోమహిళలు,పురుషులు మందికి పరీక్షలు నిర్వహించారు.వివిధ రకాల ఆపరేషన్లకు కొంత మందిని ఎంపిక చేశారు. పరీక్షల్లోఅవసరమైన వారికిమందులు సరఫరా చేసినట్లు డాక్టర్ జ్యోతి,సీ హెచ్ వోచొక్కాపురామారావు చెప్పారు. అంతేకాకుండా మండలంలో వైద్య సిబ్బంది ఆయాగ్రామాలకు సంబంధించిన మెడికల్ సిబ్బంది,ఆశాలు ఇంటింటికి వెళ్లి వైద్య ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సంగతి విదితమే,వైద్య బృందాలు కలిసి ఏడు రకాల వైద్య పరీక్షలను నిర్వహించనున్నట్లు చెప్పారు.పరీక్షలు అనంతరంగ్రామాలలోనే సురక్ష క్యాంపులను నిర్వహించి వారికి కావలసిన వైద్య సహాయాన్ని అందించ నున్నారు.ఆరోగ్య సురక్షతో మరింత మెరుగైన వైద్యం అందించడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లుగా చెబుతున్నారు. డాక్టర్ జ్యోతి ఈశ్వరరావు, సీహెచ్వో చొక్కా పురామా రావు,హెల్త్ అసిస్టెంట్ వెంకన్న డీటీ సుందరరావు హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ పైపులతో పంట పొలాలకు నిత్యం ఖర్చు లేకుండా నీరు అందించటమే

వంగర, అక్టోబర్ 9, ప్రభాతవార్త



మడ్డు వలస ప్రాజెక్టు మట్టికట్టకిందనున్నటువంటి రెండు పైపుల ద్వారా పంట పొలాలకు నిత్యం నీరందిస్తున్నాయి. ఎటువంటిపెట్టు బడులు లేకుండానిత్యం నీరు బయటకువస్తుంది. మగ్గూరు గ్రామంనకు సంబంధించిన పంట పొలాల్లో మడ్డువలస డ్యాం మట్టి కట్టకు 700 మీటర్ల దూరంలోను,అంతే కాకుండా మట్టికట్టకు సుమారుగా 500మీటర్లు నిత్యం రాత్రింబవళ్ళు, 365 రోజులు నీరు ఆ పైపులు ద్వారా బయటకు వచ్చి ప్రవహించటం,పంటపొలాలకు నీరందించటం, తదితర వాటిని చూసిన ప్రతీ ఒక్కరినీ ఆర్చర్యాన్ని పరుస్తోంది. ఇదెక్కడో కాదు మండలంలో గల మగ్గూరు గ్రామంలో గల పంటపొలాల్లో రెండు చోట్ల ఉన్నటువంటి రెండు ప్రదేశాల్లో నున్నటు వంటి బోర్లు కోసం తవ్విన రంధ్రాలు ద్వారా ఎటువంటి కరెంట్ కాని, ఎవరూ మంచినీటి బోరువలే నీటిని తోడటం ఏమియు అవసరంలేదు. నిత్యం ఒక్క నిముషం కూడా ఆగకుండా నీరు ఉప్పొంగుతుంది. ఈ నీరంతా పంట పొలాలకు ఎటువంటి మదుపు,పెట్టుబడి ఏమియులేకుండా వస్తున్న ఈ నీరు మగ్గూరు రెండు గ్రామాలకు చెందిన పంట పొలాలకు సాగునీరు అందుతుంది. ఈ నీరు మడ్డువలస ప్రాజెక్టులో నీరున్నంతవరకూ ఎల్లవేళలా నీరు బయటకు ప్రవహిస్తుంది. ఎప్పుడైనా మడ్డువలస ప్రాజెక్టులో పూర్తిగా నీరు లేకుండా ఎండి పోతే వీటి నుండి నీరు బయటకు రావడం నిలుస్తుంది, తప్ప ఎన్నడూ నీరు బయటకు రావడం ఆగదు.మడ్డువలస ప్రాజెక్టులోనీరు లేకుండా ఎండటమన్నది ప్రాజెక్టు ప్రారంభం నుండి ఇంతవరకూ ఎండి పోవట మ్మన్నది జరగలేదు. దీంతో ఇక్కడ రెండు చోట్ల ఎల్లవేళలానీరు బయటకు వస్తూపంటపొలాలకు ఎ టువంటి కష్టం,నష్టం లేకుండా నీరందిస్తుంది.ఈ విధంగా భూమిలో నుండి బయటకు నీరు రావటం ప్రవహించటం బహుశా ఇక్కడే కనిపిస్తుంది.

## ఇప్పటికీ సాగు భూములకు అందని తోటపల్లి నీరు

వంగర అక్టోబర్ 9, ప్రభాతవార్త

కొన్నిరోజులుగా ఎండలు మండుతున్నాయి.మండే ఎండలకు వరి పంట భూములు ఎండిపోతుండటంతో ఆయుకట్టు ముఖ్యంగా తోటపల్లి శివారు గ్రామాలఅయుకట్టు రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత జూలై నెల నుండియువర్షాలు కురుస్తుంటంతో ఇంతవరకూ వరిపంట పొలాలకు సాగునీరుఇబ్బందులులేకుండారైతులునెట్టుకొచ్చారు. ప్రస్తుతం గత ఐదారు రోజులుగా మండుతున్న ఎండలవల్ల వర్షాధార భూములుగా మారిన తోటపల్లి శివారు ఆయకట్టు భూములుప్రస్తుత ఎండలకు ఎండి పోతుండటంతోరైతులు తీవ్ర ఆందోళనవ్యక్తం చేస్తున్నారు.మండలంలో తోటపల్లి కుడి కాల్వ నుంచి నీరు విడచి పెట్టినెలలుగడుస్తున్నప్పటకీ ఆయకట్టు శివారు గ్రామాలు తలగాం,శివ్వాంఎం. శీతారాంపురాంపురం,మద్దివలస, వంగ ర గ్రామాల్లో వేలాది ఎ కరాల సాగు భూములు కు తోట పల్లి కాల్వ ద్వారానీరు విడచి పెట్టిన నుండియు పొలాలకునీరందని విషయం విదితమే.అయితే ప్రస్తుతం కాస్తున్న ఎండలకు పంటాభూములకు నీరు అందక పోవటంతో కల్ల ముందే పొలాలు ఎండిపోతున్నాయనితీవ్ర ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. తోటపల్లి కుడి కాల్వ నుండి నీరు విడిచిపెట్టిన నుండియు ఇంత వరకూ నీరు శివారు ఆయకట్టు గ్రామాల పంట పొలాలకు నీరందక పోయిననూ సంభందిత అధికారులు పూర్తిగా పట్టించుకోవటం లేదనిఅయుకట్టు గ్రామాల రైతులు వారిపై మండిపడుతున్నారు. ప్రస్తుతఎక్కుతున్న ఎండలువలే మరో కొన్ని రోజులు ఎండలు ఎక్కితే వేలాది ఎ కరాల అయకట్టు భూముల్లో పంటలుపూర్తిగా పాడయ్యే ప్రమాదముంటు దనిసాగు రైతులు తీవ్ర ఆందోళన మద్య రైతులు కొట్టు మిట్టాడుతున్నారు.

## 10న భావనపాడు తీరంలో సాగర్ కవాచ్

సంతబొమ్మాళి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం భావనపాడు తీరంలో ఈనెల 10,నుంచి రెండు రోజులు సాగర్ కవాచ్ అనే కోస్టల్ ఎక్సర్సైజ్‌ను నిర్వహిస్తున్నట్లు భావనపాడు మెరైన్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి.బాలకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కావాచ్ ఎక్సర్సైజ్‌లో ఇండియన్ నేవీ, ఆక్టోపస్, సిఐఎస్ఎఫ్ ఇండియన్ కోస్ట్ గార్డ్, మెరైన్ పోలీసులు, లా అండఆర్డర్ పోలీసులు పాల్గొంటారన్నారు. తీర ప్రాంతంలోఎవరైనా కొత్త వారు, చొరబాటుదారులను గుర్తిస్తే వెంటనే ప్రజలు కోస్టల్ పోలీసులకు గాని,స్థానిక పోలీసులకు గాని సమాచారం ఇవ్వాలని కోరారు. చొరబాటుదారులు ఎవరైనా కనిపిస్తే కొట్టడం గాని దూషించడం కానీ చేయొద్దని తెలిపారు. తీర ప్రాంత భద్రత కోసం ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జీపీయస్‌ను వెనక్కి తీసుకోవాలి



శ్రీకాకుళం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

ఉద్యోగ,ఉపాధ్యాయులు పాలిట శాపంగా మారిన జీపీయస్‌ను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ఏపీటీయఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ భీమారావు ఒక ప్రకటనలో కోరారు. పాత పెన్షన్ విధానం తప్ప ప్రత్యామ్నాయం ఏదీ లేదని,ఆ విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. మందస మండలంలోని లోహరిబంధ, అంబుగాం, నారాయణ పురం, సరియాపల్లి,బహడపల్లి మరియు భేతాలపురం పాఠశాల లను సందర్శించి ఆయా ఉపాధ్యాయులు సమస్యలు అడిగి తెలుసుకుని,సభ్యత్వం నమోదు చేశారు.అదేవిధంగా కొత్త పిఆర్సీని వెంటనే ప్రకటించాలని,పెండింగులో ఉన్న డీఏ లను ప్రకటించాలని, సిపీయస్ వారి యొక్క పెండింగ్ డిఏ అరియర్ బిల్లులు వెంటనే చెల్లించాలని, కేజీబివి ఉపాధ్యాయులు సమస్యలు ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందస ఏపీటీయఫ్ కార్యవర్గ సభ్యులు వివి వరప్రసాద రావు,ప్రధాన కార్యదర్శి డి.చంద్రశేఖర్, డి మోహన రావు,యస్ మాధవ రావు,పి పూర్ణచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష విరమణ

మెలియాపుట్టి అక్టోబర్ 9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు అంటూ తెలుగుదేశం పార్టీ నాయకులు 27వ రోజు పాతపట్నం నియోజకవర్గం బాబు తోడుగా మేము సైతం అంటూ చేపడుతున్న రిలే నిరాహార దీక్షలో స్థానిక మెలియాపుట్టి మండల నాయకులతో కార్యకర్తలతో కలిసి మాజీ శాసనసభ్యులు కలమట వెంకటరమణ చేపట్టి సాయంత్రం నాలుగు గంటలకు నిమ్మరసం తీసుకొని దీక్ష విరమించారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు సిద్ధం

రేగిడి, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ఈనెల 14,15 తేదీల్లో భీమవరంలో జరగనున్న రాష్ట్రస్థాయి యోగా పోటీలకు తమ విద్యార్థులు సిద్ధంగా ఉన్నారని లక్ష్మీపురం హై స్కూల్ హెడ్మాస్టర్ ఎన్.కృష్ణారావు, పిడిలు జే.హైమావతి, పి.సూరపు నాయుడులు తెలిపారు. ఈ మేరకు వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత నెల శ్రీకాకుళం ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్లో 25వ తారీకు నుండి 30 తారీఖు వరకు నిర్వహించిన ఎస్‌జిఎఫ్ సెలెక్షన్స్‌లో అండర్ 17 బాయ్స్ యోగ పోటీలకు కే. సాయి తేజ, ఎం.మణికంఠ తమ పాఠశాల నుండి హాజరై జిల్లా స్థాయి పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కాబడ్డారని తెలిపారు. అలాగే వీరు ఈనెల 14, 15 తేదీల్లో భీమవరంలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరయ్యేందుకు సిద్ధంగా ఉన్నారని అలాగే వెస్ట్ గోదావరి జిల్లాలో ఈనెల 28 నుండి 30 వ తారీఖు వరకు జరగనున్న పోటీల్లో కూడా హాజరవుతారని తెలిపారు. అలాగే అండర్ 14 ఇయర్స్ గర్ల్స్ కోకో పోటీల్లో పి. వనజాక్షి జిల్లా స్థాయిలో గెలుపొంది రాష్ట్రస్థాయికి ఎంపిక కాబడిందని ఈమె కూడా రాష్ట్రస్థాయి పోటీలకు తేదీ వెలువడిన వెంటనే పోటీలకు సిద్ధంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర సాయి పోటీలకు ఎంపికైన సాయి తేజ, మణికంఠ, వనజాక్షి, విద్యార్థులకు ఎంఈఓ లు వర ప్రసాద్ రావు, బి. ఎరకయ్య, గ్రామ సర్పంచ్ కె. వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ వై. అప్పలనాయుడు, విద్యా కమిటీ చైర్మన్ తవిటి నాయుడు, పాఠశాల సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు. అలాగే రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా గెలుపొంది పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకొని పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చే విధంగా తమ వంతు సాయి శక్తుల కృషి చేస్తామని విద్యార్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు

## నాడు నేడు పనులు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్

శ్రీకాకుళం, అక్టోబర్ 9, ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలల రూపు రేఖలు మార్చే నాడు నేడు పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్, సర్వ శిక్ష చైర్మన్ శ్రీకేశ్ లాఠకర్ ఆదేశించారు. సర్వ శిక్ష ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో రూ.32 కోట్ల నాడు నేడు నిధులు అందుబాటులో ఉన్నాయని, పనులు పూర్తి చేసిన వారికి బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో 30 మండలాలకు గాను నాడు నేడు రెండవ దశలో 1056 పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయని, పురోగతిలో వెనుక బడిన రణస్థలం, సోంపేట, జలుమూరు, పొందూరు మండలాల ఎంఈవో, అసిస్టెంట్ ఇంజనీర్లను పనుల జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వచ్చే మంగళవారం నిర్వహించే సమీక్షకు పూర్తి వివరాలతో హాజరు కావాలని ఆదేశించారు. పాఠశాలల పనులకు సిమెంట్, ఇసుక కొరత లేదని అలాగే బిల్లులు సమర్పించే కంప్యూటర్ల సాఫ్ట్ వేర్లలో సైతం ఎలాంటి సాంకేతిక లోపం లేదని స్పష్టం చేశారు. పనులు చేపట్టే ఏజెన్సీలకు ఈ విషయం స్పష్టం చేయాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మీనా, సర్వ శిక్ష ప్రాజెక్ట్ అధికారి అర్.జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం వార్త 25

## చంద్రబాబు నిర్దోషిగా బయటకు వస్తారు

### తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చిన్నబాబు -తెలుగు యువత ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు -సంఘీభావం తెలిపిన టిడిపి యువ నాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు గొండు శంకర్

ఆమదాలవలస, అక్టోబర్ 9, ప్రభాతవార్త



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని టిడిపి యువ నాయకులు, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. ఆమదాలవలసలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ ఆధ్వర్యంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరాం చిన్నబాబు అధ్యక్షతన రిలే నిరాహార దీక్షలు సోమవారం నిర్వహించారు. ఈ దీక్షల్లో గొండు శంకర్ పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ప్రజాక్షేత్రంలో చంద్రబాబు నాయుడును ఎదుర్కోలేక ఆయనపై అక్రమ కేసులు బనాయించి జగన్మోహన్ రెడ్డి అరెస్టు చేయించారని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో ఇటువంటి కక్షపూరిత రాజకీయాలు చేసిన ముఖ్యమంత్రిని చూడలేదని పేర్కొన్నారు. దేశ పటంలో రాష్ట్ర ఖ్యాతిని జగన్ తీరుతో పూర్తిగా దిగజార్చారని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా చంద్రబాబు నాయుడు కోసం కదిలి రావడం అభినందనీయమన్నారు. దేశ విదేశాల్లో సైతం చంద్రబాబు నాయుడు అరెస్టుపై ప్రజలు ఆక్షేపణలు తెలుపుతున్నారని ఈ సందర్భంగా వివరించారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పై కూడా కేసులు బనాయించడం చేస్తే జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అశాంతిని నెలకొల్పుతున్నట్టు అర్థం అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు గురుగు లక్ష్మణరావు, నియోజకవర్గం బిసి సెల్ అధ్యక్షులు బోర గోవిందరావు, టిఎన్‌టియుసి నియోజకవర్గం అధ్యక్షులు రెడ్డి శంకర్ భైరవాణిపేట సర్పంచ్ భైరి నరేష్ సింగుపురం టీడీపీ నాయకులు తెలుగుయువత మండల కో ఆర్డినేటర్ బగ్గు రాము భైరి మాజీ ఎంపీటీసీ ఎండు అమ్మన్నారావు భైరి మాజీ సర్పంచ్ ఎండు చిన్నారావు చీపురు రమణ తమ్మయ్య , కుంచాల సురేష్, టిడిపి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చంద్రబాబుపై అక్రమ స్కిల్ కేసుకు నిరసన వ్యక్తం చేసిన విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు

### ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పాటుపడిన వ్యక్తి చంద్రబాబు: విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారిక కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.శ్రీను వాసరావు

శ్రీకాకుళం, అక్టోబర్ 9,ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై అక్రమ కేసుకు నిరసనగా రాజాం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సామూహిక రిలే నిరాహారదీక్షను కార్యక్రమం మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాజాం నియోజకవర్గం ఇన్చార్జి కోండ్రు మురళీ మోహన్ ఆదేశాల మేరకు సోమవారం నిర్వహించారు. చంద్రబాబుపై అక్రమ స్కిల్ డెవలప్మెంట్ కేసుకు నిరసనగా బాబుకి తోడుగా ఒక నియంతపై పోరాటం కోసం మేము సైతం కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ బీసీ సాధికారిక కమిటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు ముగడ శ్రీను వాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి బీసీలను ఎంత సేపు ఓటర్లుగా చూడడమే తప్ప వారిని సాధికారిత దిశగా అడుగులు వేసేందుకు చర్యలు తీసుకోవాలన్న కనీస ఆలోచన చేయకపోవడం దుర్మార్గమని అన్నారు.జగన్ రెడ్డి 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశానని చెప్పడం తప్ప ఏం ఉద్ధరించారని ప్రశ్నించారు.ఏ కార్పోరేషన్ ద్వారా కూడా పైసా ప్రయోజనం కల్పించిందిలేదు. కూర్చోడానికి కుర్చీలు కూడా లేని దుస్థితి కార్పొరేషన్లకు పట్టించారన్నారు. బీసీలకు అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని. రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా పురోగతి సాధించి బాబును గెలిపించుకుందాం బంగారు భవిష్యత్తును సాధించుకుందాం అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బంగారు మోహనరావు, పొట్నురు చక్రపాణి,గురవాన నారాయణ రావు, టంకాల కన్నంనాయుడు,అలుగోలు సంగం,సూర్యారావు,సత్యం,లక్ష్మన రావు,బి సూర్యనారాయణ,బి వెంకటరావు,ఎం చిట్టి బాబు,ఎం సత్తిబాబు,జి పెంటయ్య,ఎటికోటి వెంకటరమణ,సేహెచ్ శేషగిరిరావు,విజయనగరం పార్లమెంటరీ బీసీ అధికారిక ప్రతినిధి మరిపి జగన్ మోహన్ రావు,పెంకి గౌరీశ్వరారావు,బోనేల నారాయణ రావు, బెజ్జిపురపు రవి,ధనుంజయ, నీలయ్య మాస్టర్,గుడివాడ ఉత్తర కుమార్,ఆటో కోటీ చిప్పాడ మధు, పిల్లా సత్యం నాయుడు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## లోకేష్ బాబు దృష్టికి లక్ష పోస్ట్ కార్డ్ ఉద్యమం : కలిశెట్టి

శ్రీకాకుళం, అక్టోబర్ 9,ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,ఆపద్బాంధవుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మద్దతుగా ప్రజల సంతకాలతో సేకరించిన లక్ష పోస్టు కార్డు ఉద్యమం గూర్చి తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు దృష్టికి తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర శిక్షణ శిబిరం మాజీ డైరెక్టర్, ఎచెర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కలిశెట్టి అప్పలనాయుడు తెచ్చారు. సోమవారం లక్ష పోస్ట్ కార్డులతో ఢిల్లీ చేరుకున్న కలిశెట్టి అప్పలనాయుడు అక్కడే నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఎంపీ గల్లా జయదేవ్ గృహంలో స్టే చేసిన లోకేష్ బాబుని నేరుగా వెళ్లి కలుసుకున్నారు.లోకేష్ బాబుని అప్పలనాయుడు కలుసుకొని చంద్రబాబు నాయుడు కి మద్దతుగా సేకరించిన లక్ష పోస్ట్ కార్డు ఉద్యమం గూర్చి వివరించారు. స్వాతంత్ర్య ఉద్యమానికి గిరిజనులను ప్రేరణ చేసిన పోరాటయోధుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో చంద్రబాబు నాయుడుకి న్యాయం జరగాలని, చంద్రబాబుపై ఏపీ సిఐడి పోలీసులు అక్రమంగా మోపిన కేసులను తక్షణమే రద్దు చేయాలని కోరుతూ లక్ష పోస్ట్ కార్డ్ ఉద్యమాన్ని నిర్వహించినట్టు లోకేష్ బాబు దృష్టికి తెచ్చారు. తెలుగు, హిందీ,ఇంగ్లీష్ భాషల్లో ప్రజల సంతకాలతో సేకరించిన లక్ష పోస్ట్ కార్డులను భారత రాష్ట్రపతికి అందజేసేందుకు తీసుకు వచ్చినట్టు అప్పలనాయుడు లోకేష్ బాబుకి వివరించారు.ఆ పోస్ట్ కార్డులన్నింటిని లోకేష్ బాబుకి చూపించారు. ఈ పోస్ట్ కార్డులు అన్నింటిని రాష్ట్రపతి భవనానికి తీసుకువెళ్లి అక్కడే ఉన్న భారత రాష్ట్రపతికి అప్పగించునున్నట్టు కలిశెట్టి అప్పలనాయుడు లోకేష్ బాబుకి వివరించారు.

## తాడి జానకి రామ్ మృతి తీరని లోటు



పాతపట్నం, అక్టోబర్ 9 ప్రభాతవార్త

పాతపట్నం మండలం తెంబూరు గ్రామానికి చెందిన తాడి జానకి రామ్ (55) సంవత్సరాలు అనారోగ్య కారణంగా సోమవారం మృతి చెందారు. వెంకటాపురం ఇటుక బట్టి దగ్గర ఆయన మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు తెలియజేసారు.ఎండ తీవ్రతకు తట్టుకోలేక వడ దెబ్బ తగిలి మృతి చెంది ఉంటారని పోలీసులు గుర్తించారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ మహమ్మద్ యాసిన్ తెలిపారు.

## 27వ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు

కాశీబుగ్గ, అక్టోబర్ 9,ప్రభాతవార్త



కాశీబుగ్గలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమ వారంతో 27వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న ప్రభుత్వ తెలుగుదేశం ప్రభుత్వం గొంతునొక్కే కార్యక్రమం చేస్తూన్న ఈ అధికారపార్టీ నేతలకు తగిన బుద్ధి చెప్పాలని వైసిపి పార్టీ నాయకులకే కండువాలు వేసి ప్రగల్భాలు పలుకుతున్నారని. ప్రస్తుతం కాళింగ సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తూన్న ఈ మంత్రి వెనకాల రేపు 2024లో అయన వెనక ఎవరు వుండరని అతని భార్య తప్ప అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబు రావు, బడ్డ నాగరాజు, గురిటి సూర్య నారాయణ, సూరాడ మోహనరావు, సురేష్, సప్ప నవీన్, సంతోష్, గంగారాం, శసనపురి మురళి, చంద్రరావు, శ్రీను, రామక్రిష్ణ, సత్యం, నర్సింగ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## విరాట్ కోహ్లీకి గోల్డ్ మెడల్... ఎందుకో తెలుసా..?

**న్యూఢల్లీ:** వన్డే ప్రపంచకప్‌లో టీంఇండియా శుభారభం చేసింది. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్ లో భారత్ ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. అసీస్ నిర్దేశించిన 200పరుగుల లక్ష్య చేధనలో రోహిత్, ఇషాన్ కిషన్, శ్రేయల్ అయ్యర్, విఫలమైనా కోహ్లి (85), కేఎల్ రాహుల్ (97) నిలదొక్కుకుని భారత్‌కు అద్భుతమైన విజయాన్ని అందించాడు. ఈమ్యాచ్‌లో కోహ్లి బ్యాటింగ్‌లోనే కాదు ఫీల్డింగ్‌లోనూ అదరగొట్టాడు. ఇషాన్ కిషన్, శ్రేయస్ అయ్యర్ కూడా మంచి డ్రైవ్‌లు చేశారు.



ఈనేపథ్యంలో మ్యాచ్‌లో అత్యుత్తమ ఫీల్డింగ్ చేసిన ఆటగాడికి ‘బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది మ్యాచ్ ” అవార్డుతోపాటు గోల్డ్ మెడల్ ఇవ్వాలని భారత ఫీల్డింగ్ కోచ్ దిలీప్ నిర్ణయిచారు. ఈఅవార్డు కోసం కోహ్లి, శ్రేయస్, ఇషాన్ పోటీ పడగా.. చివరకు విరాట్‌కు అవార్డు దక్కింది. బుమ్రా బౌలింగ్‌లో అసీస్ ఓపెనర్ మిచెల్ మార్ష్ (0) ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో ఉన్న కోహ్లి మెరుపు వేగంతో డ్రైవ్ చేసి అందుకున్నాడు. దీంతో అతడిని బెస్ట్ ఫీల్డర్‌గా ఎంపిక చేశారు. ఇషాన్ శ్రేయస్ అయ్యర్ కూడా బాగా ఫీల్డింగ్ చేశారని దిలీప్ ప్రశంసించాడు.

గోల్డ్‌మెడల్ విజేతగా కోహ్లి పేరుతో ప్రకటించగానే భారత ఆటగాళ్లందరూ కేరింతలు కొట్టారు. అనంతరం కోచ్ దిలీప్ గోల్డ్‌మెడల్ బహుకరిస్తుంగా..కోహ్లి మెడలో వేయాలని కోరాడు. దీంతో బంగారు పతకాన్ని కోహ్లి మెడలో వేశాడు. అనంతరం ఫోటోలకు ఫోజులిచ్చారు.



# న్యూజిలాండ్ వరుసగా రెండో విజయం

## నెదర్లాండ్‌పై 99పరుగుల తేడాతో గెలుపు

## ఐదువికెట్లు పడగొట్టిన బౌలర్ మిచెల్ శాంటర్న్

## పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన కివీస్

**హైదరాబాద్:** వన్డేప్రపంచ కప్ 2023లో న్యూజిలాండ్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ గెలుపొందింది. ఉప్పల్‌వేదికగా నెదర్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 99పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ప్రపంచ కప్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానాన్ని పదిలం చేసుకుంది. 323పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన నెదర్లాండ్స్ 46.3 ఓవర్లలో 223పరుగులకు ఆలౌటైంది. నెదర్లాండ్ బ్యాటర్లలో కోలిన్ అంకెర్మాన్ (69: 73బంతుల్లో, 5ఫోర్లు ) అర్ధశతకంతో రాణించగా మిగిలినవారు విఫలం అయ్యారు. కివీస్ బౌలర్లలో మిచెల్ సాంటర్న్నర్ ఐదువికెట్లతో నెదర్లాండ్ పతనాన్ని శాసించగా మాట్ హెన్రీ మూడు వికెట్లు, రచిన్ రవీంద్ర వికెట్ పడగొట్టారు.
అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 322 పరుగులు చేసింది. కివీజ్ బ్యాటర్లలో విల్‌యంగ్ (70: 80బంతులోన్ల 7ఫోర్లు,2సిక్స్‌లు),టామ్ లాథమ్ (53: 46బంతుల్లో 6ఫోరున్ల , 1సిక్స్ ), రచిన్ రవీంద్ర (51: 51బంతుల్లో 3ఫోర్లు ,1సిక్స్ )ఆఫ్ సెంచరీలు చేశారు.
డారిల్ మిచెల్ (48: 47బంతుల్లో 5ఫోర్లు , 2సిక్స్‌లు )త్రుటిలో హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. డేవాన్ కాన్వే (32) రాణించగా ఆఖరి ఓవర్లో మిచెల్ సాంట్నర్ (36: 17బంతులోన్ల 3ఫోర్లు ,2సిక్స్‌లు )దూకుడుగా ఆడటంతో కివీస్ స్కోర్ మూడు వందలు దాటింది. నెదర్లాండ్ బౌలర్లలో ఆర్యన్ దత్, పాల్ వాన్ మీకెరెన్, రోలోఫ్ వాన్‌డెర్ మెర్వేలు తలా రెండు వికెట్లు తీయగా బాస్‌డి లీడే ఓవికెట్ పడగొట్టాడు.

# స్పోర్టింగ్ నేషన్‌దిశగా భారత్ పయనం

## అందుకు ఆసియా క్రీడల ఫలితాలే ఉదాహరణ

-ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా



**హైదరాబాద్:** భారత్ స్పోర్టింగ్ నేషన్‌దిశగా పయనిస్తుందని ఒలింపిక్ గోల్డ్‌మెడలిస్ట్ నీరజ్‌చోప్రా అన్నారు. సోమవారం హైదరాబాద్ వచ్చిన నీరజ్ గచ్చిబౌలిలోని గోపీచంద్ అకాడమీని సందర్శించాడు. అనంతరం బంజారాహిల్స్‌లో జరిగిన ఓకార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోలిస్తే క్రీడారంగ పరిస్థితుల్లో చాలా మార్పులు వచ్చాయన్నారు. క్రీడాకారులు, క్రీడారంగం అభివృద్ధి చెందుతుందని అనడానికి ఆసియా క్రీడల ఫలితాలే నిరద్శనం అన్నారు. గత ఆసియాకప్ కంటే ఈసారి 37పథకాలు అధికంగా సాధించడంతో పాటు 100మెడల్స్ మైలురాయిని కూడా అధిగమిచామని పేర్కొన్నారు. ఈస్ఫూర్తితో మరింత మంది క్రీడాకారులు తయారువుతారని ఇంత పెద్దదేశంలో ఇప్పటికిప్పుడు అత్యద్భుతంగా క్రీడామౌలిక సదుయాలను మెరుపర్చాలంటే కష్టమని ఇందుకు కొంత సమయం పడుతుందన్నారు. ఈలోపు యువత తమకు అదుబాటులో ఉన్న సదుయాలను ఉపయోగించి, పట్టుదల ఓపికతో లక్ష్యం దిశగా ప్రయాణం చేయాలని సూచించారు. హైదరాబాద్ గురించి మాట్లాడుతూ తాను గచ్చిబౌలి నుంచి వస్తుండగా చేస్తే ఎత్తైన భవనాలు, ఎంఎన్సీ కంపెనీలతో రూపురేఖలు మొత్తం మారిపోయాయని తెలిపారు. హైదరాబాద్‌లో స్పోర్ట్సింగ్ కల్చర్ చాలా బాగుంటుందని ఇక్కడ బ్యాడ్మింటన్, వాటర్ స్పోర్ట్స్‌కు మంచి సదుపాయాలున్నాయని నీరజ్ చోప్రా పేర్కొన్నారు.

# ఇద్దరు క్రికెటర్లపై హెచ్‌సిఎ వేటు

## మహ్మద్ బాబిల్లేవ్, శశాంక్ మెహ్రోత్రాలపై ఐదేళ్లపాటు నిషేధం

### జట్టు ఎంపిక సమయంలో తప్పుడు పత్రాలు అందజేశారని ఆరోపణ

**హైదరాబాద్:** హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సిఏ ) తాజాగా ఇద్దరు క్రికెటరన్లపై నిషేదం వేటు వేసింది. అండర్ 19, క్రికెటర్ మహ్మద్ బాబిల్లేవ్, రిజిస్టర్ అటగాడు శశాంక్ మెహ్రోత్రాలను ఐదేళ్లపాటు నిషేధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జట్టు ఎంపిక సమయంలో వీరిద్దరూ తప్పుడు పత్రాలు సమర్పించినట్లు హెచ్‌సిఏ నిర్ధారించింది. మోసపూరితంగా పత్రాలు రూపొందించి, వాటి సాయంతో జట్టుకు ఎంపికవ్వాలని భావించారని హెచ్‌సిఏ ఆరోపించింది.
దీనిపై హైదరాబాద్ క్రికెట్ సంఘం సిఈఓ సునీల్ కాంటే స్పందించారు. తమ విచారణలో సదరు ఆటగాళ్ల దోషులని నిర్ధారణ అయియ్యిందని, దాంతో వారిని జట్ల నుంచి తొలగించామని వెల్లడించారు. హెచ్‌సిఏ నిబంధనల పట్ల క్రికెట్ క్లబ్బులు, కోచింగ్ అకాడమీలు ఆటగాళ్లకు అవగాహన కల్పించాలని సూచించారు. మెరుగైనక్రికెట్ వ్యవస్థ కోసం తాము కృషి చేస్తున్నామని కాంటే పేర్కొన్నారు.

# చమురు ధరలు పైపైకి

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఇజ్రాయెల్, పాలస్తీనా మధ్య భీకర యుద్ధం కొనసాగుతోంది. పాలస్తీనా మిలిటెంట్ సంస్థ హమాస్ ఇజ్రాయెల్‌పై పెద్దఎత్తున రాకెట్ల దాడి చేసింది. ఈ దాడిలో ఇజ్రాయెల్ దక్షిణ ప్రాంతం ఎక్కువగా దెబ్బతింది. వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి ప్రారంభించిన తర్వాత చమురు ధరలు సోమవారం 4శాతానికిపైగా పెరిగాయి. ముడిచమురు అధికంగా ఉన్న ప్రాంతంలో యుద్ధ వాతావరణం నెలకొనడంతో చమురు సరఫరాలపై ఆందోళనలు తలెత్తాయి. దీంతో ముడి చమురు ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఆసియా మార్కెట్లో బ్రెంట్ 4.7 శాతం పెరిగి 86.65 డాలర్లకు చేరుకోగా వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియన్ 4.5శాతం పెరిగి 88.39 డాలర్లకు చేరుకుంది. రష్యా, సౌదీ అరేబియా ఉత్పత్తి కోతల కారణంగా సరఫరా తగ్గిపోవడంతో చమురు ధరలు ఇప్పటికే పెరిగాయి. తాజాగా ఇజ్రాయెల్-పాలస్తీనా యుద్ధ సంక్షోభం ప్రపంచ ద్రవ్యోల్బణ ఆందోళనలను మరింత పెంచుతోంది. ప్రధాన చమురు ఉత్పత్తి దేశాల్లో ఇరాన్ కూడా ఒకటి. తాజాగా ఈ దేశం హమాస్‌కు మద్దతిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి ప్రతీకారంగా ఒకవేళ ఇరాన్‌పై దాడులు జరిగితే పరిస్థితులు దిగజారుతాయి. చమురు సరఫరాకు కీలకంగా ఉన్న హార్మూజ్ జలసంధిలో ఉద్రిక్తతలు తప్పవు. గతంలో ఓ సారి అమెరికా యుద్ధనౌకల్ని పంపేందుకు యత్నించిన సమయంలో హార్మూజ్‌ను మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. తాజా ఉద్రిక్తతలు ప్రస్తుతం ఈ ప్రాంతానికి మాత్రమే పరిమితమైతే ఫర్వాలేదు. కానీ సౌదీ అరేబియా సహా ఇతర దేశాల వరకు పాకితే మాత్రం ప్రమాదం పొంచి ఉన్నట్లేనని నిపుణులు విశ్లేషిస్తున్నారు.




# ‘షెకెల్’కు సెంట్రల్ బ్యాంకు మద్దతు

**జెరూసలేం, అక్టోబరు 9:** ఇజ్రాయెల్, గాజా మధ్య నెలకొన్న యుద్ధం, సంక్షోభ పరిస్థితుల నేపథ్యంలో బ్యాంకు ఆఫ్ ఇజ్రాయెల్ సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. బహిరంగ మార్కెట్లో గరిష్టంగా 30 బిలియన్ డాలర్ల విదేశీ కరెన్సీని విక్రయించే ప్రణాళికలను సోమవారం ప్రకటించింది. దీంతో ఆ దేశ కరెన్సీ షెకెల్ భారీ నష్టాల నుంచి కోలుకుంది. గాజాలో పాలస్తీనా తీవ్రవాదులతో ఇజ్రాయెల్ పోరు నేపథ్యంలో ఆర్థిక పరిస్థితిని స్థిరీకరించే లక్ష్యంతో సెంట్రల్ బ్యాంకు ఈ నిర్ణయం తీసుకుందని నివేదిక వెల్లడించింది. స్వాప్ మెకానిజమ్ ద్వారా లిక్విడిటీని అందించేలా కృషి చేయనుంది. అలాగే మారకపు రేటులో అస్థిరత, మార్కెట్లు సాఫీగా కార్య కలాపాలకు అవసరమైన ద్రవ్యతను నిర్ధారించడానికి రాబోయే కాలంలో మార్కెట్లో జోక్యం చేసుకుంటామని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించింది. ప్రకటనకు ముందు షెకెల్ 2 శాతానికిపైగా క్షీణించింది. డాలర్ మారకంలో 3.92 వద్ద 7-1/2 సంవత్స రాల కనిష్టస్థాయికి చేరుకుంది. ఇప్పటికే బలహీనంగా ఉన్న షెకెల్ 2023లో యునైటెడ్ స్టేట్స్ కరెన్సీకి వ్యతిరేకంగా 10శాతం క్షీణతను నమోదు చేసింది. ఈ క్షీణతకు ప్రధానంగా ప్రభుత్వ న్యాయపరమైన సమగ్ర ప్రణాళిక కారణంగా చెబుతున్నారు. ఇది విదేశీ పెట్టుబడులను గణనీయంగా పరిమి తం చేసిందని కూడా తెలిపింది. ముఖ్యంగా దేశంలోని టెక్ రంగానికి విదేశీ ప్రవాహాల పెరుగుదల మధ్య 200 బిలియన్ డాలర్లకు మించిన విదేశీ నిల్వలు పేరుకుపోవడంతో, ఇజ్రాయెల్ 2008 నుంచి విదేశీ కొనుగోళ్ల ద్వారా గణనీయమైన మొత్తాన్ని సంపాదించింది. ఎగుమతిదారులను రక్షించేలా ఈ ప్రణాళికలని బ్యాంకు ఆఫ్ ఇజ్రాయెల్ గవర్నర్ అమీర్ యారోన్ రాయిటర్స్‌కు తెలియ చేశారు. కాగా ఇజ్రాయెల్ పాలస్తీనా యుద్ధంతో గ్లోబల్ క్రూడాయిల్ ధరలు భగ్గుమంటున్నాయి. ఇజ్రాయెల్‌పై హమాస్ మిలి టెంట్ల మెరుపుదాడి, ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు వరుస వైమానిక దాడులు అక్కడి ప్రజలకు అతలాకుతలం చేస్తున్నాయి.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



**ముంబై, అక్టోబరు 9:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఉదయమే ప్రతికూలంగా ప్రారంభ మైన మార్కెట్లు రోజంతా అదే ధోరణిని కనబరచాయి. ఇజ్రాయెల్-హమాస్ మధ్య ఉద్రిక్తతలు మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. చమురు ధరలు పెరగడమూ సూచీలను కలవరపెట్టింది. ఇదే కారణంతో అంతర్జాతీయ మార్కెట్లలోనూ అనిశ్చితులు నెలకొన్నాయి. చివరికి సెన్సెక్స్ 483.24 పాయింట్లు క్షీణించి 65,512.39 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 141.15 పాయింట్లు నష్టపోయి 19,512.35 పాయింట్ల వద్ద నిలిచింది. హెచ్‌సి ఎల్ టెక్నాలజీ, టిసిఎస్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు లాభాల్లో ముగిసాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, ఎస్‌బిఐ, ఏసియన్ పెయింట్స్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టైటాన్ కంపెనీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, బజాజ్ ఫిన్‌సర్వ్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐ బ్యాంకు వంటి షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. ప్రధానమంత్రి కుసుమ్ నుంచి రూ.149.71 కోట్ల ఆర్డర్ లభించినట్లు శక్తి పంప్స్ సోమవారం వెల్లడించింది. దీంతో ఈ షేరు 1.78శాతం క్షీణించి రూ.900 వద్ద నిలిచింది. కొత్త వెబ్ ఆధారిత కమొడిటీ డెరైవేటివ్స్ ప్లాట్‌ఫామ్‌ను తెరిచేందుకు సెబి టెక్ ప్యానెల్ నుంచి తమ ఆమోదం లభించినట్లు ఎంసిఎక్స్ వెల్లడించింది. కంపెనీ షేర్లు 1.25శాతానికిపైగా పెరిగి రూ.2,065 వద్ద నిలిచింది. ఇంట్రాడేలో ఈ షేరు రూ.2,150 వద్ద యేడాది గరిష్టానికి చేరింది.

# టాప్‌గేర్‌లో రిటైల్ వాహన విక్రయాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** సెప్టెంబరులో వాహన రిటైల్ విక్రయాలు 20 శాతానికిపైగా పెరిగాయి. పండుగ సీజన్ నేపథ్యంలో విక్రయాలు ఊపందుకున్నాయని వాహన డీలర్ల సమాఖ్య సోమవారం తెలిపింది. 2022 సెప్టెంబరులో 15,63,735 యూనిట్ల విక్రయాలు నమోదైనట్లు వెల్లడించింది. అవి గత నెలలో 20శాతం పెరిగి 18,82,071 యూనిట్లకు చేరినట్లు పేర్కొంది. దేశవ్యాప్తంగా 1,352 ఆర్‌టిఓ కార్యాలయాల నుంచి సమాచారాన్ని సేకరించినట్లు వెల్లడించింది. ద్విచక్ర వాహన విక్రయాలు వార్షిక ప్రాతిపదికన 22 శాతం పెరిగి 13,79,137 యూనిట్లకు చేరాయి. క్రితం యేడాది ఇవి 10,78,286 యూనిట్లుగా ఉన్నాయి. ప్రయాణికుల వాహన రిజిస్ట్రేషన్లు క్రితం యేడాది సెప్టెంబరులో 2,79,137 యూనిట్లుగా నమోదు కాగా, ఈ సారి అవి 19శాతం పెరిగి



3,32,248 యూనిట్లకు చేరాయి. కొత్త వాహనాల విడుదల కూడా విక్రయాలు పుంజుకోవడానికి దోహదం చేసినట్లు ఫాడా తెలిపింది. ట్రాక్టర్ల విక్రయాలు మాత్రం క్రితం యేడాదితో పోలిస్తే ఈ సంవత్సరం సెప్టెంబరులో 10శాతం తగ్గి 54,492 యూనిట్లకు పడిపోయాయి. త్రిచక్ర వాహన విక్రయాల్లో 49శాతం వృద్ధి నమోదైంది. క్రితం యేడాది 68,937 యూనిట్లు అమ్ముడు కాగా, ఈ సంవత్సరం అవి 1,02,426 యూనిట్లకు చేరాయి. వాణిజ్య వాహన విక్రయాలు వార్షిక ప్రతిపాదికన ఐదు శాతం పెరిగి 80,804 యూనిట్లకు చేరాయి.

# పసిడి ధరలపై ఇజ్రాయెల్-హమాస్ ‘వార్’ ఎఫెక్ట్

**న్యూఢిల్లీ, అక్టోబరు 9:** ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం నేపథ్యంలో పసిడి ధరలు పరుగులు పెడుతున్నాయి. వరుసగా నాలుగు రోజుల నుంచి బంగారం ధర ఏకంగా 10 గ్రాములకు రూ.1000 వరకు పెరిగింది. 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు సోమవారం రూ.200 మేర పెరిగింది. చెన్నైలో రూ.53,650, ముంబైలో రూ.53,350, ఢిల్లీలో రూ.53,500, కోల్‌కతాలో రూ.53,350, బెంగళూరులో రూ.53,500, కేరళలో రూ.53,350, వడోదరలో రూ.53,400, జైపూర్‌లో రూ.53,500, కోయంబత్తూరులో రూ.53,650, మంగళూరులో రూ.53,500, నాసిక్‌లో రూ.53,380, బళ్లారిలో రూ.53,500గా ఉన్నాయి. ఇక 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.220 మేర పెరిగింది. ఈ క్రమంలో దేశంలో ప్రముఖ నగరాల్లో రిటైల్ ధరలనుగమనిస్తే, చెన్నైలోరూ.58,530, ముంబైలో రూ.58,200, ఢిల్లీలో రూ.58,350, కోల్‌కతాలో రూ.58,200, బెంగళూరులో రూ.58,200, కేరళలో రూ.58,200, వడోదరలో రూ.58,250, జైపూర్‌లో రూ.58,350, కోయంబత్తూరులో రూ.58,530, మంగళూరులో రూ.58,200, నాసిక్‌లో రూ.58,230, బళ్లారలో రూ.58,200 వద్ద కొనసాగుతున్నాయి. అదేవిధంగా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌లలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.53,350లు ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ.58,200లుగా కొనసాగుతున్నాయి. వెండి ధర కేజీకి రూ.500 పెరిగి రూ.75,500 వద్ద రిటైల్ విక్రయాలు కొనసాగుతున్నాయి.



# వాణిజ్యం

## అరేబియా పెట్రోలియం షేర్ల పతనం

**ముంబై, అక్టోబరు 9:** అరేబియా పెట్రోలియం సోమవారం మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. మార్కెట్లోకి షేర్లు 10.57 శాతం ప్రీమియం రేటును లిస్ట్ అయ్యాయి. అయితే సోమవారం బలహీన మార్కెట్లలో అరేబియా పెట్రోలియం షేర్లు రూ.77.40 వద్ద లిస్టయ్యాయి. అయితే తర్వాత కొద్దిసేపటికే ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగడంతో 4శాతం మేర క్షీణతను నమోదుచేశాయి. దీంతో ఎన్‌ఎస్‌ఇ ఎస్ఎంఇ ప్లాట్‌ఫారమ్‌లో కంపెనీ షేరు ధర పడిపోయి రూ.74.25కి చేరుకున్నాయి. అరేబియన్ పెట్రోలియం ఐపిఒ మొత్తం 19.91 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. కంపెనీ ఐపిఒ రిటైల్ కోటా 23.19 రెట్లు, ఇతర కేటగిరీల్లో సభ్యత్వం 15.72 రెట్లు నమోదైంది. ఐపిఒ కోసం లాట్ పరిమాణాన్ని 2వేల షేర్లుగా కంపెనీ నిర్ణయించింది. ఎవరైనా ఇన్వెస్టర్ఇందులోపాల్గొనాలంటే రూ.1,40,000 కనీస పెట్టుబడిగా పెట్టారు. సెప్టెంబరు 25న తెరవబడి ఐపిఒ సెప్టెంబరు 27న ముగిసింది. ఈ క్రమంలో ఐపిఒ ధరను రూ.70గా కంపెనీ ప్రకటించింది. దీని ద్వారా కంపెనీ రూ.20.24 కోట్లను మార్కెట్ల నుంచి సమీకరించింది.

## ఇ-ఫ్యాక్టరీ ఎక్స్‌పీరియన్సెస్ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, అక్టోబరు 9:** స్టాక్‌మార్కెట్లో సోమవారం ఇ-ఫ్యాక్టరీఎక్స్‌పీరియన్సెస్ ఐపిఒ ఎంట్రీ ఇచ్చింది. స్టాక్ మార్కెట్లో 53.33 శాతం ప్రీమియంతో ఐపిఒ ఎన్‌ఎస్‌ఇలో రూ.115 ధర వద్ద అద్భుతమైన జాబితాను నమోదుచేసింది. పైగా లిస్టింగ్ జరిగిన కొద్ది సేపటికే కంపెనీ షేర్లు 5శాతం అప్పర్ సర్క్యూట్‌కు చేరాయి. దీంతో కంపెనీ షేరు ధర రూ.120.75 స్థాయికి చేరుకుంది. ఇ-ఫ్యాక్టరీ ఎక్స్‌పీరియన్సెస్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్‌కోసం సెప్టెంబరు 27నుంచి అక్టోబరు 3 వరకు తెరవబడింది.ఐపిఒ కోసం ప్రైస్ బ్యాండ్ రూ.71 నుంచి రూ.75గా కంపెనీ నిర్ణయించింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ 25.92 కోట్లకు చేరింది. దీని కోంస 34.56 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఐపిఒలో ఒక్కో లాట్ పరిమాణం 1600షేర్ల చొప్పున విక్రయించింది. అంటే ఐపిఒలో పాల్గొనాలంటే ఇన్వెస్టర్లు కనీసం రూ.1,20,000 పెట్టుబడిగా పెట్టారు. ఈ ఐపిఒకు మార్కెట్ల నుంచి అపూర్వమైన స్పందన రావడంతో 4 రోజుల్లో 80 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.7.38 కోట్లను సమీకరించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.